ఆశ్చర్య రామాయణము

[illegible]

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ఆశ్చర్య రామాయణము

అయోధ్యకాండ - ప్రథమ భాగము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ
లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

ప్రచురణ
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2005

ASCHARYA RAMAYANAMU
Ayodhya Kanda - Part - I

Author
Lakkavajjhala Venkata Krishna Sastry

T.T.D. Religious Publications Series No.677
T.T.D. First Edition : 2005
Copies : 1,000

© All Rights Reserved

Published by
Sri A.P.V.N. Sharma, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

D.T.P. By
Keerthi Offset,
Tirupati.

Printed at
VIJAYAVANI PRINTERS,
Chowdepalle - 517 257,
Chittoor Dt. A.P.

✆ : 08581 - 256234

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవ జీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వరకు అనేకులు అనేక భాషల్లో అనేక కాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ, గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా ఉపాసకులకు ఉపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్న మంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచనను బట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభై వరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలో మాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికీ నిలిచి ఉన్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.

ప్రస్తుతం ఈ ఆశ్చర్యరామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులే గాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా. పైగా తన కాలానికే

రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు శ్రీమాన్ లక్ష్మావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి గారు, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పై చెప్పబడిన నలుబది రామాయణాల సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకానికందించి ఎంతో మేలు చేశారు. మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాధారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూలం కల్పించారు. కాకుంటే ఈ గ్రంథ రచనా కాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథిక భాషలో సాగింది. అయినా అది కూడా సరళంగానే ఉందనడంలో సందేహం లేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు లక్ష్మావఝ్ఝుల రామచంద్రరావు గారు దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది. ఈ సంస్థయొక్క ధార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాన దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులగుదురుగాక యని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి,
తి.తి. దేవస్థానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్ష్మావర్ఝుల కృష్ణనామక భవద్దాసేన సంగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఒర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

అద్యవచనమ్

భోభోస్సహృదయాః ఇతః పురా మయా బాలకాండ సంపుటద్వయం ముద్రాప్య ప్రకటిత మితి శ్రీమద్భిర్విదిత పూర్వమేవ.

తార్తీయీక సంపుట మప్యాయసాక్షర విన్యస్తం క్షిప్రమేవ ప్రకాశ్యతామే ష్యామీతి సమంతాత్ప్రచారితవానహం, అపినామాస్యముద్రణ విధౌ బలవతాకారణకూటేన ప్రధానతాయావసో రసమీకరణేన చ ద్రుతం లోకలోచనసమక్ష మిమం గ్రంథం విధాతుమహం నాశక్నువమిత్యహ మేవ సాపత్రపోఽభవం.

మదీయపూర్వ సంపుటద్వయపఠితవతా భక్తజనేన వరాకేఽస్మిన్న దర్శితమాశాతిరిక్తం ప్రభూతతరం గౌరవ మే వైతద్భాగముద్రాపణాయ మాం ప్రేరయామాస, దిష్ట్యా మహామహిమవతో భగవత శ్రీరామచంద్ర స్యానుకంపయా నిర్విఘ్నత్వేన మయా బహ్వపూర్వ విషయ సంయుతేయం పుస్తికాతృతీయా ప్రకాశమనాయి, పూర్వవ దయోధ్యాకాండోఽప్యయం భాగద్వయాత్మకః ప్రథమేఽస్మిన్భాగే దశరథకర్తృక రామాభిషేకమంతన మారభ్య రామవనవాస పర్యన్తకథాభాగోవర్ణితః, ఆశాస్మహే నూనమభినవేయం రచనా, భృశం యథోచిత నిషేవణేన సమ్యగ్భక్తజనేభ్యో నానావిధ ధర్మవిజ్ఞాన భక్తి వైరాగ్యాది ఫలాని ప్రాయశః ప్రత్యర్పయిష్యతీతి విశ్వసిమి. ద్వితీయ భాగోఽపి ద్రుతమేవ ప్రకటితో భవిష్యతి. అంతరేఽంతరే శరీరాస్వస్థతయా కామనానురూపం సౌందర్యం సంవిధాతు మహ మశక్నువం వా న వే త్యద్యాపి ద్వాపరోనునోతి మేహృదయం. అతఏవ యత్ర కుత్రవిద్విస్తరః ప్రమాదః కించాన్యాన్యాచయా కాపి త్రుటి రాపాతితా సైవ తు సౌందర్యేణ క్షంతవ్యా మహద్భి స్సహృదయై రితి మదీయ మిమం గ్రంథ మామూలచూడం సంపత్య మదీయ శ్రమం సఫలం కుర్వన్త్వితి చాంజలి వినయాన్వితా మదీయాభ్యర్థనా, అతఃపరం సామాజికాః ప్రమాణం

కించైతద్గ్రంథ ముద్రణస్య సహాయభూతానాం చతుర్విధ పోషక మహాశయానాం చ శ్రీరామచంద్ర ప్రసాదేన అయురారోగ్యైశ్వర్య పుత్ర పౌత్రాభివృద్ధి ర్భూయాదితి శ్రీరామచంద్రం సప్రణామం సంప్రార్థ్య విరమ్యతే.

ఇత్థం గ్రంథరచయితా

లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రి

తొలి పలుకు (అనువాదము)

ఓ సహృదయులారా! నేనింతకుఋూర్వము బాలకాండసంపుటముల రెండిటిని ముద్రింపించి ప్రకటించిన విషయము మీకందరకును దెలిసిన విషయమే. మూఁడవ సంపుటమును శీఘ్రముగ ముద్రింపించి ప్రకటింపఁ జేయుదునని యంతటను బ్రచారము చేసితిని గాని యీ సంపుటమును ముద్రించుటలోఁగొన్ని బలవత్కారణముల వల్లను బ్రధానముగా ద్రవ్యము సమకూడ నందునను శీఘ్రముగ నీ సంపుటమును భక్తజన సమక్షమునకుఁ దీసికొని రాజాలనైతినని నేనే లజ్జించుచుంటిని. నాకోరికకంటె నధికముగ నా పూర్వ సంపుటములను బఠించిన భక్తజను లల్పుఁడగు నాయందు జూపిన సదభిప్రాయ గౌరవమే నన్నీ తృతీయసంపుట ముద్రాపణమునకుఁ బురికొల్పినది

మహామహిమావంతుఁడును, భగవంతుఁడు నగు శ్రీరామచంద్రమూర్తి యనుగ్రహముచే ననేకనూతనవిషయ సమన్వితమగు నీపొత్తమును నిర్విఘ్నముగఁ బ్రకటింపఁగలిగితిని, బాలకాండమువలె నీ యయోధ్యాకాండముకూడ రెండు భాగములచే నలరారుచున్నది. మొదటిభాగమగు నీ పొత్తమున దశరథుఁడు రాముని పట్టాభిషేక విషయమై యాలోచించుట మొదలు రామ వనవాసగమన పర్యన్తము గల కథాభాగమును వర్ణించితిని. రెండవభాగము కూడ శీఘ్రమే ప్రకటిత మగును. ఈ క్రొత్తపొత్తము తనను సేవించిన భక్త జనులకు ధర్మబోధ భక్తి జ్ఞాన వైరాగ్యాది ఫలముల నవశ్యము సమర్పింపఁ గలదని విశ్వసించెదను. మధ్యమధ్య శరీరాస్వాస్థ్యమువలన నే ననుకొనినంత సౌందర్యమును గ్రంథరాజమునకు సమకూర్ప లేకపోయితినేమో యని సంశయ మిప్పటికిని నాహృదయమును గలవరపఱుచుచున్నది. కావుననే యెచ్చటనైన నతివిస్తరముగాని ప్రమాదముగాని మఱి యే యితర మైన త్రుటి సంభవించినఁ బైవానిని మహనీయులు క్షమించి గ్రంథము నామూ లాగ్రముఁ జదివి నాశ్రమను సఫల మొనర్తురుగాక యని వినయపూర్వకముగ బ్రార్థించుచున్నాఁడను ఈగ్రంథ ముద్రణకు సహాయభూతులైన చతుర్విధపోషక మహాశయులకును శ్రీరామచంద్ర ప్రసాదముచే నాయురారోగ్యైశ్వర్య పుత్త్ర పౌత్రాభివృద్ధి కలుగుగాక యని శ్రీరామచంద్రుని సప్రణామముగఁ బ్రార్థించి విరమించుకొను చున్నాఁడను.

ఇట్లు గ్రంథరచయిత

లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రి

పండితాభిప్రాయః

రామాయణకేసరీ రామాయణతీర్థేత్యాది బిరుదభూషితై ర్లక్కా వఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి భిన్నత్వారింశద్రామాయణేభ్యోఽ న్యేభ్యశ్చ పురాణే తిహాసేభ్యశ్చ, అశ్రుతపూర్వాన్ చమత్కృతిజనకాంశ్చానే కాన్కథా సన్నివేశానేకత్ర సంగృహ్య నాతివిస్తృతతయా కథాంశానా మవిచ్ఛేదాయ నిర్మితైర్మృదుమధురై రాత్మీయైశ్చ శ్లోకై స్సునిబద్ధే ఆశ్చర్యరామాయణే శ్రీమతాం శాస్త్రిణాం ముఖాదేవ కాంశ్చిద్భాగానశ్రౌషం, అన్వభూవంచ మహాంతం హర్షం. శ్రీశాస్త్రిణః రామనామ బహుధా నిరుచ్య పాండిత్య విశేషస్య బహుగ్రంథద్రష్టృత్వస్యచ సమ్యక్ఫలం సమపాదయన్. కించ కౌసల్యాయాఃరామస్య చ సంవాదేస్త్రియాః భర్తృనిదేశ మతిక్రమ్య పుత్ర మనుశాస్తు మర్హతా న భవతీతి మన్వాదిస్మృతి ప్రామాణ్యే న సమ్యగుప పాద్యంత. గ్రంథోఽయం విదుషామవిదుషాం చ ముదమాదధానః యా చ్చంద్ర దివాకరమవనీవలే విజయతామిత్యాశాస్మహే.

ఇత్థం సుజనవిధేయః

వేమూరి రామబ్రహ్మశాస్త్రి

అకిరిపల్లి వేదశాస్త్ర పాఠశాలా న్యాయవేదాంత శాస్త్రోపాధ్యాయః

(అనువాదము)

రామాయణకేసరీ రామయణతీర్థేత్యాది బిరుదాంకితులగు లక్కా వఝ్ఝుల కృష్ణశాస్త్రి గారిచే నలుబది రామాయణములనుండియు, మఱియు ఇతర పురాణేతిహాసములనుండియుఁ బూర్వమెన్నడును విని కని యెఱుంగని చమత్కారజనకములగు ననేక కథావిశేషముల నొక్కచో సంగ్రహించి మిక్కిలి విస్తృతము గాకుండఁ గథాంశములకు విచ్ఛేదము గాకుండుటకు మృదుమధురస్వకీయములగు శ్లోకములచే గూఢ నిబద్ధమైన యాశ్చర్య మాయణమందు గొన్నిభాగములను శ్రీశాస్త్రిగారి ముఖము నుండియే విని సంతసము నందితిని. శ్రీశాస్త్రిగారు శ్రీరామనామమున కనేక విధములుగ అర్థమును నిర్వచించి తమపాండిత్య విశేషమునకును, బహుగ్రంథ దర్శనమునకును, యుక్తమగు ఫలమును సంపాదించిరి. ఇదియుఁగాక కౌసల్యారాముల వాదమందు స్త్రీకి భర్త్రాజ్ఞ నతిక్రమించి పుత్త్రుని శాసించుట కర్హత లేదని మనుస్మృతి మొదలగు స్మృతిప్రామాణ్యములచేఁ జక్కఁగ నిరూపించిరి.

ఈగ్రంథము పండితులకును పామరులకును సంతోషమును గలిగించుచు నాచంద్రదివాకరముగ దేజరిల్లుగాక యని ఆశించుచున్నాను.

ఇట్లు సుజనవిధేయుఁడు

వేమూరి రామబ్రహ్మశాస్త్రి

ఆశంస

రామాయణ తీర్థేత్యాది. బిరుదాంకితై శ్రీమద్భి ర్లక్కావఝ్ఝు వేంకట కృష్ణశాస్త్రిభి స్సంగ్రథిత మాశ్చర్యరామాయణ మపూర్వాశ్చ విషయ సంశోభితం వ్యలోకయం, ఇదమిదానీంతనానాం నాగరికం మనానాం రామయణా ర్థే బహుధా జాయమానానాం విప్రతిపత్తీనాం నిరాసక ఆ స్తిక్యభావం ధర్మశ్రద్ధాం చమత్కృతివిశేషం చ సముద్భావయతీత్యత్ర కోఽపి సంశయః. అతస్సర్వేప్యాస్తిక మహాశయాః గ్రంథమిమ మాకలయ శ్రీ శాస్త్రిణాం శ్రమం సఫలం కారయంతు. సర్వథా సర్వైర్ధా శ్రూయమాణ పఠ్యమానశ్చ యావదాదిత్యం విజయతా మిత్యాశాస్మహే.

1. లంక నరసింహశాస్త్రీ, వ్యాకరణ వేదాంతశిరోమణిః. ఇమమంశ సర్వథా,
2 రెబ్బా సత్యనారాయణశాస్త్రీ, అమోదయామి

న్యాయశాస్త్రవిచక్షణః. జగ్గయ్య పేట బోర్డు హైస్కూల్ పండితః.

(అనువాదము)

రామాయణతీర్థేత్యాది బిరుదభూషితులగు లక్కావఝ్ఝుల వేంకట శాస్త్రిగారిచే సంగ్రథితమును నపూర్వాశ్చర్య విషయ సంశోభితము నాశ్చర్యరామాయణమును జూచితిమి. ఈగ్రంథరాజము నాగరికమ్మన్యులకు అధునాతనులకు రామాయణ విషయమై పుట్టుచున్న విప్రతిపత్తులను పరిశీలించుటయందును ఆ స్తిక్యభావమును ధర్మశ్రద్ధను చమత్కృతి విశేషములనుగూడ గల్పించుటయందును సమర్థమైనదనుటకు సందియ మేమాత్రము లేదు. కాన నెల్ల యాస్తిక మహాశయులు నీ గ్రంథమును బఠించి శాస్త్రిగారి శ్రమను సఫలమును జేయుదురుగాక! ఎల్లప్పుడు నెల్లరచే వినంబడుచుఁ జదువఁబడుచు నీగ్రంథ మాచంద్రతారకముగ విజయము బొందునుగాకయని కోరుచున్నాము.

1. లంక నరసింహశాస్త్రి వ్యాకరణ వేదాన్తశిరోమణి
2. రెబ్బా సత్యనారాయణశాస్త్రి, ఆంధ్రోపాధ్యాయులు

జగ్గయ్యపేట బోర్డుహైస్కూలు

ఆశంసా పద్యములు

శా. లక్ష్మావర్ఘుల కృష్ణశాస్త్రి కృతమై లావణ్యపుం దీవియై
వాక్కల్యాణికిఁ గూర్మిపేర్మి చెలియై వాల్మీకి ముఖోద్ధృత
ప్రాక్కావ్యంబులకెల్లఁ దోడగుచు విశ్వస్తోత్ర పాత్రైకమై
జిక్కంగూర్పఁగనైన రామకృతి యాశ్చర్యాత్మకం బై తగున్. 1

ఉ. రాముని కావ్యకన్యయట రాముని భక్తుడు కృష్ణశాస్త్రియే
ప్రేముడి వ్రాసినాడట వివేకగుణాఢ్యులు మెచ్చు భూమిపై
రాముని కావ్యసంతతుల రమ్యతరంబగు నర్ధభాగమున్
శ్రీమదశేష ధర్మములఁ జేరిచి దానిని నెన్నఁజెల్లదే. 2

చ. తరణికులాబ్ధి చంద్రుడగు తారకనాముని సచ్చరిత్రమున్
వరకవి పండితుండు నయి వ్రాసిన వేంకటకృష్ణశాస్త్రి గా
రరుదు ఘటించినారు మదిహర్షము నెంతయు సంఘటిల్లి న
ప్పరమ పవిత్రుఁ దత్కృతిని వారల సంతతి రాముఁడేలుతన్. 3

ఇట్లు తమవిధేయుడు

అష్టావధాని దాశరథిచరిత్ర భగవద్గీతాద్యనే కాంధ్రగ్రంథరచయిత

రెటైర్డు బోర్డు హైస్కూల్ పండితులు

అబ్బరాజు హనుమంతరాయశర్మ సాకయా

విషయసూచిక

సర్గ	విషయము	పుట
1.	యుధాజిత్తు భరతునిఁ దనపురమునకుఁ దీసికొనివెళ్లుట - బ్రహ్మచే నాజ్ఞాపింపబడి నారదు డయోధ్య కేతెంచుట - రామనారదుల సంభాషణము - బ్రహ్మ చెప్పిన సూచనలను రామునితో జెప్పి నారదుడు స్వర్గమున కేగుట.	1-8
2.	రాముని గుణవర్ణనము-దశరథుడు రామునకుఁ బట్టాభిషేకము చేయ సంకల్పించి సామంతరాజుల నాహ్వానించుట-వారలు తమ యభిమతము నామోదించుట - ముహూర్తనిశ్చయము.	9-23
3.	దశరథుడు రామునిఁ బిలిపించి యభిషేకవార్తను జెప్పుట. కౌసల్య తనకు రాముని పట్టాభిషేక శుభ వార్తను జెప్పిన రామమిత్రులకు సంతసముతో సువర్ణాభరణాదుల నిచ్చుట. రాముఁడు తండ్రి యనుజ్ఞ గైకొని కౌసల్యయొద్దకు వచ్చి తన పట్టాభిషేకవార్తను జెప్పుట.	24-32
4.	వసిష్ఠుఁడు రాముని సమీపమున కేగి యభిషేక పూర్వదిన కృత్యములను జెప్పి దశరథునియొద్దకు వెళ్ళుట. దేవతలు రాముని పట్టాభిషేకమునకు విఘ్నము నాచరింప సరస్వతిని మంథరాకైకేయీలయందుఁ బ్రవేశింపుమని ప్రార్థించి పంపుట.	33-38
5.	మంథర, పురాలంకారాదులకుఁ గారణము నాలోచించుచుండ, మఱియొక దాసి రాముని పట్టాభిషేకవార్తను జెప్పుట. మంథరాపూర్వ జన్మవృత్తాంతము. మంథరా కైకేయిల సంభాషణము మంథరా దుర్బోధనముచే కైకేయి క్రోధాగారమును బ్రవేశించుట.	39-54

6. దశరథుడు సంతోషావిష్టుడై రామపట్టాభిషేక వార్తను గైకేయికిఁ జెప్పుట కామె భవనమున కేగి, యామె క్రోధాగారమును బ్రవేశించినదని తెలిసికొని యచ్చటి కేగుట. కైకను కోపకారణము నెన్ని విధములుగ నడిగినను నామె సమాధాన మీయనందున రామునిమీద శపథముచేసి యామె యభీష్టము నెరవేర్ప దశరథుడు మాట యిచ్చుట, కైకేయి తన వరములను వెలిబుచ్చుట, దశరథవిలాపము. కైకేయి, పూర్వగాథల చెప్పుచు సత్యము నతిక్రమింపవద్దని చెప్పుట. 55-71

7. ప్రాంతఃకాలమున శిష్యపరివృతుడై వసిష్ఠుడు దశరథ గృహమునకు వచ్చుట. వసిష్ఠుని రాక సుమంత్రుడు దశరథున కెరిగింపఁబోవుట. కైకేయి సుమంత్రునితో రామునిఁదీసికొని రమ్మని చెప్పుట. సుమంత్రుడు శ్రీరాముని దోడ్కొనివచ్చుట. శ్రీరాముడు తండ్రికి నమస్కరించుట. తనను నభినందింపకయున్న తండ్రియొక్క కోపకారణమును కైకేయిని నడుగుట. కైక రామునకుఁ దన వరముల సంగతి చెప్పుట. తండ్రిని సత్యవంతునిఁ జేయ రాముడు సంకల్పించుట. తండ్రి యనుజ్ఞ నొంది శ్రీరాముడు కౌసల్యాగృహమునకు వచ్చుట. 72-85

8. రాముడు కౌసల్యాసమీపమునకు వచ్చుట. కౌసల్య రాముని గూర్చుండ నియోగింప రాముడు తనవనవాసమును నామెతో జెప్పుట. కౌసల్యావిలాపము, కౌసల్యకు రాముడు ధర్మములను బోధించుట. రామకౌసల్యాసంభాషణము, లక్ష్మణాగ్రహము. దైవము ప్రబలమని రాముడు చెప్పుట. పౌరుషము దైవముకంటె ప్రబల మైనదని లక్ష్మణుడు చెప్పుట. దైవపౌరుషముల ప్రాబల్యానిర్ణయము, రాముడు కౌసల్యను దనకు మంగళమును జేయుమని ప్రార్థించుట, కౌసల్య రామునకు మంగళములను జేయుట. 86-104

9. రాముడు సీతాసమీపమునకు వచ్చి తన వనవాసమును జెప్పుట. సీతారాముల సంభాషణము, సీత తనను వనమునకుఁదీసికొని

పోవలసినదిగా రాముని బ్రార్థించుట, వనవాసమునందలి కష్టములను రాముడు సీతతో జెప్పుట, సీత స్త్రీకి భర్త్రనుసరణ మవశ్యకర్తవ్యమని దృష్టాంత పూర్వకముగ జెప్పుట, తుదకు రాముడు సీతావనవాసము నంగీకరించుట, లక్ష్మణుడు రాముని పాదములను బట్టుకొని తనవనవాసము నంగీకరింపుమని ప్రార్థించుట, లక్ష్మణుని దనవెంట దీసికొనిపోవ రాము డంగీకరించుట. 105-125

10. లక్ష్మణుడు రామాజ్ఞచే వసిష్ఠపుత్రుని౯ దీసికొని వచ్చుట. వసిష్ఠపుత్రునకు సీతారాములు తమ స్వర్ణరత్నాభరణాదుల నిచ్చుట. బ్రాహ్మణులకును సేవకులు మొదలగు వారికిని౯ దనద్రవ్యమును రాముడిచ్చి సంతోషపరచుట,సీతా రామ లక్ష్మణులు దశరథగృహమునకు౯ బాదచారులై పురవీథులవెంట బయలుదేరుట, పౌరుల హాహాకారము. 126-135

11. సీతారామలక్ష్మణులు ముగ్గురును దశరథుని గృహమును బ్రవేశించుట, రాముడు తమకనుజ్ఞను తండ్రిని వేడుట. దశరథమూర్ఛ. అంతః పుర స్త్రీవిలాపము. సుమంత్రుడు కైకేయిని దూషించుట, సిద్ధార్థుడు కైకకు హితబోధ చేయుట. 136-147

12. కైక సీతారామలక్ష్మణులకు నారచీరల నిచ్చుట, రాముడు పిత్రాదులకు౯ బ్రదక్షిణము చేసి యనుజ్ఞను వేడుట శ్రీరామసుమిత్రా సంభాషణము. లక్ష్మణుడు సుమిత్రను దన వనవాసమున కనుజ్ఞను వేడుట. సుమిత్ర లక్ష్మణునకు హితబోధము చేయుట. 148-168

ఆశ్చర్య రామాయణే

అయోధ్యాకాండే ప్రథమభాగః

ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్।
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్॥

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్.
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్।
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః।
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే॥

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు॥

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్య రామాయణే

అయోధ్యాకాండే ప్రథమభాగే ప్రథమస్సర్గః

అయోధ్యాకాండ ప్రథమభాగమున ప్రథమసర్గము

[1]శ్రీ భద్రాచల వాసాయ పితృవాక్పాలకాయ చ,
సీతాలక్ష్మణయుక్తాయ రాఘవాయ నమోఽస్తు తే. 1

పితృవాక్య పరిపాలకుఁడును, సీతాలక్ష్మణ సమేతుఁడు నగు శ్రీభద్రాద్రి రామునకు నా నమస్కారమగుఁగాక!

ఋషయ శ్శౌనకాద్యా స్తే కథా మానంతరీం శుభామ్,
శ్రోతుం సమీహయా సూతం పప్రచ్ఛు ర్వినయాన్వితాః. 2

శౌనకాది మహర్షులు అనంతర కథావృత్తాంతమును వినుటకు గుతూహలము కలవారలై వినయ పూర్వకముగా సూతునిఁ గ్రింది విధముగఁ బ్రశ్నించిరి.

సూత నశ్శ్రావయిత్వా త్వం బాలకాండకథాం శుభామ్,
కృతార్థానకరోః పశ్చాత్కథాం శ్రావయ నస్త్వరమ్. 3

ఓ సూతుఁడా! నీవు బాలకాండ కథను మాకు వినిపించి మమ్ములనుఁ గృతార్థులనుగాఁ జేసితివి. అనంతర కథా వృత్తాంతమును మాకు శీఘ్రముగా వినిపించుము. (అని మహర్షులు కోరిరి.)

ఇతి శౌనకముఖ్యై స్త దృషిభిః ప్రార్థితో ఽనఘః,
అనంతరీం కథాం వక్తుం సూత స్తేషాం ప్రచక్రమే. 4

ఇవ్విధముగ శౌనకాది మహర్షులచేఁ బ్రార్థింపఁబడి సూతుఁడు వారల కనంతర కథాభాగమునుఁ జెప్ప నారంభించెను.

---

1. కవిః

యుధాజిన్నామ కైకేయి భ్రాతా ఒయోధ్యా మథాఒగతః,
రాజ్ఞా సంపూజితస్సమ్య గ్ప్రాహ తం భూపతిం వచః. 5

కైకేయికి సోదరుఁడైన 'యుధాజిత్తు' అను రాజు అయోధ్యా పురమునకు వచ్చి దశరథునిచే సన్మానింపఁబడి యా దశరథునితో నిటులఁబలికెను.

దౌహిత్రం వీక్షితుం రాజన్ పితా మమ సమీహతే,
భరతం మత్పురీం నేతు మనుజ్ఞాం దేహి సత్వరమ్. 6

ఓ రాజా! నా తండ్రి తన మనుమఁడగు భరతునిఁ జూడఁగోరు చున్నందున మా పట్టణమునకు భరతునిఁ దీసికొని పోవుట కనుజ్ఞ నిమ్ము. (అని యుధాజిత్తు వేడెను)

ఇత్యుదీరిత మాకర్ణ్య రాజా స్నేహసమన్వితః,
ప్రేషయామాస భరతం శత్రుఘ్నానుసృతం తతః. 7

తన బావమరిదియగు యుధాజిత్తుని మాటను దశరథుఁడు విని ప్రేమచే భరతుని కేకయ రాజ పత్తనమునకుఁ బంపెను. శత్రుఘ్నుఁడును భరతుని ననుసరించి వెళ్లెను.

మాతామహగృహం గత్వా భరత స్త్వనుజాన్వితః,
సంలాలితః కేకయేనావసత్తత్ర ముదా చిరమ్. 8

భరతుఁడు శత్రుఘ్న సహితముగా మాతామహుని గృహమునకు వెళ్లి యతనిచే లాలింపఁబడుచు సంతసముతోఁగొంతకాల మచ్చటనే యుండెను.

పితుర్దశరథస్యాథ మాతౄణాం చ సుసేవయా,
అతనోతి ముదం రామ స్సానుజో భవనే స్థితః. 9

అనంతరము రామచంద్రమూర్తి లక్ష్మణునితోఁగూడ గృహము నందుండి తండ్రియగు దశరథునకును, తల్లులకునుఁ బరిచర్యచే సంతోషమును కలుగఁజేయుచుండెను.

కదాచిదథ దేవర్షి ర్బ్రహ్మణా ప్రేరితో ఒనఘః,
సమాగాన్నారదో ఒయోధ్యాం రామదర్శనతత్పరః. 10

అనంతర మొకానొకప్పుడు నిష్కలంకుఁడగు నారద మహర్షి బ్రహ్మచే బంపఁబడి రామదర్శనార్థమై యయోధ్యాపురమునకు వచ్చెను.

దేవర్షి ర్నారదస్సోఽపి దృష్ట్వాఽయోధ్యాం పురీం శుభామ్,
బహుధా చింతయామాస స్వాత్మన్యేవం పురీం ప్రతి. 11

దేవర్షియైన యా నారదుడు శోభస్కరమైన యా సాకేతపురమునుఁ జూచి తనమనమునందనేక విధములుగ నాలోచింపఁదొడగెను.

అయోధ్యేయం పురీ మేధ్యా పురీ దుష్కృతిదుర్లభా,
కస్య సేవ్యా చ నాయోధ్యా యస్యాం సాక్షాద్ధరిస్స్వయమ్. 12

ఈ యయోధ్యాపురమునందు శ్రీహరి సాక్షాత్తుగ నవతరించుటచే బవిత్రమై యీ పట్టణ మలరారుచున్నది. పాపులకు దుర్లభ మైనది.కాన నీ యయోధ్యాపుర మెవ్వరికి సేవ్యము కాదు? (అందరకును సేవ్యమని భావము)

సరయూతీరమాసాద్య దివ్యా పరమశోభనా,
రారాజతే స్వర్గపురీ యథాఽయోధ్యా పురీ త్వియమ్. 13

సరయూనది యొడ్డున మిక్కిలి శోభస్కరమై యున్న యీ యయోధ్యాపురము స్వర్గపురమువలెఁ బ్రకాశించుచున్నది.

*విచార్యమాణేఽయోధ్యేయం పురీ మూర్తిత్రయాత్మికా,
సర్వోపపాతకై ర్యుక్తై ర్బ్రహ్మ హత్యాది పాతకైః,
న యోద్ధుం శక్యతే యస్మాత్తా మయోధ్యాం ప్రచక్షతే. 14½

*విచారింపగా నీ యయోధ్యాపురి మూర్తిత్రయాత్మకమైన దని (బ్రహ్మ విష్ణు శివాత్మక మైనదని) చెప్పనొప్పును. బ్రహ్మహత్యాది మహాపాతకముల చేతను నుపపాతకముల చేతను యుద్ధము చేయ శక్యము కానిది కాన "అయోధ్య యని చెప్పబడుచున్నది. (అనగా బ్రహ్మహత్యాది మహాపాతకములను నశింప చేయునది యని భావము)

---

* స్కాందే "అకారో బ్రహ్మాచ ప్రోక్తం యకారో విష్ణురుచ్యతే,
ధకారో రుద్రరూపశ్చ అయోధ్యానామ రాజతే." ఇతి.

* స్కాంద పురాణమునఁగూడ నిటులనే అయోధ్య మూర్తిత్రయరూపమని వర్ణింపఁబడినది. (ఎట్లన) అయోధ్యయను శబ్దములో అకార, యకార, ధకారములు మూడు వర్ణములున్నవి. అకారమునకు బ్రహ్మయని యర్థము. యకారమునకు విష్ణువు అని యర్థము. ధకారమునకు రుద్రుఁడు అని అర్థము ఇవ్విధముగా బ్రహ్మవిష్ణు రుద్ర రూపమూర్తి త్రయాత్మక మైనదిగాన అయోధ్యయని చెప్పఁబడుచున్నది యని.

విష్ణోస్సుదర్శనే చక్రే స్థితా పుణ్యకరీ క్షితౌ,
కేన వర్ణయితుం శక్యాఽయోధ్యేయం దేవసంశ్రితా. 15½

సమస్త దేవతలచే నాశ్రయింపఁబడినదై పుణ్యప్రదమై యున్న యీ యయోధ్యాపురము ప్రళయకాలమునందు విష్ణుమూర్తి యొక్క సుదర్శన చక్రమునందు నిలుపబడినదై ప్రళయము లేని దగుచున్నది. ఇట్టి పురమును నెవ్వఁడు వర్ణింపఁగలడు? (వర్ణింప లేడని భావము)

అస్యామనారతం సమ్యగుత్సవాస్సంభవంతి చ,
సర్వేఽప్యానంద సంయుక్తా స్సర్వ సంపత్తి సంయుతాః. 16½

ఈ యయోధ్యా పురమునందు నిత్యోత్సవములు జరుగుచుండును. ఈ పురములో నందరును మహానందముతోనున్న వారలును సర్వసంపదలతోఁ దులఁ దూగుచున్న వారలు నై యుండిరి.

ఏతాదృశపురీ దృష్టిభాగ్యం మేఽభవదిత్యలమ్,
నారదో ముదితస్స్వాంతే రామమందిరమాయయౌ. 17½

ఇట్టి యయోధ్యాపురమునుఁ జూచు భాగ్యము నాకు గలిగినదియని నారదుఁడు మహానందమునుఁ బొందుచు రామమందిరమునకు వచ్చెను.

శుద్ధస్ఫటిక సంకాశం శరచ్చంద్ర మివామలమ్,
అతర్కితాగతం దేవమునిం వీక్ష్య స రాఘవః.
సింహాసనాత్సముత్థాయ సహసా విహితాంజలిః,
సీతయా సహితో భక్త్యా నత్వా సంపూజ్య చాహ తమ్. 18-19½

పరిశుద్ధమైన స్ఫటికమువలెను శరత్కాలమునందలి చంద్రుని వలెను నొప్పుచున్న వాడును, ఊహింపఁ బడకుండగ నాకస్మికముగ దన గృహమునకు విచ్చేసినవాడునగు దేవర్షియైన నారదుని రామచంద్రమూర్తి చూచి సింహాసనమునుండి లేచి వెంటనే చేతులు జోడించి సీతాదేవితోఁగూడ నమస్కరించి పూజించి నారదునితో నిటులఁ బలికెను.

1సంసారిణాం మునిశ్రేష్ఠ దుర్లభం తవ దర్శనమ్,
అస్మాకం విషయాసక్త చేతసాం నితరాం మునే. 20

1అ॥ రా॥

ఓ నారదమహాముని! విషయాసక్తులమును, సంసారులము నగు మా బోంట్లకు నీదర్శనము కడుదుర్లభము కదా?

అవాప్తం మే పూర్వజన్మకృత పుణ్యమహోదయైః,
సంసారిణాఽపి హి మునే లభ్యతే సత్సమాగమః. 21½

నాపురాకృత పుణ్యావిశేషముల వలన నీ దర్శనమిపుడు నాకు లభ్యమైనదని తలచెదను. సంసారములో నుండు వారలకును బూర్వపుణ్య విశేషమువల్లను సత్సహవాసము లభ్యమగుచుండును.

అత స్త్వ ద్దర్శనాదేవ కృతార్థోఽస్మి మునీశ్వరః,
కిం కార్యం తే మయా కార్యం బ్రూహి తత్కరవాణి భోః 22½

ఓ మునిశ్రేష్ఠా! నీ దర్శనముచే నేను కృతార్థుడనైతిని. నావలన గాదగిన కార్యమిద్దియో యనుగ్రహించి చెప్పుము. నేను దానినిఁ జేయుటకు సిద్ధముగా నుంటిననియె.

అథ తం నారదోఽప్యాహ రాఘవం భక్తవత్సలమ్,
కిం మోహయసి మాం రామ! వాక్యైర్లోకానుసారిభిః. 23½

అనంతరము నారదుఁడును భక్తవత్సలుఁడైన యా రామునితో నిటులఁ బలికెను. ఓ రామచంద్రా! లోకానుసారములగు మాటలచే నన్నెందుకు మోహపెట్టెదవు? (మోహ పెట్టకు మని భావము)

సంసార్యహమితి ప్రోక్తం సత్యమేత త్త్వయా విభో!
జగతామాదిభూతా యా సా మాయా గృహిణీ తవ,
త్వత్సన్నికర్షాజ్జాయంతే తస్యాం బ్రహ్మాదయః ప్రజాః,
త్వదాశ్రయా సదా భాతి యా మాయా త్రిగుణాత్మికా. 24-25½

ఓ రామచంద్రా! నేను సంసారిని అని నీవు చెప్పిన మాట సత్యము. జగముల కెల్ల నాదియైన యే మాయాశక్తి కలదో, అది నీ భార్యయై యున్నది. నీ సంబంధమువల్లను ఆమాయయందు బ్రహ్మాదులు పుట్టుచుందురు. సత్త్వరజస్తమో గుణాత్మకమైన యా మాయ నిన్నాశ్రయించుకొని యొప్పుచున్నది. (అనగా మాయాశక్తి నీకు భార్యగా నుండుట వలన నీవుకూడ సంసారివి యను మాట నిజము.)

లోకే స్త్రీ వాచకం యావత్తత్సర్వం జానకీ శుభా,
పున్నామవాచకం యావత్తత్సర్వం త్వం హి రాఘవ. 26½

లోకములో స్త్రీ వాచక మంతయు సీతయును, పురుషవాచక మంతయు నీవు నై యున్నారు.

తస్మాల్లోకత్రయే దేవ యువాభ్యాం నాస్తి కించన,
త్వత్పాదభక్తియుక్తా యే ముక్తి భాజస్త ఏవ హి. 27½

కాన లోకత్రయమునందున మీ యిర్వురికంటె వేఱుగు వస్తువు లేదని చెప్పవచ్చును. ఓ రామా! నీ పాదారవిందములయందు భక్తి కలవారలు ముక్తి నొందుటకు సందియము లేదు.

అహం త్వద్భక్తభక్తానాం తద్భక్తానాం చ కింకరః,
అతో మామనుగృహ్ణీష్వ మోహయస్వ న మాం ప్రభో. 28½

ఓ రామచంద్రప్రభూ! నేను నీదాసానుదాసులకుఁ గింకరుఁడను. ఇట్లు పరంపరచేనైనను నీ దాసుఁడ నగుట వలన నీ మాయచే నన్ను మాత్రము మోహ పెట్టకుము.

త్వన్నాభికమలోత్పన్నో బ్రహ్మా మే జనకః ప్రభో!
అతస్తవాహం పౌత్రోఽస్మి భక్తం మాం పాహి రాఘవ! 29½

ఓ రామచంద్రప్రభూ! నీకును నాకును నొకవిధమైన బంధుత్వము కూడ కలదు. (అది యేదనగా) నా తండ్రియగు బ్రహ్మదేవుడు నీ నాభికమలమునందుఁ బుట్టుటవలన నా తండ్రికి నీవు తండ్రివి, ఈ కారణముచే నీకు నేను మనుమఁడను, దాసుఁడను బంధువునైయున్న నన్ను నీవు కాపాడుచుండుము.

ఇత్యుక్త్వా బహుశో నత్వా స్వానందాశ్రుపరిప్లుతః,
ఉవాచ వచనం రామ బ్రహ్మణా చోదితోఽ స్మ్యహమ్. 30½

ఇవ్విధముగ నారదుఁడు చెప్పి యనేక వందనములు రామునకుఁజేసి యానంద బాష్పములచేఁదడుపఁబడుచు నివ్విధముగ తిరిగి రామునితోఁ బలికెను. ఓ రామచంద్రా! నేను బ్రహ్మదేవునిచేఁ బ్రోత్సాహింపఁబడి నీయొద్దకు వచ్చితిని.

రావణస్య వధార్థాయ జాతో౽సి రఘుసత్తమ;
ఇదానీం రాజ్యరక్షార్థం పితా త్వామభిషేక్ష్యతి. 31½

బ్రహ్మదేవుడు నీకుఁ జెప్పుమనిన వృత్తాంతమునుఁ జెప్పెదను, వినుము. ఓ రామచంద్రా! నీవు రావణ సంహార నిమిత్తము అవతరించితివి. ఇప్పుడు నీతండ్రియగు దశరథుడు రాజ్యపరిపాలనమునకై నీకు పట్టాభిషేకము చేయఁబోవుచున్నాడు.

యది రాజ్యాభిసంసక్తో రావణం న హనిష్యసి,
ప్రతిజ్ఞా యా కృతా పూర్వం భూభారహరణే త్వయా,
విఫలా సా భవేత్తస్మాత్సత్యం త్వద్వచనం కురు. 32-33

నీవు రాజ్యసంసక్తుఁడవై రావణుని సంహరింపనిచో పూర్వమునందు భూభారమునుఁ దొలగింపఁజేసెదనని నీవు చేసిన ప్రతిజ్ఞ విఫలమగును, కాన నీ వాక్యమును సత్యమునుగాఁ జేసికొనుము (అని బ్రహ్మదేవుఁడు నీకుఁ జెప్పుమని తన్నుఁ బంపెనని నారదుఁడు రామునితోఁ జెప్పెను.)

శ్రుత్వైతద్గదితం రామో నారదం ప్రాహ సస్మితమ్
శృణు నారద! మే కించిద్విద్యతే౽విదితం క్వచిత్,
ప్రతిజ్ఞాతంచ యత్పూర్వం కరిష్యే తన్న సంశయః.
కింతు కాలానుసారేణ తత్తత్ప్రారబ్ధసంక్షయాత్,
హరిష్యే సర్వభూభారం క్రమేణాసురమండలమ్. 34-35½

రామచంద్రమూర్తి నారదుడు చెప్పిన వాక్యములను విని మందహాసము చేయుచు నిటులఁ బలికెను. ఓ నారదా! నీకుఁ దెలియని విషయము లేదు. నేను పూర్వము ప్రతిజ్ఞచేసిన, విధముగనే చేయుదును. సందియము లేదు. కాలానుసారముగా నాయా రాక్షసుల ప్రారబ్ధము క్షీణించినంతనే క్రమముగ రాక్షసమండలమును సంహరించి భూభారము నంతను హరింపఁజేయుదును. ప్రారబ్ధమనగాఁ బ్రకృత జన్మమున ననుభవించుట కేర్పడిన కర్మఫలము. ప్రారబ్ధము అనుభవించి తీరవలయును.

రావణస్య వినాశార్థం శ్రుతం గంతా౽స్మి కాననమ్.
చతుర్దశసమాస్తత్ర హ్యుషిత్వా మునివేషధృక్,
సీతామిషేణ సకులం నాశయిష్యామి రావణమ్. 36-37

రావణ సంహారమునకై తొందరగనే నేమను దండకారణ్యమునకు వెడలుదును. మునివేషముతో పదునాలుగు సంవత్సరములు దండక వనమున నచ్చటచ్చటనుండి సీతా మిషచే రావణుని సమూలకముగ నశింపజేయుదును.

ఏవం రామేణ కథితో నారదోఽపి ముదం గతః,
ప్రదక్షిణత్రయం కృత్వా తదనుజ్ఞామవాప్య చ,
బ్రహ్మలోకం గతస్సర్వం బ్రహ్మణే ప్రాహ వై పునః. 38½

ఈ ప్రకారముగ రామచంద్రమూర్తి చెప్పగా నారదుఁడు సంతోషము నొంది మూఁడు ప్రదక్షిణములు చేసి యారాముని యనుజ్ఞ నొంది బ్రహ్మలోకమునకు వెళ్ళి జరిగిన వృత్తాంతము నంతను బ్రహ్మదేవునకుఁ జెప్పెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
ప్రథమ సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యా కాండమున
ప్రథమభాగమున మొదటిసర్గము ముగిసినది.

ద్వితీయ సర్గః - రెండవసర్గ

[1]చతుస్సుతానాం మధ్యే ఽభూద్రాజా దశరథో ఽధికమ్,
గుణాభిరామే శ్రీ రామే క్రమాత్స్నేహపోషవాన్. 1

దశరథుఁడు తననల్వురి కుమారులలో రాముఁడు మిక్కిలి సుగుణాభిరాముఁడుగా నున్నందున నతనియందు విశేషప్రేమ కలవాఁడై యుండెను.

[2]సదా రామః ప్రశాంతాత్మా మృదుపూర్వం చ భాషతే,
ఉచ్యమానో ఽపి పరుషం నోత్తరం ప్రతిపద్యతే. 2

రాముని యందలి సుగుణ సంపదయే చెప్పఁబడుచున్నది. రామచంద్రమూర్తి యెల్లప్పుడు శాంతస్వభావము గలవాఁడును మృదువుగ మాట్లాడువాఁడునై యుండెను. ఇతరు లెవ్వరైనను రాముని గూర్చి కఠినముగ మాట్లాడినను రాముఁడు మాత్రము మృదువుగనే సమాధానము చెప్పును, కాని కఠినముగ సమాధానము చెప్పువాఁడు కాదు.

కథంచి దుపకారేణ కృతేనై కేన తుష్యతి,
స స్మరత్యపకారాణాం శతమప్యాత్మవత్తయా. 3

మఱియు రాముఁడు ఇతరులు చేసిన యెంత చిన్న యొక యుపకారము చేతనైనను సంతోషించును. ఇతరులు తనకనేకములైన యపకారములు చేసినను మనోనిగ్రహము గలవాఁడగుటచే వానినన్నిటిని నప్పుడే మరచును కాని స్మరింపదు.

*శీలవృద్ధై ర్వయోవృద్ధై ర్జ్ఞానవృద్ధైశ్చ భాషతే,
సజ్జనైః కథయన్నాస్తే అస్త్రయోగ్యాంతరేష్వపి,
అనురక్తః ప్రజాభిశ్చ ప్రజాశ్చాప్యనురంజతే. 4½

---

* శీల వృద్ధై స్సదాచారపరిపూర్తైః వయోవృద్ధైః వయః పరిపాకేన వృద్ధైః జ్ఞానవృద్ధైః లౌకిక వైదిక విషయక జ్ఞానపరిపూర్తైః సజ్జనైరిత్యత్ర త్రయాణాం విశేష్యత్వేన ప్రత్యేకం సంబధ్యతే అస్త్రయోగ్యాంతరేష్వపి-అస్త్రాభ్యాసావకాశేషు అపీత్యర్థః సజ్జనసల్లాపానర్హ కాలేష్వపి సల్లాపో ద్యోత్యతే. తదితరకాలే సజ్జనసల్లాపస్య కైముతికన్యాయసిద్ధతా చ. కథయన్నా స్తేతి సల్లాపాన్ కుర్వం స్తిష్ఠతి నఖల్విత్యర్థః. కథనస్య తత్సత్తాహేతుత్వోక్త్యా తత్కథనాభావే సత్తయా అనర్హాయత్వం గమ్యతే. హేత్వర్థే శతృప్రత్యయః.

1కవిః 2 వా.రా.

* మఱియు రాముఁడు అస్త్రాభ్యాసాది కాలములయందుఁగూడ శీల వృద్ధులు, వయో వృద్ధులు, జ్ఞాన వృద్ధులు నగు సజ్జనులతో సంభాషించును. మఱియు ప్రజలచేఁ బ్రేమింపఁబడిన వాఁడును, ప్రజలనుఁ బ్రేమించు వాఁడునై యుండెను.

**అభియాతా ప్రహర్తా చ సేనానయవిశారదః,
అప్రధృష్యశ్చ సంగ్రామే సేంద్రైరపి సురాసురైః. 5½

రాముడు శత్రువుల నెదుర్కొనువాడును, ప్రహరణము జేయువాడును, సేనలను నడుపుటయందు సమర్థుడును, మహేంద్రుని సహితముగ సురాసుర లేకమయినను యుద్ధమునందు వారలచే జయింపశక్యము కాని వాడునైయుండెను.

1ఏతాదృశగుణం జ్యేష్ఠం సుతజ్యేష్ఠం చ రాఘవమ్,
కదాఽభిషిక్తం ద్రక్ష్యామి జరోత్ప్రాతార్త్రిమానహమ్.
ఇతి సంచింత్య మనసి సమాహూయ గురుం తతః,
వసిష్ఠం స్వకులాచార్యం సంపూజ్యేదం నృపోఽబ్రవీత్. 6-7½

---

* శీలవృద్ధులనగా సదాచార పరిపూర్ణు లనియు, వయోవృద్ధులనగా వయస్సుచేఁ బెద్దవారనియు, జ్ఞానవృద్ధులనగా లౌకిక వైదిక విషయక జ్ఞానపరిపూర్ణులనియు నెరుగవలయును. సజ్జను లనునది శీలవృద్ధులు మొదలగు మువ్వురకు విశేష్యముగాఁదెలిసికొనవలయును.

అస్త్రాభ్యాసాది కాలములయందును - అని చెప్పుటచే సజ్జన సల్లాపముల కనర్హమగు కాలములంయందే సజ్జన సల్లాపము చేయుచుండ తదితరకాలమునందు సజ్జన సల్లాపము కైముతిక న్యాయసిద్ధము (అనగా సజ్జనసల్లాపము చేయువాడని చెప్పున దేమి యనిభావము) సంభాషించుచుండు ననుటచే సజ్జనులతో కలిసి యున్నంతవరకు సల్లాపములు చేయుచునే యుండుననియు సూచిత మగుచున్నది.

**అభియాతా - శత్రుభిః స్వదేశాగమన పర్యంతం న ప్రతీక్షతే. కింతు యత్ర శత్రురుద్ధతః ,తత్ర స్వయమేవ గచ్ఛతి. ప్రహర్తా చ ప్రహారమపేక్ష్య న ప్రహరతి, కిం తు ప్రథమం స్వయమేవ ప్రహరతి. సేనానయవిశారదః-పరదురవగాహ సేనాప్రాపణసమర్థ ఇత్యర్థః. సేనాసన్నివేశ విశేషదర్శనాదేవ పరాజితాఽపి సేనా యథా యుద్ధాయాభిముఖం ప్రవర్తతే, శత్రవోఽపి పలాయంతే, తథా కర్తుం సమర్థ ఇత్యర్థః. సేంద్రైరపి సురాసురైరిత్యనేన సురాసురాః పరస్పరం శాత్రవం విహాయ యది సర్వే మిళితాః తైరప్యప్రధృష్యః.

---

1 కవిః

ఇట్టి గుణములచే జ్యేష్ఠుడు (శ్రేష్ఠుడగు) సుతజ్యేష్ఠుడును (అనగా జ్యేష్ఠపుత్రుడును) అగు రామునకు ఎప్పుడు పట్టాభిషేకము చేసి చూడగలనోయని వృద్ధుడును, దుశ్శకునములు గలవాడు నగు దశరథుడు మనమునందు విచారించి వెంటనే కులగురువగు వసిష్ఠుని పిలిపించి పూజించి యీ క్రింది వాక్యమును పలికెను.

భగవాన్నామమఖిలాః ప్రశంసంతి ముహుర్ముహుః,
కించ మే దివి చాకాశే దృశ్యంతే ఽచిరకాలతః,
*దుర్నిమిత్తాని భగవన్దుస్స్వప్నాని గురో మయా,
తస్మాజ్జ్యేష్ఠం సుతం కర్తుమభిషిక్తమహం ప్రియమ్,
త్వదాశయమహం వేత్తు మిచ్ఛామి మునిసత్తమ! 8-10

** శత్రువులను నెదుర్కొను వాడు - అనుటచే శత్రువులు తన ప్రదేశమునకు వచ్చు వరకు నిరీక్షించువాడు కాడనియు, నెచ్చట శత్రువులు ప్రబలులై యుందురో అక్కడకు స్వయముగాం బోవువాడనియు సూచింపఁబడుచున్నది. ప్రహరణము చేయువాడనుటచే - శత్రువు యొక్క ప్రహరణము (కొట్టడము) నపేక్షించి కొట్టువాడు కాడనియు, ముందుగా తానే ప్రహరణముం జేయువాడనియు సూచిత మగుచున్నది. సైన్యము నడుపుటయందు సమర్థుడనుటచే, శత్రువులకు దురవగాహ మగునటుల సైన్యమును నడిపించుటయందు సమర్థుడని యర్థము.(అనగా తనసైనికవ్యూహములను చూచుటవలన పరాజితమయిన తనసైన్యము ఎవ్విధముగ యుద్ధమున కభిముఖమయి ప్రవర్తించునో, శత్రువులును పాఱిపోవుదురో - యవ్విధముగ సైనిక వ్యూహములు పన్నుట యందు సమర్థుడని సూచితము. మహేంద్రుని సహితముగా సురాసురులు ఏకమయిన - ననుటచే దేవదానవులు పరస్పర శత్రుత్వము విడిచి యందరు కలసినను యుద్ధమునందు రాముని జయింప లేరని సూచితము.

* అనేనదుష్ట స్వప్న దర్శనస్య దుర్నిమిత్తానాం చానిష్ట ఫలసూచకత్వము క్తం - బృహదారణ్యకోపనిషది, తత్ర ద్రష్టవ్యం. దివ్యభౌమోత్పాతాః "అకాలే గ్రహణం రక్తవృష్టిర్వ్యాంశ్వాదిరోదనం, మాయావినాం ప్రచారశ్చేత్యుత్పాతా దివ్యభూమిజాః, ఏతాదృగుత్పాతదృష్టౌ రాజ్ఞో ఽనిష్టం భవేద్ధ్రువం" ఇతి.
* ఈ పై వాక్యముచే దుష్టస్వప్న దర్శనమును, దుర్నిమిత్తమును (దుశ్శకునములను) అనిష్టఫలసూచికములని బృహదారణ్యకోపనిషత్తునందు చెప్పబడినది. అందు చూచుకొనదగినది. 'దివ్యోత్పాతములు' అనగా ఆకాశమందలి యుత్పాతములు. అకాలమందు (గ్రహణ కాలము కానికాలమందు) గ్రహణము పట్టుటయు, రక్తవర్షము కురియుట మొదలుగా గల వని యెఱుగునది. 'భూమియందలి యుత్పాతము' లనగా, కాకులు, కుక్కలు మొదలగువాని యొక్క రోదనలు,నక్కలు మధ్యాహ్న కాలముల యందు గృహాదుల సమీపమున సంచరించుటయు మొదలగునవి. ఇట్టి యుత్పాతములు కలిగినప్పుడు రాజున కరిష్టము సంభవించునని యున్నది.

*ఓ పూజ్యుడగు వసిష్ఠమహాముని! మనరామచంద్రమూర్తిని జనులందఱును నెక్కువగ ప్రశంసించు చున్నారు. ఇదియునుం గాక కొన్ని దినములనుండి భూమియందును, ఆకాశమందును దుశ్శకునములు కన్పడుచున్నవి. మఱియు దుఃస్వప్నములు కూడ గోచర మగుచున్నవి. అందువలన ప్రజానురాగము గల నాజ్యేష్ఠపుత్రుడగు రాముని నభిషిక్తునిగాఁ జేయుటకు కోరిక కలదు. నీయభిప్రాయమును దెలిసి కొనుటకు కోరుచుంటిని.

తచ్ఛ్రుత్వా వచనం రాజ్ఞో వసిష్ఠ ఉవాచ భూపతిమ్,
రాజం స్తవ సుతం కర్తుం యువరాజం తు మే మతమ్,
రక్షితుం స తు శక్తస్స్యాత్త్రిలోకీం ను భూమిమామ్. 11½

ఆ దశరథుని వచనమును విని వసిష్ఠుడు తిరిగి రాజుతో నిట్లు పలికెను. ఓ రాజా! నీజ్యేష్ఠపుత్రుడగు రాముని యువరాజుగా జేయుట నాకు సమ్మతము. అతడు ముల్లోకములను రక్షించుటకు సమర్థుడన నీ భూమిని పరిపాలించుటకు సమర్థుడని వేఱు చెప్పున దేమి?

* పరం తు సకలాన్భూపాన్సమాహూయ ద్రుతం భవాన్,
బుద్ధ్వా తదాశయం పశ్చాదభిషేకస్తు మే మతః. 12½

*నీవు సమస్త రాజులను వెంటనే పిలిచి వారల యభిప్రాయము గూడఁ దెలిసికొని యనంతరము పట్టాభిషేక ప్రయత్నముఁజేయుట నాయభిమతము.

ఇత్యుక్తో గురుణా రాజా తథేత్యుక్త్వా తతః పరమ్,
ఆలోచ్య మంత్రిభిశ్శీఘ్రం నిశ్చికాయ సద స్స్వరమ్,
ప్రధానపృథివీపాలాం స్తథా జానపదో త్తమాన్,
ఆనినాయాప్తకాలస్య న తు కేకయభూపతిమ్. 13-14½

---

*అనేన తదా ప్రజాస్వామిక ప్రభుత్వమే వేతి జ్ఞాయతే, నోచేత్సర్వరాజపౌరజనాశయ పరిజ్ఞానం నిరర్థకం భవేత్. స్వపుత్రస్య స్వైనైవాభిషేక్తుం శక్యత్వాదితి జ్ఞేయం.

* పైవాక్యములచే నాకాలమునందు ప్రజాస్వామిక ప్రభుత్వ మనియే తెలియబడుచున్నది. లేనిచో దశరథుడు తనపుత్రునకు తానే పట్టాభిషేకముఁ జేయుటకు సమర్థుడై యుండ సమస్త రాజులను, పురప్రముఖులను, జానపదులను పిలిపించి వారల యభిప్రాయముఁ దెలిసికొనుట వ్యర్థమగునని యెఱుగదగునది.

ఈ విధముగ వసిష్ఠునిచేఁ జెప్పబడి రాజు 'నవ్విధముగనే చేయుదు'నని చెప్పి యనంతరము మంత్రులతో నాలోచించి వెంటనే యొక సభ నేర్పరచుటకు నిశ్చయించెను. ఆ సభకు ప్రధానులుగా నుండు రాజులను, పురములోను, పల్లెలలో నుత్తములుగా నుండు వారలను నిర్ణీత కాలమునకు సభకు రప్పించెను. కేకయ రాజునకు మాత్రము వర్తమాన మంపలేదు.

తతః పరిషదం కృత్వా నృపానుద్దిశ్య భూపతిః,
వాచా మధురయా ప్రాహ రాజలక్షణ యుక్తయా. 15½

పిమ్మట సభచేసి దశరథుడు రాజుల నుద్దేశించి మధురమైన వాక్కులతో రాచఠీవిగా నిటుల బల్కెను.

యథా పూర్వైర్నృపై ర్నృపాః! పాలితం రాజ్యముత్తమమ్,
తథా మయా పాలితం హి పూర్వమార్గానుసారిణా,
యథాశక్తి మయైతావద్భవంతో రక్షితాస్సుఖమ్. 16-17

ఓ రాజులారా! మా పూర్వరాజు లెవ్విధముగ రాజ్యమును ధర్మముగ పరిపాలించినారో యివ్విధముగనే నేను పూర్వుల మార్గము ననుసరించి రాజ్యమునుఁ బరిపాలింప గలిగితిని. నా శక్తి వంచన లేకుండగ మిమ్ములను సుఖముగ నింతదనుక రక్షించితి ననెడి విషయము మీకు తెలిసినదే.

విధాయాహం సుతం జ్యేష్ఠం ప్రజాపాలన కర్మణి,
ప్రతీకస్యాస్య జీర్ణస్య విశ్రమం త్వభిరోచయే.
యద్యప్యేతన్మమాభీష్టం భవద్భిశ్చాపి చింత్యతామ్. 18½

ఇప్పుడు నేను ప్రజాపరిపాలనార్థమై నాజ్యేష్ఠపుత్రుడగు రాముని నభిషిక్తునిగాఁ జేసి జీర్ణమయిన యీ శరీరమునకు విశ్రాంతిని తీసుకొనఁ దలచితిని. విచారింప నాకిది యభిమతము. మీరును విచారింపు డనియెను.

ఇతి బ్రువంతం రాజానం ప్రత్యనన్దన్ నృపాస్తదా,
సమేత్యాలోచ్యతే సర్వే ప్రాహు స్సమమతా స్థితాః,
వృద్ధోఽసి త్వం ద్రుతం రామమభిషించస్వ ధార్మికమ్. 19-20

ఈ ప్రకారముగఁ జెప్పుచున్న దశరథుని రాజులందఱు కొనియాడి,కలిసి యాలోచించి యేకగ్రీవముగా దశరథునితో నిటులఁ బల్కిరి. ఓ రాజా!

నీవు పెద్దవాడ వైతివి. ధార్మికుడగు రాముని వెంటనే యభిషిక్తునిగా జేయుము. అని.,

**ఇచ్ఛామో హి మహాబాహుం రఘువీరం మహాబలమ్,
గజేన మహతా యాన్తం రామం ఛత్రావృతాననమ్. 22

మహాబాహుడును, రఘువీరుడును, మహాబలుడు నగు రాముడు శ్వేత చ్ఛత్రముచేఁ గప్పబడిన ముఖముచే నొప్పుచు భద్రగజము నెక్కి పురవీథుల వెంట నెప్పుడు వచ్చునా? యని మేము కోరుచున్నాము. అనగా నెప్పుడు పట్టాభిషిక్తు డగునని మేము కోరుచున్నామని భావము.

**ఇచ్ఛామ ఇతి - ఇచ్ఛామ ఇతి బహువచనేన సర్వేషా మిచ్ఛా. వైషమ్యాభావఉక్తః అభిషేక పట్ట బన్ధాదియుక్తతయా స్థితం. ద్రష్టుమిచ్ఛామః ఇచ్ఛామాత్ర మస్మాకం, కార్యనిర్వహణం భవదధీనమ్. ఇచ్ఛామః - అస్మాకమిచ్ఛా వర్తతే,శ్రేయాంసి బహువిఘ్నా నీత్యేవంవిధ శ్రేయో ఽస్మాకం లప్స్యతే కిమ్?

'కోరుచున్నాము' అను బహువచనముచే రాముని యభిషేకములో నభిప్రాయభేదము లేదని సూచింప బడుచున్నది. 'కోరుచున్నాము' అను పదమునకు అభిషేక పట్టబంధాదులతో కూడిన వానినిగా జూచుటకుఁ గోరుచున్నామని భావము. మఱియుఁ 'గోరుచున్నా'మనుటచే రాముడు పట్టాభిషిక్తు డగుటను చూచుకోరిక మాత్రము మాకు మిక్కుటముగానే యున్నది.కాని శ్రేయస్కార్యములకు బహు విఘ్నములు సంభవించునను న్యాయముచే నట్టి శ్రేయస్సు మాకు లభ్యమగునా?యని సంశయము గూడ వ్యంగ్య మగుచున్నది.

ఇచ్ఛామః తత్సిద్ధ్యతు వా మా వా ఇచ్ఛా నిష్ప్రతిబంధా ఖలు, సుందరవస్తుదర్శనే ఇచ్ఛా వర్తతే ఖలు, ఇచ్ఛామః సర్వప్రకారేణ రక్షకం త్వాం వాచా ప్రార్థయితుమశక్తాః. మనసా ఇచ్ఛామః భవదభిప్రాయజ్ఞానేనేదానీం ఇచ్ఛామ ఇతి వదామః, కేషాంచిదస్తి కేషాంచిదితి న, కిం తు గృహోపాధి మంతస్సర్వే ఇచ్ఛామః, హి సర్వలోకప్రసిద్ధం ఖలు.

'కోరుచున్నాము' అనుటచే శ్రీరాముని పట్టాభిషేకమును కోరుచున్నాము. కాని అది సిద్ధించినను సిద్ధింపక పోయినను కోరికకు మాత్రము అటంకము లేదుగదా యనియు సుందర వస్తువులు చూచునపుడు కోరిక లుదయించుట సహజమనియు వ్యంగ్య మగుచున్నది. లేక 'కోరుచున్నాము' అనుటచే పరిపాలనాలోపము కొంచెము లేక సర్వ విధముల రక్షకుడవుగా నున్న నిన్ను శ్రీ రామునకు పట్టాభిషేకము చేయుమని చెప్పుటచే మాకు నోరాడక మనస్సుననే ఇంత మట్టుకు కోరుచుంటిమి. ఇప్పుడు నీ యభిప్రాయమును తెలిసికొనుటచేత కోరుచున్నామని వాచా చెప్పుచుంటిమి

అని భావము 'కోరుచున్నాము' అను బహు వచనముచే రాముని పట్టాభిషేక విషయమై కొందఱికి ఇష్టమును, మఱికొందఱికి అయిష్టమును లేదు. అందరము కోరుచుంటిమి అని వ్యంగ్య మగుచున్నది. మూలములోని 'హ' అనునది ప్రసిద్ధమనే అర్థమందు వాడబడినది.

జనఘోషో మహానభూత్, విమానం కంపయన్ని వేతి. సర్వజనకోలాహలేన తవ గృహం విశ్లిష్ట బంధం ఖలు.

'అచ్చట నున్న జనుల సంతోషాతిశయముచేఁజేయబడిన కోలాహలముచే రాజగృహము బొబ్బరిల్లెను.' అని చెప్పుటచే నిది ప్రసిద్ధ విషయమని తెల్పుటకు మూలములో 'హ'అని అవ్యయము ప్రయోగింపఁబడెను.

మహాబాహుం బాహుబలస్య అలక్ష్యా భల్పీయం. శక్త స్త్రైలోక్యమప్యేష ఇతి. న కేవలం కోసల రాజ్యం లంకా రాజ్యమపి రక్షితుం శక్తిరస్తి. మహాబాహుం ఆయతబాహుశ్చేతి అజానుబాహురితి మహాపురుషలక్షణేన జ్ఞాయతే కిం? విభూతిద్వయనిర్వాహక బాహుద్వయః ఖలు.

మహాబాహుడు - ముల్లోకములను రక్షించుటకు సమర్థుడగు రామునకు కోసల రాజ్యము మాత్రమే కాదు లంకారాజ్యమును రక్షించుశక్తి కూడ కలదనియు, ఈభూమిని వహించుట లెక్కలోనిది కాదనియు సూచిత మగుచున్నది. లేక 'మహాబాహు డనుటచే' ఆయతబాహుడు, అజానుబాహుడు మొదలగు మహాపురుష లక్షణములు గలవాడని సూచితము.లేక 'మహాబాహుడ'నుటచే ఐహికాముష్మిక విభూతిద్వయమును వహించు బాహుద్వయముఁగలవాడనియు వ్యంగ్యమగుచున్నది.

బాహుచ్ఛాయామవష్టభ్యేతి చ్ఛాయాప్యద్రక్షణేన పర్యాప్తా కిం? రరక్ష ధర్మేణ బలేన చైవేతి ధర్మబలమప్యస్తీత్యాహ, రఘువీరం - దీనాన్ దానేన రాఘవ ఇతి ప్రసిద్ధః ఖలు, రఘువీరం రఘ్వపేక్షయా అస్త్యేవ ధర్మిష్ఠతా జ్ఞాయతే ఖలు.

మఱియు రాముని బాహువుల నీడయే రక్షింప సమర్థము కాదా యని చెప్పియుండుటచేతను, ధర్మము చేతను, బలము చేతను పరిపాలనము చేసెనని మఱియొకచో చెప్పియుండుట చేతను రాముడు ధర్మబలము కలవాడనియు సూచితము. 'రఘువీరుఁడు' అనుటచే "రాఘవుడు దానముచే దీనులను వశపఱచుకొనును" అనిచెప్పియుండుటచే రఘువుకంటె నితడే గొప్పవాడనియుఁ దెలియ జేయబడినది.

రఘుం ప్రతి క్షుధితస్య మృతా తవపాపం భవేదిత్యుక్తే స తూష్ణీం స్థితః మహాబలం మనోబలయుక్తం 'న తు ప్రతిజ్ఞాం సంశ్రుత్య న త్యజేయమ్' ఏతద్వ్రతం మమేతి వక్షతి. గజేన మహతా ఆయాంతం. త్వయాదత్త కిరీటబన్ధాదియుక్తః శత్రుంజయేనా గచ్ఛతి చేత్తదాజ్ఞాయతే. గజేన న రథాదినా మత్త మాతంగ గామినమితి. తద్గమనోపమాన గతిమతా మహతా అత్యున్నతేన సర్వశక్తి మతా ఆయాంతం మహావీథిమధ్యే ప్రతిగృహం గణమాగతం ఆయాంతమ్.

"ఏకస్స్వాదు న భుంజీ" 'తేతి పుత్రకళత్రాదిభిస్సహేమధుర రసమాస్వాదయామః. రామం సౌందర్యాది గుణై స్సకలమనోరంజకం ఛత్రేణావృతాననం దృష్టి దోషపరిహారాయాంతరంగైః ఛత్రేణావృతముఖం రథాంతస్స్ప్రణతార్తి హరదేవరాజార్చ్యాశుభాశ్రయాననవత్ దృశ్యాదృశ్యైక దేశతయా సాకల్యేన ముఖదర్శనాభిలాష ముత్పాదయంతం ప్రేమపరవశైః పురవాసిభిర్వా తాతప పరిమ్లానతాశంకయా భూచక్రచ్ఛత్రే చ్ఛాదిత ముఖపంకజం ఛత్రావృతాననమ్ ఏకచ్ఛత్రాంమహం భుక్ష్వ ఇతి లక్షణ శాస్త్రకథితేనచ్ఛత్రేణ ద్విగుణీకృత సౌందర్య మితి భావః ఏతై ర్విశేషణై రభిషేకః కర్తవ్య ఇతివ్యంజనావృత్త్యా సూచితమ్.

ఒకప్పుడు రఘుమహారాజుతో, క్షుధితుడు (ఆకలి గొన్నవాడు)వచ్చి 'నేనాకలితో మరణించినచో నీకు పాపము సంభవించునని'చెప్పగా రఘువు పెడచెవిని బెట్టి యుపేక్షించెను. మఱిరాముడైతే జీవితమును నయితము నిచ్చెద'నని యొకప్పుడు పలికినందున రఘువుకంటె నితనియందే ధర్మమెక్కుడుగా నున్నదని తోచబడుచున్నది యని సూచిత మగుచున్నది. 'మహాబలుడు' అనుటచే మనోబలముతో కూడినవాడని భావము. నేను ప్రతిజ్ఞను బట్టినచో దానినెన్నడును విడువననియు నది నా వ్రతమనియు రాముడే ఒక చోటఁ జెప్పియుండెను. 'భద్రగజము నెక్కి' అనుటచే 'దశరథా! మీరిచ్చిన కిరీటముచే నొప్పుచున్న శిరస్సులలాటమునందు కట్టబడిన పట్టబంధము గలిగి రాముడు వచ్చినచో నందఱకు స్పష్టముగా కన్పడును. రథాదుల నెక్కి కాదు. మదపుటేనుగువలె నడచువాడని మఱియొకచోఁజెప్పబడి యుండుటచే రాముని నడకతో సమానమగు నడక గల యున్నత మగు మహాశక్తి గల ఏనుగు నెక్కియే వీథులలో ప్రతిగృహంబునను వచ్చుచుండుటను కోరుదుమని భావము. మధురవస్తువు నొక్కడే యనుభవింపగూడదని యొకచోఁజెప్పబడి యుండుటచే సౌందర్యాది గుణములచే సకల జన మనోరంజకుడగు శ్రీరామచంద్రుని సందర్శనానంద రసమును మేము పుత్ర కళత్రాది సహితముగా ననుభవించెద మనియు రాముడనుటచే సూచిత మగుచున్నది. 'తెల్లగొడుగుచే కప్పబడిన ముఖము గలవాడనుటచే' రామునకు దృష్టిదోషము తగులునని తెల్లగొడుగు పైన కప్పబడును ఏనుగు కదలినపుడెల్ల నా గొడుగును కదలుచుండుటచే రాముని ముఖంలో కొంత భాగము మాత్రము కన్పడును గనుక నతని సంపూర్ణ ముఖ సందర్శన భాగ్యమెప్పుడు కల్గునా యని అంతరంగికులు ఎదురుచూచునట్లు చేయు ముఖపంకజము కలవాడనియు సూచితము. లేక 'తెల్లగొడుగుచే కప్పబడిన ముఖము గలవాడని చెప్పబడుటచే' ప్రేమపరవశులగు స్నేహితులచే వాతాతపపరిహారార్థమై భూచక్రచ్ఛత్రము పైన ఉంచబడును. ఇందువలన భూరాజ్యము నంతయు నేకచ్ఛత్రాధిపత్యముగ నేలుననియు సూచించుటకుఁగూడ ఛత్రము పట్టఁబడుననియు సూచితమగును. పైన చెప్పబడిన ఛత్రము శిరస్సునం దావహించి యుండుటచే ముఖసౌందర్య కాంతులు దూసికొని పోకుండుటచే రెట్టింపుగ చేయబడిన సౌందర్యముఁ గలవాడనియు సూచితము. ఇట్టి రాముని యభిషేకమును సమస్తజనులు కోరుచుండిరని భావము.

***విష్ణునా సదృశం రామం మేదినీ వృణుతే పతిమ్.** 21½

మేము కోరుటయే కాదు.విష్ణుసమానుడగు రాముని మేదిని (భూమి) కూడ నాథునిగా వరించుచున్నది.

ఇతి తద్వచనం శ్రుత్వా రాజా తేషాం మనః ప్రియమ్,
అజానన్నివ జిజ్ఞాసురిదం వచనమబ్రవీత్. 22½

ఈ ప్రకారముగ సభ్యులవాక్యములను దశరథుడు విని తెలియని వానివలె నటించుచు వారల యభిప్రాయమును సంపూర్ణముగ నింకను దెలిసికొనఁగోరి యా సభాదులగు రాజబృందమును గూర్చి యిటుల బలికెను.

శ్రుత్వైవ వచనం యన్మే రాఘవం పతిమిచ్ఛథ,
రాజానస్సంశయో యం మే కిమిదం బ్రూత తత్త్వతః. 23½

ఓ రాజులారా! నేను చెప్పినది వినుటతోడనే రాముని యువరాజునుగా మీరు కోరుచున్నందున నాకుఁ గొంచెము సంశయము కలిగినది. ఆ విషయమున యథార్థము చెప్పుడనియెను. (అనగా నా పరిపాలనము నందు లోపముండుట వలన 'రాముని' గోరుచుంటిరా? యని సంశయము.)

---

*విష్ణునేతి 'రాజన్న కేవలం వయమేవ రామం రక్షకం ప్రార్థయామః మేదిన్యపి రామం పతిం (రక్షకం) వృణుతే'ఇతి దశరథం ప్రతి వృద్ధైః కథ్యతే. త్వయి నిర్వాహకే సత్యేవ భూమిః స్వయా మాలయా రామం వృతవతీ ఖలు. త్వయి కరగ్రహణం కుర్వతి రామకామనా న యుక్తేతి ధ్వన్యతే కాముకానాం న మర్యాదాఖలు.

విష్ణునా సదృశమ్. అత ఏవ రామం వృతవతీ భూమిః మేదినీ మధుకైటభ వసావిస్రగంధేన ఉపహతా. సర్వగంధ ఇతి శ్రీరామ సౌగంధ్యేన వాసయితు మకామయత కర్పూర చందనాదికమివ స్వాశ్రయం వృతవతీ-నాథం సౌగంధ్యాసౌగంధ్యయోః స్వస్యైవ శేషిణః భోగ్యతయా తద్విస్రవాసనా నివర్తనేన స్వశేషరక్షక మితి భావః.

*ఓ రాజా! మేము మాత్రమే రాముని రక్షకునిగాఁ గోరుటలేదు.మేదినియును రాముని రక్షకునిగాఁ గోరుచుండెనని రాజులు దశరథునితోఁ జెప్పుచుండిరి. రాజ్యమును నీవు పరిపాలించుచుండగనే యీ భూదేవి విష్ణుసదృశుడగు రాముని నాథునిగా వరించినదని చెప్పుటచే నీవె యాతని వరించుట యుక్తము కాదని ధ్వని, కాముకులకు మర్యాద లేదు గదా!.

రాముడు విష్ణుసదృశుడు గనుకనే భూమి యాతని వరించినది. భూమికి మేదినియని పేరు గలదు. మేదిని యనగా మధుకైట భాసురుల యొక్క మెదడు కలది యని అర్థము. అనగా తత్సంబంధమైన దుర్గంధముగలది. కావుననే సర్వగంధుడని రామునకు నామము ఉన్నందున దుర్గంధవతి యగు భూమి శ్రీరాముని సుగంధముచే పరిమళమును బొందనున్నదనెడి భావము సూచించుటకే మేదిని యను పదము వాడబడినది.

*కథం ను మయి ధర్మేణ పృథివీ మనుశాసతి,
భవన్తో ద్రష్టుమిచ్ఛంతి యువరాజం మమాత్మజమ్. 24½

* నేను ధర్మయుక్తముగ నేటి పర్యంతము రాజ్యమును జరి పాలించుచుండగా నాకుమారుడైన శ్రీరాముని నెందులకై యువరాజుగా కోరుచుంటిరో వివరించి యథార్థము చెప్పుడని(దశరథుడు రాజులను గోరెను.)

తే తమూచుర్మహాత్మానం పౌరజానపదైస్సహ,
బహవో నృప! కల్యాణ గుణాః పుత్రస్య సంతి తే.
ప్రియానానంద నాస్కృత్స్నాన్ప్రవక్ష్యామో ఉద్య తాన్ శ్రుణు. 25-26

రాజులు, పౌరులు, జానపదులు (పల్లెలనుండి వచ్చిన వారు) అందరును నేకగ్రీవముగ దశరథునితో నిటుల బలికిరి. ఓ రాజా! నీ కుమారుని యందు, అనంత కళ్యాణగుణములు కలవు. సంతోషజనకమైన యా సమస్త గుణములను మేము చెప్పుదుము వినుము. (అనగా నీ కుమారునియందుండు మంచి గుణములను బట్టి మేము యువరాజునుగా గోరుచుంటిమి గాని, నీ పరిపాలనా లోపము వల్ల రాముని యువరాజుగా గోరుట లేదు అని అభిప్రాయము.)

---

* అవతారికా - 'ఉపక్రాంతకార్యం సమ్యగ్జాతం రాజలోక ఏవం త్వరత' ఇత్యతిహృష్టస్త్రం హర్షం గోపయన్ తైరేవ వాచయితవ్యమితి మనసి కృత్వాహ-కథం న్వితి.

షష్టివర్ష సహస్రాణి ఆత్మసుఖ మనవేక్ష్య యుష్మద్రక్షణే యత్కర్తవ్యం తదేవాన్వేషితం బలవాన్దుర్బలం యథా న బాధతే తథా రక్షితం మయా కించిదుక్తే భవానేవేతః పరమస్యనుశాధి. క్రమేణ రామాభిషేకో భవిష్యతి భవతః ప్రియం చేత్తద్వా కర్తవ్యమిత్యనుక్త్వా కిమేవముచ్యత ఇతి ప్రష్టురభిప్రాయః

*అవతరణిక 'ప్రారంభింప బడిన కార్యము బాగుగ నయ్యెను. రాజలోకము గూడ త్వరపడుచున్నదని. లోలోన సంతసించు దశరథుడు నా సంతోషమును బయట కనుపరచక యారాజుల చేతనే వివరించి చెప్పించవలెనని తలచి యిటుల ప్రశ్నించెను. అరువదివేల సంవత్సరములనుండి నాసుఖమును గూడఁ జూచుకొనక బలవంతుడు దుర్బలులను బాధింప కుండులాగున మిమ్ములను జక్కగ నేను రక్షించు చుంటిని. నేను రామునకు పట్టాభిషేకము చేయదలచితినని మాటమాత్రము చెప్పినంతలో, నిటు పిమ్మటఁగూడ మీరే మమ్ములను పరిపాలింప వలయుననియు, రామునకు పట్టాభిషేకము తొందర జేమనియు, లేక నీకంత యిష్టమయిన, జేసికొనుమనియుఁజెప్పక రామునకే పట్టాభిషేకము చేయుమని మీరు వెంటనే చెప్పుటకు కారణ మేమని దశరథుని యభిప్రాయము.

**ప్రియవాదీ చ భూతానాం సత్యవాదీ చ రాఘవః,
బహుశ్రుతానాం వృద్ధానాం బ్రాహ్మణానాముపాసితా. 27

*ఓ రాజా! రాఘవుడు సమస్త జనులతోడను బ్రియమును బలుకు వాడు, సత్యవాది (యథార్థ వాది). సర్వశాస్త్ర పారంగతులగు వృద్ధులగు బ్రాహ్మణులను సేవించువాడును నయి యున్నాడు.

**ప్రియవాదీ "ప్రియంబ్రూయా"దితి స్మృతివిహిత ప్రియవాదీ. చకారేణావధారణ ముచ్యతే. ప్రియవాద్యేవ, తేన సత్యమప్యప్రియం న వదతీత్యుక్తం న బ్రూయాత్సత్య మప్రియమితి స్మరణాత్. భూతానాం భవన మాత్రోపాధీనాం సర్వేషాం జనానామిత్యర్థః. సత్యవాదీ "సత్యం బ్రూయా" దితి స్మృతి విహిత సత్యవచనః చకారేణ ప్రియమప్యసత్యం న వదతీత్యవధార్యతే యద్వా సత్యమతి పరలోకహిత-ముచ్యతే సత్యేన లోకాన్ జయతీతి ప్రయోగానుసారాత్ ప్రియవచనస్య నిషిద్ధసాధారణత్వా దదృష్ట విరోధి ప్రియం వదతీత్యర్థః - రాఘవః రఘురాక్షస సంవాదిషు ప్రియసత్యవచనం ప్రసిద్ధమితి కులాగతోఽయం ధర్మ ఇత్యర్థః. ఏతాదృశజ్ఞానవత్త్వం పుస్తక నిరీక్షణాదినా పండితం మన్యతయా వా న భవతీత్యాహ బహుశ్రుతానామితి. బహుభ్యః ఆచార్యేభ్యః బహుభిశ్శాస్త్రైర్బహుధా బహుప్రకారేణ శ్రుతమేషామస్తీతి తేషాం వృద్ధానాం బ్రాహ్మణానాం ఉక్తలక్షణసంభవేఽపి క్షత్రియేషు బ్రాహ్మణానేవ జ్ఞానార్థముపాస్త ఇతి.

* (ప్రియమును బల్కువాడు) అనుటచే ప్రియమునే చెప్పవలెననెడి శాస్త్రప్రకారము ప్రియమునె చెప్పుననియు మూలములోని "చ" కారముచే సత్యమైనను నప్రియము నెప్పుడును చెప్పడనియు సూచింపబడినది. సత్యమైనను నప్రియమును జెప్పగూడదని స్మృతియందు జెప్పబడినది. సత్యవాది-సత్యముఁ బల్కువాడనుటచే సత్యమును చెప్పవలయు ననెడి శాస్త్రసిద్ధమైన సత్యవాక్యము గలవాడనియు 'చకారము' చేత ప్రియమైనను అసత్యమును చెప్పడనియు సూచిత మగుచున్నది. లేక 'సత్యము'అనగా పరలోకహితము సాధారణముగా నిషిద్ధ మగుటచే అదృష్టమునకు విరుద్ధమగు ప్రియమును చెప్పువాడు కాడని భావము. 'రాఘవుడు' అనుటచే నొకప్పుడు రాక్షసులకు రఘువునకు సంవాదము గలిగినపుడు రఘువునందు ప్రియసత్యవచనము ప్రసిద్ధమయి యుండెను. రాముడు రఘువంశజుడుగాన ప్రియ సత్యములను పలుకుట కులక్రమాగతమగు ధర్మమనియు సూచిత మగుచున్నది. ఇట్టి జ్ఞానము పుస్తకములను జూచుట వలన గాని, పండితమ్మన్యత్వముచే గాని కలుగదని చెప్పుచుండెను. పండితవృద్ధ బ్రాహ్మణులను సేవించువాడను.

[1]వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః,
ఉత్సవేషు చ సర్వేషు పితేవ పరితుష్యతి. 27

[1]ఓ రాజా! మనుష్యులకు వ్యసనములు (కష్టములు) సంభవించినపుడు రాముడు మిక్కిలి దుఃఖపడును. ఉత్సవములన్నిటి యందును తండ్రివలె సంతోషించు.

---

[1]వ్యసనేష్వితి (మనుష్యాణాం) న దివ్యాంతఃపురస్థిత మాతృప్రభృతీనాం, కిం తు మనుష్యాణాం అర్థ్యదరిద్రద్విజాది తారతమ్యానాదరేణ మనుష్యజాత్యాక్రాంతానాం (వ్యసనేషు) అల్పానల్పవిచారమంతరేణ వ్యసనపదార్థేషు (భృశం) వ్యసనవతో యాదృశం న. కిం తు పంకమగ్నగజ ఇవ స్వమహాత్మ్యానుగుణం యావత్సాత్త్వకం చ దుఃఖితో భవతి. న తు దినక్రమేణ విస్మరతి ఇదం దుఃఖం మత్పరిపాలన వైగుణ్యేన ఖల్వాగతమతి నితరాం దుఃఖితో భవతి. 'హ్రీరేషా హి మ మాతులా' ఇతి వక్ష్యతి. (ఉత్సవేషు) పుత్రజననాదిషు సర్వేషు పితేవ పుత్రాదీనాం పుత్రాద్యుత్పత్త్యుత్సవేషు యః పితుః పరితోషో జాయతే సద్వివిధః పామరాణా మర్థలాభః లౌకిక సహాయమాత్ర నిమిత్తకః, పండితానామర్థలాభస్తు స్వోత్తారకత్వ నిమిత్తకః-ఏవముభయవిధపరితోషో రామస్యాపి. 'ప్రనృత్యంతి పితామహాః, యద్యే కోఽపి గయాం వ్రజేదితివత్ ''మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే' ఇతి ప్రత్యాశాసంభవాత్ పరితుష్యతి. అత్ర పరిశబ్దో వ్యాప్తియాం వర్తతే-అత్రాపి భృశమిత్యేతదనువర్తతే.

[1]'మనుష్యులకు' అనుటచే నంతఃపురమునందలి తల్లులు మొదలగు వారికే గాక మఱియు, 'వీడు సంపన్నుడు, వీడు దరిద్రుడు, వీడు బ్రాహ్మణుడు 'మొదలగు తారతమ్యము లేక మనుష్య జాతిలో చేరిన వారలందఱకు అని భావము. వ్యసనములయందు అనుటే చిన్నది, పెద్దది యని విచారము లేక సామాన్య వ్యసనముల యందుకూడ నని సూచిత మగుచున్నది. 'మిక్కిలి' అనుటచే బురదలో పడిన ఏనుగువలె తన మహత్త్వమునకు తగునట్లని సూచితమగుచున్నది. 'దుఃఖించువాడు' అని చెప్పుటచే దినక్రమముచే మఱచువాడు కాడనియు నా పరిపాలనాలోపముచే నిట్టి దుఃఖము సంప్రాప్త మయ్యెనని మిక్కిలి దుఃఖించువాడనియు సూచిత మగుచున్నది. 'ప్రజాదుఃఖము నాపరిపాలనా లోపమువలన గలిగినదేమో 'యని, నాకు సిగ్గుగా నున్నదని రాముడొకప్పుడు చెప్పెను. 'ఉత్సవముల యందును' అనుటచే పుత్రోత్సవము మొదలుగాగల ఉత్సవముల యందని సూచితము. 'తండ్రివలె' అనుటచేత పుత్రులు పుట్టినప్పుడు తండ్రికి ఎట్టి సంతోషము కల్గునో, యట్టి సంతోషముఁ గలవాడని సూచితము. అర్థలాభము వలన సంతోషము రెండు విధములు : 1. పామరులకు అర్థలాభము లౌకిక సహాయమాత్ర నిమిత్తక మైనది. 2. పండితులకు అర్థలాభము స్వోత్తారణ నిమిత్తక మైనది. ఇవ్విధముగ నుభయవిధములగు సంతోషము రామునకు కలదని సూచితము. మనవంశీయులలో నెవ్వడైనను గయను గూర్చి వెళ్లినయెడల నావెళ్లిన వాని పితృదేవతలు నృత్యము చేయుదు రనునట్లు మనుష్యులలో వెయ్యింటి కొకడు మోక్షసిద్ధికొరకు యత్నించు ననెడి ప్రత్యాశ సంభవించునని చెప్పబడుటవలనని యెఱుగనగు.

*స్త్రియో వృద్ధాస్తరుణ్యశ్చ సాయం ప్రాతస్సమాహితాః,
**సర్వాన్దేవాన్నమస్యంతి రామస్యార్థే యశస్వినః. 29

*స్త్రీలు, వృద్ధురాండ్రు, యౌవనవంతులును గూడ శ్రీరామచంద్రమూర్తికిఁ బట్టాభిషేక శుభమునకై సాయం ప్రాతఃకాలముల యందు సావధానులై **సర్వదేవతలకు నమస్కారములనుఁ జేయు చుండిరని రాజులు దశరథునితో చెప్పిరి.

*స్త్రియః - అతిగంభీరతయా స్వహృదయం వ్యక్తమనావిష్కుర్వంత్యః వృద్ధాః కరణపాటవరహితాః అత్యలసతయా సర్వత్రానాదరం కృతవత్యః తరుణ్యః యౌవనమదోద్ధతతయా వివేకశూన్యాః సాయం ప్రాతరిత్యుపలక్షణం - త్రిసంధ్య మిత్యర్థః-సమాహితా ఇతి. రామగుణగృహీతతయా స్వారసిక ప్రేమకత్వేన సమనస్కత్వ ముక్తం.

*స్త్రీలు—మిక్కిలి గంభీరహృదయము కలవారగుటచే మనోభావమును బ్రకటన చేయనివారలని భావము. వృద్ధురాండ్రు ఇంద్రియ పటుత్వము లేనివార లగుటచే నన్నిపనులయందు ననాదరణము చేయువారలని భావము. యౌవన వంతులు—యౌవనమదముచే వివేకశూన్య లైనవారలని భావము. సాయం ప్రాతఃకాలములు—త్రికాలముల యందని యుపలక్షణవిధముచే నర్థము. సావధానులు--రాముని గుణములచే నాకర్షింప బడిన వారలై స్వారసిక ప్రేమ కలవారలైనందున స్వాధీన మనస్సు కలవారని భావము.

**సర్వాన్ దేవానితి. ప్రేమకలుషితతయా న్యూనాధిక విభాగమంతరేణ లౌకికవైదిక విభాగమంతరేణ చ నమస్యంతి—దేవానితి—రామరక్షకానేవ దేవాన్ రక్షకాన్మన్యంత ఇతి ప్రేమాంధ్యకాష్ఠా దర్శితా.

**సమస్త దేవతలకు—ప్రేమకలుషిత హృదయులు గనుక న్యూనాధిక విభాగము కాని లౌకిక వైదిక భాగము కాని లేక నమస్కరించుచున్నారని భావము. దేవత లనుటచే రామునిచే రక్షింపఁదగిన దేవతలనే రామునకు రక్షకులనుగాఁ దలచుచున్నారనుటచేఁ బ్రేమచేతనైన అంధత్వము చూపఁబడెను.

రామస్యార్థే— రామప్రయోజనసిద్ధ్యై—స్వప్రయోజనం నాంతరీయకమితి తస్యైవ ప్రయోజనముద్దిశ్య—యశస్వినః—దేవ తాంతరనమస్కారస్య రామప్రయోజన పర్యవసితత్వాత్ రామ ప్రేమపారవశ్యేన కృతత్వాచ్చ స్వరూపవిరుద్ధ దేవతాంతర భజనరూపమయశో నాస్తీత్యర్థ. యద్వా దేవశబ్దో విష్ణుపరః— మత్స్యకూర్మ వరాహనృసింహాదిభేదోక్తిః—సర్వశబ్దేన స్వస్వగృహార్చా విష్ణువిగ్రహా ఉచ్యంతే.

రాముని ప్రయోజనము సిద్ధించుటకై స్వప్రయోజనము లేకపోయినను దేవతాంతర నమస్కారము రామప్రయోజనము నందుఁ బర్యవసన్న మగుటచేతను,. రాముని యందలి ప్రేమపారవశ్యముచే ఁజేయబడిన దగుటచేతను, స్వరూపవిరుద్ధములైన యితర దేవతలను నమస్కరించుట రూపమగు నపకీర్తి లేదని భావము. లేక దేవ శబ్దమునకు విష్ణువని యర్థము చెప్పుకొని మత్స్య. కూర్మ, వరాహ, నరసింహాద్యవతారభేదము లైన దేవతలకు నమస్కరించిరని కూడఁ జెప్పునొప్పును. సమస్తమైన అనుటచే తమగృహములయందలి యర్చావిగ్రహము లని యరము.

ఏతాదృశగుణోపేతం రాఘవం సత్యవిక్రమమ్,
భూమిపాలగణస్సర్వో ఒప్యకామయత భూమిపమ్. 29

ఓ రాజా! ఇట్టి సద్గుణసంపన్నుడను, సత్యవిక్రముడును గాన, రామచంద్ర మూర్తిని తమకు నాథుడుగా నుండుటకు రాజలోకము కోరుచుండిరని యివ్విధముగ సభ్యులందరును దశరథునితోఁ దమ యభిప్రాయములను జెప్పిరి.

రాజా॥
అహో ఒస్మి పరమప్రీతః ప్రభావశ్చాతులో మమ,
యన్మే జ్యేష్ఠం ప్రియం పుత్రం యౌవరాజ్యస్థ మిచ్ఛథ. 31

దశరథు డా వాక్యములను విని మంత్రి సామంతాది సభాజనులతో నిటులఁ బలికెను. 'ఓ సభాజనులారా! నా జ్యేష్ఠ పుత్త్రుడగు రామచంద్రమూర్తిని మీరు యువరాజుగాఁ గోరుచుండుటచే నేను మిక్కిలి సంతోషించితిని. నా ప్రభావము కూడ నసదృశమైనదని తలంచుచుంటిని.' (అని దశరథుడు సభాజనులతోఁ బలికెను.)

ఇతి ప్రత్యర్చ్య తాన్రాజా వసిష్ఠమిదమబ్రవీత్,
చైత్రశ్శ్రీమానయం మాసః పుణ్యః పుష్పితకాననః,
శ్వ ఏవ పుష్యో భవితా శ్వోభిషేచ్యస్తు మే సుతః. 32½

పై విధముగ దశరథుడు సభ్యుల నందరను గౌరవించి పిదప వసిష్ఠునితో నిటులఁ బలికెను. 'ఓగురువర్యా! ఇది చైత్రమాసము; శుభ ప్రదమైనది; సమస్త వృక్షములు చిగిర్చి పుష్పించు సమయము. ఇదియునుం గాక రేపటి దినము పుష్యమి నక్షత్రము; కాన రేపటి దినమే రామునకుఁ బట్టాభిషేకము చేయుట నా యభిమతము.

ఇత్యుక్తస్స వసిష్ఠోఒపి రాజ్ఞే సర్వం న్యవేదయత్,
చతురంగబలం చైవ గజం చ శుభలక్షణమ్.
చామరవ్యజనే శ్వేతే ధ్వజం ఛత్రం చ పాండురమ్,
హిరణ్య శృంగవృషభం సమగ్రం వ్యాఘ్రచర్మ చ.

ఆబధ్యంతాం పతాకాశ్చ రాజమార్గశ్చ సిచ్యతామ్,
ఏవమాదీని వస్తూని వసిష్ఠో వ్యాదిదేశ సః. 33-35

ఇట్లు దశరథుడు చెప్పగా వసిష్ఠమహర్షియును దశరథునితోఁ బట్టాభిషేకమునకుఁ గావలసిన వస్తుసామాగ్రి నంతయునుఁ దెలియఁజేసెను. (ఎట్లనగా) 'ఓ రాజా! చతురంగ సైన్యమును నాయత్త పరచవలయును, మఱియు భద్రగజమును, శ్వేతచ్ఛత్ర చామరములను, ధ్వజమును, బంగరు కొమ్ములు గల వృషభమును, సంపూర్ణమగు వ్యాఘ్రచర్మమును సిద్ధము చేయవలయును. జెండాలను కట్టవలయును. రాజమార్గములను సుగంధిజలములచేఁ దడుపవలయును. (అని యీ మొదలైన కావలసిన వస్తువులను వసిష్ఠుడు రాజునకుఁ దెలియఁజేసెను.)

తతస్సర్వే ప్రముదితాః ప్రాప్యానుజ్ఞాం నృపస్య తు,
నిజస్థానాన్యగుస్తూర్ణం మంత్రిప్రభృతయో జనాః,
రాజాఽపి రథమారుహ్య నిజవేశ్మ సమాయయౌ. 36-37

పిదప మంత్రిసామంతాది సభ్యులందరును సంతోషించి దశరథుని యనుజ్ఞ నొంది తమతమ తావుల కేగిరి. దశరథుడును రథము నెక్కి తన గృహమున కేగెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
ద్వితీయ సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
రెండవ సర్గము ముగిసినది.

తృతీయస్సర్గః - తృతీయ సర్గ

తతస్సుమంత్రం ద్యుతిమాన్రాజా వచన మబ్రవీత్,
రామః కృతాత్మా భవతా శీఘ్రమానీయతామితి. 1

అనంతరము దశరథమహారాజు, రాముని శీఘ్రముగ తన యొద్దకుఁ దీసికొనిరమ్మని సుమంత్రునితోఁ జెప్పెను.

స తథేతి ప్రతిశ్రుత్య సుమంత్రో రాజశాసనాత్,
రామం తత్రానయామాస రథేన రథినాం వరమ్. 2

ఆ సుమంత్రుడును నవ్విధముగానే చేయుదునని యంగీకరించి రాజాజ్ఞచే నచ్చట కేగి రథికులలో నుత్తముడగు శ్రీ రామచంద్రుని రథారూఢునిగా జేసి దశరథుని యొద్దకుఁ దీసికొని వచ్చెను.

అథ రామస్సమాగత్య నమస్కృత్య పితుః పదే,
ప్రాప్యాశీర్వచనం పశ్చాదుపవిష్ట స్తదాజ్ఞయా. 3

అనంతరము రాముడు వచ్చి తండ్రి పాదములకు నమస్కరించి యాశీర్వాదమును గైకొని యనంతరము తండ్రియానతిచే నొక యాసనమునఁ గూర్చుండెను.

రాజాఽపి పుత్రముద్దిశ్య ప్రాహేదం వచనం ముదా. 3½

దశరథుడును సంతోషముచేఁ దన కొమరుని నుద్దేశించి యిటుల బలికెను.

***రామ! వృద్ధోఽస్మిదీర్ఘాయుః భుక్తా భోగా మయేప్సితాః,**
అన్నవద్భిః క్రతు శతై స్తథేష్టం భూరిదక్షిణైః.
దత్తమిష్టం చ పూర్తం చ మయా పురుషసత్తమ,
దేవర్షి పితృవిప్రాణామనృణోఽస్మి తథాఽఽత్మనః,
న కించిన్మమ కర్తవ్యం తవ రామాభిషేచనాత్. 4-6

ఓ రామచంద్రా! నేను పెద్దవాడను; దీర్ఘాయుష్మంతుడనైతిని. ఇష్టములైన భోగము లన్నిటిని ననుభవించితిని. మఱియు ననేకములైన క్రతువులను విశేషదక్షిణలతోడను, అన్నసమృద్ధితోడను జేసితిని. ఇష్టాపూర్త దత్తకార్యములను

(ఇష్టములనగా యాగాదులు, పూర్తములనగా తటాకములు మొదలైనవి. దత్తములనగా శరణాగతరక్షణము మొదలగునవియని తెలియనగును) జేసితిని. దేవతాఋణము, ఋషిఋణము మొదలగు ఋణములను దీర్చికొని ఋణవిముక్తుడనైతిని. నీకు పట్టాభిషేకము చేయుటకంటె నేను వేఱు చేయదగిన కార్యమేదియును లేదు.

అద్య ప్రకృతయ స్సర్వాస్త్వామిచ్ఛంతి నరాధిపమ్,
అతస్త్వాం యువరాజానమభిషేక్ష్యామి పుత్రక. 7

ఓ పుత్రా! మంత్రిసామంతాది ప్రజలందరును నిన్ను రాజునుగాఁ గోరుచున్నారు. కావునను నిన్ను యువరాజునుగా నభిషిక్తునిఁజేసెదను.

సుహృదశ్చాప్రమత్తస్త్వాం రక్షం త్వద్య సమంతతః,
భవంతి బహువిఘ్నాని కార్యాణ్యేవం విధాని హి. 8

ఓ పుత్రా! ఇట్టి కార్యముల కనేక విఘ్నములు కలుగుచుండును, కాన నిప్పుడు నీమిత్రులు కడు జాగరూకులై యంతట నిన్ను రక్షించుచుండునట్లు చేయవలయును.

---

*అనేన వచనేన ధర్మావిరోధేన భుక్త్వా భోగః అపాకృత ఋణసఙ్ఘః పుత్రాయ వృత్తిం కల్పయేదిత్యుక్తం భవతి. భారతే మోక్షధర్మే ఽపి

"ఋణవానాయతే మర్త్యస్తస్మాదనృణతాం వ్రజేత్,
స్వాధ్యాయేన మహర్షిభ్యో దేవేభ్యో యజ్ఞకర్మణా.
పితృభ్యశ్శ్రాద్ధదానేన నృణామభ్యర్చనేన చ,
పాలనేన భృత్యానాం పాలనేనాత్మనో ఽపి చ." ఇతి.

*పై వచనముచే, ధర్మమునకు విరోధము లేకుండగ సమస్త భోగముల ననుభవించి ఋణవిముక్తుడై పుత్రునకు వృత్తినిఁ గల్పింపవలయు ననెడి ధర్మము తెలియఁజేయఁబడినది. భారతమున మోక్షధర్మమునందుఁగూడ నివ్విధముగనే చెప్పబడినది.(ఏమన)మనుష్యుడు దేవర్షిపిత్రాదుల ఋణముతోఁ బుట్టుననియుఁ బిమ్మట నాఋణములఁ దీర్చుకొని ఋణవిముక్తుడు కావలయుననియు స్వాధ్యాయముచే ఋషిఋణమును, యజ్ఞములు చేసి దేవతాఋణమును, శ్రాద్ధములచే పితృఋణమును పూజించుటచే మనుష్యఋణమును, పోషణముచే భృత్యులఋణమును, పాలనముచే నాత్మఋణమును దీర్చికొనవలయునని (చెప్పఁబడినది).

**విప్రోషితశ్చ భరతో యావదేవ పురాదితః,
తావదేవాభిషేకస్తే ప్రాప్తకాలో మతో మమ. 9

ఇదియునుంగాక భరతుడిచ్చట నుండి పరదేశ మంపబడెను. అతడు వచ్చులోపల *నీకుఁ బట్టాభిషేకము జరుగుట నా యభిమతము.

**అత్ర విప్రోషితశ్చ భరత ఇత్యనేన భరతాగమే రామాభిషేక ప్రతిబంధో భవేత్. భరతాగమనాత్పూర్వ మభిషేకః కర్తవ్య ఇత్యుక్తం తదనుపపన్నం.

'శ్రుతేన బాలస్థానేన జన్మనా భవతా హ్యహం, న కథం పాలయిష్యామి భూమిం భవతి తిష్ఠతి' ఇతి చిత్రకూటే శ్రీరామం ప్రతి భరతవచనేన 'ఇక్ష్వాకూణాం హి సర్వేషాం రాజా భవతి పూర్వజః' ఇతి వసిష్ఠవచనేన రామో రాజ్ఞస్సుతో జ్యేష్ఠో యౌవరాజ్యమతోఽర్హతి' ఇతి కైకేయీవచనేన చ రామస్యైవ రాజ్యాభిషేకావగమేన అభిషేక ప్రతిబంధశంకా యా ఏవాభావాదితి చేన్న. 'పురా భ్రాతః పితా నస్స మాతరం తే సముద్వహన్, మాతామహే సమాశ్రౌషీద్రాజ్యశుల్కమనుత్తమం' ఇతి చిత్రకూటే భరతం ప్రతి రామవచనేన భరతస్యాపి రాజ్యాధికారసంభవాత్ తదాగమనాత్ప్రాగారంభో యుక్త ఏవ. న చైవం ప్రాకృత ప్రతిశ్రుత రాజ్యాప్రదానే ధార్మికస్య రాజ్ఞః సత్యప్రతిజ్ఞత్వభంగః ప్రసజ్యేతేతి వాచ్యం, వివాహాదిషు ప్రతిజ్ఞాయా అసత్యత్వేపి దోషాభావాత్. తథా చ భారతే 'వివాహ కాలే రతి సంప్రయోగే ప్రాణాత్యయే సర్వ ధనాపహారే ' విప్రస్య చార్థేఽప్యనృతం వదేతే పంచానృతాన్యాహురపాతకాని.'అత ఏవాగ్రే భరత రాజ్యాభిషేకం వదంత్యా కుబ్జయా వివాహ కాలీన ప్రతిజ్ఞాయా అసత్యత్వ మాశంకమానయా యుద్ధకాలే ప్రతిశ్రుతవరద్వయే నైవ రాజ్యం ప్రార్థయ స్వేత్యభిహితా కైకేయీ వరద్వయేన ప్రార్థితవతీ. తర్హి ధార్మిక భరతసన్నిధానేఽపి రామాభిషేకస్య నివర్తయితుం శక్యత్వాదిద మయుక్తమితి చేన్న, స్వస్య భరత స్యాపి మనశ్చాంచల్యసంభవేన తత్పరిహారాయ ప్రాగారంభ ఉపపన్న ఏవ.

**ఇచ్చట, భరతుడు పరదేశ మంపబడెనని చెప్పుటచే భరతుడు వచ్చిన యెడల రాముని పట్టాభిషేకమునకు బ్రతిబంధము కలుగుననియుఁ గాన వాని రాకకుఁ బూర్వమే పట్టాభిషేకము చేయవలయునని చెప్పుట యుక్తముగా గన్పడలేదు.

(ఎందువల ననగా) "జ్యేష్ఠుడవు నీ వుండగా బాలుడనగు నేను భూమి నెటులఁ బరిపాలించెదనని" చిత్రకూట పర్వతమునందు శ్రీరామునితో భరతుడు చెప్పబోవుట చేతను. "ఇక్ష్వాకువంశస్థులలోఁ బెద్దవాడే రాజు కావలసినవా"డను వసిష్ఠుని వచనముచేతను, "రాజు యొక్క జ్యేష్ఠపుత్రుడైన రాముడే యువరాజగుటకుఁ దగినవా"డని కైకేయి చెప్పుటచేతను, రామునకే రాజ్యాభిషేకమని తెలియుటచే నభిషేకమునకుఁ బ్రతిబంధశంకయే లేనపుడు దశరథు డిటుల జెప్పుట యుక్తముగా లేదని యాశంక రాగా సమాధానము చెప్పబడుచున్నది.

"తమ్ముడా! నీ తల్లియగు కైకేయిని మన తండ్రియగు దశరథుడు వివాహమాడునపుడు రాజ్యము నీకిచ్చునటుల నీ తాతగారగు కేకయ రాజుతో నొడబాటు చేసికొనెను. కావున

కామం ఖలు సతాం వృత్తే భ్రాతా తే భరతః స్థితః.
కింతు చిత్తం మనుష్యాణామనిత్యమితి మే మతిః,
తావదేవాభిషించస్వ చలా హి ప్రాణినాం గతిః. 10½

కుమారా! నీతమ్ముఁడగు భరతుఁడు సజ్జనులత్రోవనే శీలవంతుండై చనువాఁడు. ఐనను మానవుల బుద్ధి చంచలమని నా యభిప్రాయము. ప్రాణుల గతి చంచలము. కావున భరతుఁడు వచ్చులోపలనే యభిషేకముఁ జేసికొమ్ము.

అపి చాద్యాశుభాన్రామ *స్వప్నే పశ్యామి దారుణాన్,
శ్వః పుష్యయోగే నియతమభిషించస్వ రాఘవ. 11½

* ఓ రామా! ఇంతియే గాక నాకుఁ గొన్నిదినముల నుండి యశుభము లైనవియు, దారుణము లైనవియు నగు దుస్స్వప్నములు వచ్చుచున్నవి. కావున తప్పక రేపు పుష్యమీనక్షత్రముననే పట్టాభిషిక్తుఁడ వగుము.

రాజ్యము నీది కాని నాదికా" దని చిత్రకూట పర్వతమున భరతునితో రాముడు చెప్పుటచేతను భరతునకు రాజ్యాధికారము సంభవించును గాన భరతుని రాకకుఁ బూర్వమే పట్టాభిషేకము యుక్తమని దశరథుని వచనము యుక్తమే. ఇందుపై, దశరథుడు ధార్మికుడు కదా! పూర్వము తాను కైకేయిని వివాహ మాడునపుడు కేకయ రాజుతోఁ జేసిన ప్రతిజ్ఞ భరతునకు రాజ్యము నీయకపోయినచో దశరథునకు సత్యప్రతిజ్ఞత్వభంగము కలుగునని యాశంక కలుగును.కాని వివాహాదులయందుఁ జేసిన ప్రతిజ్ఞ సత్యము కాకపోయినను దోషము లేదని భారతమునందున్నది. సమస్తధనము నష్టమైపోవునప్పుడును, బ్రాహ్మణుని నిమిత్తమును, ననృతమాడవచ్చు ననియు నీపైనఁజెప్పబడిన యసత్యము లైదును పాతకములు కావనియు (భారతమున జెప్పఁబడెను.) కావుననే మంథర కైకేయితో భరతునకు రాజ్యాభిషేకవిషయమై యుపాయము చెప్పునప్పుడు వివాహకాలమునందుఁజేసిన ప్రతిజ్ఞ యసత్య మైనను దోషములేదని దశరథుడు సమాధానము చెప్పునేమో యని తలచియే 'యుద్ధ సమయమునఁబ్రతిజ్ఞ చేయఁబడిన వరద్వయముచే రాజ్యమునుఁ బ్రార్థింపు'మని ప్రేరేపింప నటుల వరద్వయమును గైకేయి కోరెను. ఇందుపై ధార్మికుడగు భరతుని సన్నిధానమునందును రామాభిషేకము నివర్తించుటకు శక్యమగును గాన నిదియు నయుక్తమే యని యాశంక కలుగును కాని తనకును భరతునకుఁగూడ మనస్సు చంచలము కావచ్చుననెడి దశరథవచనముచే భరతుని రాకకు పూర్వము పట్టాభిషేక మారంభించుటయు

యుక్తమని దుష్టస్వప్నదర్శనస్య దుర్నిమిత్తానాం చ అనిష్టఫలసూచకత్వముక్తం బృహదారణ్యకే.

* దుష్టస్వప్నదర్శనము, దుర్నిమిత్తములును ననిష్ట ఫలమును సూచించు నని బృహదారణ్యకోపనిషత్తునందుఁజెప్పఁబడెను.

తస్మాత్త్వయోపవస్తవ్యా సహ వధ్వా **వ్రతేన చ. 12

ఓ పుత్రా! నీవు భార్యతోఁగూడ నియమముతో నుపవాసము చేయుము.

తచ్ఛ్రుత్వా వచనం రాజ్ఞో రామస్య సుహృదస్తదా,
త్వరితాశ్శీఘ్ర మభ్యేత్య కౌసల్యాయై న్యవేదయన్. 13

ఆ దశరథుని వాక్యమును రాముని మిత్రులు విని శీఘ్రముగఁ గౌసల్య యొద్దకు వచ్చి రాముని పట్టాభిషేక వృత్తాంతమును నామెకు జెప్పిరి.

***సాహిరణ్యం చ గాశ్చైవ రత్నాని వివిధాని చ,
వ్యాదిదేశ ప్రియాఖ్యేభ్యః కౌసల్యా ప్రమదోత్తమా. 14

***స్త్రీరత్నమగు కౌసల్యా దేవియును దనపుత్రుని పట్టాభిషేక రూపమగు శుభవార్తనుఁ జెప్పిన రాముని మిత్రులకు సువర్ణమును ననేక విధములగు రత్నములను సంతోష పూర్వకముగ నిచ్చెను.

**అనేన యత్కించిద్విహితం కర్మ భార్యయా సహైవ కర్తవ్యమిత్యుక్తం భవతి. తథా ఆపస్తంభః "పాణిగ్రహణాది సహత్వం కర్మసు" ఇతి.

**పై వచనముచే శాస్త్రవిహితమైన యేకర్మయైనను భార్యతోఁగూడఁ జేయవలయుననెడి ధర్మము సూచింప బడినది. 'పాణిగ్రహణము మొదలుకొని ప్రతి కర్మను భార్యతోఁగూడఁ జేయవలయు"నని ఆపస్తంబుదు చెప్పెను.

***అనేన ప్రియాఖ్యాతృభ్యః ప్రీతిదానం కర్తవ్యమితి సూచితం. నను స్త్రియాః ధనాభావాద్దానే కథమధికారః..

***పైవచనముచేఁ "ప్రియవార్తనుఁ జెప్పిన వారలకు సంతోషపూర్వకముగ దానము చేయవలయు'ననెడి ధర్మము సూచింపఁబడినది. ఇందుపై తథా మనుః'భార్యా పుత్రశ్చ దాసశ్చ త్రయ ఏతేఽధనాః స్మృతాః' ఇతి చేన్న. మనుః 'అధ్యగ్న్యధ్యావాహనికం దత్తం చ ప్రీతికర్మణి. మాతృభ్రాతృపితృప్రాప్తం షడ్విధం స్త్రీధనం స్మృతం'వివాహకాలే స్త్రీభ్యః దత్తం అధ్యగ్ని పితృగృహాన్నీయమానా నారీ యల్లభతే తదాధ్యావాహనికం- భర్తురాజ్ఞాం వినైవ నైమిత్తికదానే స్త్రియా న దోషః భర్తురాజ్ఞాం వినా యథేచ్ఛమనుపయుక్త ప్రదానే స్త్రైయదోషః తస్మాత్ స్త్రియా అపి న్యాయతో ధనాగమస్తత్స్వామిత్వం చ. అత ఏవాగ్రే - రామం ప్రతి లక్ష్మణ వచనం 'కౌసల్యా బిభృయాదార్యా సహస్రమపి మద్విధా'నితి. ఏవం స్త్రియా అపి ధనసత్త్వాత్ కౌసల్యాకృతం ప్రీతిదానం యుక్తమేవ.

పైవచనముచేఁ "ప్రియవార్తనుఁ జెప్పినవార్తలకు సంతోషపూర్వకముగ దానము చేయవలయుననెడి ధర్మము సూచింపఁబడినది. ఇందుపై "భార్యయు, పుత్రుదు, దాసుదు, ఈ మువ్వురు నిర్ధన"లని మనువు చెప్పియుండుటచే స్త్రీకి స్వీయధనమే లేనపుడు కౌసల్య తనకుఁ బ్రియవార్తమఁజెప్పిన వారలకు సువర్ణ రత్న దానమునుఁ జేయుటయం దధికారము కలది

సత్యవాదీ దశరథః కరోత్యేవ ప్రతిశ్రుతమ్,
కైకేయీవశగః కిం తు కాముకః కిం కరిష్యతి?
ఇతివ్యాకుల చిత్తాథ రామస్యార్థప్రసిద్ధయే,
*లక్ష్మీం పర్యచరద్దేవీం కౌసల్యాం నియమాన్వితా. 15-16

దశరథుడు సత్యవాది. ప్రతిజ్ఞ చేసిన కార్యమును దప్పక చేయును. కాని కైకేయి వశమున నుండుట వల్లను, కాముకు డగుటవల్లను నేమి చేయునో యని కౌసల్య వ్యాకులచిత్తురాలై రాముని పట్టాభిషేక శుభము సిద్ధించుటకై నియమముతో * లక్ష్మీపూజ చేయుచుండెను.

యెట్లయ్యెనని యాశంక కలుగును. (సమాధాన మేమనగా) "అఱువిధములుగ స్త్రీ ధనము కలదనియు, 1.వివాహ కాలమున స్త్రీల కిచ్చిన ధనమనియు 2. పితృగృహమునుండి తెచ్చుకొనిన ధనమనియు-3 భర్త మొదలగు వారు సంతసముతో నిచ్చిన ధనమనియు 4 తల్లి యిచ్చిన ధనమనియు, 5 అన్నదమ్ము లిచ్చిన ధనమనియు 6 పిత్రర్యమైన ధనమనియు నివ్విధముగ స్త్రీకి షడ్విధమగు ధనము కలదనియు మనువు చెప్పియుండెను. భర్త్రాజ్ఞ లేకుండగ గూడ నైమిత్తిక దానములయందు స్త్రీకి దోషము లేదనియు, నుపయోగములేని పనులయందు భర్త్రాజ్ఞ లేకుండగ నిష్టము వచ్చినట్లు దానము చేసినచో స్త్రీకి స్తేయ దోషము (చౌర్య దోషము) కలదనియు, స్త్రీకిని న్యాయతః ధనముండుటయు ధనస్వామిత్వము కలుగుటయు సంభవించుననియుఁ జెప్పబడినది. కనుకనే ముందు రాముని గూర్చి లక్ష్మణుడు చెప్పుటలో "కౌసల్య నావంటివారి ననేకులను భరించు"నని చెప్పును. ఇవ్విధముగ స్త్రీకిని ధన ముండవచ్చును గాన కౌసల్య ప్రీతితో చేసినదానము యుక్తమే.

---

*అత్ర కౌసల్యయా దేవతాధ్యానాదికం కృతమిత్యవగమ్యతే. తన్న సంఘటతే. స్త్రీణాం పతిశుశ్రూషణమేవ ధర్మః- తస్మాదేవ చ సర్వఫలప్రాప్తిః ఇతర ధర్మానుష్ఠానే స్వస్యాభర్తుశ్చ నిష్టం స్వస్యాః పాతిత్యం చ, అత్రైవ కౌసల్యాం ప్రతి రామవచనం "శుశ్రూషామేవ కుర్వీత భర్తుః ప్రియ హితే రతా. ఏష ధర్మః పురా దృష్టో లోకే వేదే శ్రుతః స్మృతః"ఇతి.

*ఇచ్చటఁ గౌసల్య దేవతాధ్యానాదికమును జేసినటులఁదెలియఁ బడుచున్నది. అది సంఘటింపదు. (ఏలయనగా) స్త్రీలకు భర్తృసేవయే ధర్మమనియు, దానివలననే సర్వఫలప్రాప్తి కలుగుననియు నితర ధర్మముల ననుష్ఠించినచోఁ దనకును భర్తకును గూడ ననిష్టము, దనకుఁ బతితత్వ మనియు శాస్త్రము చెప్పుచున్నది. వాల్మీకి రామాయణముననే రాముడడవికిఁ బోవునపుడు కౌసల్యను గూర్చి చెప్పుటలో 'ఓ తల్లి నీవు భర్తకుఁ బ్రీతినిఁ గలుగఁజేయుచు శుశ్రూషనుఁ జేయుచుండుము. ఇది సనాతన ధర్మము. లోకమునందును వేదమునందును నిటులనే వినఁబడుచున్నది.' అని చెప్పెను.

మనురపి 'నాస్తి స్త్రీణాం పృథగ్యజ్ఞో న వ్రతం నాప్యుపోషణం, పతిం శుశ్రూషతే యా తు తేన స్వర్గే మహీయతే ఇతి;

మనుస్మృతి యందును"స్త్రీలకు భర్తృసేవనము కంటె నితరధర్మము లేదనియు;

అథాభివాద్య రాజానం రథమారుహ్య రాఘవః,
ప్రయయౌ భవనం మాతుర్జనౌఘైః ప్రతిపూజితః.
ప్రాగేవ చాగతా తత్ర సుమిత్రా లక్ష్మణస్తదా,
సీతా చానయితా తత్ర శ్రుత్వా రామాభిషేచనమ్. 17-18

అనంతరము రామచంద్రమూర్తి దశరథునకు నమస్కరించి రథారూఢుడై బయలుదేరి పురజనసమూహముచేఁ బూజింపఁబడుచుఁ గౌసల్యా గృహమునకు వెళ్ళెను. రాముడు కౌసల్యాభవనమున ప్రవేశింపక పూర్వమే రామాభిషేక వార్త విని సీతా సుమిత్రా లక్ష్మణులు కౌసల్యాభవనమునకు వచ్చియుండిరి.

తదా సనియమామేవ జననీమభివాద్య సః,
ఉవాచ వచనం రామో హర్షయంస్తామనిందితామ్. 19

రామచంద్రమూర్తి దేవతాధ్యానాదులనుఁ జేయుచున్న తల్లియగు కౌసల్యకు నమస్కరించి యామెకు సంతోషమునుఁ గలుగఁజేయుచు నిటులఁబలికెను.

వ్రతోపవాసాదులు కూడవనియు, నెవ్వతె భర్తృసేవనము చక్కగఁ జేయునో యా స్త్రీ స్వర్గలోకమునఁ బూజింపఁబడుచుండుననియుఁ "జెప్పఁబడినది.

పరాశరో௨పి 'పత్యౌ జీవతి యా నారీ ఉపోష్య వ్రతచారిణీ,
ఆయుష్యం హరతే భర్తుస్సా నారీ నరకం వ్రజే'దితి,
తస్మాత్పతిశుశ్రూషణమేవ ధర్మః నాన్యదితి చేన్న;

పరాశరుడును "భర్త జీవించి యుండగా నెవ్వతె వ్రతోపవాసాదులనుఁ జేయునో యా స్త్రీ తన భర్తయొక్క యాయుష్యమును హరించునదియే కాక నరకమునుఁగూడఁ బొందునని"చెప్పెను.

శంఖలిఖితౌ 'కామం భర్తురనుజ్ఞయా వ్రతోపవాస నియమాదీనా మభ్యాసః'. కాత్యాయనః 'భార్యా పత్యుర్మతే నైవ వ్రతాదీనాచరేత్సదా' ఇతి. తస్మాద్భర్తురనుజ్ఞయా యత్కించిద్ధర్మాచరణే దోషాభావాత్ దశరథానుజ్ఞయా ధ్యానధర్మాచరణం న కించిదనుపపన్నం.

కావున భర్తసేవయే స్త్రీకి ధర్మము కాని యితర ధర్మము కూడదని తెలుచుండగాఁ గౌసల్య దేవతాధ్యానాదులఁ జేయుట శాస్త్ర విరుద్ధమని యాశంకరాగా సమాధానము చెప్పఁబడుచున్నది.

భర్తయనుమతిచే భార్య వ్రతోపవాసాదులనుఁ జేయవచ్చునని శంఖలిఖితస్మృతులయందును, భార్య భర్తయొక్క యిష్టము మీద నెల్లప్పుడు వ్రతాదుల నాచరింప వలయునని కాత్యాయనస్మృతియందును, చెప్పఁబడియుండుటచే భర్త్రాజ్ఞచేఁ గొంచెపాటి ధర్మము నాచరించుటలో దోషము లేదు. కాన దశరథానుమతిచేఁ గౌసల్య దేవతాధ్యానాదుల నాచరించుట యనుపపన్నము కాదని తెలియనగును.

అంబ పిత్రా నియుక్తో ఽహం ప్రజాపాలనకర్మణి,
భవితా శ్వో ఽభిషేకో మే యథా మే శాసనం పితుః. 20

'ఓతల్లీ! మాతండ్రియగు దశరథుడు నన్నుఁ బ్రజాపాలనమునకై నియోగించెను.తండ్రిశాసనముచే రేపటి దినముననే నాకుఁ బట్టాభిషేకము కాగలదు.'

ఏతచ్ఛ్రుత్వా తు కౌసల్యా చిరకాలాభికాంక్షితమ్,
హర్ష బాష్పాకులం వాక్యమిదం రామమభాషత. 21

తాను చిరకాలము నుండి కోరుచున్న రామాభిషేకమునుఁ గౌసల్య విని యానంద బాష్పములను విడుచుచు రామునితో నిటులఁ బలికెను.

వత్స! రామ! చిరంజీవ హతాస్తే పరిపంథినః,
జ్ఞాతీన్మే త్వం శ్రియాయుక్తస్సుమిత్రాయాశ్చ నందయ. 22

'నాయనా! రామచంద్రా! చిరంజీవివై వర్ధిల్లుము. నీ శత్రువర్గము హతమగు గాక! నీవు రాజ్యాభిషిక్తుడవై బంధువులను సుమిత్రా బంధువులను సంతోషపెట్టుము.'

ఇత్యేవముక్తో మాత్రేదం రామో భ్రాతర *మబ్రవీత్,
సౌమిత్రే భుంక్ష్వ భోగాం స్త్వమిష్టాన్రాజ్యఫలాని చ. 23

---

*సౌమిత్రే భుంక్ష్వ భోగానితి. అనేన శ్రీ రామస్య ఐశ్వర్యాద్యుపభోగే భ్రాతృభిస్సహైవాభిమత ఇతి గమ్యతే.

తథా చ బాలకాండే "మృష్టమన్న ముపాసీత మశ్నాతి సహితం వినా" ఇతి. ఇతరైరపి సంప్రాప్త మైశ్వర్యం భ్రాతృభ్యో దత్త్వైవ భోక్తవ్యమిత్యుక్తం భవతి.

* రామచంద్రమూర్తి లక్ష్మణునితో రాజ్యఫలముల ననుభవింపుమని చెప్పుటచే శ్రీరామచంద్రమూర్తికి సోదరులతోఁగూడ నైశ్వర్యాదుల ననుభవించుట యందే తాత్పర్యమని తోచబడుచున్నది.

"రాముడు లక్ష్మణుని విడిచి మృష్టాన్నము నెప్పుడును భుజింపఁడని బాలకాండమునఁగూడఁ గన్పడుచున్నది. ఇతరులును తమకు సంప్రాప్తమైన యైశ్వర్యమును సోదరుల కిచ్చి భుజింపవలయు ననెడి ధర్మమిందుచే సూచింపఁబడుచున్నది.

ఇవ్విధముగఁ దల్లి యాశీర్వదించిన పిదప రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను. 'ఓ తమ్ముడా! *నీ విష్టమైన భోగములను రాజ్యఫలములను నిక మీదను స్వేచ్ఛగా ననుభవింపుము'అనియెను.

ఇత్యుక్త్వా లక్ష్మణం రామో మాతరావభివాద్య చ,
అనుజ్ఞాప్య చ సీతాం చ జగామ స్వం నికేతనమ్. 24

రామచంద్రమూర్తి పైవిధముగ లక్ష్మణునితో జెప్పి పిమ్మటఁ దల్లులకు నమస్కరించి సీతతోఁ జెప్పి తన గృహమున కేగెను.

ఇత్యాశ్చర్యే రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
తృతీయసర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున
ప్రథమభాగమున మూడవ సర్గము ముగిసినది.

చతుర్థ సర్గః - నాల్గవసర్గ

[1]తతో రాజనియోగేన బ్రాహ్మం రథముపాశ్రితః,
జగామ రామభవనం నానాలంకార శోభితమ్. 1

అనంతరము దశరథుని యానతిచే వసిష్ఠుడు బ్రాహ్మణులకుఁ దగిన రథము నెక్కి నానాలంకార శోభితమైన రామమందిరమున కేగెను.

స రాఘవో ఽభ్యుపశ్రుత్య వసిష్ఠం తం సమాగతమ్,
*ప్రత్యుద్గమ్య రథాన్మందమవతారయతి స్మ తమ్. 2

శ్రీరాముడు గురువైన వసిష్ఠుడు తనగృహమునకు వచ్చుచున్నట్లు తెలిసికొని *యెదురుగ వెళ్ళి వసిష్ఠుని రథమునుండి నెమ్మదిగ దింపెను.

తతస్సమానీయ గురుం వినివేశ్య శుభాసనే,
సమానీతేన జానక్యా స్వర్ణ పాత్రజలేన సః.
ప్రక్షాళ్య పాదకమలే సంప్రోక్ష్య తదపస్స్వకే,
కృతార్థో ఽభవమిత్యాహ త్వత్పాదోదక ధారణాత్. 3-4

అనంతరము రామచంద్రమూర్తి వసిష్ఠుని లోపలికిఁ దీసికొని వచ్చి రత్నసింహాసనమునఁ గూర్చుండఁబెట్టి సీతచేఁ దీసికొని రాబడిన సువర్ణ కలశోదకముచే వసిష్ఠుని పాదకమలములనుఁ గడిగి యాపాదోదకమును తన శిరమునందు జల్లుకొని "ఓ గురువర్యా! నీపాదోదకమును శిరమునందు ధరించుటచే నేను కృతార్థుడ నైతి"నని రామచంద్రమూర్తి వసిష్ఠునితో బలికెను.

రాఘవస్య వచశ్శ్రుత్వా ప్రాహ తం ప్రహసన్మునిః,
కృతార్థో ఽభూదుమేశో ఽపి త్వత్పాదాంబువిధారణాత్,

---

*అనేనాన్యైరప్యేవమేవ గుర్వాదీనాం పూజా కర్తవ్యేతి సూచితం.

* "ఎదురుగ వెళ్ళి" అనుటచే ఇట్లే గురువు మొదలగు వారల పూజ చేయఁదగినదని సూచింపఁబడినది.

---

1 కవిః

మత్పితా చాత్మభూరాస్తే త్వత్పాదోదగతాశుభః. 5-5½

రాముని వాక్యములను వసిష్ఠుడు విని మందహాసము చేయుచు రామునితో నిటులఁ బల్కెను. ఓ రామచంద్రా! పరమేశ్వరుడును నీ పాదోదకమును (అనగా విష్ణుపాదోదకము గంగ గాన గంగనని భావము.) ధరించుట వలన కృతార్థుడయ్యెను కదా. నాతండ్రియగు బ్రహ్మదేవుడును నీపాదోదకమును సేవించుట వలన సకలమైన యశుభములనుండి తొలగిన వాడయ్యెను.(విష్ణు పాదోదకమును బ్రహ్మ కమండలమున ధరించెనని ప్రసిద్ధి కలదు.)

అహం వేద్మి పరాత్మానం త్వాముద్భూతం శ్రియా భువి,
భక్తానుగ్రహణార్థాయ నిర్జరార్థసుసిద్ధయే,
దశాననవధాయాపి జాతం త్వాం రామ వేద్మ్యహమ్. 6-7

ఓ రామచంద్రా! భక్తుల ననుగ్రహించుటకును, దేవకార్యమును సాధించుటకును, రావణ సంహారమునకును నీవు భూమియందు లక్ష్మీ సమేతముగ నవతరించిన పురుషోత్తముడవని నేనెరుగుదును.

ఇదం రహస్యం తు కదాఽపి రామ
కుత్రాప్యనుద్ఘాటిత ముక్తమద్య,
యథా భవాన్సంచరతి స్వమాయావశా
దహం త్వానుసరామి రామ! 8

ఓ రామచంద్రా! ఈ రహస్యమును నెచ్చటను నెప్పుడును బయలు పరుపలేదు. ప్రసంగవశముచే నిప్పుడు చెప్పితిని. ఎవ్విధముగ నీవు యోగమాయచేఁ బ్రవర్తించుచున్నావో యవ్విధముగ నేను నిన్నను సరించుచున్నాను.

జగదేక గురోస్తే ఽహం గురు స్త్వితి విడంబనా,
స్వమాయయా మర్త్య ఇవ లోకేఽస్మిన్భాసి రాఘవ. 9

త్రిలోకగురువగు నీకు నేను గురువునని చెప్పుట వంచనా వాక్యము, మాయచే నీవు సామాన్య మనుష్యునివలె భాసించుచున్నావు.

గర్హ్యం పౌరోధసం వృత్తిమహం జానన్నపి ధ్రువమ్,
ఇక్ష్వాకువంశే తు భవానవతారం ప్రజేదితి. 10

త్వత్సంబంధో మమ స్యాదిత్యాశయా గర్హ్యమప్యహమ్,
పౌరోహిత్యమిదం కుర్వే త్వదాచార్యత్వ కాంక్షయా. 11

పౌరోహిత్యము నింద్యమైనదని నాకు తెలిసి యున్నను ఇక్ష్వాకు వంశములో నీవవతరించెదవని వినియుండుటవలన నీ సంబంధగౌరవము నాకుఁ గలుగుననెడి యాశయమును నీకాచార్యత్వమును వహింపఁగోరికతోడను, నింద్యమైన పౌరోహిత్యమునుఁగూడ నేను చేయుచుంటిని.

అధునా ఫలితః కామో మమ రామ చిరాత్థ్సితః,
గురునిష్కృతి కామశ్చేత్త్వ న్మాయాం మయి మా కురు. 12

ఓ రామచంద్రా! నా కోరిక యిప్పుడు ఫలించినది. గురువుయొక్క ఋణమును తీర్చుకొనుటకు నీకుఁ గోరిక యున్నచో ముల్లోకములను మోహింపఁజేయు నీమాయ నాయందుఁ బ్రసరింపఁజేయకుము.

సర్వమేతత్ప్రసక్త్యాహ మబ్రువం తే రఘూత్తమ!
నోద్ఘాటనీయం కుత్రాపి గుహ్యమేతన్మయా ధ్రువమ్. 13

ఓ రామచంద్రా! ప్రసంగవశముచే నీ విషయము నంతను నీకుఁ జెప్పితిని కాని యీ రహస్య మెచ్చటను బయట పెట్టఁదగినది కాదు.

*అధునా జాయయా సాకముపవాసం విధాయ వై,
శుచిస్థ్సండిలశాయీ స్యాస్త్వం రామ నియతేంద్రియః 14

*ఓ రామచంద్రా! నీవు సీతతోఁగూడ నుపవాసము చేసి శుచిత్వముతో నుండి జితేంద్రియుడవై భూమిపై శయనింపవలసినది. (ఈ విషయము చెప్పుమనియే రాజు నన్ను నీ యొద్దకుఁ బంపెను.)

---

*అనేన రాజ్యాభిషేకాత్పూర్వదినే విహితం కర్మజాతం కారితమిత్యుక్తం. అభిషేకాత్పూర్వదినే కరణీయం బోధాయనః "పూర్వేద్యురేవ యుగ్మాన్బ్రాహ్మణాన్భోజయేత్ శ్రుతశీల వృత్తసంపన్నం పురోహితం వృణీ"తేత్యాది.

*పై వాక్యముచే రాజ్యాభిషేకమునకుఁబూర్వదినము చేయదగిన కర్మము నన్నిటిని చేయించెనని చెప్పబడినది. రాజ్యాభిషేకమునకు బూర్వదినమునఁ జేయఁదగిన పనులను బోధాయనసూత్రకారుడు విస్తరించి చెప్పియుండెను. (ఏమనగా) పూర్వదినమునందే బ్రాహ్మణ దంపతులకు భోజనము పెట్టవలయు ననియు శ్రుతశీలవృత్తసంపన్నుడగు పురోహితునకు వరుణ మీయవలయు ననియు మొదలగునవి చెప్పబడెను.

రాజాంతికమహం యామి ప్రాతరేహీత్యుదీర్య సః,
సమారుహ్య రథం గత్వా రాజ్ఞే సర్వం న్యవేదయత్. 15

నేను దశరథుని యొద్ద కేగెదను. నీవు రేపు ప్రాతఃకాలమున రాగలవు అని చెప్పి యా వసిష్ఠుడు రథారూఢుడై వెళ్ళి రాజునకు సమస్తమును దెలియఁజరచెను.

అథ రాఘవవామాక్షిస్పందోఽభూన్నిర్నిమిత్తకమ్,
తదా విచారయామాస భరతం ప్రతి రాఘవః. 16

అనంతరము నిర్నిమిత్తముగ రాముని యెడమ కన్నదరగా నపుడు భరతుని దలచుకొని రామచంద్రమూర్తి యిటుల విచారింపఁదొడగెను.(ఎడమ కన్నుఅదరుట యశుభసూచకము)

సర్వే వయం సోదరాస్తు జననాది సహస్థితాః,
భోజనే మజ్జనే వాపి శయనే కర్ణవేధనే,
మౌంజీబంధే వివాహే చ కృతాశ్చైతావదేకదా,
వినా భరతశత్రుఘ్నా వభిషేకో న మే మతః,
ఇతి సంచింతయన్నాస్తే విమనా రాఘవో గృహే. 17-18½

భరతుడు మొదలుగా గల సోదరు లందరమును మేము జననాదిగ కలిసి మెలిసి యుంటిమి. స్నానము చేయుట గాని, భోజనము చేయుటగాని, పరుండుట గాని, చౌలము గాని, యుపనయనము గాని, వివాహము కాని యొకేపర్యాయము చేయబడిన వారలమై యుంటిమి.ఇపుడు భరతశత్రుఘ్నులు లేకుండగ పట్టాభిషేకము చేసికొనుట నాకే బాగుండలేదు అని మనస్సునం దాలోచించుచు విమనస్కుడై గృహమునందుండెను.

ఏతస్మిన్సమయే సర్వమలంకృతమభూత్పురమ్,
సర్వత్ర వాద్య ఘోషోఽభూద్వ్యోమ్నస్సిక్తాశ్చభైర్జలైః,
గృహాణి నగరే ముక్తాతోరణై శ్శోభితాని చ,
సర్వే స్త్రీపురుషా స్తత్ర మహానందాంబుధౌ స్థితాః,
మహోత్సవాన్ప్రకుర్వంతస్స్మితా నగర వాసినః. 19-21

ఈ సమయమున పురమంతయు నలంకరింపఁబడెను. భేరీమృదంగాదిధ్వను లంతటను విన్పడుచుండెను. వీథులన్నియు సుగంధి జలముచే దడుపఁబడినవి. గృహము లన్నియు ముత్యాలతోరణములచే నలంకరింపఁబడెను. స్త్రీ పురుషాదు లందరును మహానందములో మునిగియుండిరి. పురవాసు లందరును మహోత్సవములనుఁ జేయుచుండిరి.

పట్టాభిషేక విఘ్నస్తు కథమద్య భవేదితి,
దేవాస్తదాఽఽలోచయంతి బహుధా దివి సంస్థితాః. 22

స్వర్గవాసులగు దేవతలు మాత్రము శ్రీరాముని పట్టాభిషేక విఘ్న మెట్లగునని యాలోచించుచుండిరి.

అథైకధా వినిశ్చిత్య దివి దేవా స్తదాగతాః,
వాగ్దేవీం తు నమస్కృత్య వచనం త్విదమబ్రువన్. 23

అనంతరము దేవత లొక్కవిధముగ నిశ్చయించి సరస్వతి యొద్దకు వెళ్ళి నమస్కరించి యిటుల నామెతో విన్నవించుకొనిరి.

శారదే! శారదేఽస్మాకం ప్రసన్నా వచనం శ్రుణు,
దేవర్షి బోధితోఽప్యద్య రాఘవశ్చ్వాభిషేచనమ్,
ప్రాప్తుం సమీహతే రాజ్యపాలనాయ భువి ధ్రువమ్,
తథా చేద్రక్షసాం బాధా స్థిరాఽస్మాకం భవేద్ధ్రువమ్. 24-25

ముల్లోకములకు సౌఖ్యముల నొనగూర్చు నో సరస్వతి! మాయెడల ననుగ్రహించి మామొర నాలకింపుము. ఇదివరలో పట్టాభిషిక్తుడవు నీవైనచో దేవతా కార్యము చెడునని నారదునిద్వారా రామచంద్రమూర్తికి బ్రహ్మదేవుడు కబురు పంపినను రేపటి దినమున రామచంద్రమూర్తి రాజ్యపరిపాలనార్థమై పట్టాభిషిక్తుడు కాబోవుచున్నాడు. మనమందులకుపేక్షించితిమేని రావణుడు మొదలగు రాక్షసుల బాధ మనకు స్థిరముగా నుండును.

యథా రామో వనం గచ్ఛేద్రాజ్యం త్యక్త్వా తథా కురు,
ఏవం విధానాదస్మాకం విపద్దూరీ భవిష్యతి. 26

ఓ సరస్వతి! రాముడు పట్టాభిషిక్తుడు కాకుండగ వనమునకు వెడలి పోవునట్లు చేయుము. అట్లు చేసినచో మన యాపదలు దూరమగును.

దేవకార్యవశాన్మాఽస్తు స్వల్పదోషోఽపి తేఽధునా,
దేవతా కార్య సిద్ధ్యర్థమయోధ్యాం ప్రాప్య సత్వరమ్, 27
ప్రవిశ్య మంథరామాదౌ పశ్చాత్ప్రవిశ కైకయీమ్.

ఓ సరస్వతి! రాముని పట్టాభిషేకమునకు విఘ్నము చెసినచో దోషము సంభవించునని శంకింపవలదు. దేవతా కార్యము కాన నీకు స్వల్పదోషము కూడ లేకుండనుండుగాక. దేవతా కార్యము సిద్ధించుటకై నీవు శీఘ్రముగ నయోధ్యాపురమున కేగి మొదట మంథర యందు, పిమ్మట కైకేయియందును నావహించి కార్యమును సాధింపుము.

ఇత్యుక్త్వా చింతయామాస స్వచిత్తే తు సరస్వతీ, 28
దేవానాం తు మహాన్వాసస్తేషాం కర్మ న తాదృశమ్,
పరశ్రేయో న పశ్యేయురేతే కింకరవాణ్యహమ్, 29
ఇతి సంచిత్య బహుధా భూయస్సంప్రార్థితా సురైః,
అయోధ్యాం ప్రాప్య వాగ్దేవీ మంథరామావివేశ హ. 30

దేవతలు పైవిధముగఁ జెప్పగా సరస్వతీ దేవి తన మనస్సులో నిటుల నాలోచించెను. దేవతలుండు స్థానమైతే గొప్పదియే కాని వారు చేయు పనులు మాత్రము నీచముగా నుండును. మఱియు పరశ్రేయస్సును సహింపరు.ఇప్పుడు నేనేమి చేయుదునని యాలోచించుచుండ దేవతలు నీకు జేయక తీరదని యనేక విధముల ప్రార్థించి నంతలోఁ జేయుదిలేక యామె యంగీకరించి యయోధ్యకు వచ్చి మంథరయందుఁ బ్రవేశించెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే చతుర్థస్సర్గ సమాప్తః

ఆశ్చర్యరామాయణమున అయోధ్యాకాండమున
ప్రథమభాగమున నాల్గవ సర్గము ముగిసినది.

పంచమ సర్గః - ఐదవ సర్గ

[1]సాఽపి కుబ్జా సమారుహ్య ప్రాసాదాగ్రం సమంతతః,
నిరీక్ష్య నగరం సర్వమభితస్సమలంకృతమ్,
నానాతోరణ సంబాధం పతాకాభిరలంకృతమ్,
సర్వోత్సవసమాయుక్తం దృష్ట్వా విస్మయమాప వై. 1-2

అనంతరము మంథర మేడపైభాగము నెక్కి పట్టణమునంతను గలియ జూచి ముత్యాలతోరణములు మొదలగువానిచేతను, జెండాలచేతను నలంకరింపఁబడినదియును, నుత్సవములచే నొప్పుచున్నదియు నగు పట్టణమునుఁ జూచి యా సమయమున నిట్లు పురమలంకరింపఁబడుటకుఁ గారణము తెలియక విస్మయముతో నుండెను.

ఏతస్మిన్నంతరే ధాత్రీ సమాగాన్మంథరాం ప్రతి,
పురోత్సవనిదానం తాం ధాత్రీం పప్రచ్ఛ మంథరా. 3

ఇట్టి సమయమున నొకదాసి మంథర యొక్క సమీపమునకు రాగా నాదాసితో మంథర పురము నలంకరించుటకుఁ గల కారణమునుఁ దెలిసికొన గోరి యిటులఁ బలికెను.

పన్నీరం వికిరంతి పుష్పవితతిం వీథీషు కిం చేటికే!
ధూపాన్కిం సఖి ధూపయంతి పరితో బద్ధ్వా ధ్వజాః కిం పురే,
భూదేవాః కిము యజ్ఞ సూత్రవిధృతో గాయంతి వేదం దృఢమ్
సర్వేఽభ్యంగకృతస్సువాసన ఇమేఽదృశ్యంత కిం నాగరాః? 4

ఓ చెలీ! వీథులలోఁ బన్నీరునుఁ బుష్పములను నేల చల్లుచుండిరి? మరియు నగురు ధూపములను వేయుటకును, జెండాలు కట్టుటకును, నగర వాసు లభ్యంగనములు చేసి దివ్యవస్త్రాభరణాదులను ధరించుటకును గారణ మేమైయుండునో చెప్పుము.

---

1. కవిః.

హర్షేణ రామజననీ బ్రాహ్మణేభ్యో విశేషతః,
వితరత్యద్య కిం ధాత్రి! కారణం వద మేఽనఘే! 5

ఓ సఖి! రాముని తల్లియగు కౌసల్యయును బహుసంతోషముతో బ్రాహ్మణులకు దానములు చేయుచున్న కారణము కూడఁ దెలియకున్నది. దానినిఁగూడఁ జెప్పుము. (అని యొకదాసిని మంథర యడిగెను.)

తామువాచ తతో ధాత్రీ రామచంద్రాభిషేచనమ్,
శ్వో భవిష్యతి తేనాద్య సర్వతోఽలంకృతం పురమ్,
కౌసల్యాఽపి ద్విజేభ్యోఽద్య దానాని కురుతే ముదా. 6½

అనంతరము దాసి మంథరతో నిటులఁ బలికెను. ఓ చెలీ! రామునకు పట్టాభిషేకము రేపటి దినమున జరుగనున్నది. అందువలనఁ బట్టణ మంతయు నలంకరింపఁబడెను. అందువలననే కౌసల్యయును బ్రాహ్మణులకు సంతోషముతో దానము చేయుచుండెను.

తచ్ఛ్రుత్వా మంథరా *పూర్వవైరవాసనయా పునః,
ప్రేరితా చింతయామాస రాఘవస్యాభిషేచనే,
రాత్రావస్యామహం విఘ్నం విధాతుం ప్రయతే త్వితి. 7-8

ఆ మాట విని మంథర *పూర్వ విరోధ వాసనా బలముచే రాముని పట్టాభిషేకమునకు విఘ్నమీరాత్రియే కల్పింప ప్రయత్నింప వలయునని తనమనస్సునం దాలోచించెను.

---

*మంథరాయాః పూర్వజన్మ కర్మవృత్తాంతస్తు సత్యోపాఖ్యాన రామాయణే ప్రపంచితః తథాహి.

"నామ్నా విరోచనో దైత్యో బ్రహ్మణ్య స్సత్య సాగరః, తస్యేయం మంథరా కన్యా పూర్వజన్మని సంస్థితా, రాజ్యం జహార దేవానాం స దేవాస్త్రేన లజ్జితాః, స్వగురుం ప్రతిగత్వా తే ప్రాహు స్త్రం వినయాన్వితాః. విరోచనేన సర్వం నో హృతం రాజ్యమకంటకం.
గురుః॥ యూయం విరోచనం జేతుమశక్తా హి తత్స్వరం, గత్వా తన్నికటం యూయం యాచధ్వం తత్కళేబరం. విరోచనో దానశీలః పూరయేత్కామనాం తు వః.

నిర్దిష్టా గురుణా దేవా దైత్యరాజ్యం సమాయయుః, కృత్వా బ్రాహ్మణవేషాంశ్చ తిలకాదిభిరన్వితాః. బ్రహ్మ రూపధరాన్ శత్రూన్ జానన్నపి సమర్చయత్, వాంఛితం బ్రూత ధర్మజ్ఞాః! కిమర్థం మే గృహం గతాః?

దేవాః॥ అయుర్దేహి మహారాజ బ్రాహ్మణేభ్యో హి యాచితం.

విరోచనశ్చ గృహ్యతాం కామమేతద్ధి అయుషా మే ధనేన కిం. అశిత్య మానుషం దేహం నోపకారాయ కల్పతే. ఇత్యుక్త్వా చ దదౌ దేహం సర్వేషాం పశ్యతాం సతాం. దైత్యానాం చ మహాశోకే మృతే రాజన్యభూత్కిల. సుతా విరోచన సుతా పండితాఽసురకర్మసు. ఉవాచ దైత్యాన్నదపి ప్రగల్భా దైత్యరక్షణే. అహం రక్షాం కరిష్యామి యుష్మాకం చాత్మవిద్యయా. చరంతు నిర్భయా లోకే హననార్థం దివౌకసాం. ప్రోక్తం మంథరయా వాక్యం నిశమ్య దను జాత్మజాః. స్తుత్వా తాం మంథరాం తూర్ణం సురైర్యోద్ధుం వినిర్యయుః. ద్వంద్వ యుద్ధం మహాభీమం దేవదానవయో రభూత్. దేవైః పరాజితా దైత్యాః స్మరంతో మంథరాం గిరం. సర్వం మంథరయా పాకమవదన్నితిసూనవః. మంథరా చ మహామాయా దేవానాం నాశహేతవే. నిర్జగామ గృహాత్తూర్ణ మాకాశం చాత్మవిద్యయా.

అదిత్యాంశ్చ మహేంద్రాదీనశ్వినౌ మరుతస్తథా. పాశైర్బబంధ దేవానాం విమానాని చ వాహనాన్. స్తువంతి స్మ మహా విఘ్నం రక్షణాయ దివౌకసః అజగామ చ తార్క్ష్యేణ దేవానాం రణాయ సః. తస్మైన్యవేదయక్షన్వృత్తం హరయే దేవతా స్తుదా. శ్రీ హరి శ్చాపి సర్వేషాం పాశాంశ్ఛిత్వా దివస్పతిం, ప్రాహ ప్రయాహి భో వజ్రిన్మంథ రాహననే యుధి. ఇత్యుక్తో హరిణా చేంద్రః మంథరాం ప్రతి నిర్యయౌ. సహస్రారేణ వజ్రేణ తతాడేంద్రో .హ మంథరాం. వజ్రపాతేన తస్యాశ్చ ఘూర్ణితం మస్తకం త్వభూత్. త్రివక్రా చ శరీరేఽభూన్మంథరా తత్క్షణేన సా. ననాద సుమహానాదం లుఠంతీ ధరణీతలే. సస్మార మనసే త్యేవం ప్రాణోత్క్రాంతౌ తు మంథరా.

న దోషోఽస్తి మహేంద్రస్య హరిరేవాత్ర కారణం. తస్య కష్టకరా చ స్యామిత్యుక్త్వాఽ సూన్ముమోచ సా. అంత్యస్మృతి మనుస్మృత్య కేకయేంద్రస్య పత్తనే. జాతా కేకయ దాస్యాస్తు పుత్రీరూపేణ మంథరా. కైకయ్యాః ప్రేషణే కాలే కేకయోప్రేషయచ్చ తాం. పూర్వవైరానుసారేణ మంథరా కైకేయీం పునః. దైవవిబోధితా సద్యః ప్రేరయామాన వై తదా". ఇతి పూర్వవైరసంస్కారేణ రామాభిషేక విఘాతార్థ మయతత.

అగ్నిపురాణేస్య పూర్వవైరస్త్వన్యథా వర్ణితః. "పాదౌ గృహీత్వా రామేణ కర్షితా సాపరాధత. తేన వైరేణ సా రామవనవాసం తు కాంక్షతి "ఇతి.

*సత్యోపాఖ్యాన రామాయణమందు మంథర యొక్క పూర్వజన్మ కర్మవృత్తాంతము విస్తరింప బడినది. ఎట్లన - విరోచనుడను పేరుగల ఒక రాక్షసుడు బ్రహ్మణ్యుడును. సత్య సంధుడునై యుండెను. ఇతనికి పూర్వజన్మమున మంథర కుమార్తె యై యుండెను. ఇతనిచే జయింప బడిన దేవతలు రాజ్యమును వీడి లజ్జాన్వితులై సవినయముగ తమగురువగు బృహస్పతిని జేరి ఇట్లు పల్కిరి. ఓ గురూ! మా రాజ్యమంతయు విరోచనునిచే హరింప బడినది.అని చెప్పగా గురుడిట్లనియె. మీరు విరోచనుని జయించుట దుర్లభము. కాన మీరు అతనిని జేరి అతని శరీరమును యాచింపుడు. దానశీలుడగు విరోచనుడు తప్పక మీకోరిక తీర్చును.

ఈ విధముగా గురువుచే నిర్దేశింపబడి దేవతలు బ్రాహ్మణవేషములతో రాక్షసరాజునొద్దకు

వెళ్ళిరి. అతడు వీరిని బ్రాహ్మణ వేషధారులగు శత్రువులని గ్రహించియు వీరిని బూజించి 'ఓ ధర్మాత్ములారా! మీరు నా ఇంటికి ఏమినిమిత్తముగ వచ్చితిరో, మీ వాంఛిత మేదో చెప్పుడు' అని పల్కెను.

దేవత లిట్లనిరి.ఓ రాజా! నీ దేహమును బ్రాహ్మణుల మగు మా కిమ్ము. ఇదే మాయాచన.

విరోచను డిట్లనియె- అట్లే మీకోరిక ప్రకారము దీనిని తీసి కొనుడు. ఆశ్రితుల కుపకారము కాని ఆయుస్సుతో కాని, ధనముతో కాని ఏమి ప్రయోజనము? ఇట్లని అందరు చూచుచుండగా వారికి తన దేహమును సమర్పించెను.

రాజు చనిపోగా రాక్షసులకు మిక్కిలి దుఃఖము కలిగెను. రాక్షస కృత్యములం దారితేరిన విరోచన పుత్రిక దైత్యులను రక్షించుటకై నిండు సభలో నిట్లు ప్రగల్భయై పల్కెను.' 'నా విద్య చే నేను మిమ్ము రక్షించుదానను. దేవతలను చంపుటకు నిర్భయముగా సంచరించుడు' ఇట్లు పల్కిన మంథర వాక్యము విని, రాక్షసు లామెను స్తుతించి దేవతలపైకి యుద్ధమునకు చనిరి. అనంతరము దేవరాక్షసులకు భయంకరముగ సంకుల సమరము జరిగెను. ఆ యుద్ధమున ఓడిపోయి దైత్యులు మంథర వాక్యమును స్మరించి ఆమెతో సర్వమును నివేదించిరి. మాయల మారియగు మంథర దేవనాశము కొసమై వేగముగా ఆకసమున కెగిరి పోయెను.

అట్లు పోయి ఆదిత్యులను, దేవేంద్రాది దేవతలను వారి విమానములను, వాహనములను పాశములచే బంధించెను. దేవతలు తమ రక్షణకై శ్రీ మహావిష్ణువును స్తుతించిరి.

అప్పుడు దేవతారక్షణకొరకు గరుడుని నెక్కి విష్ణువు చనుదెంచెను. అతనితో సర్వవృత్తాంతమును దేవతలు విన్నవించిరి.

శ్రీహరి అందరి పాశములను ఛేదించి మంథరను చంపుటకై ఇంద్రుని ప్రోత్సహించెను. ఇట్లు ప్రోత్సహింపగా ఇంద్రుడు మంథరనుకై వెళ్లెను. ఇంద్రుడు మంథరను వజ్రాయుధముచే కొట్టెను. ఆ వజ్రపాతముచే మంథరతల పగిలెను. శరీరము మూడువంకరలు తిరిగెను. ఆమె భూమిపై పడెను. మహానాదము చేసెను. ప్రాణము పోవు సమయమున ఆమె ఇట్లు స్మరించెను. 'ఈ విషయములో తప్పు ఇంద్రునిది కాదు. తప్పంతయు శ్రీ హరిదే, కనుక శ్రీహరికి కష్టము కల్గించుదానను.' అనుచు ప్రాణములను వదలెను. అంత్య కాల స్మరణముచే కేకయ రాజు పట్టణమున కేకయ రాజ దానికి పుత్రికగా మంథర జన్మించెను. రాజు కైకేయిని అత్తవారింటికి పంపువేళ ఈ మంథరను కూడ ఆమెతో పంపెను. పూర్వ విరోధము ననుసరించి ప్రేరేపింప బడి వెంటనే కైకేయిని ఆ విధముగా హెచ్చరించెను. ఇట్లు పూర్వవైర సంస్కార బలముచేత రామాభిషేక విఘాతము కొసమై మంథర ప్రయత్నించెను.

అగ్ని పురాణమందిం కొక విధముగ పూర్వవైరము వర్ణింప బడినది. "రాముడు మంథర పాదములను బట్టుకొని లాగి ఆమెను బాధించెను. ఈ వైరముచే మంథర రాముని వనవాసమును కాంక్షించెను."

ఇతి సంచిత్య సా తూర్ణం కుబ్జా కారణ వైరిణీ,
కైకేయీనికటం గత్వా చైకాంతే పర్యవస్థితామ్,
పర్యంకస్థాం చ కైకేయీం రుదంతీ వాక్య మబ్రవీత్. 9½

ఈ విధముగ చింతించి యకారణ వైరము గల కుబ్జ శయ్యాయం దేకాంతముగ నున్న కైకేయి వద్దకు పోయి రోదనము చేయుచు నిట్లు పలికెను.

కిం శేషే దుర్భగే! మూఢే! మహద్భయముపస్థితమ్
న జానీషేతి సౌందర్య మానినీ! మత్త గామినీ! 10½

'ఓ దురదృష్టవంతురాలా! మూఢురాలా! సౌందర్యాభిమానినీ! దాపరించిన మహత్కష్టమునేల తెలియకున్నావు.?'

ఏవముక్తా౽థ కైకేయి మంథరాం ప్రాహ సత్వరమ్,
మంథరే త్వాం తు సౌమిత్రిస్తా౽డయామాస వా వద,
కిమర్థం త్వం రుదంతీతి పృష్టా సా నోత్తరం త్వదాత్. 11-12

ఇట్లనిన మంథరను కైకేయి వేగముగా 'ఓ మంథరా! నిన్ను లక్ష్మణుడు కొట్టినాడా యేమి? ఏల నీవిట్లేడ్చుచున్నావు? 'అని ప్రశ్నించెను. కాని మంథర ఉత్తరము నుడువదయ్యెను.

కైకేయీ భయభీతా సా పత్యౌ పుత్రేష్వమంగళమ్,
మన్వానా కుశలం తేషామపృచ్ఛన్మంథరాం ముహుః,
యతః పూర్వదినే స్వస్యాః దుస్స్వప్నాన్యభవన్నిశి. 13½

అందుచే కైకేయి మిక్కిలి భయపడినదై పూర్వరాత్రి తనదుస్స్వప్నమును తలచి తన పతికిని, పుత్రులకును అమంగళమును శంకించి మాటిమాటికిని వారి క్షేమమును గూర్చి మంథరను ప్రశ్నించెను.

ఇత్యేవం పరిపృష్టా సా మంథరా ప్రాహ కేకయీమ్,
వినా రామేణ కుశలం కస్యాద్య భవతి క్షితౌ,
రామస్త్వనుగ్రహాద్రాజ్ఞశ్శ్వో౽భిషిక్తో భవిష్యతి. 14-15

అప్పుడు మంథర యిట్లు ప్రత్యుత్తరముగా పలికెను. 'రామునికి తప్ప ఇతరుల కెట్లు కుశలముండగలదు? రాజానుమతిచే రేపు రాము డభిషిక్తుడగు చున్నాడు.

తచ్ఛ్రుత్వా సహసోత్థాయ కైకేయీ ప్రీతి పూర్వకమ్,
కుబ్జాయై ప్రియవాదిన్యై దత్త్వా హారమథాహ తామ్,
హర్షస్థానే మమత్వం తు కథయస్యద్య కిం భయమ్. 16½

ఈ మాట విని వెంటనే లేచి కైకేయి ప్రీతి పూర్వకముగా ప్రియ వాక్యమును విన్పించిన కుబ్జకై యొక హారమును కానుకగా నిచ్చి, 'హర్షమునకు తావలమగు ఈ శుభసమయమున దుఃఖమునకు భయమునకు నిమిత్తమేమి? అని ప్రశ్నించెను.

పునః ప్రోవాచ కైకేయీ మంథరాం సామపూర్వకమ్. 17

తిరిగి మంథరతో సామవచనములతో కైక యిట్లనెను.

సూర్యవంశస్య మర్యాదాం వచ్మ్యహం శ్రుణు మంథరే!
జ్యేష్ఠ ఏవ సుతస్స్వామి భవేచ్ఛేషాస్తు సోదరాః,
తదాశ్రితాః ప్రవర్తంతే పరే తత్సేవకాః స్మృతాః.
కిం చ రామస్సదా మాం తు స్వమాతురధికం ధ్రువమ్,
పశ్యతి ప్రేమ రామస్య మయాఽపి సుపరీక్షితమ్. 19½

ఓ కుబ్జా! సూర్యవంశ మర్యాదను చెప్పెద వినుము. జ్యేష్ఠపుత్రుడే రాజగును. సోదరులు అతని ఆశ్రితు లగుదురు. పరులందరు అతని సేవకు లనబడుదురు. ఇదియునుంగాక రాముడు నన్ను తన తల్లికంటె నెక్కుడుగా చూచుచున్నాడు. అట్లే నాకును అతని యందు పుత్రప్రేమ మిక్కుటము. నాయందు రాముని కుండెడి ప్రేమ విషయమై బాగుగ నేను పరీక్షించితిని.

విధిర్దదాతి చేద్భూయో జన్మ మే భువి మంథరే!
రాఘవస్తు సుతస్సతా స్నుషా స్యాతామితి ధ్రువమ్,
సర్వదా మానసే దేవం బ్రహ్మాణం యాచయామ్యహమ్,
మమ ప్రాణాధికో రామః కిం ఛిన్నమభిషేకతః? 20-21½

నాకు తిరిగి జన్మము కల్గునెడల రాముడు కుమారుడు కావలెననియు, సీత కోడలు కావలెననియు ఎల్లప్పుడును నా మనస్సులో నేను బ్రహ్మను కోరుచుందును. అట్టి రాముని పట్టాభిషేక విషయమై నీ కీయేడ్పెందులకు?

ఇతి తస్యా వచశ్శ్రుత్వా మంథరా ప్రాహ కైకయీమ్,
మంద భాగ్యాత్మవ శుభం త్వం న జానాసి కైకయి. 22½

ఆ మాట విని మంథర, మంద భాగ్యురాలా! నీశుభమైనను నీవు గుర్తింప లేకున్నావు.

రామే రాజని భూజతా రాజ్ఞీ స్యాత్కేకయాత్మజే!,
కౌసల్యా రాజమాతా స్యాద్భగవత్కృపయాఽధునా,
కౌసల్యాభాగ్య మే వాద్య భాగ్యం సాఽదృష్టవత్యలమ్,
త్వత్సుతో రామసేవీ స్యాత్స్నుషా తే భూమిజాశ్రితా,
కౌసల్యాసేవినీ త్వం స్యాః దాసీదాసీ భవామ్యహమ్. 23-25

రాముడు రాజైన సీత రాణి యగును. భగవత్కృపచే నిప్పుడు కౌసల్య రాజమాతగును. కౌసల్య భాగ్యమే భాగ్యము. ఆమెయే అదృష్టవంతురాలు కదా! నీ కొడుకు రాముని సేవకుడగును. నీ కోడలు సీత నాశ్రయింప వలయును. నీవో కౌసల్యకు సేవచేయవలెను. ఇక నేనో దాసికి దాసి నగుదును.

ఇతి తద్వచనం శ్రుత్వా కైకేయీ క్రోధమూర్ఛితా,
ఉవాచ వచనం కుబ్జామప్రియోద్భోధినీం పునః. 26

ఈ మాటలు విని కైకేయి క్రోధఘూర్ణితయై అప్రియభాషిణి యగు కుబ్జతో నిట్లు పల్కెను.

ఇత్థం ప్రసంగం కురుషే యది త్వం
సంఛేదయే యం రసనాం త్వదీయామ్,
నిష్కాసయేయం గృహదాహినీం త్వాం
గేహా ద్ద్రుతం ద్వేషవివర్ధినీం మే. 27

ఇక నిట్టి ప్రసంగమును చేసిన యెడల నీ నాలుకను కోయింతును కుటుంబ కలహమును పెట్టి కొంపలు కాల్చు నిన్ను ఇల్లు వెడల గొట్టింతును.

ఏకాక్షి కుబ్జపంగూనాం స్వభావాః కఠినో భవేత్,
చిత్తం స్యాత్కలుషం దాసా యది తే స్యాద్విశేషతః. 28

ఒంటికన్ను కలదానియొక్కయు, కుబ్జ యొక్కయు, కుంటిదాని యొక్కయు స్వభావములు కడు కఠినములు. వారు దాసిలైనచో ఇక చెప్పవలసినదేమి?

ప్రియవాదినీ! తే బుద్ధిం వదా మ్యేవం తవోపరి,
స్వప్నేఽపి మే న కోపోఽస్తి శృణు సత్యం వదామ్యహమ్.
రామాభిషేక దివసశ్శుభనో దివసస్త్వితి,
తదుత్సవశ్చ విజ్ఞేయశ్శుభోత్సవ ఇతి ధ్రువమ్. 29-30

అయినను, ప్రియ వాదినీ! నీకు బుద్ధికరపుచున్నాను. నీపై నాకు స్వప్నమందైనను కోపము లేదు. ఇది ముమ్మాటికి సత్యము. (ప్రియ వాదినియని మంథరను సంబోధించుటచే దైవమాయ కైకేయియందు కొంచెము ప్రసరించెనని తోచుచున్నది.) ఓ మంథరా! రామాభిషేక దినమే శుభదిన మనియు, ఆ యుత్సవమే శుభోత్సవ మనియు తెలిసికొనుము. ఇది నిశ్చయము.

తచ్ఛ్రుత్వా మంథరా ప్రాహ కైకేయీం క్రోధమూర్ఛితా,
సత్యత్వేనానృతం యే తు వదేయుస్తే తవేప్సితాః,
ఋతం కథయతాం త్వం తు దండనం కర్తుమిచ్ఛసి,
దదాసి మోదకాదీని వదతా మనృతం త్వహో. 31-32

ఆ మాటలు విని మంథర క్రోధమూర్ఛితయై కైకేయితో నిట్లనియె. అసత్యమును సత్యముగా చెప్పువారు నీకు హితులు. సత్యమును పల్కువారిని దండింప గోరుచున్నావు. అనృత వాదులకు లడ్డుల నిచ్చు చున్నావు కదా!

ఇతః పరం చమత్కృత్యా చరేయమహమప్యలమ్,
అథవాఽహం సదా దేవి! మౌనేన స్యామితః పరమ్. 33

ఇకముందు నేను మెలకువతో చరింతును,లేక మౌనముతో నైనను నెల్లపుడు నుండుదును.

ససర్జ మాం పరాధీనాం కురూపాం చ పితామహః. 33½

కురూపిణిగా పరాధీననుగా నన్ను బ్రహ్మ సృజించెను. ఏమి చేయుదును?

వినానుభూత్యా తూష్ణీం తు న స్యోత్కర్ష వైకృతమ్,
యో వా కో వా భవత్వద్య రాజా న స్యాం హి రాజ్ఞ్యమ్,
సర్వదాఽహం తు దాస్యేవ కిమర్థం కంఠశోషణమ్,
హితేఽహితం త్వయా దేవి! మన్యతే కిం కరోమ్యహమ్? 34-35½

చేసిన కర్మ అనుభవింపక సులభముగా నశింపదు కదా! ఎవరు రాజైనను నేను రాణిని కాబోవుట లేదు. ఎల్లప్పుడును నేను దాసినే కనుక నా కీ కంఠశోషణ మెందుకు? హితము నహితముగా నీవు భావించుచుండగా నేనేమి చేయగలను?

మహాపరాధం కృతవత్యహం త్వం
క్షమస్వ తం దేవి నమోఽస్తు యామి,
ఇతీరయిత్వా గమనేన్మ ఖిం తాం,
నివార్య దేవీ పునరాహ వాచమ్. 36½

నేను మహాపరాధ మొనర్చితిని; దానిని క్షమింపుము. దేవి! నీకు నమస్కారము అని పలికి వెళ్ళబోవుచున్న ఆ మంథరను ఆపి కైకేయి తిరిగి ఆమెతో నిట్లనియె.

హితేఽహితస్య మననం కథం మేఽభూద్వద ధ్రువమ్,
ఇతి పృష్టా మంథరా తాం కైకేయీం నోత్తరం త్వదాత్.
అత్యాదరేణ కైకేయీ కోపఃష్ణన్యేన ఘంథరామ్,
దైవమాయావశాఽపృచ్ఛద్ధితం కిఘితి సామతః. 37-38½

హితమైనదాని నహితముగా నెట్లు తలచితినో వివరించుము. ఇట్లు ప్రశ్నింపబడియు మంథర కైకేయికి ప్రత్యుత్తరము నీయ లేదు. దైవమాయచే నావరింప బడిన దై కైకేయి తిరిగి తిరిగి మిక్కిలి ఆదరముతో 'మంథరా! నాహిత మేమిటే?' అని ప్రశ్నించెను.

కిరాత్యా గానలోభేనాజానన్త్స్వస్య వినాశనమ్,
యథా మృగస్తన్నికటం గత్వా గర్తే పతేత్తథా.
స్వస్యా నాశమవిజ్ఞాయ కైకేయీ సా విధేర్వశాత్,
గతాఽభూన్మంథరాంగర్తే పతితుం దైవమోహితా. 39-40½

చెంచిత యొక్క గానము వందలి లోభముచే తన నాశము నెఱుగక దానివద్దకు పోయి మృగము గోతిలో పడినట్లు విధివశముచే కైకేయియును గోతిలో పడుటకు మంథరను వెంటాడెను.

అంతస్తుష్టా మంథరాఽపి నిజతంత్ర స్య సిద్ధితః,
కైకేయీం ప్రాహ దేవ్యద్యావదో మాం గృహదాహినీమ్,
తస్మాత్సంభాషితుం మావం త్వయా సాకం బిభేమ్యహమ్. 41-42

మంథరయును తనపన్నాగము సిద్ధించినందువలన లోపల సంతోషించుచు కైకేయితో నిటుల బలికెను. ఓ కైకేయి! తగవులను పెట్టి కొంపకు నిప్పుపెట్టెడి దానినిగా నన్ను నీ విప్పుడే చెప్పుట వలన నీతో సంభాషించుటకు నేను భయపడుచున్నాను.

సీతారామౌ తవ యథా ప్రేమార్హౌ తౌ తథా మమ,
ఏతద్వచః పూర్వమేవ తద్దినాని గతాని హి. 43

ఓ దేవీ! సీతారాములు నీకెట్లు ప్రేమాస్పదులో, అట్లే వారలు నాకును ప్రేమాస్పదులే. కాని యామాటలు పూర్వపు సంగతిలోనివి. ఆ రోజులు గడిచి పోయినవి.

కాలానుసృత్యా మిత్రాణి శత్రుభూతా భవంతి హి,
వికాసయేద్రవిః కంజం జలాభావే స నాశయేత్. 44

కాలానుసారముగ మిత్రులుకూడ నొకప్పుడు శత్రువు లగుచుందురు. కొలనులో నీరున్నప్పుడు సూర్యుడు పద్మములను వికసింపజేయును. ఆ సూర్యుడే నీరు లేనపుడు పద్మములను తపింపజేయును గదా. (అనగా సూర్యుడు పద్మముల కొకప్పుడు మిత్రుడున్ను హానికొకప్పుడు శత్రువు కూడ నెట్లగునో అట్లే రాముడింతకు పూర్వము మిత్రుడుగా నున్నను ఇంతటి నుండి శత్రువగుట నిశ్చయము)

త్వత్సపత్నీ చమత్కృత్యా సంచరేత్సర్వదా ధ్రువమ్,
గృహం సమీకురు క్షిప్రం స్థితౌ దీపస్య దేవి! భోః. 45

నీ సవతి ఎల్లప్పుడును కడు చమత్కారముగ సంచరించు చుండును. దేవీ! నీవు దీపముండగనే యిల్లు చక్క బెట్టుకొనుము.

కాలానుసారేణ తు తే సపత్నీ
తంత్రాణి గూఢమ్ పరికల్పయేత్సా,
రాజా తదాలోచనత స్సుతం తే
సంప్రేషయామాస యుధాజితాఽహో. 46½

కౌసల్య కాలానుసారముగ రహస్యముగా ఎత్తులు వేయుచుండును. దశరథుడును ఆమెఆలోచనను బట్టియే నీ కుమారుడగు భరతుని మేనమామతో పంపెను.

త్వద్వశో నృపతిశ్చేతి సపత్నీ త్వయి కుప్యతి,
రాజ్ఞస్తవోపరి ప్రేమ దృష్ట్వా న సహతే ధ్రువమ్.
తవాజ్ఞాతం చమత్కృత్యా స్వపుత్రస్యాభిషేచనమ్,
అద్య కారయితుం నూనం యతతే స్మ సపత్న్యలమ్. 47-48

రాజు నీకు వశుడై యుండునని నీ సవతి నీయందు కోపముతో నుండును. రాజుకు నీయందు గల ప్రేమను జూచి సహించలేదు. తనకుమారుని పట్టాభిషేకము సంగతి నీకు తెలియ కుండగా చమత్కారముగా నిప్పుడు చేయించుటకు యత్నించుచున్నది.

సూర్యవంశస్య మర్యాదామనువృత్య తు శుభాననే!
రామస్య యౌవరాజ్యం తు మమాపీష్టం న సంశయః.
తథాఽపి తేఽధికారోఽధఃపతేదితి వచస్తవ,
న కేఽపి శ్రుణ్వతే చేతి బిభేమ్యహమలం ధ్రువమ్. 49-50

ఓ కైకేయి! సూర్యవంశ మర్యాద ననుసరించి రామునికి యౌవరాజ్యము వచ్చుట నాకును నిష్టమే కాని నీ యధికారము నేల పాలగుననియు ఇక పిమ్మట నీమాట నెవరును వినరనియు భయపడుచుంటిని.

అన్యచ్ఛృణు వదేయం తే మాసప్రభృతి తే పతిః,
పట్టాభిషేక యత్నం తు కుర్వన్నపి న తేఽవదత్. 51

దేవీ! మఱియొక సంగతి నాలకింపుము. దశరథుడు మాసమునుండి రామునికి పట్టాభిషేక ప్రయత్నము చేయుచుండినను నీకు చెప్పక పోయెను.

అంతః కపట రాహిత్యే కిమర్థం నోక్తవాన్నృపః,
భో! మాతర్వినతాం కద్రూర్యథా పూర్వమబాధయత్,
తథా త్వామపి కౌసల్యా దుఃఖభాజం కరిష్యతి. 52½

లోపల కపటమే లేనిచో రాజేల నీకు చెప్పడో యాలోచింపుము. ఓ తల్లీ! పూర్వము కద్రువ వినతను దుఃఖముల పాలు చేసి నట్లు కౌసల్య నిన్ను కష్టముల పాలు చేయగలదు.

1. వా.

బాలిశే! రక్ష భరతమాత్మానం మాం చ రాఘవాత్,
భవితా రాఘవో రాజా రాఘవస్య తతస్సుతః,
రాజవంశస్తు కైకేయి భరతాంతరిహాస్యతే. 53-54

ఓ తెలివి మాలిన తల్లి! భరతుని, నన్ను, నిన్ను రాముని బారినుండి తప్పింపుము. ఇప్పుడు రాముడు రాజైనచో పిమ్మట నతని కుమారుడు రాజగును. రాజవంశమను నామము భరతునితోనే యంత మగును.

హృష్టాః ఖలు భవిష్యంతి రామస్య పరమాః స్త్రియః,
అప్రహృష్టా భవిష్యంతి స్నుషాస్తే భరతక్షయే,
శ్రుత్వా తద్వచనం దేవీ కైకేయీ మంథరాం పునః,
దైవమాయాసమావిష్టా స్తుత్వా చేదమభాషత,
[1]మంథరే త్వాం తు దాసీతి మత్వాஉహం నీచభావతః,
ఏతావత్త్వాం సమద్రాక్షం రాజనీతిపరాయణామ్. 55-57

రాముడు యువరాజైనచో అతని స్త్రీ లందరు సంతోషింతురు. భరతునకు క్షీణత్వము కలిగినపుడు నీ కోడండ్రందరు దుఃఖముల పాలగుదురు. ఇట్లు చెప్పుచున్న మంథర వాక్యములను కైకేయి విని, దైవ మాయచే నావహింపబడినది. కాన మంథర నెక్కువగ స్తోత్రము చేయుచు నిట్లు పల్కెను. 'ఓమంథరా! రాజనీతి పారంగతురాలగు నిన్ను సామాన్యదాసురాలవని తలచి ఇంతపర్యంతము నీచ భావముతో నే చూచితిని.'

మయా న వర్ణితుం శక్యా తవ మేధా తు మంథరే!
ఉపాయం తం న జానామి యేన మే స్యాత్సుతో నృపః,
త్వమేవ వద మే శీఘ్రముపాయం సఖి! మంథరే!
ఇత్యుక్తా ప్రాహ తాం దేవీం మంథరా తుష్టమానసా. 58-59

'ఓ మంథరా! నీ బుద్ధిమేధను నేను వర్ణింపశక్తురాలను కాను. నా కొమరుడు రాజగునట్టి యుపాయము నాకు తోచుట లేదు. ఆ యుపాయమును నీవే యాలోచించి చెప్పు' మనిన మంథర సంతోషించి కైకేయితో నిట్లనియెను.

1. క.

దైవాసురే పురా యుద్ధే శంబరేణ సురా హతాః,
త్వత్పతిం తేన వై యోద్ధుం నయంతి స్మ తదా సురాః,
తదా భర్త్రాగతవతీ త్వం చాపి ద్రష్టుకాముకా,
శంబరేణప్రయుక్తానాం మాయానాం తు ప్రతిక్రియాః,
కృత్వా త్వం రక్షితవతీ త్వత్పతిం తు తదా యుధి. 60-61½

'ఓ దేవీ! పూర్వము దేవాసుర యుద్ధమున దేవతలు శంబరాసురునిచే నిహతులై నీ భర్తయగు దశరథుని శంబరునితో యుద్ధము చేయుటకు తీసికొని వెళ్ళిరి. నీవును యుద్ధమును చూచు వేడుకతో నీ భర్తతో గూడ వెళ్ళితివి. ఆ యుద్ధము నందు శంబరునిచే ప్రయోగింపబడిన మాయలకు ప్రతిక్రియలు చేసి నీవు నీ భర్తను రక్షించితివి.

భిన్నాక్షం స్వరథం రాజా నాజ్ఞాసీచ్చ తదా యుధి,
నృపాంతికే స్థితా దేవి! తన్నిరీక్ష్య వరాననే,
అకరోర్వామహస్తం త్వమక్షవ ** ద్వజ్ర సన్నిభమ్. 62-63

**ఆ యుద్ధమందు నీ భర్తయగు దశరథుడు తనరథచక్రమున గల శాయమేకు పోయిన సంగతి తెలియక శంబరునితో యుద్ధము చేయుచుండ, భర్త సమీపమున నున్న నీ. వా సంగతి కనిపెట్టి వజ్రతుల్యమగు నీవామహస్తాంగుళిని రథచక్రమునకు సీలమేకుగా నుంచి భర్తకు ప్రమాదము తప్పించితివి.

** కైకేయీ వామకరస్య వజ్ర సన్నిభత్వం - రాక్షసమాయాప్రతిక్రియాకరణ సామర్థ్యం కుత ఇతి చేత్ ఆనంద రామాయణే ప్రతిపాదితం. "మష్యాస్య ఇతి తం ప్రాహుః లోకాస్సో ఒపి శమాన్వితః, గృహే కేకయ రాజాస్య కించి త్కాలం స్థితో ఒభవత్. కైకేయీ పరిచర్యార్థమాదిష్టా కేకయేన చ, సమాధౌ తన్మనే రాస్యే ఒలేపయకయీ మషిం. గంతు ముద్యుక్త ఇతి తం జ్ఞాత్వా వవ్రే వరం సతీ, తామువాచ మునిస్త్వాం తు చక్రవర్తి వరిష్యతి. తవ వామకరో వజ్రా కృతినే భవతు ధ్రువం. యతస్త్వం వామహస్తేన దండమాపి తవత్యసి. మష్యా మదాస్యే. లేపాచ్చాకీర్తిస్తే శాశ్వతీ భవేత్. ఇత్యుక్త్వా రక్షసాం మాయాః ప్రతిమాయా నివేద్య సః, గతస్స్వానాంతరం మౌనిర్మష్యాస్య ఇతి విశ్రుతః"ఇతి.

** కైకేయి యొక్క యెడమచేయి వజ్రతుల్యముగా నుండుటకును, నామెకు రాక్షసమాయలకు ప్రతిక్రియచేయు సామర్థ్యము కల్గుటకును కారణము: ఆనంద రామాయణమున ప్రతిపాదింపబడినది. శమదమాదిసంపన్ను డగు ధమశాస్య డనునొక మహర్షి యొకప్పుడు కేకయ రాజాగృహమున కొంత కాలముండెను. అప్పుడు కేకయుడు తన కూతురు కైకేయిని నా మునిపరిచర్యకై నియోగింప నామె యమ్ముని సమాధిలోనుండు కాలమున యమ్ముని ముఖమున మసిపూయుచుండెను. కొంతకాలమున కమ్మహర్షి స్థానాంతరమునకు బోవుచుండ కైకేయి తనకు వరమిమ్మని కోరెను.

ద్విధా ఖభూద్రక్షితో భర్తా త్వయా తత్ర తు కైకయి,
త్వత్కర్మానదృశం దృష్ట్వా పతిస్తే ద్వేవరౌ దదౌ,
యదాహం యాచయిష్యామి తదా దేహీత్యుదీర్య తమ్.
న్యాసభూత్ కృతౌ రాజ్ఞి త్వయా పూర్వం తు కైకయి,
త్వయోక్తం మే పురా దేవి! వృత్తమేతత్కదాచన,
మయా న విస్మృతం దేవి! త్వయి ప్రీతివశేన తు. 64-66

ఓ కైకేయి! పై రెండు విధములుగ నీవు నీ భర్తను కాపాడిన కారణము చే నీ యసమానమైన సాహసకృత్యమును చూచి దశరథుడును రెండు వరము లిచ్చెను. వాటిని నీవు కోరినపు డొసంగునట్లు రాజునందే న్యాసముగా నుంచితివి. ఈసంగతియంతయు పూర్వమొకప్పుడు నీవే నాకు చెప్పితివి. ఓ దేవి! నీ యందలి ప్రేమవశముచే నేను దానిని మరవలేదు.

తౌ వరౌ యాచ భర్తారం భరతస్యాభిషేచనమ్,
ప్రవ్రాజనం చ రామస్య త్వం వర్షాణి చతుర్దశ. 67

ఆ వరముల నిమ్మని నీ భర్తను కోరుము. (1) భరతునకు రాజ్యాభిషేకము (2)రామునకు 14 సంవత్సరముల వనవాసము.

చతుర్దశ హి వర్షాణి రామే ప్రవ్రాజితే వనమ్,
ప్రజాభావగత స్నేహః స్థిరః పుత్రే భవిష్యతి. 68

14వత్సరములు రాముడు వనమందుండినయెడల నీ పుత్రునియందీ కాలమున ప్రజలకు మిక్కుటమగు స్నేహము స్థిరపడును.

క్రోధాగారం ప్రవిశ్యాద్య భూమౌ మలిన వాససా,
రుదంతీ నృపతిం దృష్ట్వా మా చైనమభిభాషథాః. 69

ఇప్పుడే క్రోధగృహమును ప్రవేశించి, మలిన వస్త్రధారిణివై, భూమిపై పరుండి ఏడ్చుచు రాజును చూచియు అతనితో మాటాడకుండుము.

అమ్మహర్షి కైకేయితో నిట్లనియెను. 'ఓ బాలికా! నీకు చక్రవర్తి భర్త కాగలడు. నాకు నీవెడమ చేతితో దండము నిచ్చితివి కాన నీ యెడమ చేయి వజ్రము వలె కఠినమగు గాక. నాముఖమున నీవు మసి పూయుట వలన నీకు శాశ్వతమగు నపకీర్తి కల్గునని చెప్పె. రాక్షస మాయలను, ఆ మాయలకు ప్రతిక్రియలను నామెకు బోధించి స్థానాంతరమున కేగెను. అప్పటి నుండియు ధవళాశ్వమునికి మష్యాస్యుడని పేరు కల్గెను.

దయితా త్వం సదా భర్తురత్ర మే నాస్తి సంశయః. 69½

ఎప్పుడును నీవు భర్తకు ప్రేమాస్పదురాలవు. ఈ విషయమున నాకు సంశయ మెంతమాత్రమును లేదు.

ముక్తా మణి సువర్ణాని రత్నాని వివిధాని చ,
దద్యాద్దశరథో రాజా మా స్మ తేషు మనః కృథాః,
యౌ తౌ దైవాసురే యుద్ధే వరౌ దశరథస్త్వదాత్,
తౌ స్మారయ మహాభాగే! సోఽర్థో మా త్వామతిక్రమేత్,
భరతశ్చ హతామిత్రస్తవ రాజా భవిష్యతి. 70-72

మణి ముక్తా సువర్ణాభరణములను, వివిధరత్నములను రాజా నీకిచ్చును. వాటియందు నీవు మనస్సు నుంచకు సుమా! దైవాసురయుద్ధమున రాజానీకిచ్చిన రెండువరములను మహాభాగురాలా! స్మరింపఁ జేయుము. ఈ ప్రయోజనము నతిక్రమింపకు సుమా! విగతశత్రుడైన భరతుడు రాజు కాగలడు.

వినా కుబ్జాం ప్రాణసమా తాదృశ్యాత్మోపకారిణీ,
న లోకేఽస్తీతి మత్వా తాం సంశ్లాఘ్య బహుధా తదా,
కైకేయీ మంథరాం ప్రాహ దైవమాయాహతాసతీ. 73½

తనకు కుబ్జకంటె మతియొకతె ప్రాణసమానురాలును, తన కావిధముగ నుపకారము చేయునదియు లోకమున లేదని తలచి దానిని అనేక విధముల శ్లాఘించి, దైవ మాయాహతురాలై కైకేయి దాసితో నిట్లనియె.

అపత్సముద్రే పతితాం నౌరివావసి మాం ధ్రువమ్. 74

అపత్సముద్రమందు పడిన నాకు నీవు నిశ్చయముగా ఓడవైనావు.

మన్మనోరథసిద్ధిశ్చేన్మంథరే త్వాం సదాఽప్యహమ్,
మదక్షి పక్ష్మసదృశీం పశ్యేయమసుసన్నిభామ్. 75

నా మనోరథము సిద్ధించినట్లయిన, ఎప్పుడును నిన్ను నా ప్రాణసమగను, కంటి రెప్పవలెను చూచుదానను.

ఏవ ముక్తా చ కైకేయీ ద్రుతం మంథరయా సహ,
క్రోధాగారం ప్రవిష్టా సా ముమోచాభరణాని తు.

మహార్హాణి చ వస్త్రాణి విసృజ్య మలినాంబరా,
కైకేయీ మంథరామాహ కుబ్జావాక్యవశంవదా. 76-77

కైకేయి ఇట్లు పలికి మంథరతో కూడ వేగముగ కోపగృహమును ప్రవేశించి నగలను తీసివైచెను. అమూల్యములగు వస్త్రములను వదలి మలినాంబరముల ధరించెను. కుబ్జవాక్యములకు లొంగినదై కైకేయి మంథరతో నిట్లు పల్కెను.

అహం హి నైవాస్తరణాని న స్రజో
న చందనమ్ నాంజనపాన భోజనమ్,
న కించిదిచ్ఛామి న చేహ జీవితం
న చేదితో గచ్ఛతి రాఘవో వనమ్. 78

రాముడు వనమునకు బోనియెడల ఆస్తరణములు గాని, పూలమాల గాని, చందనము గాని, అంజనము గాని, పానభోజనములను గాని, తుదకు నాజీవితమును గాని కొంచెమైనను నిచ్ఛగింపను. ఇది నా నిశ్చయము.

అద్య రామమితః క్షిప్రం వనం ప్రస్థాపయామ్యహమ్,
యౌవరాజ్యే చ భరతం క్షిప్రమేవాభిషేచయే. 79

ఓ మంథరా! ఇప్పు డేవిధముగా నైనను రాముని నడవికి బంపెదను. భరతునకు యౌవరాజ్యము వచ్చునట్లు చేసెదను.

మంథరాం తాం ప్రజేత్యుక్త్వా కైకేయీ భూమిశాయినీ,
భర్త్రాగమనమిచ్ఛంతీ క్రోధాగారే స్థితా భవత్. 80

పిమ్మట మంథరను వెళ్ళుమని పల్కి భూమిపై పండుకొని భర్త యొక్క ఆగమనమును కాంక్షించుచు కైకేయి క్రోధాగారమున నుండిన దయ్యెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
పంచమ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
ఐదవ సర్గము ముగిసినది.

షష్ఠ స్సర్గః - ఆరవ సర్గ

1అథ రాజా దశరథః కార్యాణి సకలాని చ,
మంత్రిభిస్సహ సంమంత్ర్య కర్తుమర్హాన్న్యయుంక్త సః. 1

అనంతరము దశరథ మహారాజు మంత్రులతో నాలోచించి పనులన్నియు పూర్తిచేయుటకుఁ దగిన వారలను నియమించెను.

రామాభిషేకం కైకేయ్యాః కథనార్థం చ పార్థివః,
తతో నిర్గత్య కైకేయీ భవనం త్వాయయౌ ముదా. 2

అట్లు నియమించిన పిమ్మట దశరథుడు రామాభిషేక వృత్తాంతమును ప్రియభార్యయగు కైకేయికిఁ జెప్పదలచి కైకేయీ గృహమునకు బయలుదేరి వచ్చెను.

అనిరీక్ష్య ప్రియాం తత్ర కైకేయీం శయనే నృపః,
క్వ గతా నేతి పప్రచ్ఛ తత్రత్యాం పరిచారికామ్. 3

దశరథుడు కైకేయిపడకటింటికి వెళ్ళి చూడగా నచ్చటఁ గన్పడ నందున నెచ్చటకు వెళ్ళినదని యచ్చట నున్న పరిచారిక నడిగెను.

దేవ! దేవీ భృశం క్రుద్ధా క్రోధాగార మభిద్రుతా,
న విజ్ఞాత స్తత్ర హేతు స్త్వం గత్వా విద్ధి కారణమ్. 4

పరిచారిక యిటులఁ జెప్పెను. 'ఓ రాజా! అమ్మగారు మిక్కిలి కోపముతో క్రోధగృహమును బ్రవేశించినది. కారణమేమియో నాకుఁ దెలియదు. దేవర వారచట కేగి కారణమును దెలిసికొనుడు. (కోపము వచ్చినప్పుడు రాజస్త్రీలు నివసించు కారాగృహమువంటి చీకటియింటిని కోపగృహమని చెప్పెదరు.)

ఇతి తస్యా వచశ్శ్రుత్వా రాజా పరమదుర్మనాః,
ప్రత్యహం వీక్షతే యామే ద్వార్థ్సాఽఽగమన మాస్థయా,

1. కవిః.

సా ప్రియా మయి కైకేయీ కుతః క్రుద్ధా న వేద్మ్యహమ్,
మమాపరాధః కో వా స్యాదితి సందిగ్ధమానసః
క్రోధాగారమనుప్రాప సాంధకారం శనైశ్శనైః. 5-6½

ఆ పరిచారిక వాక్యమును విని దశరథుడు మనోవైకల్యము కలవాడై యిటుల నాలోచించెను. 'ఏ కైకేయి ప్రతినిత్యము నేను వచ్చుసమయమునకు ద్వారము వద్ద నిల్వబడి యాదరముతో నారాక కెదురుచూచుచుండెడిదో యా కైకేయి నేడు నా విషయమై యెందునకుఁ గోపగించినదో తెలియకున్నది. నేను చేసిన తప్పిదము ఏమైన నుండునా?, అని సందేహ పడుచు, అంధకారమయముగా నున్న క్రోధగృహమునకు మెల్ల మెల్లగాఁ జేరెను.

అంధకారమిదం కస్మాదద్య తే మందిరే ప్రియే,
రామాభిషేకం హర్షాయ అంత్యజా అపి మేనిరే. 7½

'ఓ ప్రేయసీ! నిమ్న జాతి వారలు సయితము రామునకు పట్టాభిషేక మగుననెడి సంతోషముతో గృహములో నుత్సవములు చేయుచుండ నీ గృహము చీకట్లు క్రమ్ముకొని పాడుకొంపవలె నుండుటకుఁ గారణమేమి?' యని(దశరథుడు కైకేయినిఁ బ్రశ్నించెను.)

గృహాలంకరణం కుర్వంత్యద్య లోకా మనోహరమ్,
త్వయాద్య న కృతం కస్మాదిత్యుక్త్వా చ మహీపతిః,
జ్వాలయిత్వా గృహే దీపాన్ప్రవివేశ గృహం తతః. 8-9

'ఓ ప్రేయసీ! లోకులందరును రాముని కభిషేకము జరుగునని గృహాలంకారములనుఁ జేసికొనుచుండ, నీ వెందునకుఁ జేయక పోతివి.? 'అని యనుచు దశరథుడే దీపములను వెలిగించి లోపలఁ బ్రవేశించెను. (ఆ కాలమునందు గూడ విద్యుద్దీపము లున్నవనియే యూహింప నగును.)

న వృద్ధస్తరుణీం భార్యాం ప్రాణేభ్యోఽపి గరీయసీమ్,
భస్మధూళివిలిప్తాంగీం మలినాంబరధారిణీమ్.
లలాటే శ్వేతచేలం తు బద్ధ్వా సుప్తామివ స్థితామ్,
నిర్మాల్యకుసుమోపేతాం ముక్తకేశాం విరూపిణీమ్,

కైకేయీం తత్ర పతితాం క్రోధాగారే నిరీక్ష్య తామ్,
రాజా దశరథః ప్రాహ తస్యాః ప్రియమిదం త్వితి. 10-12

వృద్ధుడగు దశరథుడు, తనకు ప్రాణసమురాలైనదియు, నేలను పడియుండి దుమ్ము కొట్టుకొనబడిన శరీరము గలిగి మలిన వస్త్రమును వాడిన పూవులను ధరించినదియు, వికార రూపముతో నున్నదియు, తెల్లని గుడ్డపీలికను తలకు బిగించి తలవెంట్రుకలను వ్రేలాడవేసికొని నిద్రించుచున్నట్లు కన్పడుచున్నదియు నగు కైకేయినిఁ జూచి 'యేదియో విచారముతో నున్నది - యని తలంచి రాముని పట్టాభిషేక శుభవార్త చెప్పినచో కైకేయి విచారమును విడిచి సంతసముతో నుండునని తలచి దశరథుడు కైకేయితో నిటులఁ బలికెను.

స్వమాతురధికాం నిత్యం యస్తే భక్తిం కరోతి వై,
తస్యాభిషేకం రామస్య శ్వో భవిష్యతి శోభనే. 13

ఓ ప్రేయసీ! తన తల్లియగు కౌసల్యయందుకంటె నీయం దెక్కువగ భక్తిని జూపునట్టి రామునకు రేపటి దినమున పట్టాభిషేకము జరుగనున్నది సుమా!

ఇత్యుక్తే పార్థివే తస్మిన్కించిన్నోవాచ సా శుభా,
ముంచంతీ దీర్ఘముష్ణం చ రోషాచ్ఛ్వాసం ముహుర్ముహుః. 14

ఇట్లు దశరథుడు చెప్పుచుండగా కైకేయి రోషము వలన వెచ్చని నిట్టూర్పును మాటిమాటికి విడుచుచు దశరథున కేమియు సమాధానము చెప్పక పోయెను.

ఆశ్లిష్య రాజా హస్తాభ్యాం కైకేయీం ప్రాహ రోషితామ్,
కిం తే కైకేయి దుఃఖస్య కారణం వద శోభనే! 15

దశరథ మహారాజు రోషముతో నిండియున్న కైకేయిని తన చేతులతో దగ్గరకుఁ దీసికొని కౌగిలించుకొని, ఓ ప్రేయసీ! నీవిచార కారణమేదియో నాకుఁ జెప్పుమనియెను.

1భూమౌ శేషే కిమర్థం త్వం మమ చిత్తప్రమాథినీ,
సంతి మే కుశలా వైద్యాః వ్యాధిమాచక్ష్వ భామిని! 16

ఓ ప్రేయసీ! నా మనస్సంతయు కలత బారునట్లు నేలయం దేల పడియుంటివి? ఏదైనను వ్యాధి యున్నయెడలఁ జెప్పుము. మంచి నిపుణులగు వైద్యులు మనకుఁ గలరు;వారినిఁ బిలిపించెదను.

అవధ్యో వధ్యతాం కో వా కో వా వధ్యో విముచ్యతామ్,
దరిద్రః కో భవత్వాఢ్యో ద్రవ్యవాన్వాఽ ప్యకించనః. 17

వధింపఁదగని వానినైనను నీవు వధించవలసినదని చెప్పిన వధించి వేయుదును.వధ్యుడగు వానిని విడిచి పెట్టుమని నీవానతిచ్చినచో వధింపక విడిచి పెట్టి వేయుదును. దరిద్రుని ధనవంతుగాఁ జేయుమని చెప్పినచో నటులఁ జేయుదును. ధనవంతుని దరిద్రునిగాఁ జేయుమనచో నటుల జేయుదును. నీ యిష్ట మేదియో చెప్పుము.

2వస్త్రాభరణరత్నాది యద్యదిచ్ఛసి శోభనే,
తత్త్వం గృహీష్వ నిశ్శంకం భాండారాత్సుఖినీ భవ. 18

ఓ మంగళప్రదురాలా! వస్త్రాభరణరత్నములు మొదలగునవి యేవి యైనను కావలసినచో నిశ్శంకముగ నాధనాగారములనుండి యథేష్టముగఁ దీసికొని సుఖముగ నుండుము.

యదాభిషేకం సంప్రాప్తే రామే రాజీవలోచనే!
భాండాగారస్య మే ద్వారం మయా ముక్తం నిరర్గళమ్
భవిష్యతి పునః పూర్ణం రామే రాజ్యం ప్రశాసతి. 19½

పుండరీకాక్షుడైన మన రామునకుఁ బట్టాభిషేక సమయ మగుటచే భాండాగారముల (ధనపు కొట్లు) తలుపు లన్నియు తెరువబడియున్నవి. నిల్వధన మంతయు ఖర్చుపడినను రాముని పరిపాలనమునఁ దిరిగి భాండాగారములు ధనముతో నిండగలవు. కావున నీవు యథేష్టముగ ధనరత్నాదులను దీసికొనుము.

బహుధా సాంత్వితా చైవం నోత్తరం ప్రాహ సా యదా,
1తదా రాజాఽబ్రవీద్వాక్యం కైకేయీం క్రుద్ధమానసామ్. 20½

---

1. వా.

2. నా. రా.

ఇట్లు దశరథుడు సామవాక్యములచే నెంతచెప్పినను కైకేయి సమాధాన మీయనందున మిక్కిలి కోపముతో నున్న కైకేయితోఁ దిరిగి యిటులఁ బలికెను.

యేన రామేణ తు వినా న జీవేయమహం క్షణమ్,
శపామి తేన రామేణ వాంఛితం బ్రూహి మే ప్రియే! 21½

ఓ ప్రేయసి! ఏ రాముని విడిచి నేను క్షణకాలమైనను బ్రతుకజాలనో, ఆ రాముని మీద నొట్టుపెట్టుకొని చెప్పుచున్నాను. నీ యభీష్టము నెరవేర్చెదను. నీ కోరికను బయట పెట్టుము. (అని దశరథుడు చెప్పెను.)

ఇతి తస్య వచశ్శ్రుత్వా తుష్టాంతర్నృపమాహ సా,
సత్యసంధో మహాతేజా ధర్మజ్ఞస్సుసమాహితః.
వరం మమ దదాత్యేషస్తచ్ఛృణ్వంత్వద్య దేవతాః,
దైవాసుర మహాయుద్ధే ప్రీత్యా యన్మే వరద్వయమ్.
***పురా దత్తం త్వయా రాజంస్తదిదానీం ప్రయచ్ఛ మే. 22-24**

ఈ ప్రకారముగ దశరథుడు చెప్పిన మాటల వలన కైకేయి లోలోపల సంతోషపడుచుఁ బైకి సంతోషమును వెలిబుచ్చక మెల్లగ నిటులఁ బలికెను. 'ఓ సమస్త దేవతలారా! ఇప్పుడు సత్యసంధుడును, ధర్మజ్ఞుడునగు దశరథుడు రాముని మీదను శపథము చేసి నాకు వరమిచ్చెదనని చెప్పిన మాటకు మీరలు సాక్షులుగా నుండుదురు గాక!' అని కైకేయి సర్వదేవతలను సాక్షులనుగా నెన్నుకొని దశరథునితో నిటులఁ బలికెను. 'ఓ రాజా! దేవాసురమహా యుద్ధములో శంబరాసురునితో నీవు యుద్ధము చేయు సమయమున శంబరుడు నీమీదఁబ్రయోగించిన మాయలకుఁ*బ్రతిమాయలను చేసి శంబరాసురుని బారినుండి నిన్ను నేను రక్షించిన కతమున సంతసించి నాకు నీవు రెండు వరముల నిచ్చితివి. నాకవసరము వచ్చినపుడు నే నడిగి తీసికొనియెదనని నీ వద్దనే యా రెండువరములను దాచితిని. ఆ రెండు వరములను నా కిపు డిండు. (అని కోరెను)

---

*అత్ర కాముకేన దశరథేన శపథం కారయిత్వా సర్వదేవతా సాక్షీకరణపూర్వక వరద్వయం ప్రార్థితవతీతి కథనాత్ స్త్రియో ఒత్యంత కామాసక్తాన్పురుషాన్వశమానీయ సంకటే పాతయంతి.

ఇత్యుక్తః పార్థివః ప్రాహ కైకేయీం చ శుభాం తదా,
అద త్త్రమప్యహం దాస్యే తవ వాన్యన్య వా శుభే,
కిం మే ప్రతి శ్రుతం పూర్వం దత్త్రమేవ మయా తవ. 25½

కైకేయి చెప్పిన వాక్యములను విని దశరథుడు కైకేయితో నిట్లు చెప్పెను. ఓ ప్రేయసీ! పూర్వమీయక పోయినను నీవు కాని యితరుడు గాని నన్నడిగిన మాత్రముననే దేని నైన నిచ్చెదను కదా! నీకు పూర్వమిచ్చిన వరములను నే నిచ్చెదనని వేరుగ చెప్పున దేమి?నేను నీ కిచ్చినటులనే తలచుము.

అతస్త్రాస్వతిస్నేహవిస్రంభద్వేషాదికం న కర్తవ్య 'మితి సూచితం.

కామందకే 'మునేరపి మనో వశ్యం సరాగం కురుతేఽంగనా, మహాంతో ఽపిహ భిద్యంతే స్త్రీభిరద్రిరివాచలా' ఇతి. అభియుక్తాశ్చ 'సంతు విలోకనభాషణ విలాసపరిహాస కేళి పరిరంభాః స్మరణమపి కామినీనామల మిహ మనసో వికారస్య' ఇతి.

కామందకే 'అత్యంత వల్లభో ఽస్మీతి విస్రంభం స్త్రీషు న వ్రజేత్. దేవీతు కాశీరాజానం నిజఘాన రహోగతం. విషాక్తేన చ సౌవీరం మేఖలామణినా నృపం. నూపురేణ చ వై రాసం జాల్మాషం దర్పణేన చ. వేణ్యాం శస్త్రం సంనివేశ్య తథా చాపి విదూరథం' ఇతి.

(పూర్వోక్తం క్షాత్రవిషయమితి జ్ఞాయతే.)

*ఇచ్చట కైకేయి కాముకుడగు దశరథునిచే శపథము చేయించి సర్వదేవతా సాక్షికరణ పూర్వకముగా వరద్వయమును కోరినదియని చెప్పుట వలన స్త్రీలు మిక్కిలి కాముకులగు పురుషులను వశము చేసికొని సంకటములోఁ బడవేయుదురు. కాన వారలతో నతిస్నేహము కాని, విశ్వాసము కాని, ద్వేషము కాని చేయకూడ దనియెడి ధర్మము సూచింపఁబడినది.

కామందక మను గ్రంథమునందు నిటులనే చెప్పఁబడినది. 'స్త్రీలు మునుల మనస్సులను గూడ వశ్యమును గాను, రాగ యుక్తమును గాను జేయగలుగుదురు. జల ప్రవాహము పర్వతములను భేదించు నట్లు స్త్రీలు మహనీయులను గూడ భేదించుదురు' అని అభియుక్త వచనముకూడ నీ విధముగా నున్నది. స్త్రీలనుఁజూచుటయు, స్త్రీలతో సంభాషించుటయు వారితోడ విలాసములు, స్త్రీలతో పరిహాసము, స్త్రీలతో కేళియు, స్త్రీలపరిరంభము, వారల స్మరణము ఈ చెప్పబడిన వన్నియు పురుషులకు మనోవికారములకుఁ గారణములు' అని.

కామందకమునందును నీ క్రింది విధముగఁ జెప్పఁబడినది. 'నేను మిక్కిలి ప్రేమాస్పదుడనని యనుకొనుచు స్త్రీలను విశ్వసించ కూడదు. కాశీరాజును నతని పట్టపు దేవి మోసముచే చంపెను. సౌవీరుడను రాజును నతని భార్య విషముచేఁ బూయఁబడిన ఒడ్డాణములోని మణి చేఁ జంపెను. వై రాసుడను వానిని నతని భార్య పాదాభరణముచే చంపెను. జాల్మాషుడను వానిని నతని భార్య అద్దముచేఁ జంపెను. విధూరథుడను వాని భార్య తన జడలో శస్త్రమును దాచి తన పెనిమిటిని జంపెను'. (కాన స్త్రీలను విశ్వసింప గూడదని కామందకుడు తన గ్రంథమునఁ జెప్పెను.)

(ఇది యంతయు క్షాత్రవిషయముగా గన్పడుచున్నది.)

శుభాంగి భవ కల్యాణి! త్యజ కోపమనర్థకమ్,
రామాభిషేకజం హర్షం భజోత్తిష్ఠ ప్రియే! ద్రుతమ్. 26½

ఓ ప్రేయసీ! అనర్థకమగు కోపమును వదలి చక్కగ నలంకృతు రాలవై రాముని పట్టాభిషేకము జరుగును గాన సంతోషముతో నుండుము.

ఇత్యుక్తే రాజని పునః కైకేయీ కలహప్రియా,
ఉవాచ పరుషం వాక్యం రాజ్ఞో మరణకారణమ్. 27½

ఇట్లు దశరథుఁడు పలుకఁగా విని కలహప్రియ యగు కైకేయి దశరథునకు మరణకారణమగు వాక్యము నిట్లు పలికెను.

****వరద్వయం పూర్వదత్తం యది దాస్యసి మే విభో!**
తత్రైకేన వరేణాద్య భరతో మేఽభిషిచ్యతామ్,
ద్వితీయేన వరేణార్య చీరాజినజటాధరః,
శ్వోభూతే గచ్ఛతు వనం రామోఽయం మునివేషధృత్,
చతుర్దశాబ్దం వసతు త్వద్వాక్యాద్దండకే వనే. 28-30

ఓ రాజా! పూర్వము నా కిచ్చిన వరముల రెండిటిని నీయదలచితివేని యా రెంటిలో నొక వరముచే, వెంటనే భరతునకు పట్టాభిషేకము చేయుము. రెండవ వరముచే, రాముడు జటావల్కలములను ధరించి రేపటి దినముననే యడవికి వెళ్లి పదునాలుగు సంవత్సరములు మునివేషముతో నవ్వనమునందే యుండునట్లు చేయుము. ఇవియే నా రెండు వరము లనియెను.

** వరద్వయమితి. ప్రథమ మేకేన వరేణ కైకేయీ భరతస్య రాజ్యం వవ్రే, ద్వితీయవరేణ రామస్య వనవాసం యయాచే ఇత్యనేన ప్రథమవరాద్దశరథస్య ధనం, ద్వితీయవరాత్త్రస్య ప్రాణంచ హృతవతీతి ద్యోత్యతే. నన్వేకేనైవ వరేణ స్వపుత్రస్య రాజ్యప్రాప్తౌ ద్వితీయ వరప్రార్థనం కిమర్థమితి చేదత్రోచ్యతే. ద్వితీయవరస్యాకామనాయా మయోధ్యాయాం రాఘవోవసేత్, తదా స్వసంకల్పితార్థస్య యదాకదాపి వా తస్మిన్ ప్రజానురాగవశాద్భంగో భవేదితి భీతి రస్తి. తస్మాద్వనవాస ప్రార్థనా.

జటావల్కలాది ధారణకామనాయాః వనే స్థిత్వా సాత్వికవృత్తిరభ్యస్తా చేత్ రజోగుణశ్శాంతి మాప్నుత ఇత్యాదిక మేవ ఫలం. వాహనాద్యసంగ్రహ కామనాయా అపి వాహనాద్యసంగ్రహే వైరాగ్యాదికం జనిత్వా రాజ్యాభిలాషో నోత్పన్నం న్యాదిత్యాదిఫలం. చతుర్దశవర్షా ణీతి కామనాయాః ఏతస్మిన్నంతరే భరతః రాజ్యం వశం కరోతి, ప్రజానాం చ భరతేఽనురాగో నిరూఢో భవేత్, న తు రామే. వ్యతిరేక భుక్తం చ సంభవేత్, తతో రామస్సమాగత్యాపి కిం కరిష్య తీత్యాశయ ఏవ ఫలం.

ద్వితీయవరకామనాసమయే సరస్వతీ తస్యా రసనాయాం నృత్యతి స్మ. తన్మూలా తథా వ్రవేజతి కేచన. తత్కాలస్య రావణస్యాయుశ్చతుర్దశవర్షాణ్యేవశేషాణీతి, శ్రీరామః రావణం హత్వా చతుర్దశభువనానాం సుఖం కరిష్యతీతి చ చతుర్దశ సంఖ్యానిర్దేశః ప్రకృతిష్వరూఢ మూలో రాజా అచిరేణ ఉచ్ఛేత్తుం సుకర ఇతి చిరేణ సంజాతప్రకృతి స్నేహో రాజ్ఞో భరతస్య భవిష్యతి. తేన స్థిరం రాజ్యం భవిష్యతీ త్యాశయేనైవ చతుర్దశవవాసకామనేతి సమీచీనమివ భాతి.

ఇచ్చట కైకేయి ఒక వరముచే భరతునకు రాజ్యమును, రెండవ వరముచే రామునకు వనవాసమును కోరెనని చెప్పుటచే మొదటి వరము వలన దశరథుని అర్థమును (ధనమును), రెండవ వరము వలన దశరథుని ప్రాణమును హరించినట్లు తోచబడుచున్నది. మొదటి వరము చేతనే తన పుత్రునకు రాజ్యము ప్రాప్తించుచుండగా రెండవ వరమును గోరుట యెందుకని యాశంక కలుగును. దానికి సమాధానము చెప్పఁబడుచున్నది.రెండవ వరమును గోరనియెడల రాము డయోధ్యయందే యుండును. ప్రజలకు రామునియందే దృఢముగా ననురాగ ముండును. అందువలన తన పుత్రుని రాజ్యమునకు భంగము గలుగు ననెడి భయము కలదు. అందువలన పట్టణమునందుండకుండ వనవాసమును కోరెనని యెరుగనగును.

రాముడు జటావల్కలములను ధరించి వెళ్ళవలయునని కోరుటకుఁ గారణ మేమనగా, వనమునందుండి సాత్త్వికవృత్తి నభ్యసించిన యెడల రజోగుణము శాంతించునను నూహయే కారణము. పదునాలుగు సంవత్సరములు కోరుటకు ఫలమేమనగా ఈ లోపల భరతుడు రాజ్యమును స్వాధీనము చేసికొనును. ప్రజలకు భరతుని యందే యనురాగము రూఢమైయుండును. దూరములో నున్న రాముని యందు అనురాగము తగ్గిపోవును. శాస్త్రప్రకారముకూడ పండ్రెండు సంవత్సరములు దాటిన యెడల వ్యతిరేకభుక్త మేర్పడును. పిమ్మట రాముడు వచ్చినను ఏమి చేయఁగల డనియెడి యభిప్రాయమని యెరుగ వలయును.

ఇదియునుం గాక రెండవ వరమును కోరిన సమయమున సరస్వతి కైకేయియొక్క రసన యందు (నాలుక యందు) నృత్యము చేసెను. వరమును కోరుసమయమునకు రావణునకు పదునాలుగు సంవత్సరముల పర్యంతమే అయువున్నదని తెలియ జేయుటకు పదునాలుగు సంవత్సరములని సరస్వతియే కైకేయిచేతను పలికించె ననియు, మఱియు, శ్రీరాముడు రావణుని సంహరించి పదునాలుగు లోకములకు సౌఖ్యమును చేయగలడని తెలియ జేయుటకై పదునాలుగు సంఖ్యను కైకేయిచే సరస్వతి పలికించెననియు యాజ్ఞవల్క్యాది రామాయణములయందు వర్ణింప బడినది. ముఖ్యకారణ మేమనగా, ప్రజానురాగము లేని రాజును శీఘ్రముగఁబెకలింప వచ్చును. కాన 14 సంవత్సరములలో భరతునియందు రాజ్యము కూడ స్థిరమై యుండగల దనియెడి యభిప్రాయముచేతనే కైకేయి పదునాలుగు సంవత్సరముల వనవాసమును కోరె ననునది సమీచీనముగా గన్పడును.

ఇత్యాకర్ణ్య స కైకేయ్యా వచనం ఘోరమప్రియమ్,
పపాత భువి నిస్సంజ్ఞశ్ఛిన్న మూల ఇవ ద్రుమః. 31

ఆ దశరథుడు, ఘోరమైన కైకేయీవచనములను విని మొదలు నరికిన చెట్టువలె భూమిపై చైతన్యము లేనివాడై పడియుండెను.

లబ్ధసంజ్ఞస్తతో రాజా కైకేయీమాహ నిశ్వసన్. 31½

అనంతరము కొంత సేపటికి తెలివొంది దశరథుడు నిట్టూర్పు విడుచుచు కైకేయితో నిటుల బలికెను.

*అః కిం బ్రవీషి కులపాంసని మే కుమారస్సీతాపతిః,
ప్రథమవర్ణవియోగ భీరుః, చిత్తే కరేఽప్యవనకౌతుక,
భారమాప్తస్తస్మిన్కథం ప్రథమవర్ణ మయం త్యజేత్స. 32½

ఓ కులపాంసనీ! ఇట్టి దుస్సహవచనముల నేల పలికెదవు? ఎంత కష్టము! ప్రథమ వర్ణముతో (బ్రాహ్మణులతో) వియోగము గలుగు నని భయపడువాడును, సీతాపతియును, నా కుమారుడును. చిత్తమునందును, చేతియందును అవన కౌతుకమును (రక్షాబంధనము) ధరించిన వాడును నగు రాముడు అవన కౌతుక భార మను పదమునందలి మొదటి వర్ణమును ('అ'కారము) నెటుల విడుచును? (అనగా వన కౌతుక భార మెట్లు సహించును.?)

విశేషార్థము

*రామచంద్ర ప్రవ్రాజనస్య సుతరాం దుస్సహత్వాత్ కైకేయ్యా అతి ప్రేమాస్పదత్వాన్ని క్షేపం శనైస్తాం పరిహర్తుమారభతే. కుల పాంసని! కిం బ్రవీషి? దుస్సహవచాంసి కిమర్థం వదసి? (అః) కష్టం. రామః కీదృశ ఇత్యత ఆహ - ప్రథమ వర్ణేన వసిష్ఠ బ్రాహ్మణైర్యో వియోగ స్తస్మాద్భీరుః వసిష్ఠాది సత్సాంగత్య మేవ సదా కరోతీతి భావః. సీతాపతిః శివధనుర్భంజక త్వాన్మహావీరః. యద్వా జనక జామాతృత్వాన్మహాపావన ఇత్యర్థః. రామే పరమపావనత్వ సంభవాదేవ పాద ప్రక్షాళన శిరో ధూర్ధన పూర్వకం 'మయా సహ ఏక వింశతికులోత్తరణార్థ మితి సంకల్ప్య జనకేన పత్న్యా సహ ధారాదత్త కరణాత్ పరమపావనత్వసిద్ధిరితి తాత్పర్యం. మే కుమారః చక్రవ ర్తీత్యర్థః మమైవ చక్రవర్తిత్వాత్ పితుశ్చక్రవర్తిత్వం పుత్రేణ ప్రాప్తవ్యం మత్పుత్రత్వాచ్చక్రవర్తీ భవితవ్య ఏవ. చిత్తే అవనే ప్రజారక్షణే కౌతుక భారం గతః కరే అవన కౌతుకస్య రక్షాబంధధారీ అభిషేక దీక్షా సూచకం కంకణం దధారేత్యర్థః.

ఈదృశః రామః (తస్మిన్) అవన కౌతుక భారపదే యః ప్రథమ వర్ణః అకారః తం కథం త్యజేత్. వన కౌతుక భారం కథం లభేతేత్యర్థః. నాయం రక్షాబంధో వననిర్గమనోపయో గీత్యర్థః అభిషేక దీక్షా మధ్య స్థితత్వాత్. ఏతేన దశరథః కైకేయ్యై వనవాసానర్హత్వ జ్ఞాపనార్థం శ్రీ రామే సత్సంగత్వ మహావీర్యపరమపావనత్వ చక్రవర్తిపుత్రత్వ రూపాణి మహారాజ లక్షణాన్యుదాహృత వానిత్యుక్తం భవతి.

పూర్వోక్త విశేషణైర్న కేవలమయం రామో మనుష్యః కిం తు సాక్షాల్లక్ష్మీ నారాయణః. తతస్సుతరాం వనవాసానర్హ ఇతి సంప్రదాయా విదుదారోఽపి బోధ్యతే. ప్రథమ వర్ణః అకారః - అవతీతి అః సర్వ రక్షకః "అక్ష రాణామకారో 'ఽస్మీతి. సీతాపతిరిత్యనేన లక్ష్మీపతిః "రాఘవత్వే భవ త్సీతా"; లక్ష్మీ పతిత్వమాత్రేణ నారాయణత్వం న సిధ్యతి. కుమారః కుః భూమిః మా లక్ష్మీః తే రాతి గృహ్ణాతీతి కుమారః. అథవా కౌ భూమ్యాం మారః మన్మథ. మనుష్య త్వేఽపిమన్మథవత్సౌందర్యేణ విరాజతే అథవా. కుత్సితః నిందితః మారః యేన సః సౌందర్యేణ మదనాతిరిక్తః; అథవా కుం చ భువం చ మాం చ వైకుంఠ లక్ష్మీం చ. రాతీతి కుమారః - భుక్తిముక్తి ప్రదాయకః. అయం మే కుమార ఇత్యనేన సాక్షాల్లక్ష్మీపతి రేవ మమ పుత్రస్సే నావతీర్ణ ఇతి ఫలితార్థః. సాధారణ పుత్రత్వాత్ర పితుర్నరకోరకత్వే లోక విలక్షణస్యాస్య కిము వక్తవ్యం? 'ఐహిక ఫలలాభాయ, సర్వ లాభాయ కేశవః' అనేన అస్య రామస్య భగవదవతారత్వాత్ కథం వనవాసార్హ ఇత్యర్థోఽపి గమ్యతే.

*రాముని వనవాసము కడు దుస్సహమగుట చేతను, కైకేయి మిక్కిలి ప్రేమాస్పదురా లగుటచేతను శాంతముగ కైకేయి యభిప్రాయమును మార్పుటకు దశరథుడు ప్రయత్నించెను. ప్రథమ వర్ణ వియోగ భీరువు - వసిష్ఠుడు మొదలగు బ్రాహ్మణులతో వియోగము కలుగునను భయము కలవాడనుటచే, వసిష్ఠుడు మొదలగు సత్పురుషుల సాంగత్యమునే ఎల్లప్పుడు చేయువాడని భావము. "సీతాపతి" అనుటచే శివధనుస్సును విఱుచుటచే మహావీరుడనియు, లేక జనకున కల్లు డగుటచే మహాపావనుడని భావము. రాముడు పరమ పావనుడు గనుకనే జనకుడు రాముని పాదములను కడిగి యా పాదోదకము శిరము నందు మార్జన చేసికొని 'నాతో కూడ ఇఱువది యొక్క కులము తరించ గలందు'కని సంకల్పము చెప్పి తన భార్యతో కూడ ధారాదత్తము చేయుటచే రాముని యందు పరమ పావనత్వము సిద్ధమేయని తాత్పర్యము. "నా కుమారుడు" అనుటచే నేను చక్రవర్తిని కాన రాముడు కూడ చక్రవర్తి యని భావము. తండ్రియందున్న చక్రవర్తిత్వము కుమారుడు పొందవలసిన న్యాయము కాన నా పుత్రు డగుటచే నతడు చక్రవర్తి కాదగిన వాడని పర్యవసానము. "చిత్తము నందు అవన కౌతుక భారము "పొందిన వాడనగా మనస్సునందు ప్రజా రక్షణము చేయవలయుననెడి కుతూహలము గలవాడనియు, కరము నందు అవన కౌతుక భారము గలవాడనగా పట్టాభిషేక దీక్షాసూచక మగు కంకణమును చేతియందు ధరించిన వాడనియు నర్థమని తెలియ నగును.

అవన కౌతుక భారమనెడి పదములో మొదటి వర్ణము 'అ' కారము దాని నెట్లు వదలుననగా వనకౌతుక భార మెట్లు పొందునని యర్థము. అనగా వనవాసమున కెట్లు కుతూహలపడునని భావము. ఈ రక్షాబంధము వనవాసోపయోగము కాదు. ఏలనన అభిషేక దీక్షా మధ్యయందుండుట వలననని తెలియనగును. ఇట్లు చెప్పుటచే దశరథుడు కైకేయికి రాముడు వనవాసార్హుడు కాడని తెలియ జేయుటకై శ్రీ రాముని యందు మహావీర్యము, పరమ పావనత్వము, చక్రవర్తి పుత్రత్వము మొదలగు మహా రాజ లక్షణముల నుదాహరించెను.

పూర్వోక్త విశేషణములచే ఈ రాముడు కేవలము మనుష్యుడు కాడనియు సాక్షాత్ లక్ష్మీ నారాయణుడనియు, నందువలన వనవాసమున కర్హుడనియు సంప్రదాయ సిద్ధమైన విశేషార్థమున్ను బోధింప బడుచున్నది. ఎట్లన, ప్రథమ వర్ణముగా 'అ' కారము. 'అ' కారమునకు సర్వరక్షకుడగు విష్ణుమూర్తియని యర్థము. గీతల యందును "అక్షరములలో నేను 'అ' కారము" అని కృష్ణపరమాత్మచే చెప్పబడినది. సీతాపతి యనుటచే లక్ష్మీపతియని యర్థము. లక్ష్మియే రామావతారమున సీతగా నవతరించిన దనియు కృష్ణావతారమున రుక్మిణిగా జన్మించిన దనియు పురాణములయందు చెప్పబడియున్నది. లక్ష్మీపతి యనినంత మాత్రమున నారాయణత్వము సిద్ధించదని కుమారుడను విశేషణమును చెప్పెను.

అథవా తే సుతాయాద్య రాజ్యం గృహ్ణష్వ సుస్థితా,
గృహే వసతు రామస్తు త్వం త్వేవం మాం ప్రసీద హే. 34

ఓ కైకేయి! రాజ్యమును నీ కుమారునకు దీసికొనుము; నే నిచ్చెదను; రాముని మాత్రము గృహమునందుండనిమ్ము. ఇవ్విధముగా నన్ను నీ వనుగ్రహింపుము.

ప్రాంజలిస్త్వాం తు యాచేఽహం స్పృశామి చరణద్వయమ్,
సముద్ధరాద్య కృపయా స్థితం మాం విపదంబుధౌ. 35

ఓ దేవీ! చేతులు జోడించి నిన్ను ప్రార్థించు చున్నాను. నీ కాళ్ళకు మ్రొక్కెదను. దుఃఖ సముద్రములో మునిగిపోవుచున్న నన్ను కృపతో పైకి లేవనెత్తుము. (అని దశరథుడు కైకేయిని శాంతముగా వేడుకొనెను.)

ఇతి తస్య వచశ్శ్రుత్వా కైకేయీ ప్రాహ తం క్రుధా,
నరేంద్ర! త్వం కిము భ్రాంతః యతస్త్వం భాషసేఽన్యథా,
న గచ్ఛేత్స వనం ప్రాతశ్చేన్మరిష్యే తవాగ్రతః. 36½

పామునకు పాలుబోసి పెంచుట వలన విషమెక్కువగు నటుల దశరథుని శాంతవచనమువలనఁ గైకేయికి కోపము మరింత వృద్ధి చెందెను. దశరథునితో కైకేయి కోపముతో నిటులఁ బలికెను: ఓరాజా! నీవు ప్రథమములో నేను కోరిన దాని నిచ్చెదనని వాగ్రుచ్చి యిప్పుడు మరియొక విధముగ మాట్లాడుచున్నందున నీకు మతిపోయినదని తలచెదను. రేపటి దినమున ప్రాతః కాలముననే రాముడు వనమునకే వెడలని యెడల నీ ముందర నేను ప్రాణత్యాగము చేసికొనెదను.

కుమారుడు 'కు'అనగా భూమిని 'మా' లక్ష్మిని ఇద్దఱిని 'ర' భార్యలనుగా గ్రహించిన వాడు. అనగా భూదేవికి, లక్ష్మి దేవికిని భర్త యని యభిప్రాయము. లేక, కు=భూమిపై, మారుడు=మన్మథుని వలె సౌందర్యముతో నొప్పువాడనియు, లేక 'మార' =మన్మథుని, కు =సౌందర్యముచే తిరస్కరించిన వాడనియు, అనగా మన్మథుని కంటె నధికుడనియు, లేక 'కు' =భూమిని 'మా' =వైకుంఠ లక్ష్మిని 'ర' =ఇచ్చువాడు -అనగా భుక్తి ముక్తిదాయకుడనియు భావము. ఇతడు నాకుమారు డనుటచే సాక్షాత్ లక్ష్మిపతియే నాకు పుత్రుడుగా నవతరించెననియే ఫలితార్థము. సాధారణపుత్రుడే పున్నామ నరకము నుండి తండ్రిని తరింప జేయుచుండ లోక విలక్షణుడగు విషయము చెప్పున దేమి యని భావము. ఇతరుని వలన ఒక్కొక్క ఫలము లభించుననియు నారాయణుని వలన సర్వలాభములు కలుగు ననియు పురాణములయందు చెప్పబడియున్నది. ఈ శ్లోకార్థముచే రాముడు భగవదవతారమని స్పష్టమగుటచే వనవాసమున కనర్హుడని స్పష్టమగును.

కిల్బిషత్వం నరేంద్రాణాం కరిష్యసి నరాధిప!
యద్భవాన్వరమద్యైవ దత్వా వదతి మే ఽన్యథా. 37½

ఇప్పుడే నాకు వరమిచ్చి వెంటనే లేదని మరియొక విధముగ మాట్లాడు చుంటివి. ఓ రాజా!నీవిట్లు చేసినచో రాజలోకమున కంతకును కళంకమును దెచ్చిపెట్టువాడ వగుదువు.

***శిబ్యలర్క ప్రవృత్తిః కిం న కదా ఽ పి శ్రుతా త్వయా,**
సాగర స్సమయం కృత్వా న వేలామతివర్తతే,
తస్మాత్స్మరన్పూర్వవృత్తం మా కార్షీ ర్వితథం వచః. 38-39

*ఓ రాజా! నీ వెప్పుడును శిబిచక్రవర్తి వృత్తాంతము కాని, అలర్కుని వృత్తాంతము కాని వినియుండలేదా? మీ వంశీయుడగు సముద్రుడు చెలియలికట్ట దాటనటుల శపథము చేసి తదనుసారముగ నేటికిని హద్దును నతిక్రమించుట లేదు. కావున పూర్వుల వృత్తాంతము నొకమారు స్మరణకు తెచ్చుకొని నీవు సత్యవాక్యము గలవాడవు కమ్ము.

---

*శిబివృత్తాంతః - పూర్వం కిల ఇంద్రాగ్నీ భూమ్యాం సత్యసంధః కోవే త్యాశంక్య శిబిర స్తీతి శ్రుత్వా తత్పరీక్షార్థం క్రమాచ్ఛ్యేన కపోత రూపకపట వేషధారిణౌ కదాచిద్భూలోకే బభ్రమతుః. తదా శ్యేనద్రావితః కపోతః శ్యేనాద్భితో ఽహం రక్ష రక్షేతి యజ్ఞ దీక్షితం శిబిం శరణమగాత్. శిబావప్యభయప్రదే శ్యేన ఆగత్య మద్భక్ష్యం కపోతం దేహి దేహీత్యవోచత్. రాజా ఽపి ప్రతిశ్రుతస్య భంగస్స్యాదితి తమదత్వా మద్గాత్రామిషం దదామీతి ఖడ్గవిదళిత స్వమాంసం దత్తవాన్. (ఇతి కథా ఽత్రాను సంధేయా)

అలర్కః:- అలర్కశ్చాజ్ఞాతకుల గోత్రాయ కస్మైచి [1]ద్బ్రాహ్మణడింభకాయాంధాయ యాచమానాయ స్వీయ నేత్ర ద్వయమపి దత్తవాన్.

*శిబివృత్తాంతము - పూర్వమునం దొకప్పుడు ఇంద్రునకు నగ్నిహోత్రునకును భూమిపై సత్యసంధుడెవ్వడైన నుండెనాయని సందేహము కలిగి విచారింపగా శిబిచక్రవర్తి యొకడున్నాడని విని వానినిఁబరీక్షించుటకు ఇంద్రుడు డేగ రూపమును, అగ్నిహోత్రుడు పావుర రూపమును ధరించి యొకప్పుడు భూలోకమునఁదిరుగు చుండిరి. అప్పుడు డేగ చేత పావురము తరుమ బడి 'డేగ వలన నేను భయపడుచున్నాను, నన్ను రక్షింపుము' అనుచు యజ్ఞ దీక్షలో నున్న శిబిచక్రవర్తిని శరణము పొందెను. శిబిచక్రవర్తియును పావురమున కభయ మిచ్చెను. వెంటనే డేగ వచ్చి నా కాహారమైన పావురమును నాకిచ్చి వేయుమని శిబిచక్రవర్తితోఁ బలికెను. శిబిచక్రవర్తియును తాను ముందు ప్రతిజ్ఞ చేసిన దానికి భంగము గలుగునని డేగకు పావురము నీయక నీయాకలి తీర్చుకొనుటకు నా శరీరములోని మాంసము నిచ్చెదనని కత్తితో శరీరమును కోసి తన మాంసమును డేగకు ఇచ్చెను. (అనెడి కథ యిచ్చట ననుసంధేయమ.)

అలర్కునివృత్తాంతము - కులగోత్రములు తెలియని యొక గ్రుడ్డి బ్రాహ్మణపిల్లవాడు వచ్చి యలర్కుని రెండునేత్రముల నిమ్మని యాచింపగా నలర్కుడుతన రెండు కళ్లను పెరికి బ్రాహ్మణ పుత్రున కిచ్చెను. (అనెడి కథ యనుసంధేయము)

1.క.విః

సత్యమేకపదం బ్రహ్మ సత్యే ధర్మః ప్రతిష్ఠితః,
సత్యమేవాక్షయా వేదాస్సత్యేనై వాప్యతే పరమ్,
సత్యం సమనువర్తస్వ యది ధర్మే ధృతా మతిః. 40½

ఓ రాజా! సత్యమే బ్రహ్మ; సత్యమునందే సమస్త ధర్మములు ప్రతిష్ఠింపబడినవి;సత్యమే అక్షయములైన వేదములు; సత్యము చేతనే పరము సంప్రాప్త మగుచున్నది. కావున నీవు ధర్మమునం దభిలాష యుండినచో సత్యము ననుసరించి ప్రవర్తింపుము. (అని కైకేయి దశరథునితో బలికెను.)

ఇతి తస్యా వచశ్శృత్వా కైకేయీం ప్రాహ భూపతిః,
నృశంసే! దుష్ట చారిత్రే! కులస్యాస్య వినాశిని!,
కిం కృతం తవ రామేణ పాపం పాపే! మయాఽపి వా. 41-42

కైకేయి చెప్పిన మాటలను దశరథు డాలించి సామవాక్యములచే నుప యోగము లేదని తలచి కైకేయిని గూర్చి కఠినముగ నిట్లు చెప్పెను.ఓ ఘాతుకురాలా! ఓదుష్ట ప్రవర్తన కలదానా! ఓవంశనాశిని! ఓ పాపిష్ఠురాలా! నీకు నేను కాని రాముడు కాని, యేమి పాపపుపని చేసియుంటిమి? (ఏ పాపము నీ విషయమై మేము చేయనప్పుడు, మా విషయమై నీవు పాపము తలపెట్టుట యన్యాయమని భావము.)

అవిజ్ఞానాన్నృపసుతా వ్యాళీ గేహే ప్రవేశితా,
దేహాదనుర్వినిర్గ చ్ఛేన్మమ రామమపశ్యతః. 43

ఓ కైకేయి! తెలియక రాజపుత్రికవని నిన్ను తెచ్చుకొంటిని. కాని త్రాచుపామును తెచ్చుకొని యింటిలోఁ బ్రవేశ పెట్టుకొనినట్లయ్యెను. రాముడు కన్పడని యుత్తరక్షణముననే నా బొందినుండి ప్రాణములు లేచిపోవును.

తదలం త్యజ్యతా మేష నిశ్చయః పాపనిశ్చయే!
భరతాదధికం రామస్సపర్యాం తే కరోతి హి. 44

ఓ పాపురాలా! భరతుని కంటె రాముడు నెక్కుడుగ నీకు పరిచర్య చేయుచున్న వాడు, గావునను ఈ పాపబుద్ధిని నీవు విడువుము.

శూరశ్చ కృతవిద్యశ్చ జితక్రోధః క్షమాపరః,
కథం కమల పత్రాక్షో మయా రామో వివాస్య తే. 45

శూరుడును, సకల విద్యా పారంగతుడును, క్రోధమును జయించిన వాడును, పరమశాంతుడును, పుండరీకాక్షుడును నగు రాముని వనమున కెట్లు పంపగలను? (పంపలేనని భావము)

ఇతి రాజ్ఞో వచశ్శ్రుత్వా కైకేయీ ప్రాహ భూపతిమ్,
సమయం చ మమార్యేమం యది త్వం న కరిష్యసి,
అగ్రతస్తే పరిత్యక్తా పరిత్యక్ష్యామి జీవితమ్. 46½

ఆ దశరథుని వాక్యము విని కైకేయి తిరిగ రాజుతో నిటుల పలికెను. ఓ రాజా! నీవు ఈ ప్రతిజ్ఞను నెరవేర్పక పోయినచో, నీముందరనే నాప్రాణమును విడుచుట నిక్కము.

*స్థాప్య రాజ్యే మమ సుతం కృత్వా రామం వనేచరమ్,
నిస్సపత్నాం చ మాం కృత్వా కృతకృత్యో భవిష్యసి. 47½

నా పుత్రుని రాజ్యము నందు స్థాపించి రాముని అడవికి పంపి నాకు సవతిపోరాటము లేకుండ జేసి నీవు కృతకృత్యుడవు కమ్ము.

---

*స్వప్రాణ వియోగ నిదానభూత రామవిప్రవాసనాద్విర మేతి దశరథేనాసకృత్స కరుణ మభియాచితాపి పరుషతరాణి వచనాని శ్రావయన్తీ కైకేయీ భర్త ప్రాణత్యాగ మవిగణయ్య భరతస్య రాజ్యాభిషేకం రామస్య ప్రవ్రాజనం చ ప్రార్థితవతీతి కథనాత్. భర్త్రపేక్షయా పుత్రేషు స్నేహాతిశయ స్సూచితః. కిం చ, కైకేయీ స్వపుత్రస్య రాజ్యప్రాప్తి రూపవరలాభావధిపత్యుర్విప్రియం కృతవతీతి కథనాత్ స్త్రీణాం పత్యౌ స్నేహస్స్వప్రయోజనాయైవ న తు స్వారసిక ఇతి చ సూచితం. తథా శాకల సంహితాయాం. 'పురూరవసా ప్రార్థ్య మానా ఊర్వశీ తమాహ స్త్రైణాని సఖ్యాని సాలావృకాణాం హృదయా' ణీతి.

బృహదారణ్యకే మైత్రేయీ బ్రాహ్మణే 'న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి. ఆత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి'. భాష్యదీపికాయామపి 'కిం త్వాత్మమోదాయ ముధా హితాభిర్లీలాభిరానందయతి స్మ కాంతం' ఇతి.

*తన ప్రాణవియోగమునకు కారణమగు రాముని వనవాస ప్రయత్నము విరమింపుమని దశరథు డనేకవిధముల కైకేయిని ప్రార్థించినను, పరుషవాక్యములనే పలుకుచు, దన భర్త ప్రాణత్యాగము నహితము గణన చేయక భరతునకు రాజ్యాభిషేకమును, రామునకు వనవాసమును కోరుచున్నది యని చెప్పుటచే భర్తయందుకంటె పుత్రుల యందే స్త్రీలకు ప్రేమాతిశయ ముండునని సూచింప బడెను. ఇదియునుం గాక తన పుత్రులకు రాజ్య ప్రాప్తిరూపమగు వరము సిద్ధించు వరకు తన భర్తకు విరుద్ధముగ ప్రవర్తించుచున్నదని చెప్పుట వలన స్త్రీ లకు భర్తయందు ప్రేమ తన ప్రయోజనము కొఱకే గాని, స్వారసిక మైనది కాదనియు నిందుచే సూచింప బడినది. ఈ విధముననే శాకల సంహితయందును చెప్పబడినది. (ఏమన) పురూరవునిచే ప్రార్థింప బడినదై ఊర్వశి వానితో నిట్లు చెప్పెను. "స్త్రీ లతోడి సఖ్యములు కోతుల చిత్తముల వంటివి. "అనగా చంచలము లని భావము. బృహదారణ్యకమునందు మైత్రేయి, బ్రాహ్మణమునందు యాజ్ఞ వల్క్యమహర్షి తన భార్యయగు మైత్రేయికి నిటుల నుపదేశించెను. "ఓ మైత్రేయి!

*దర్శనాత్ప్రతిగృహ్ణంత్యాః పౌరజానపదాంజలీన్,
[1]కౌసల్యాయా మమ ప్రాణత్యాగ ఏవ వరం ధ్రువమ్. 48½

*ఓ రాజా! రాముడు పట్టాభిషిక్తుడైన యెడల కౌసల్య రాజమాత యగును. పురజను లందరును రాజమాతయగు కౌసల్యకు చేతులు జోడించి వందనములు చేయుచుండ నేను చూచి సహించలేను. రాజమాత యగు కౌసల్యకు కలిగెడు గౌరవము చూచుటకంటె నిశ్చయముగ ప్రాణత్యాగము నేను చేయుట మేలు.

లోకమునందు భర్త ప్రయోజనము కొఱకు భార్యకు భర్త ప్రియుడు కాడు. మఱియేమన, తన ప్రయోజనము కొరకే, భార్యకు భర్త ప్రియుడగుచున్నాడు. ఆ ప్రకారముగానే జాయాపుత్ర విత్తాదులన్నియు తమ ప్రయోజనము కొఱకే ప్రియము లగుచున్నవి" యని చెప్పెను. భాష్యదీపిక యందును నీ క్రింధి విధముగ చెప్పబడినది. "స్త్రీలు తమ సంతోషముకొఱకు అబద్ధపు విలాసములచే భర్తను సంతోషపెట్టుదురు."అని.

---

*అనేన స్త్రీ ణాం సపత్నీ వృద్ధిరతిదుస్సహేతి సూచితం. తథా ఆదిపర్వణి పాండునా మాద్ర్యాపుత్రార్థం పునః ప్రచోదితా కుంతీ తమాహ. 'నాజ్ఞాసిషమహం మూఢా ద్వంద్వాహ్వానే ఫలద్వయం. తస్మాన్నాహం తు వక్తవ్యా త్వయైషోఽస్తు వరో మమ.'

సుభద్రా వివాహానాంతర మర్జునం ప్రతి ద్రౌపదీ వాక్యం 'తత్రైవ గచ్ఛ కౌంతేయ యత్ర సా సాత్వతాత్మజా ' పాండుం ప్రతి మాద్రీవచనం 'గాంధార్యాం చైవ నృపతే ర్జాతం పుత్రశతం తథా. శ్రుత్వా న మే తథా దుఃఖమభవత్కురునందన. ఇదం తు మే మహద్దుఃఖం తుల్యతాయామపుత్రతా ఇతి.

*పై వాక్యముచే స్త్రీ లకు సవతుల యభివృద్ధి మిక్కలి దుస్సహమని సూచింపబడినది. భారతమున ఆదిపర్వముననట్లే చెప్పబడినది. పాండు రాజు తన భార్యయగు మాద్రిక పుత్రులిద్దరు కలిగిన పిమ్మట తిరిగి పుత్రులను కలుగఁ జేయమని కుంతిని ప్రేరేపింప నామె పాండు రాజుతో నిటుల చెప్పెను. 'నేను మూఢురాలను; నాకు తెలియదు; నన్ను గూర్చి ఇటు వంటి విషయములు చెప్పవలదు; ఇట్టు లెపుడు కోరనని వరమిమ్ము.' అని చెప్పెను. ఈ వాక్యములచే మాద్రికి ఎక్కువ సంతానము కలుగుట, కుంతి సవతియభివృద్ధిని సహింప లేక పోయినను విషయము స్పష్టమయ్యెను. అనగా మఱియొక పర్యాయము అశ్వినీ దేవతలను, కుంతి మాద్రికి సంతానము గలుగఁజేయుమని ప్రార్థించినచో మాద్రికి తిరిగి ఇదరు పుట్టుదురు కావున, పూర్వము ఇద్దఱు, మరల నిద్దఱు, మొత్తము నలుగురుపుత్రులు మాద్రికి ఉందురనియుఁదనకు ముప్వురే యగుదురనియు నందుచే కుంతి మాద్రియభివృద్ధి సహింపలేక నాకేమి తెలియదని పాండు రాజుతోచెప్పెనని తెలియనగును. సుభద్రా వివాహ మైన పిమ్మట అర్జునుని గూర్చి ద్రౌపదియు నిటులఁబల్కెను. 'ఓ అర్జునా! సుభద్ర యున్న చోటికే నీవు వెళ్ళవలయును గాని నా వద్దకు రాపని లేదు. 'అనెను. దీని వలనను సవతుల యభివృద్ధిని స్త్రీలు సహింపలేరని స్పష్టమగుచున్నది. మఱియు భారతమున ఆది పర్వముననే పాండురాజును గూర్చి మాద్రి ఇటుల జెప్పెను. 'ఓ రాజా! గాంధారికి నూరుగురు కుమారులు కలిగినారని విచారము నాకంత లేదు గాని, నా సవతియగు కుంతికి సంతానము గలిగి నాకు సంతానము గలుగ లేదనియెడి విచారము మాత్రము నన్ను బాధించుచున్నది.'అని.

---

1. కవిః

ఇతి తస్యా వచశ్ర్శుత్వా క్రుద్ధస్తామబ్రవీన్నృపః,
అపుత్రేణ మయా పుత్రశ్ర్శమేణ మహతా మహాన్,
రామో లబ్ధో మహాబాహుస్స కథం త్యజ్యతే మయా? 49-50

పై విధముగ పలుకుచున్న కైకేయి వచనమును దశరథుడు విని యతిక్రుద్ధుడై యిటుల కైకేయిని గూర్చి పలికెను. పుత్రులు లేక చిరకాలమునకు బహుశ్రమచే రాముని పొందగలిగితిని. మహాబాహుపరాక్రమము గల యిట్టి రాముని నెట్లు విడువ గలను? (విడువలేనని భావము)

****ప్రతామ్య వా ప్రజ్వల వా ప్రణశ్య వా సహస్రశో,**
వా స్ఫుటితా మహం వ్రజ, న తే కరిష్యామి వచ,
స్సుదారుణం మమాహితం కేకయ రాజపాంసని. 51½

**ఓ కేకయ కులపాంసని! నీవు తప్పించినను, దగ్ధమయినను, నష్ట పోయినను, సహస్ర విధముల ముక్కలయినను సరే, కాని నా కనిష్ట మగు నీ దారుణ వాక్యమును మాత్రము నెఱవేర్పను.

** నను భార్యా మూలం గృహస్థస్యేత్యాదినా గార్హస్త్యస్య తన్మూలత్వాత్తద్దూషణం న యుక్తమితి చేన్న, కైకేయ్యాం పతివ్రతాలక్షణ విరుద్ధ లక్షణ సద్భావాత్తద్దూషణం ధర్మ్యమేవ.

పతివ్రతా లక్షణాని ధర్మశాస్త్రేషు బహుధా ప్రతిపాదితాని - స్కాందే లోపాముద్రాప్రశంసావ్యాజేన బృహస్పతి రవదత్ 'సేవతే భర్తురుచ్ఛిష్టమన్న పానఫలాదికం, మహాప్రసాద ఇత్యుక్త్వా పతిదత్తం ప్రతీచ్ఛతి. తీర్థస్నానార్థినీ నారీ పతిపాదోదకం పిబేత్, ఉచ్చాసనం న సేవేత న వ్రజేత్పరవేశ్మనః. అపవాదో న వక్తవ్యః కలహం దూరతస్త్యజేత్, గురూణాం సంనిధౌ చాపి నో చ్చైర్బ్రూయాత్కదాచన' ఇతి. 'పితృవంశ్యా మాతృవంశ్యాః భర్తృవంశ్యాస్త్రయ స్త్రయః, పతివ్రతాయాః పుణ్యేన స్వర్గసౌఖ్యాని భుంజతే. శీల భంగేన దుర్వృత్తాః పాతయన్తి కులత్రయం 'ఇతి. భర్తృవ్యతిక్రమే పరిత్యాజ్యేతి బ్రహ్మపురాణే ప్రతిపాదితం 'సర్వలక్షణ యుక్తాఽపి యా తు భర్తుర్వ్యతిక్రమం, కరోతి సా పరిత్యాజ్యా ఏష ధర్మస్సనాతనః 'ఇతి.

పూర్వోక్త వచోభిః పతివ్రతాస్సత్కార్యాస్తద్విలక్షణా దూష్యా ఇతి సిద్ధం.

గృహస్థునకు భార్యయే మూల మనెడి వచనమును విచారించినచో గార్హస్త్యము భార్యామూలకము గాన నిచ్చట దశరథుడు భార్యను దూషించుట యుక్తముగా లేదని యాశంక కలుగు నేమో కాని కైకేయి యందు పతివ్రతా లక్షణము లేమియుఁ గన్పడనందునను, తద్విరుద్ధలక్షణములు మెండుగా గన్పడుట వలనఁ గైకేయిని దూషించుట ధర్మమే యగును. పతివ్రతల కుండవలసిన లక్షణములు ధర్మశాస్త్రపురాణాదుల యందు బహువిధములుగ జెప్పఁబడియున్నవి. స్కాంద పురాణమున లోపాముద్రా ప్రశంస యను మిషతో పతివ్రతా ధర్మములను బృహస్పతి యిటులఁ జెప్పెను. భర్తయొక్క యుచ్ఛిష్టమైన అన్నమును గాని,

విశుద్ధ భావస్య సుదుష్టభావా తామ్రేక్షణస్యా శ్రుకలస్య రాజ్ఞః,
శ్రుత్వా విచిత్రం కరుణమ్ విలాపం భర్తుర్నృశంసా న చకార వాక్యమ్.

అని ఆశ్చర్యముగ, దీనముగ విలపించుచున్న వాడును, పరిశుద్ధ మనస్కుడును,కనుల నుండి యశ్రుకణములను విడుచుచున్నవాడు నగు భర్త యొక్క వాక్యములను ఘాతుకురాలగు కైకేయి అంగీకరింపక పోయెను.

ఇతీవ రాజ్ఞో వ్యథితస్య సా నిశా
జగామ ఘోరమ్ శ్వసతో మనస్వినః,
విబోధ్యమానః ప్రతి బోధనం తదా
నివారయామాస స రాజసత్తమః. 53½

ఈ ప్రకారముగా దశరథుడు మహావ్యథపడుచు, ఘోరముగ నిట్టూర్పు విడుచుచు, మధ్య మధ్య మూర్ఛను పొందినపుడు కైకేయి తనకు స్మృతిని కలుగ జేయ సమీపింపగా నామెను నివారించుచు నతికష్టముచే నారాత్రి కడపెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే షష్ఠస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
ఆఱవ సర్గము ముగిసెను.

పానీయమును గాని, ఫలాదులను గాని మహాప్రసాదమని భార్య చెప్పుచు భుజింప వలెను. తీర్థ స్నానమును ప్రక్షాళనము చేసి యాపాదోదకమును పానము చేయవలెను. భర్త క్రింద కూర్చుండిన భార్య యున్నతాసనము మీదను కూర్చుండఁగూడదు; పొరుగింటికి వెళ్లకూడదు; అపవాదపు మాటలనుఁ జెప్పఁగూడదు. కలహమును దూరముగా విడువ వలయును; పెద్దల సన్నిధానమునఁ బెద్దగ మాట్లాడఁగూడదు. (ఇట్లు చెప్పెను) మఱియొక చోట పతివ్రతా మాహాత్మ్య మిటుల జెప్పఁబడినది. (ఏమన) 'పతివ్రత యొక్క పుణ్యము చేతను పితృవంశీయులలో మువ్వురును మాతృవంశీయులలో ముువ్వురును, భర్తృవంశీయులలో ముువ్వురును స్వర్గ సౌఖ్యముల ననుభవించెదరనియు, దుర్వృత్తిగల స్త్రీల యొక్క దుష్ప్రవర్తనము వలన పైన చెప్పిన మూడు వంశముల వారిలో ముువ్వురు ముువ్వురు అధఃపతితులగుదు'రనియుఁజెప్పఁబడినది.

భర్తకు వ్యతిరేకముగాఁబ్రవర్తించిన స్త్రీని (భార్యను) విడిచి పెట్టవలయునని బ్రహ్మపురాణమునఁజెప్పఁబడియున్నది. సమస్త శుభలక్షణములు కలదియైనను భార్య భర్త చెప్పిన మాటకు వ్యతిరేకముగఁబ్రవర్తించిన యెడల ఆ భార్యను భర్త పరిత్యజించ వలయుననియు, ఇది సనాతన ధర్మమనియు చెప్పబడియున్నది.

పూర్వోక్త వచనములను విచారించినచో పతివ్రతలను సత్కరింప వలయుననియు తదితరులను దూషింపవలయు ననియు విడువవలయు ననియు సిద్ధించుచు. కాన కైకేయిని దూషించుట యుక్త మమట నిస్సంశయము.

సప్తమ స్సర్గః - ఏడవ సర్గ

1తతః ప్రభాతే నగరం శిష్యైః పరివృతోఽ నఘః,
ఉపగృహ్యాశు సంభారాన్వసిష్ఠః ప్రవివేశ సః. 1

అనంతరము ప్రాతఃకాలముననే వసిష్ఠ మహర్షి పట్టాభిషేకమునకు కావలసిన పరికరములనుఁ దీసికొని శిష్యసమేతముగ, అయోధ్యాపురమును బ్రవేశించెను. (వసిష్ఠుడు సమీపమునందున్న ఋష్యాశ్రమములో నివసించును గాన నచ్చటనుండి నగరములోనికి వచ్చెను.)

**సిక్తసంమార్జిత పథాం పతాకోత్తమభూషితామ్,
విచిత్రకుసుమాకీర్ణం నానాస్రగ్భిర్విరాజితామ్,
సంహృష్టమనుజోపేతాం సమృద్ధవిపణాపణామ్,
చందనాగురుధూపైశ్చ సర్వతః ప్రతిధూపితామ్,
తాం పురీం సమతిక్రమ్య పురందరపురోపమామ్,
సంప్రాప్య రాజభవనం నానాద్విజగణైర్యుతమ్,
పౌరజానపదాకీర్ణం బ్రాహ్మణై రుపశోభితమ్,
వసిష్ఠః పరమప్రీతస్సుమంత్ర మిదమబ్రవీత్. 2-5

** అయోధ్యా పురములోని *రాజ వీథులు, గృహద్వారము లన్నియును సమ్మార్జనము చేసి సుగంధి జలముచేఁదడుపఁబడి రంగవల్లులచే నలంకరింపబడి యుండెను. ఎచ్చట జూచినను జెండాలచే నలంకరింపఁబడి యుండెను. విచిత్రమైన పుష్పములను పురవీథుల యందుఁ జల్లిరి. పుష్ప మాలికలు తోరణములుగా గట్టిరి. పురజనులందరును మహానందములో మునిగి యుండిరి. బజారు లన్నియు వస్తు సమృద్ధి గల యంగళ్ళచే నొప్పుచుండెను.అగరు ధూపములు వేయుచుండిరి. అమరావతి పట్టణముతో సమానమైన యిట్టి యయోధ్యాపురమునందలి రాజవీథుల వెంట బయలు దేరి వసిష్ఠుడు క్రమముగా రాజభవనమునకు వచ్చెను. వసిష్ఠుడు వచ్చునప్పటికే రాజభవనము పురజనులు, బ్రాహ్మణులు, పల్లెలనుండి వచ్చిన యితరజనులు మొదలగు వారిచే గ్రిక్కిరిసి యుండెను. అప్పుడు వసిషుడు సుమంత్రునితో నిటులఁ బలికెను.

1క.

క్షిప్రమాచక్ష్వ నృపతేర్మామిహాభ్యాగతం పునః,
సంభారాస్సంభృతా స్సర్వే సాగరోదక మాహృతమ్,
త్వరయస్వ మహారాజం సూత! గత్వా చ తం వద. 6½

ఓ సుమంత్రుడా! నేనిచ్చటకు వచ్చినట్లు దశరథునకుఁ జెప్పుము. సంభారము లన్నియు సిద్ధము చేయబడినవి. సముద్ర నదీజలములు తీసికొని రాబడినవి. ఈ సంగతు లన్నియు రాజునకుఁ జెప్పి తొందర పెట్టుము.

ఇత్యుక్తో మునినా సూతస్త్వరితం నృపమాగతః,
యద్వసిష్ఠేన కథితం బోధయామాస తన్నృపమ్. 7½

ఈ ప్రకారముగ వసిష్ఠ మహర్షిచేఁ బ్రేరేపింపఁబడి సుమంత్రుడు త్వరితముగ నంతఃపురమునకు జని దశరథుని సమీపించి వసిష్ఠుడు చెప్పిన దంతయుఁ జెప్పెను.

ప్రతివక్తుం యదా దైన్యాన్న శశాక మహీపతిః,
తదా సుమంత్రం మంత్రజ్ఞా కైకేయీ ప్రత్యువాచ తమ్. 8½

దశరథుడు విచారముతో నుండి తిరిగి సమాధానము చెప్ప నసమర్థుడై యుండగా నాలోచన బాగుగాఁ దెలిసిన కైకేయి సుమంత్రునితో నప్పుడిటుల బలికెను.

సుమంత్ర రాజా రజనీం రామహర్ష సముత్సుకః,
ప్రజాగర పరిశ్రాంతో నిద్రావశముపేయివాన్,
రామమానయ భద్రం తే నాత్ర కార్య విచారణా,
ఇత్యుక్తస్స సుమంత్రోఽపి నిర్యయౌ రామమందిరమ్. 9-10½

** ఏతేన సూర్యోదయాత్ప్రాగేవ గృహసంమార్జనా ద్యలంకరణం కారయితవ్యమితి సూచితం. అలంకరాదివిధిః ప్రాతః స్త్రియైవ కర్తవ్య ఇత్యుక్తం సంగ్రహే 'యద్గృహం రాజతే నిత్యం రంగవల్ల్యాఽనులేపనైః, తద్గృహే వసతే లక్ష్మీః నిత్యం పూర్ణకలాన్వితేతి.

** సూర్యోదయమునకుఁ బూర్వమునందే గృహద్వార సంమార్జనాద్యలంకారములు చేయవలయుననెడి ధర్మము పై వాక్యముచే సూచిత మగుచున్నది. గృహద్వారాలంకారవిధులు ప్రాతః కాలమున స్త్రీలు చేయవలయునని ధర్మశాస్త్రమున చెప్పఁబడియున్నది. సంగ్రహమను ధర్మశాస్త్రమునందును ఈ క్రింది విధముగఁ జెప్పఁబడియున్నది. 'ఏ గృహము నిత్యము ప్రాతః కాలమున సంమార్జన రంగవల్ల్యాదులచే నలంకరింపఁబడి యుండునో, ఆ గృహమునందు సంపూర్ణ కళలతో నిత్యము లక్ష్మి నివసించు 'నని.

ఓ సుమంత్రుడా! మీ రాజు రాముని పట్టాభిషేక మహోత్సవ సంతోష వార్తలను చెప్పుచుండుటచే రాత్రి నిదురలేక మేలుకొని నందువలనఁ గలిగిన శ్రమచే నిపుడు నిద్రావశుడై యుండును. రాముని నొక పర్యాయ మిచటకుఁ దీసికొని రమ్ము. నీకు చాలా మేలు గలుగు గాక! ఈ విషయమై యాలోచన చేయక వెంటనే వెళ్ళుమని తొందర చేయ సుమంత్రుడు రామమందిరమునకు బయలుదేరెను.

1స్నాత్వా*సంధ్యాదికం కృత్వా రామః ప్రజ్వలితే ఽనలే,
కృత్వా హోమం సమాప్యైవమాహ్నికం స్వగృహే స్థితమ్,
సుమంత్రో ఽపి సమాగత్య రామం ప్రాంజలి రబ్రవీత్. 11-12

అచ్చట రామచంద్ర మూర్తియును *స్నానసంధ్యా వందనములను సకాలమునకుఁ జేసి ప్రజ్వరిల్లుచున్న యగ్నియందు హోమము చేసి (అగ్ని కార్యము చేసికొని) ఆహ్నిక కృత్యములను నెరవేర్చి గృహములో నుండగా సుమంత్రుడు వచ్చి ప్రాంజలియై రామునితో నిటులఁ బలికెను.

---

*అనేన కాలే ప్రాప్తే రామేణ సంధ్యోపాసనాత్ సర్వైరపి ప్రాప్తే కాలే సంధ్యోపాసనం కర్తవ్యమితి సూచితం. సంధ్యాయాః కాలం స్వరూపమనుష్ఠాన ప్రకారం చ తాండినస్సమామనంతి. "సంధ్యేస్సంధ్యాముపాసీత నాస్తమే నోద్గతే రవౌ "ఇతి. 'జ్వలితే ఽనలే "ఇత్యనేన ప్రజ్వలితేఽగ్నా వేవ హోమః కర్తవ్యః, న తు ధూమాద్యవస్థాయా మిత్యుక్తం. తథా చ స్మృతిః "యోనర్చిషి జుహోత్యగ్నౌ వ్యంగారే చైవ మానవః, మందాగ్ని రామయోపేతః దరిద్రశ్చ ప్రజాయతే' ఇతి.

*రామచంద్రమూర్తి ప్రాతఃకాలముననే సంధ్యావందనము చేసెనని చెప్పుటచే నందఱును సకాలముననే సంధ్యావందనము చేయవలయుననెడి ధర్మము సూచింపఁబడినది.సంధ్యయొక్క కాలమును స్వరూపమును అనుష్ఠాన ప్రకారమును తాండినులు విస్తరించి చెప్పియున్నారు. సంధికాలములయందు సంధ్యావందనము చేయవలయునని. (అనగా) ప్రాతస్సంధ్యను సూర్యు డుదయింపక పూర్వము చేయవలయు ననియు, సాయం సంధ్యను సూర్యుడస్తమింపక పూర్వము చేయ వలయుననియు చెప్పిరి. ప్రజ్వలించుచున్న అగ్నిహోత్రమునందు రామచంద్ర మూర్తి హోమముచేసె ననుటచే అగ్నిహోత్రము జ్వాలతో నున్నపుడే దానియందు హోమము చేయవలయును కాని పొగతోఁ గూడియున్నప్పుడు, మంట లేనప్పుడు హోమము చేయఁగూడ దనియెడి ధర్మము సూచింపఁబడెను. అవ్విధముగనే ధర్మ శాస్త్రమునందుఁ జెప్పఁబడియున్నది. జ్వాల లేని యగ్నియందెవడు హోమము చేయునో వానికి జఠరాగ్ని మందగించి పోవు ననియు రోగము సంభవించు ననియు దరిద్రుడై తిరిగి పుట్టుననియు (చెప్పఁబడినది.)

---

1 వా.

కౌసల్యా సుప్రజా రామ పితా త్వాం ద్రష్టుమిచ్ఛతి,
మహిష్యా సహ కైకేయ్యా గమ్యతాం తత్ర మా చిరమ్. 13

ఓ కౌసల్యాసత్సంతానమగు రామచంద్ర! మీ తండ్రి యగు దశరథుడునుఁ బట్టపు దేవియగు కైకేయియును నిన్ను జూచుటకుఁ గోరుచున్నారు. కాన నాలస్యము చేయక వెంటనే యచటకు బయలు దేరుము.

ఏవముక్తస్సుమంత్రేణ సహ తేన నివేశనాత్,
నిశ్చక్రామ స రామోఽపి సింహో గిరిగృహాదివ. 14

ఇవ్విధముగ సుమంత్రునితోఁ జెప్పబడి రామచంద్ర మూర్తి పర్వత గుహనుండి సింహము వెడలునట్లు తన గృహము నుండి దశరథుని గృహమునకు బయలు దేరెను.

సీతాఽపి రాఘవం గంతు ముద్యతం తం నిబోధ్య సా,
****ఆద్వార మనువవ్రాజ మంగళాన్యభిదధ్యుషీ.** 15

**సీతా దేవియునుఁ దన పెనిమిటియగు రామచంద్రమూర్తి దశరథుని గృహమునకు వెళ్లుట కుద్యమించినట్లు తెలిసికొని రామునకు మంగళములనుఁ జేయుచు ద్వారము వరకు సాగనంపెను.

**అత్ర భార్యయా సీతయా శ్రీరామ ముద్దిశ్య మంగళస్య కృతత్వాత్ మహాప్రయోజనం సాధయితుం వ్రజతః నికటస్థేన యేన కేనచిత్ అవశ్యం మంగళం కర్తవ్యం; మహతా మసంనిధానే భార్యయా వాపి మంగళం కర్తవ్యమితి సూచితం. తథా చానుశాసనికే సాంబోత్పత్తౌ కృష్ణం ప్రతి జాంబవతీ మంగళం కృతవతీతి శ్రూయతే;

తథైవ ద్రౌపదీ అర్జునం ప్రత్యపి బ్రహ్మా త్వాం 'బ్రాహ్మణాశ్చైవ పాలయంతు ధనంజయ' ఇతి.

*వ్యా- ఇచ్చట భార్యయగు సీతాదేవి రాముని గూర్చి మంగళములనుఁ జేసినదని చెప్పుట వలన మహాప్రయోజనమును సాధించుటకు వెళ్ళబోవునపుడు సమీపమున నున్న జనులు ఎవరయిన నవశ్యము మంగళముఁ జేయవలయుననియు, పెద్దలు సమీపమున లేనపుడు భార్యయయినను మంగళముఁ జేయవలయుననెడి ధర్మము సూచింప బడెను. అవ్విధముననే భారతము నందను శాసనిక పర్వమునందు సాంబుని యుత్పత్తి సందర్భమున కృష్ణుని గూర్చి జాంబవతి మంగళమునుఁ జేసినటుల గన్పడుచున్నది.

భారతముననే, ద్రౌపది యర్జునుని గూర్చియు నీక్రింది విధముగ మంగళమునుఁ జేసెను. (ఏమన) ఓ ధనంజయా! బ్రహ్మయు, బ్రాహ్మణులును నిన్ను పరిపాలించెదరు గాక! (అని యున్నది.)

1వా.

1తతః పావకసంకాశం రథమారుహ్య రాఘవః,
హర్మ్యవాతాయనస్థాభిర్భూషితాభిస్సమంతతః,
కిర్యమాణస్స పుష్పౌఘైర్యయౌ స్త్రీభిరరిందమః. 16½

అనంతరము రామచంద్ర మూర్తి ప్రకాశమానమగు నొక రథము నెక్కి పురవీథుల వెంట వెళ్లుచుండ సర్వాలంకారభూషితులగు పురస్త్రీలు రాముడు రథారూఢుడై వచ్చుచున్నట్లు తెలిసికొని తమ మేడల యందలి కిటికీల నుండి పుష్పసముదాయమును(జల్లుచుండిరి.

చతుష్పథాన్దేవపథాన్ చైత్యాన్యాయతనాని చ,
*రామః ప్రదక్షిణీకృత్య జగామ నృపతేర్గృహమ్. 17½

*రాము డిట్లు సన్మానింప బడుచు నాలుగు బజారులు కలిసెడి కూడలి స్థలములను, దేవ మార్గములను, దేవాలయములను(బ్రదక్షిణము జేయుచు క్రమముగా దశరథుని గృహమునకు(జేరెను.

స పితుశ్చరణౌ పూర్వమభివాద్య వినీతవాన్,
తతో వవన్దే చరణౌ కైకేయ్యాస్సుసమాహితః. 18½

ఇట్లు ప్రవేశించి రామచంద్రమూర్తి, వినయవిధేయతలతో ముందుగా(దండ్రి పాదములకు(బ్రణమిల్లి యనంతరము కైకేయి పాదములకు నమస్కరించెను.

రామేత్యుక్త్వా చ వచనం బాష్పపర్యాకులేక్షణః,
శోక నృపతిర్దీనో నేక్షితుం నాభిభాషితుమ్. 19½

---

*అత్ర రామో దేవాయతనాదీన్ప్రదక్షిణీకృత్య గత ఇత్యనేన ఇతరై రప్యేవం ప్రదక్షిణీకృత్యైవ గంతవ్యమిత్యుక్తం. తథా చ గౌతమః 'ప్రశస్త మాంగల్య దేవాయతన చతుష్పథా న్ప్రదక్షిణ మావర్తేత.' ఇతి.

*రాముడు దేవాలయాదులకు ప్రదక్షిణము జేసి వెళ్లె ననుటచే నితరులును వెళ్లునపుడు దేవాలయాదులు కన్పడినచో ప్రదక్షిణము(జేసి వెళ్లవలయు ననెడి ధర్మము సూచింప బడినది. అవ్విధముననే గౌతమసూత్రమునందును(జెప్పబడినది. 'దేవతా గృహములు, చతుష్పథములు మొదలగు వానికి ప్రదక్షిణము(జేసి వెళ్లవలయు 'నని.

1వా.

దశరథ మహారాజును 'రామా' యను మాటమాత్రమని కనుల వెంట నీరు కార్చుచు రాముని జూచుటకు గాని, సంభాషించుటకు గాని, యశక్తుడయ్యెను.

దృష్ట్వా రూపమపూర్వం తద్రాఘవో భయవిహ్వలః,
కిం స్విదద్య మహీపాలో న మాం ప్రత్యభినందతి,
ఇతి సందిగ్ధ హృదయః కైకేయీ మిదమబ్రవీత్. 20-21

రామచంద్ర మూర్తియును నపూర్వమగు దశరథుని రూపమును జూచి భయపడి మాతండ్రియగు దశరథుడు యేల నన్నభినందించుట లేదని సందిగ్ధమనస్కుడై కైకేయితో నిటుల బల్కెను-

కైకేయ్యంబ! సమీక్ష్య మాం దశరథస్త్వాలింగ్య చుంబేచ్చ య
స్తాతస్సోఽపి దయాం వినాద్య కుపితోఽతిష్ఠత్క్రము బ్రూహి మే,
కో దోషశ్చమయా కృతోఽద్య జనని క్షిప్రం తు తత్కారణం
ప్రోక్తం చేత్తమయేతి తాత మధునా సంప్రార్థయేయం ధ్రువం. 22

ఓ తల్లియగు కైకేయి! ఏ తండ్రియగు దశరథుడు నేను వచ్చుట తోడనే కౌగిలించుకొనునో ఆ తండ్రి నేడు నిర్దయుడై, ఏల కోపగించెనో నాకు చెప్పుము. నేను చేసిన తప్పిదమేదియో నాకు చెప్పిన తండ్రిని నిశ్చయముగ క్షమింపుమని వేడెదను.

[1]***అతోషయన్మహారాజ మకుర్వన్వా పితుర్వచః,**
ముహూర్తమపి నేచ్ఛేయం జీవితుం కుపితే నృపే. 23

*ఓ తల్లీ! తండ్రి కుపితుడై యుండ నా తండ్రిని సంతోషపెట్టకయు, పితృవాక్యము నాచరింపకయు, క్షణకాల మయినను జీవించుట కిచ్ఛగింపను.

*అనేన స్వోత్పత్తి కారణ భూతత్వాత్ప్రత్యక్ష దైవతస్య పితు స్సంతోషణం తద్వచన పరిపాలనం చాకృత్వా ముహూర్త మపి న జీవేయమితి ప్రతిపాదనేన ఇతరైరపి స్వోత్పత్తి కారణభూతానాం మాతాఽపిత్రాచార్యాణాం త్రయాణాం శుశ్రూషణం తేషాం చ వచన పరిపాలనం సంతోషణం చ కర్తవ్యం. అతీంద్రియ దేవతోపాసనయా అసుకరత్వాత్ తత్ప్రసాదస్య చాప్రత్యక్షత్వాత్ ఉపాసనాయామంగ వైకల్య ప్రయుక్త దోషస్య సంభావితత్వాచ్చ ఇతర దేవతోపాసనాపేక్షయా ప్రత్యక్ష దైవభూతమాతాపి త్రాద్యుపాసనమేవ శ్రేష్ఠమితి చ సూచితం.

1వా.రా.

ఇతి రామేణ పృష్టా సా తమువాచాత్మనో హితమ్,
న రాజా కుపితో రామ వ్యసనం నాస్య కించన,
కించి న్మనోగతం త్వస్తి త్వద్భయాన్నాభిభాషతే. 24½

ఈ ప్రకారముగా రామునిచే నడుగ బడినదై కైకేయి తన హితమును రామునితోఁ జెప్పదలచెను. ఓ రామచంద్రా! మీ తండ్రికి నీయందెట్టి కోపమును లేదు. మఱియు నెట్టి వ్యసనము (కష్టము) గాని లేదు. మనస్సులో నొక విషయ ముండినది. నీ భయముచే నది చెప్పుటకు జంకుచున్నాడు.

ఏష మహ్యం వరం దత్త్వా పురా మామభిపూజ్య చ,
స పశ్చాత్తప్యతే రాజా యథాఽన్యః ప్రాకృతో యథా. 25½

నీ తండ్రియగు దశరథుడు పూర్వము నాకు వరముల నిచ్చి నన్ను గౌరవించి ఇప్పుడెందు కిచ్చితినని ప్రాకృత పురుషుని వలె పరితపించుచున్నాడు.

గ॥ త్వదనిష్ట భూతమత్ప్రార్థిత వరద్వయనిర్వాహః కథం భవేత్కథం వా ప్రియార్హం త్వామప్రియం వక్తుం ప్రభవా మీతి చింతాసముత్పన్నోఽయం వికార స్తద్భవాన్ శుభ మశుభం వా రాజ్ఞో మనోగతం యది కరిష్యతి తదా త దాఖ్యాస్యామీతి కైకేయ్యా నిర్లజ్జమభిహితో రామభద్ర స్తామేవమవోచత్. 26½

ధర్మవ్యాధోపాఖ్యానే బ్రాహ్మణం ప్రతి ధర్మవ్యాధః 'అతంద్రితః కురు క్షిప్రం మాతాపిత్రోశ్చ పూజనం 'ఇతి.

*తండ్రి. తన యుత్పత్తికి కారణభూతు డగుట వలన. ప్రత్యక్ష దైవమగు తండ్రిని సంతోషపెట్టకయు. పితృవాక్యము పరిపాలింపకయు క్షణమైనను జీవింప నిచ్చగించనని రాముడు చెప్పుటచే నితరులును మాతాపిత్రాచార్యుల ముర్వురి పరిచర్యయు. వారల వాక్యపరి పాలనము. వారలను సంతోషపెట్టుటయు చేయవలయుననెడి ధర్మము సూచింప బడుచున్నది. అతీంద్రియ దేవతోపాసనము సులభము కానిది యగుట చేతను. తదనుగ్రహ మప్రత్యక్ష మగుట వలనను. నతీంద్రియ దేవతోపాసనము (కనులకు గన్పడని దేవతల నుపాసించుట)లో అంగవైకల్య ప్రయుక్త మగు దోషము లుండుట వలనను నితర దేవతోపాసనకంటెఁ బ్రత్యక్షదైవము లగు మాతాపిత్రాదుల యుపాసనమే శ్రేష్ఠమని సూచింప బడినది. ధర్మవ్యాధోపాఖ్యానము నందు బ్రాహ్మణుని గూర్చి ధర్మవ్యాధుడిట్లు బోధించెను. 'ఓ బ్రాహ్మణుడా! ప్రమాదము లేక మాతాపితరుల పూజను శీఘ్రముగఁ జేయుము' అని.

ఓ రామచంద్రా! నీ కనిష్ఠ మయినదియు, నాచేత కోరబడినదియు నగు వరద్వయమును నిర్వహించు టెట్లనియు పరమ ప్రేమాస్పదుడవగు నిన్ను గూర్చి యప్రియము నెటులఁ జెప్పుదుననియు మొదలగు విచారముల వలనఁ బుట్టిన వికారము గాని, మీ తండ్రికి వేరు కాదు. ఆ కారణముచే నీవు శుభముగాని యశుభము గాని నీతండ్రి మనోగత మైనదానిని చేయునెడల చెప్పెదనని కైకేయి సిగ్గు విడచి పలుకగా రామభద్రుఁడామెతో నిటులఁ బల్కెను.

*[1] భక్షయేయం విషం తీక్ష్ణం మజ్జేయమపి చార్ణవే,
నియుక్తో గురుణా పిత్రా నృపేణ చ హి తేన చ. 27½

*ఓ తల్లి! గురువును, రాజును, తండ్రియును నగు దశరథు డాజ్ఞాపించినచో తత్క్షణమే విషము నయినను త్రాగెదను. సముద్రమునందు దుముకు మనిన దుమికెదను. నీకు సందియమేల?

గ.తత ఏవం బ్రువాణ మతి సరళ హృదయం రామమవలోక్య ప్రాక్ప్రతిశ్రుత వరద్వయే ఏకేన తద్వివాసనమన్యేన చ భరతాయ రాజ్య ప్రదానం కుర్విత్యభిహితో రాజా త్వయి స్నేహపారవశ్యేన వక్తుం న ప్రభవతి, తద్వరద్వయనిర్వహణేన సత్య ప్రతిజ్ఞం కురు ఇత్యవోచత్. తతః కఠోరతరం

*అత్ర పిత్రాజ్ఞయా పరోపద్రవరూపావధ్య వధాది కిం క్రియత ఇత్యనుక్త్వా స్వోపద్రవమాత్ర పర్యవసన్న విషభక్షణాదీని క్రియంత ఇత్యుక్త్యా పరోపద్రవస్సర్వథా న చింతనీయ ఇతి సూచితమ్.

'నియుక్తో గురుణా పిత్రా నృపేణ చ హితేన చే 'త్యనేన గురు పితృనృపహితానాం వచనం కర్తవ్యమితి సూచితం. ఏవం చ పృథక్కృతుర్ణామపి వచనానాం పరిపాలనీయత్వేన ఏక ఏవ దశరథః గురుః పితా ప్రియః రాజా చేతి తద్వచన మవశ్యం పరిపాలనీయమేవేతి సూచితమ్.

*ఇచ్చట తండ్రియాజ్ఞచే పరోపద్రవరూపమగు నవధ్యవధాదులను జేయుదునని చెప్పక తన యుపద్రవమునందు పర్యవసానమగు విషభక్షణాదులను చేయుదునని చెప్పుటచే పరోపద్రవము సర్వవిధముల చింతించ గూడదని సూచిత మగుచున్నది. గురువును, తండ్రియును, రాజును అగు తండ్రి యానతి యైనచో నని చెప్పుటచే గురువు యొక్కయు, తండ్రియొక్కయు, రాజుయొక్కయు వచనమును శిరసా వహింప వలయుననెడి ధర్మమును సూచిత మగుచున్నది. ఇవ్విధముగ వేర్వేఱుగ నొక్కొక్కరి వచనమే పరిపాలింప దగి యుండుటచే నొక దశరథుడే గురువును, రాజును, తండ్రి, హితుడు నయినపుడు వాని వాక్య మవశ్యము పరిపాలనీయమని యిందుచే సూచిత మగుచున్నది.

1వా.

కైకేయీ వచన మాకర్ణ్యాప్యకలుషిత హృదయేన రామ భద్రేణ, ప్రతిజ్ఞా మనుపాలయన్ పరిగృహీత మునివేషోఽహంవనం యాస్యామి, మాతులకులాద్భరతానయనార్థమద్యైవ శీఘ్రజవై ర్హయైః ప్రేష్యతాం దూతవర్గ ఇత్యభిధాయ కైకేయీం ప్రతి భూయస్సమభాషత 28½

అనంతర మివ్విధముగ సరళ హృదయముతోఁ జెప్పుచున్న రాముని జూచి కైకేయి రామునితో నిటులఁ జెప్పెను. నీ తండ్రియగు దశరథుడు పూర్వము రెండు వరముల నిచ్చెదనని ప్రతినఁ జేసియుండెను. అవసరము కలిగి నపుడు గ్రహించెదనని చెప్పి మీ తండ్రివద్దనే న్యాసముగా నుంచితిని. ఆ రెంటిలో నొక వరముచే నీకు వనవాసమును రెండవ దానిచే భరతునకు రాజ్యాభిషేకమును జేయుమని నేనిపుడు రాజు నడుగగా నతడు నీయందలి స్నేహపారవశ్యముచే నీకుఁ జెప్పుటకు సమర్థుడు గాకున్నాడు. ఆ వరద్వయమును నీవు నిర్వహించి తండ్రిని సత్యప్రతిజ్ఞ గలవానినిగాఁ జేయుమని కైకేయి పలుకగా కఠోరతరమగు కైకేయి వచనములను వినినను రాముడు నిష్కల్మష హృదయముతోనే ప్రతిజ్ఞను పరిపాలించెద ననియు, ముని వేషముతో నడవికి పోయెదననియు, వెంటనే కేకయ రాజ గృహము నుండి భరతుని తీసికొని వచ్చుటకు నతి త్వరముగ వెళ్లెడి గుఱ్ఱముల మీద దూత వర్గమును బంపుమనియుఁ జెప్పి కైకేయిని గూర్చి తిరిగి యిటుల పలికెను.

1దహత్యేక మిదం దేవి మానసం మమ వై ధ్రువమ్,
రాజ్ఞాఽప్రచోదితోఽహం తు న హి రాజ్యమదామితి. 29½

ఓ తల్లీ! దశరథుడు నన్ను ప్రేరేపింపక పూర్వమే తమ్ముడగు భరతునకు రాజ్యము నీయజాలనైతి ననునది యొక్కటే నా మనస్సును బాధించుచున్నది. (దశరథునిచే ప్రేరేపింప బడియు నే నంగీకరింపనేమో యని సందియపడ నక్కరలేదని తాత్పర్యము)

మమాటవ్యాం తనుత్రాణమాత్రమాజ్ఞాప్య వై లఘు,
వత్సోత్తమాంగే భూభారో గరీయాన్స్థాపిత స్త్వయా,
విచారితే నౌ సౌకర్యే వాత్సల్యం గురు తే మయి. 30-31

1క.

ఓ తల్లీ! వనములోనుండి శరీర పోషణ మాత్రమగు స్వల్పభారమును పెద్దవాడనగు నా కేర్పరచి చిన్నవాడగు నాతమ్ముడైన భరతుని నెత్తిమీదను రాజ్య పరిపాలనరూపమగు పెద్ద బరువును నీవు పెట్టుట వలన మా యిద్దరి సౌకర్యమును గూర్చి విచారించిన యెడల నాయందే నీకు పక్షపాతము. వాత్సల్యము మెండుగా నున్నటుల గోచర మగుచున్నది. (ఈ భూభారమును వహించుట కంటె నాకు సౌఖ్యకరమగు మార్గమును జూపితివని భావము).

భూభారాద్భరతో భీతః కిం భీతోఽహం వనాత్కిము,
కిం శోచ త్యావయోరంబనతి సౌఖ్యే పితా వృథా,
*** ఆవాం సగర వంశస్థౌ గంగాజల నివాపతః,**
లఘ్వీమిమాం ప్రతిజ్ఞాం తు న కుర్వశ్చేత్సుతౌ కథమ్? 32-33

*ఓ తల్లీ! భరతుడు తండ్రియానతి ప్రకారము రాజ్యమును బరిపాలించుటకు భయపడెనా? లేదు. నేను పవిత్ర మగు వనమున కేగుటకు భయపడితినా? అదియును లేదు. మా యిద్దరకునుఁగూడ సౌఖ్యము గానే యుండగా మాతండ్రి యేల వ్యర్థముగ విచార పడుచుండెనో తెలియకున్నది. భరతుడు నేనును మేమిద్దరము సగర వంశములో జన్మించియు సగరుని మునిమనుమడగు భగీరథుడు తన ప్రపితామహులగు సగర పుత్రుల భస్మరాసులను స్వర్గలోకమునందలి గంగనుఁ దీసికొని వచ్చి యా గంగచేఁ దడిపి తర్పణములఁ జేయుట కంటె నెంతయో తేలికయగు పితృవాక్య పరిపాలన రూపమగు నీ ప్రతినను నెరవేర్పలేనిచో మేము దశరథునకు పుత్రులని యెట్లు చెప్పఁబడఁగలము? మఱియు నా తండ్రియగు దశరథుడు పితృవాక్య పరిపాలన చేయలేనట్టి మావలనఁ బుత్రవంతు డెట్లగును? కావున పితృజ్ఞాపకార్థము మేముభయులము నడచుకోవలసిన విధి యై యున్నదని భావము.

సా హృష్టా తస్య వచనం శ్రుత్వా రామస్య కైకయీ,
ప్రస్థానం శ్రద్దధానా తం త్వరయామాస రాఘవమ్,

---

* జీవతో వాక్యకరణాత్ప్రత్యబ్దం భూరిభోజనాత్, గయాయాం పిండదానేన త్రిభిః పుత్రస్య పుత్ర' తేతి స్మృతౌ కథితం.

*తండ్రి జీవించి యున్నప్పుడు తండ్రి చెప్పిన మాటను విని యా ప్రకారము చేయుటయు. 2 మరణించిన తర్వాతను ప్రత్యాబ్దికమునందు (తద్దినమునందు) భూరిభోజనము పెట్టుటయు. 3. గయలో పిండ ప్రదానము చేయుటయు - ఈ మూడు పనులు నెవడు చేయునో వాడే పుత్రు డనిపించుకొను నని ధర్మశాస్త్రమునఁ జెప్పఁబడినది.

యావత్త్వం న వనం యాతస్స్నాస్యతే భోక్ష్యత న సః. 34½

ఆ రామచంద్రమూర్తి చెప్పిన ధర్మవచనములకు కైకేయి సంతసించి రాముడు వనవాస మేగుటను విశ్వసించినదై రాముని నిట్టుల తొందరింప నారంభించెను. ఓ రామచంద్రా! నీవు వనమును గూర్చి వెళ్ళునంతవరకు నీతండ్రి స్నానము కాని, భోజనము గాని చేయడు సుమా! కాన నీవు త్వరగా బయలుదేరుము.

ధిక్కష్టమితి నిశ్వస్య రాజా శోక పరిప్లుతః,
మూర్ఛితో న్యపత త్తస్మిన్పర్యంకే హేమభూషితే. 35½

ఎంత కష్టము వచ్చెనని దశరథుడు నిట్టూర్పువిడుచుచు నతి దుఃఖముచే మూర్ఛితుడై బంగారపు మంచమునందే పడిపోయెను.

[1]రామో ఽప్యుత్థాప్య రాజానం లబ్ధసంజ్ఞం చకార తమ్,
తతో రామం సమాలింగ్య రాజా ప్రాహ శనైర్వచ. 36½

రామచంద్రమూర్తి వెంటనే దశరథుని లేవదీసి యుపచారములచేఁ దిరిగి స్మృతి కలవానినిగాఁ జేయగా పిమ్మట దశరథుడు రాముని గౌగిటఁ జేర్చికొని దుఃఖించుచు నిటులఁ బలికెను.

స్త్రీజితం భ్రాంతచిత్తం మాం మత్వా ఽధర్మపరం శఠమ్,
లోకే జనా సమాం కేఽపి మానయేయురితః పరమ్. 37½

ఓ రామచంద్రా! ఇటు పిమ్మట లోకు లెవ్వరును స్త్రీలోలుడనియు, భ్రాంతుడనియు, నధర్మపరుడ ననియు దుర్మార్గుడ ననియు, నన్ను దూషించుచు మన్నింపరు సుమా!

ధూర్తస్త్రీ సంస్పృతే సౌఖ్యం భవేద్దూరం హి తత్పతేః,
సందిగ్ధం జీవితం చ స్యాత్కష్టా ధూర్తా హి సంగతిః. 38½

ధూర్తురాలగు భార్యతో సంసారము చేయుట వలన కష్టమే కాని సౌఖ్యము దూరమే యగును. సౌఖ్యము దూరమగుటయేకాక జీవితము కూడ కడు సందిగ్ధమగును. ధూర్తురాలగు భార్యతోడి పొత్తు త్రాచుపాముతో జెలగాటము వలె కష్టతరమైనది

1క.వి.

ఇత్యుక్త్వా విలపంతం తం సాంత్వయామాస రాఘవః,
శుచోఽత్ర కారణం నాస్తి భువం పాతు మమానుజః,
వనస్థస్యాపి మే నూనమేత స్యాదధికం సుఖమ్.
ఆగమిష్యామి తీర్త్వాహం ప్రతిజ్ఞాం త్వత్పురీం పునః. 40½

- అని విలపించు చున్న దశరథుని రాముఁ డీ క్రింది విధముగ నోదార్చెను. ఓ తండ్రీ! భూమిని నేను పరిపాలించుటకు బదులు నా తమ్ముఁడు పరిపాలించును. మాలో నెవరు పాలించిన నేమి? ఈ విషయములో నీ వు విచార పడవలసిన కారణ మేమియు లేదు. నేను వనమున కేగినచో సౌఖ్యము తక్కువ యగునేమోయని యంతకంటె విచార మక్కర లేదు. ఇచ్చట కంటెఁబవిత్రమయిన వనమునందే సౌఖ్యము నా కధికముగా నుండును. ప్రతిజ్ఞను నెరవేర్చి తిరిగి నే నయోధ్యకు వచ్చెదను. ఎల్లప్పుడు నే నచ్చట నుండను. ఇందువలన నీవు విచార పడవలసిన యవసరము లేదు.

న హి ప్రపశ్యామి విచారితే తు
*సత్యాత్పరం ధర్మమహం జగత్యామ్,
పరం న పశ్యామ్యనృతాచ్చ పాపం
త్వ త్సత్యరక్షార్థమహం యతిష్యే. 41½

ఓ తండ్రి1 నీకుఁ దెలియని ధర్మము లేదు. బాగుగా నాలోచించిన *సత్యముకంటెఁ బరమధర్మము జగత్తునందు వెదకి చూచినను కన్పడదు. అసత్యము కంటె గొప్పపాపమును లేదు. కాన నీ సత్య పాలనమునకే నేను యత్నించుచున్నాను.నీవును దానిని కాపాడు కొనుటకే ప్రయత్నింపుము.

---

* సత్యాత్పరం ధర్మమహం న పశ్యామిత్యనేన సర్వ ధర్మాపేక్షయా సత్యమేవ పరమధర్మ ఇతి సూచితం. తథా చ తైత్తిరీయకే "సత్యే సర్వం ప్రతిష్ఠితం తస్మాత్సత్యం పరమం వదంతి" మనురపి 'నాస్తి సత్యాత్పరో ధర్మః నానృతా త్పాతకం పరం. సత్యం స్వర్గస్య సోపానం పారావారస్య నౌరివ' ఇతి. ఆదిపర్వణి శకుంతలోపాఖ్యానే.

'అశ్వమేధ సహస్రం చ సత్యం తులయా ధృతం,
అశ్వమేధసహస్రాద్ధి సత్యమేవ విశిష్యతే 'ఇతి.

*సత్యముకంటెఁ బరమ ధర్మము లేదని చెప్పుటచే సర్వధర్మముల కంటె సత్యమే పరమధర్మమని సూచింప బడినది. తైత్తిరీయకమునందును నవ్విధముగనే చెప్పఁబడినది.

ఇతి బ్రువంతం తం రామం త్వరయామాస కైకయీ,
తతో రామోఽపి కైకేయీం ప్రాహేదం వచనం మహత్. 42½

ఇట్లు పలుకుచున్న రాముని పితృవాక్యపరిపాలనమునకై కైకేయి తొందర పెట్టెను. రాముఁడును కైకేయిని గూర్చి గొప్పదగు వాక్కును బలికెను.

***నాహమర్థ పరో దేవి! లోకమావస్తు ముత్సహే,**
విద్ధి మామృషిభిస్తుల్యం కేవలం ధర్మమాస్థితమ్. 43½

ఓ తల్లియగు కైకేయి! నేను అర్థము (ధనము) *ప్రధానముగఁ గల వాఁడను కాను. నన్ను, కేవలము ధర్మము నాశ్రయించిన వానిని గాను, ఋషితుల్యునిఁగాను దెలిసికొనుము. (అని రామచంద్ర మూర్తి కైకేయితోఁ బలికెను.)

సత్యమునందు సర్వము ప్రతిష్ఠింపఁబడినది. అందువలన సత్యము పరమధర్మమని చెప్పుచున్నారని. మనుస్మృతియందును నీ క్రింది విధముగఁ జెప్పఁబడినది. (ఏమన) సత్యము కంటెఁ బరమ ధర్మము లేదు. అనృతము కంటె పరమపాతకము లేదు. సముద్రమును దాటుటకు ఓడవలె, స్వర్గమున కేగుటకు సత్యము సోపానము (నిచ్చెన మెట్టు) వంటిదని.

భారతమునం దాదిపర్వమున శకుంతలోపాఖ్యానమందు నివ్విధముగ ఁజెప్పఁబడినది. (ఏమన) వెయ్యిఅశ్వమేధయాగముల ఫలమును ఒక సత్యమును త్రాసులో పెట్టి తూచిన యెడల సత్యము వైపుననే మొగ్గు కన్పడు నని.

---

*నాహమర్థపర ఇత్యనేన ధర్మ ఏవ సంపాదనీయః అర్థస్య్వప్రయోజక ఇత్యుక్తం, తదనుపపన్నం; అర్థస్యాపి ధర్మసాధనత్వేన అపేక్షణీయత్వాత్. బృహదారణ్యకే 'అథ విత్తం మే స్యాదథ కర్మ కుర్వీ'యేతి.

యుద్ధకాండే రామంప్రతి లక్ష్మణ వచనం "ధర్మ మూలం త్వయా భిన్నం రాజ్యముత్సృజతా తదా" ఇతి.

'యస్యార్థ స్తస్య మిత్రాణి యస్యార్థస్తస్య బాంధవా 'ఇతి.

విష్ణు పురాణే "సోమసంస్థాః హవిస్సంస్థాః పాకసంస్థాశ్చ సుస్థిరాః, ధనే యతో మనుష్యాణాం యతేతాతో ధనార్జనే" ఇతి చేన్న, విష్ణుపురాణే "స్వధర్మ స్యావిరోధేన నరైర్లభ్యం సదా ధనం"తస్మాదుక్తప్రకారేణ ధర్మవిరుద్ధార్థపరిత్యాగస్య యుక్తత్వాత్ ప్రకృతే పితృవాక్య పరిపాలన రూపధర్మ విరుద్ధస్య రాజ్య పరిపాలనరూపార్థస్య ధర్మజ్ఞేన రామేణ పరిత్యాగో యుక్త ఏవ.

*నేను అర్థపరుడను కానని పైనఁ జెప్పుటచే ధర్మమే సంపాదింప వలయుననియు, అర్థము అప్రయోజక మనియుఁ జెప్పఁబడినది. అర్థము కూడ ధర్మసాధన మగుటచే నపేక్షింపఁదగి యుండుట వలన నర్థమప్రయోజకమని చెప్పుట యుక్తముగా లేదని యాశంక కలుగు చున్నది. బృహదారణ్యకోపనిషత్తు నందున నిటులనే చెప్పఁబడినది. (ఏమన) నాకు ధనము గలుగుగాక! అధనముచే నేను కర్మలనుఁ జేయుదును గాక! యని (ఆత్మ సంకల్పించునని) పైబృహదారణ్యక వాక్యము వలన కర్మలకు అర్థము (ధనము) సాధనమని స్పష్టపడెను.

యావన్మాతర మాపృచ్ఛే సీతాం చానునయామ్యహమ్,
తతోఽ ద్యైవ గమిష్యామి దండకానాం మహద్వనమ్. 44½

నేను నా తల్లియగు కౌసల్యాదేవి యనుజ్ఞను పొంది యచ్చట నుండి సీతయొద్దకేగి ఓదార్చి వెంటనే దండకావనమున కేగెదను. అంతవరకు నీవు శాంతింపుము.

ఇత్యుక్త్వా పితరం నత్వా కైకేయీం చ స రాఘవః,
నిష్క్రమ్యాంతఃపురాత్తస్మాత్స్వం దదర్శ సుహృజ్జనమ్,
వాచా మధురయా రామస్సర్వం సంమానయన్జనమ్,
మాతుస్సమీపం ధర్మాత్మా నిర్జగామ మహాయశాః. 45-46

ఇవ్విధముగఁ జెప్పి ధర్మాత్ముడగు రామచంద్ర మూర్తి తండ్రికిని, కైకేయికిని నమస్కరించి యంతఃపురము నుండి బయలుదేరి తన మిత్రవర్గము కన్పడగా వారలను మధుర వాక్కులచే సన్మానించుచు కౌసల్యాభవనమునకుఁ బయనమయ్యెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే సప్తమస్సర్గ సమాప్తః
ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
ఏడవ సర్గము ముగిసెను.

వాల్మీకి రామాయణమున యుద్ధకాండమున రాముని గూర్చి లక్ష్మణుడును నిటులనే చెప్పెను. (ఏమన) ఓ రామచంద్రా! నీవు రాజ్యమును, అర్థమును విడిచి వేయుట వలన ధర్మమును మూలచ్ఛేదము చేసితివని.

మఱియొకచో నీక్రిందివిధముగఁ జెప్పబడినది. (ఏమన) ఎవనికి అర్థముండునో వానికే మిత్రు లుందురు. ఎవనికి అర్థముండునో వానికే బంధువు లుందురు అని.

విష్ణుపురాణమునం దీ క్రిందివిధముగఁ జెప్పఁబడినది -

వైశ్వదేవము మొదలగు సప్త పాకయజ్ఞములును, ఆధానము మొదలగు సప్తహవిర్యజ్ఞములును, సోమము మొదలగు సప్తసోమ యజ్ఞములును - ఇవన్నియు ధనముండిన కాని సిద్ధింపవు. కాన ధనము నార్జించుట యందు మనుష్యుడు ప్రయత్నము చేయవలయునని. పై వాక్యములను విచారించినచో అర్థ మవసరమని స్పష్టపడుచుండ నే నర్థపరుడను కానని రాముడు చెప్పిన మాట సంగతముగా లేదని యాశంక కలుగగా సమాధానము చెప్పఁబడినది. విష్ణుపురాణమునందే క్రిందివిధముగఁ జెప్పఁబడియున్నది. (ఏమన) ధర్మమునకు విరోధము లేకుండగ ధనమును సంపాదింపవలయునని. కాన పై వాక్యముచే ధర్మవిరుద్ధమైన అర్థమును పరిత్యజించుట యుక్తమని తెలుపబడెను. ప్రకృతములో పితృవాక్యపరిపాలనా రూపమగు ధర్మమునకు విరుద్ధమగు రాజ్యపాలన రూపమైన అర్థమును ధర్మజ్ఞుడగు రాముడు పరిత్యాగము చేయుట యుక్తమే యగును.

అష్టమ స్సర్గః - ఎనిమిదవ సర్గ

[1]తతస్సుమిత్రా దృష్ట్వైనం రామం భవన మాగతమ్,
కౌసల్యాం బోధయామాస రామోఽయం సముపస్థితః. 1

అనంతరము కౌసల్యాగృహమునకు వచ్చుచున్న రాముని సుమిత్ర చూచి దేవతాగృహమున భగవద్ధ్యానము చేసికొనుచున్న కౌసల్యయొద్ద కేగి రాముడు వచ్చెనని చెప్పెను.

శ్రుత్వైవ రామనామైషా బహిర్దృష్టిం ప్రసార్య సా,
విరమ్య భగవద్ధ్యానం తమాలింగ్య చ రాఘవమ్,
మూర్ధ్నవఘ్రాయ చ స్పృష్ట్వా కరేణాంగం సమంతతః,
దత్వాసనం తూపవిశేత్యుక్త్వా తాం రాఘవోఽబ్రవీత్,
వ్రజతో దండకామద్య కిమనేనాసనేన మే? 2-3½

కౌసల్యయును రామయను నామము విన్నఁడే దోడనే దృష్టిని వెలుపల బ్రసరింపఁజేసి భగవద్ధ్యానము చాలించి దగ్గరకు వచ్చియున్న రాముని గౌగిటఁ జేర్చుకొని మూర్ధాఘ్రాణము చేసి తన చేతితో రాముని శరీరము నంతను నిమిరి ఆసనము నిచ్చి కూర్చుండుమని చెప్పఁగా రామచంద్రమూర్తి కౌసల్యతో నిటులఁజెప్పెను. ఓ తల్లి! దండకారణ్యమునకుఁ బయనమై పోవుచున్న నా కీయాసన మేల?

[2]దేవి నూనం న జానీషే మహద్భయముపస్థితమ్,
ఇదం చ తవ దుఃఖాయ వైదేహ్యా లక్ష్మణస్య చ. 4½

(మఱియు నిటుల జెప్పెను.) ఓ తల్లీ! గొప్ప భయోత్పాతము కలిగినదను సంగతి నీకుఁ దెలియక మాట్లాడుచుంటివి. ఈ భయోత్పాతము నీకును సీతకును లక్ష్మణునకును ముువ్వురకు దుఃఖహేతువై యున్నది.

[3]భరతాయ మహారాజో యౌవరాజ్యం ప్రయచ్ఛతి,
కైకేయీ వరదానేన మమారణ్యం ప్రయచ్ఛతి,
చతుర్దశ చ వర్షాణి వత్స్యామి విజనే వనే. 5-6

---

1 క.వ్యా. 2 వా. రా. 3 క.

ఓ తల్లి! సవిస్తరముగఁ జెప్పెదను వినుము. మనరాజు కైకేయికిఁబూర్వము రెండువరముల నీయగా నా వరములను గైకేయి రాజు నొద్దనే యప్పుడు న్యాసముగా నుంచి యిపుడొకవరముచే భరతునకు రాజ్యమును, రెండవవరముచే నాకు వనవాసమునుఁ గోరగా తండ్రి యగు దశరథుఁడు నవ్విధముగ నామెకు వరముల నిచ్చెను. కాన పదునాలుగు సంవత్సరములు నేను నిర్జనమగు వనమనం దుండెదను.

1తచ్ఛ్రుత్వా సహసోద్విగ్నా మూర్ఛితా పునరుత్థితా,
అహ రామం సుదుఃఖార్తా దుఃఖసాగర సంప్లుతా. 7

ఆ రాముని వాక్యములను వినుట తోడనే కౌసల్య మూర్ఛితురాలై పడిపోయి కొంతసేపునకు తెలివి వచ్చి లేచి మిక్కిలి దుఃఖించుచు రామునితో నిటుల ఁబలికెను -

యది రామ వనం సత్యం యాసి చేన్నయ మామపి,
త్వద్విహీనా క్షణార్థం వా జీవితం ధారయే కథమ్? 8

ఓ రామచంద్రా! నీవు వనమునకు వెళ్లుట నిజమైన యెడల నన్నుఁగూడఁ దీసికొనిపొమ్ము. నిన్ను విడిచి యర్ధక్షణ మైనను నేను జీవించి యుండలేను.

భరతాయ ప్రసన్న శ్చేద్రాజ్యం రాజా ప్రయచ్ఛతు,
కిమర్థం వనవాసాయ త్వామాజ్ఞాపయతి ప్రియమ్. 9

రాజునకు భరతుని యందే యంత మక్కువ యుండినచో రాజ్యము నతనికే యిచ్చుగాక. నిన్ను వనవాసమున కాజ్ఞాపింపనేల?

కైకేయ్యా వరదో రాజా సర్వస్వం వా ప్రయచ్ఛతు,
త్వయా కిమపరాద్ధం హి కైకేయ్యా వా నృపస్య వా. 10

రాజు కైకేయికి వరముల నిచ్చినయెడల సర్వస్వమును నిచ్చుకొనుగాక.నీవు రాజునకుఁగాని కైకేయికిఁగాని యేమి యపరాధము చేసితివని నిన్నడవికి బంపుచుండెను?

1అప్రజాయాస్తు సంతాపాన్న ప్రజా ఒస్తీతి కేవలమ్,
న పశ్యేయమహం రామ! సంతాపమపరం హృది. 11

గొడ్రాలికి సంతానము కలుగలేదనెడి విచారము తప్ప వేఱు విచారము మనస్సునం దున్నటులఁ గన్పడదు.

రాఘవ! త్వం న జాతో ఒసి యది మే దుఃఖకారణమ్,
అప్రజామూల సంతాపాన్న పశ్యామ్యపరం ధ్రువమ్. 12

ఓ రామచంద్రా! నీవు పుట్టక పోయినచో సంతానము లేదనే దుఃఖము తప్ప వేఱు దుఃఖము నా కుండక పోవును కదా!

పితుర్దశగుణం మా తేత్యుచ్యతే ఖలు కోవిదైః,
ఆజ్ఞప్తో జనకేన త్వం వనం గంతుం యదీచ్ఛసి,
నివారయామి త్వాం నూనమధికా పితురప్యహమ్,
మద్వాక్యాదత్ర నివస పరం ధర్మం విచార్య చ. 13-14

తండ్రికంటెను పదిరెట్లు తల్లి యధికురాలని కదా పండితులు చెప్పుచుందురు.మీ తండ్రియగు దశరథుడు నిన్ను వనమున కేగుమని యాజ్ఞాపించినను, అంతకంటె నెక్కువయైన నేను వనమునకు వెడల వలదని నిన్ను, నివారించుచుంటిని కాన ధర్మమును విచారించి నామాట చొప్పున నీ విచ్చట నుండుము.

సముల్లంఘ్యాపి మే వాక్యమటవీం యాసి చేత్తదా,
గమనాత్తే పూర్వమేవ వ్రజేయం మృత్యుమందిరమ్. 15

ఓ రామచంద్రా! నేనింతగాఁ జెప్పుచున్నను వినక నామాట నుల్లంఘించి యడవికి నీవు వెళ్లు పక్షమున నీవు వెళ్ళక పూర్వమే నేను యముని గృహమున కతిథినిగా నేగెదను. (మృతినొందెద నని భావము.)

కస్మాద్దుర్బోధకారిణ్యభవదిహ హతా మంథరా కైకయీమ్ తాం!
స్యాద్వా బుద్ధిం చ పత్యుర్భ్రమయతి చ కుతః కైకయీ మే సపత్నీ,
స్యాద్వా రాజ్యం పతిర్మే ఒనృత భయవశతః కైకయా యైవ దద్యాత్
నిర్దోషస్యాపి తే స్యాత్కఠిన తరవనావాసశిక్షా త్వధర్మ్యా. 16

1. కవిః

తన యజమానురాలగు కైకయిని సంతోషపెట్టుటకు దాసియగు మంథర దుర్బోధలఁ జేయుట నొక పక్షమున ధర్మమైతే కావచ్చును. తనకుమారునకు రాజ్యము లభించుననెడి స్వలాభాపేక్షచే నాసవతి యగు కైకేయి దశరథుని బుద్ధిని భ్రమింపఁజేయుట కూడ నొక పక్షమున ధర్మమైతే కావచ్చును. తన కనృతము వచ్చునను భీతిచే దశరథుడు రాజ్యమును భరతున కిచ్చుటయును నొకపక్షమున ధర్మమైతే కావచ్చును. కాని, రామచంద్రా! ఏతప్పునుఁ జేయని నీకుఁ గఠిన మైన వనవాసశిక్ష వేయుట మాత్రము బహు ఘోరమైన యధర్మముగా నున్నది.

[1]స్థిరం హి నూనం హృదయం మమాయసం
న భిద్యతే యద్భువి నావదీర్యతే,
అనేన దుఃఖేన చ దేహమర్పితం
ధ్రువమ్ హ్యకాలే మరణం న విద్యతే. 17

ఇట్టి ఘోరవార్తను వినుట తోడనే బ్రద్దలు కాకపోవుటచే నిశ్చయముగ నాగుండెయు, ఇనుముతో చేయఁబడినదియని తలచెదను. నా దేహమును దుఃఖముల పాలు చేసితిని. "అకాలమునందు మరణ ముండదు"అను లోకోక్తి కూడ నిజమేయగును. (లేనిచో నిట్టి వార్త వినుట తోడనే గుండె బ్రద్దలై చావక పోదునా? యని భావము)

[2]గురుస్తే శంఖచక్రాదియుతే క్షేమంకరే కరే,
బబంధ వా ప్రతిసరం ఖన కాంతారకందకమ్. 18

రామచంద్రా! శంఖచక్రాది చిహ్నములతోఁ గూడిన క్షేమంకరమగు నీకరమునకు (నీ చేతికి) కులగురువగు వసిష్ఠుడు, అభిషేక దీక్షార్థమై కట్టిన కంకణమునకు తుదకు కాంతారకందఖననము ఫలమయ్యెనా? [అడవిలో దుంపలను త్రవ్వుకొనుటయా ఫలమని యొక అర్థము లేక కాంతార అనగా కాంతను నెత్తుకొని పోవు రావణుని యొక్క (కంద)దుంపను (ఖనన) త్రెంపుటయా ఫలమని మఱియొక అర్థము స్ఫురించుచున్నది.]

ఇదం హి దుఃఖం యదనర్థకాని మే
వ్రతాని దానాని చ సంయమాశ్చ హి,

1.వా. రా. 2.క.

తపశ్చ తప్తం యదపత్యకారణా
త్సునిష్ఫలం బీజమివోప్త మూషరే. 19

ఓ రామచంద్రా! నేను సంతానము కొఱకుఁ జేసిన దానములు, వ్రతములు, నియమములు, తపస్సులు - అన్నియు చవిటి నేలలో నాటిన విత్తనమువలె నిష్ఫలము లయ్యెను గదా! యను దుఃఖము మిక్కిలి బాధించుచున్నది.

తథా తు విలపంతీం తాం కౌసల్యాం రామమాతరమ్,
ఉవాచ లక్ష్మణో దీనస్తత్కాల సదృశం వచః. 20

లక్ష్మణుడు దీనుండై, యట్లు విలపించుచున్న రామమాతయగు కౌసల్యను జూచి, యాసమయమునకుం దగినట్లుగా నిట్లు చెప్పెను-

న రోచతే మమాప్యేత దార్యే! యద్రాఘవో వనమ్,
త్యక్త్వా రాజ్యశ్రియ గచ్ఛేత్ స్త్రియా వాక్యవశం గతః. 21

పూజ్యురాలగు కౌసల్యా! ఆఁడుదానిమాటకు లోఁబడి రాముఁడు రాజ్యంబు విడిచి యరణ్యంబునకుఁ బోవుట, నాకును సమ్మతముగా నుండలేదు.

దేవకల్పమృజుం దాన్తం రిపూణా మపి వత్సలమ్,
అవేక్షమాణః కో ధర్మం త్యజే త్పుత్ర మకారణాత్. 22

దేవతను బోలిన వాఁడును, గౌటిల్యము లేని వాఁడును, నింద్రియ నిగ్రహంబు గలవాఁడును, శత్రువుల యందును బ్రేమగలవాఁడు నగు కొడుకును, ధార్మికుం డగువా డెవ్వఁడు విడుచును? (అట్టి గుణములు గల రాముని దశరథుఁడు విడిచినాడు కావున దశరథుడు ధార్మికుడు కాఁడు, పరమదుష్టుడు; ఇతని మాట యంగీకరింప దగినది కాదనిభావము)

మయా పార్శ్వే సధనుషా తవ గుప్తస్య రాఘవ,
కస్సమర్థోఽధికం కర్తుం కృతాంతస్యేవ తిష్ఠతః. 23

అన్నా! నేను యముడు వలె ధనుర్ధరుండనై పార్శ్వంబునం గాచి యుండఁగా, నీ యాజ్ఞ నెవ్వం డతిక్రమింపఁజాలును?

బలమేష కిమాశ్రిత్య కైకేయ్యై దాతుమిచ్ఛతి? 23½

పురుష శ్రేష్ఠుండవగు రాముడా! నీకు ధర్మంబునఁ బ్రాప్తంబైన రాజ్యంబును. దశరథుండు కైకేయి కియ్యఁగోరుచున్నాఁడే! ఈ దశరథునకు నిన్ను జయించునంతటి బలం బేమి యున్నది? లేక,నీకు రాజ్యం బియ్యకుండుటకుఁ దగిన కారణంబేమి యున్నది? రెండును లేవు.

నిర్మనుష్యామిమాం కృత్స్నామయోధ్యాం పురుషర్షభ
కరిష్యామి శరైస్తీక్ష్ణై ర్యది స్థాస్యతి విప్రియే. 24½

ఓ పురుషశ్రేష్ఠుండవగు రాముడా! ఈయయోధ్యయందలి జనులేమైన విరోధము సేయుదురేని, వీరల నందఱను దీక్ష్ణంబులగు బాణంబులచే ఖండించి, యయోధ్యలో నొక్క మనిషియు లేకుండునట్లు గావించెదను.

త్వయా చైవ మయా చైవ కృత్వా వైరమనుత్తమమ్,
కా ఉస్య శక్తిశ్శ్రియం దాతుం భరతాయారిశాసన. 25½

శత్రువులను శిక్షించునట్టి రాముడా! నీతోను నాతోను విపరీతం బగు విరోధంబు చేసికొని, భరతునకు రాజ్యం బొసంగుట కిదశరథున కేమి శక్తి యున్నది.?

భరతస్యాథ పక్ష్యో వా యో వాస్య హితమిచ్ఛతి,
సర్వానేతాన్వధిష్యామి మృదుర్హి పరిభూయతే. 26½

ఇంక, భరతుని పక్షము నవలంబించి యుండు వారలు కాని, యితరులు కాని, యతని మేలు కోరువారలెవ్వరైన నుందురేని, వారల నందఱం జంపెదను. మెత్తగా నున్న నవమానంబు వచ్చును - అని లక్ష్మణుడిట్లు రామునితో జెప్పి తిరిగి కౌసల్యతో నీ క్రింది విధముగఁ జెప్ప నారంభించెను.

దీప్త మగ్ని మరణ్యం వా యది రామః ప్రవేక్ష్యతి,
ప్రవిష్టం తత్ర వాం విద్ధి పూర్వమే వావధారయ. 27½

తల్లివగు కౌసల్యా! మండుచున్న యగ్నిహోత్రమును గాని, యడవిని గాని రాముడు ప్రవేశింప యత్నించునేని, "నేనతనికన్న మున్నే ప్రవేశించితి"నని నిశ్చయింపుము.

హనిష్యే పితరం వృద్ధం కైకేయ్యాసక్త మానసమ్,
కృపణం చాస్థితం బాలం వృద్ధభావేన గర్వితమ్. 28½

దుర్మార్గుఁడును, చంచలుఁడును, మతిహీనుఁడును, గర్వితుఁడునగు నీ స్త్రీ లోలుని దండ్రి యయిన నేమి చంపితీరెదను.

గురోరప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః,
ఉత్పథం ప్రతిపన్నస్య కార్యం భవతి శాసనమ్. 29½

అన్నా! కార్యాకర్యములను గుర్తెఱుఁగక దుర్మార్గము ననుసరించి గర్వితుఁడైయున్న గురువునైనను శాసించవచ్చును గదా అని లక్ష్మణుఁడు పలికెను.

[1]శ్రుత్వా తద్వచనం ఘోరం సౌమిత్రిం ప్రాహ రాఘవః,
క్షాత్రసంబంధినీం బుద్ధి*మనార్యాం త్యజ లక్ష్మణ!
మా సమాశ్రయ తీక్ష్ణత్వం సన్మతిం భజ సర్వదా. 30-31

*ఇట్టి కఠోర తరంబులగు నా వాక్కులను విని రామచంద్రుడిట్లని యెను- ఓ లక్ష్మణా! దుష్టమైన యీ పౌరుషప్రధానమైన బుద్ధిని విడిచి పెట్టుము. తీక్ష్ణభావమును పొందకుము. సద్బుద్ధి నెల్లప్పుడును సేవింపుము.

భరతస్య మమాప్యేష మాననీయః పితా ధ్రువమ్,
కీదృక్కార్యనియోగే నౌ సమర్థోఽభూత్పితా ఖలు. 32

నిశ్చయముగ నాకును భరతునకు దండ్రి పూజనీయుడే కదా? ఏకార్యమునందైనను మమ్ముద్దరను నియోగించుటకు జనకుఁడర్హుడే. మేము చేయుటకు నర్హులమే కదా?

కులే మహతి సంభూతా కైకేయీ సుగుణాన్వితా,
వినా దైవం కథం మేఽద్య పీడాం కర్తుం యతేత సా. 33

*అనార్యామితి. జనకమపి నిహత్య రాజ్యపాలనం కరోమీత్యేవంరూపా క్షాత్రప్రధానా మతిరనార్యా మహారౌద్రానాశ్రయణీయేతి భారతే చ ప్రతిపాదితమితి జ్ఞేయం.

*తండ్రి నైనను జంపి రాజ్యపాలనము చేసెదను - అను కఠోరరూపమగు క్షత్రియజనప్రధానమగు బుద్ధి యనార్యము (అనఁగా దుష్టము) అనియు, భయంకర మనియు, నెన్నడు నాశ్రయింపఁ దగదనియు భారతమునందుఁ జెప్పఁబడినది.

1క.వి.

సద్గుణ రాశియగు కైకేయి యట్టి మహత్తరకులమున జన్మించియు దైవ ప్రేరణ లేక నన్నెట్లు పీడించుటకు బ్రయత్నించఁగలదు? (కైకేయీ దోషము లేదని భావము.)

మహర్షయోఽపి దైవేన వంచితా భ్రష్టతాం గతాః,
సుసంకల్ప సమారబ్ధం కర్మవిఘ్నం వ్రజేత్క్వచిత్.
అసంకల్పిత మారబ్ధం క్వచిత్సిద్ధిం వ్రజేద్ధ్రువమ్,
విచార్యమాణే తత్సర్వం భవేద్దైవస్య కర్మ హి. 34-35

ఒక్కొక్కప్పుడు మహర్షులు సైతం దైవముచే వంచించఁబడి విఘ్నములను బొందియున్నారు. దృఢసంకల్పముతో నారంభింపఁబడియు నొక్కొకచో శ్రేయః కార్యములు విఘ్నమును బొందుచున్నవి. దృఢసంకల్పము లేకున్నను యాదృచ్ఛికముగ మొదలిడిన కార్యము నొక్కొకయెడ నిర్విఘ్నముగఁ గొనసాగుచున్నది. ఆలోచింపఁగా సర్వమును విధివిధాన వైచిత్ర్యమే యని తోచుచున్నది.

***న మాతా శంకనీయాఽస్మిన్కర్మవిఘ్నే యవీయసీ,**
కార్యే దైవహతే మూఢా నిందంత్యారోప్య కేషుచిత్. 36

ఈ రాజ్యాభిషేకకర్మకు విఘ్నమును మనచిన్నతల్లి యగు *కైక యొనర్చినదని శంకింపకుము. ప్రతికూల దైవముచేతఁ దమకృత్యములు విఘ్నమును బొందగా మూఢజనులు కొంద రితరులయందు వాని నారోపించి దూషించుచున్నారు.

ఏవం బ్రువతి రామే తు సౌమిత్రిః ప్రాహ రాఘవమ్. 36½

ఇట్లు పలుకుచున్న రాముని జూచి లక్ష్మణుఁ డిట్లనియెను.

---

* న మాతా శంకనీయేతి - స్వాపద్రవకారిణ్యపి యవీయసీ మాతా న శంకనీయేత కథనేన నిందా న కర్తవ్యేతి సూచితం. తథా చ మనుః "పరివాదీ ఖరో భవతి, శ్వా వై భవతి నిందకః "ఇతి.

*తనకు నపకార మొనర్చుచున్న దైనను దనకడసారితల్లి యగు కైకేయి యనుమానింప దగినది గాదు అని రాముఁడనుటచే నిందించుట తగదని సూచింపఁబడినది. ఇట్లే మనువును, పరాపవాదమును జేయువాఁడు గర్దభమై జన్మించు ననియుఁబరులను నిందించు వాఁ డుత్తర జన్మములో శునకమై జన్మించు ననియుఁ జెప్పియున్నారు.

ఉపాసతే న హి జనా దైవం పౌరుషసంశ్రితాః
** కిమర్థం శక్తి రహితం దైవం త్వమభినందసి? 37½

పౌరుష వంతులగు పురుషులు కార్యసాధనంబులపట్ల దేవుని నుపాసింపరు. శక్తిహీనుఁడగు దేవుని నెందుల కూఱక స్తుతించెదవు?

దైవస్య పౌరుషస్యాద్య ద్వయోర్వ్యక్తిర్భవిష్యతి,
మత్పౌరుషేణ నిహతం దైవం పశ్యంతు పూరుషాః. 38½

దైవమే బలవత్తరమో, పౌరుషమే బలవత్తరమో నేడు తేలఁగలదు.నా పౌరుషమహిమచే వ్యర్థమైన దైవబలమును పురుషశ్రేష్ఠులు సంభ్రమాశ్చర్యముతో జూతురుగాక.

ఏతత్తు వచనం శ్రుత్వా లక్ష్మణస్య మహాత్మనః,
ఉవాచ రామం కౌసల్యా రుదన్తీ శోకలాలసా. 39½

** కిమర్థమితి. మహర్ష యోఽపీత్యారభ్య దైవస్య కర్మహిత్యంతేన పౌరుషాపేక్షయా దైవస్యైవ ప్రాబల్యం ప్రతిపాద్య తాదృశదైవ బలాభావాదేవ స్వాభిషేక ప్రతిబంధోఽభూదితి మన్వానం రామభద్రం ప్రతి కిమర్థమిత్యారభ్య సౌమిత్రిణా దైవాదపి మానుషస్యైవ ప్రాబల్యం ప్రతిపాద్యతే. ఏవం చాన్యోన్యవిరోధే సతి ద్వయోః ప్రాబల్యమసంగతమితి చేత్సత్యం, వినా మానుషేణ దైవమేవ కార్యకరణక్షమం - వినా దైవేన పౌరుషమపి వా ఇత్యేవం పరస్పరానపేక్షత్వరూపం ప్రాబల్యమిహ న వివక్షితం, యేన విరోధో భవేత్, కిం తు దైవం పౌరుషేణ వినా న కార్యక్షమం. పౌరుషమపి దైవం వినా న కార్యక్షమం. అతః కార్యాయ ఉభయ మప్యవశ్యమపేక్షణీయమి త్యేతదభిప్రాయక ముభయప్రాబల్యవచనమితి జ్ఞేయం.

'మహర్షులు కూడ దైవముచే వంచితు లగుదురు' అను మొదలు 'ఇది యంతయు విధివిధాన వైచిత్ర్యము 'అనువరకు నుండెడి వాక్యములచే రాముడు పౌరుషముకంటె దైవము ప్రబల మైనదని తెలియఁజేసి యట్టి దైవబలము లేక పోవుటవలననే తన యభిషేకమునకుఁబ్రతి బంధము కలిగెనని తలచుచున్న రాముని గూర్చి "అశక్తమైన దైవము నేలకొనియాడెదవు "అను మొదలగు వచనములచే లక్ష్మణుడు దైవము కంటె పురుషకారమే ప్రబలమని తెలియ జేయుచుండుట వలన బరస్పర విరోధముచే రెండిటికిని ప్రాబల్య మసంగతమని యాశంక కలుగగా సమాధానము చెప్పబడుచున్నది. పౌరుషము లేకుండగ దైవ మొక్కటియే కార్యము జక్కపెట్టుటయందు సమర్థమైనదని కాని, లేక దైవము లేకుండగ పౌరుషమే కేవలము కార్యమును జక్కపెట్ట సమర్థమైనదియని కాని యిచ్చట జెప్పఁదలచలేదు. (దేనివలన విరోధ మిచ్చట కలుగునో యది చెప్పఁబడలేదు.) ఇక నేమనగా, పురుషకారము లేకుండగ దైవము కాని, దైవము లేకుండగ పౌరుషము గాని యొక్కొక్కటి ప్రత్యేకముగా కార్యమును జక్కపెట్టజాలవనియు రెండును ముఖ్యముగా నపేక్షింపఁ దగినవనియు రెంటికిని ప్రాబల్యవచనము లనియు ఎరుగునది. ప్రకృతము లక్షణవచనము దైవవిరుద్ధ మగుట వలన నుపేక్షణీయమని తెలియవలెను.

మహాపరాక్రమశాలియగు లక్ష్మణుడు చెప్పిన మాటను విని, కౌసల్య యేడ్చుచు, తన దుఃఖంబున కంఠంబు గల్గునేమో యని కోరి,రామునిం జూచి యిట్లని చెప్పెను.

భ్రాతుస్తే వదతః పుత్ర! లక్ష్మణస్య శ్రుతం త్వయా,
యదత్రానంతరం కార్యం కురుష్వ యది రోచతే. 40½

రాముఁడా! నీ తమ్ముఁడు లక్ష్మణుఁడు చెప్పుమాటలను విన్నావు గదా! ఇంక నీ కది రుచించునేని,పైనఁజేయవలసిన కార్యముం జేయుము.

యథైవ రాజా పూజ్యస్తే గౌరవేణ తథాప్యహమ్,
త్వాం నాహ మనుజానామి న గన్తవ్యమితో వనమ్. 41½

నీకు ఎట్లు తండ్రి యగుటచే దశరథమహారాజుమాట ప్రకారము నడుచుకొనవలసియున్నదో, అట్లే నేను నీకుఁ దల్లిని గావున నామాట ప్రకారము నీ కవశ్యము నడుచు కొనవలసి యుండుట తప్పదు; నీ వడవికిఁ బోవుటకు నేను సమ్మతింపను; నీ వయోధ్య విడిచి యెంత మాత్రము, వనమునకు బోఁగూడదు.

తద్వియోగాన్న మే కార్యం జీవితేన సుఖేన వా,
త్వయా సహ మమ శ్రేయస్తృణానామపి భక్షణమ్. 42½

నీవు లేకున్నచో,, నాకు బ్రతుకేటికి?సుఖంబేటికి ?నీతోఁగూడ గడ్డి తినుచుండుట యయిన నాకు మంచిది.

యది త్వం యాస్యసి వనం త్యక్త్వా మాం శోకలాలసామ్,
అహం ప్రాయమిహాశిష్యే న హి శక్ష్యామి జీవితుమ్. 43½

నేనిట్లు దుఃఖంబున బరితపించుచుండఁగా, నీవు నన్ను విడచి యడవి కేగుదువేని, యటు పిమ్మట నేనెంత మాత్రము జీవింపఁజాలను. ఏమియు దినక నీరు త్రాఁగకుండియయిన బ్రాణములను విడుతును.

విలపన్తీం తథా దీనాం కౌసల్యాం జననీం తతః,
ఉవాచ రామో ధర్మాత్మా వచనం ధర్మసంహితమ్. 44½

అంత, నట్లు విలపించుచు దుఃఖితయైయున్న తల్లియగు కౌసల్యం జూచి, ధర్మాత్ముండగు రాముఁడు ధర్మము నవలంబించి, యిట్లని చెప్పెను.

మయా చైవ భవత్యా చ కర్తవ్యం వచనం పితుః,
రాజా భర్తా గురుశ్శ్రేష్ఠస్సర్వేషామీశ్వరః ప్రభుః. 45½

ఓ తల్లి! నేను నీవును మనమిద్దరము కూడ తండ్రి చెప్పిన మాటను శిరసావహించ వలసినదే. ఎందువల ననగా నతడు రాజును,భర్తయును, గురువును, శ్రేష్ఠుడును నందరకును ప్రభువునై యున్నాడు. (పై వారలలో ప్రత్యేకము నొక్కొకని వచనమే వినవలసియుండగా, ఇందరును నొక దశరథుడే యైనపుడు నతని వచనమును తప్పక వినవలయు నని వేఱుగ చెప్పునదేమి యని భావము.)

*నాస్తి శక్తిః పితుర్వాక్యం సమతిక్రమితుం మమ,
ప్రసాదయే త్వాం శిరసా గంతు మిచ్ఛామ్యహం వనమ్. 46½

*తండ్రిమాట నతిక్రమింప నాచేతగాదు. సాష్టాంగంబుగ నమస్కరించి నిన్ను వేడుకొనెదను; నేనడవికిం బోవలె; పోనిమ్ము.

ఋషిణాచ పితుర్వాక్యం కుర్వతా వ్రతచారిణా,
గౌర్హతా జానతా ధర్మం కణ్డునాఽపి విపశ్చితా. 47½

*నాస్తిశక్తిః పితుర్వాక్యం సమతిక్రమితుం మమేతి. యథైవ రాజా పూజ్యస్తే ఇత్యాదినా మాత్రా కౌసల్యయా సమాజ్ఞప్తోఽపి శ్రీ రామ భద్రస్తద్వచన మకుర్వన్ పితృవాక్యానురోధేన వనగమనే కృతనిశ్చయః నాస్తి శక్తిరిత్యాదినా ప్రోక్తవాన్; తదనుపపన్నం. పితృవచన వన్మాతృవచనస్యాపి పరిపాలనీయత్వాత్.

"పతితా గురవస్త్యాజ్యా న తు మాతా కథంచన. గర్భధారణ పోషాభ్యాం తేన మాతా గరీయసీ "త్యాదినా మాతురరీయస్త్వావగమాత్తద్వచనానాదరో ఽయుక్త ఇతి చేన్న.పితారక్షతి కౌమారే భర్తారక్షతి యౌవనే పుత్రస్తు స్థావిరే భావే న స్త్రీ స్వాతంత్ర్యమర్హతీత్యాది మనువచన పర్యాలోచనయా అస్వతంత్రాయా మాతురాజ్ఞాకరణే సామర్థ్యాభావాత్ భర్తృవిరుద్ధాజ్ఞాకరణం దూరాపేతం. న చైవం మాతుర్గౌరవప్రతిపాదక వచనానాం కావా గతిరితి వాచ్యం.సర్వప్రకారేణ మాతా పోషణీయే త్యేతదభిప్రాయకత్వాత్. భారతే పితరి ప్రీతి మాపన్నే సర్వాః ప్రియంతి దేవతాః - ఇత్యాదినా ఆజ్ఞావిషయే పితుః ప్రాబల్యం, శుశ్రూషావిషయే మాతుః ప్రాబల్య మిత్యవగమ్యతే. తస్మాన్మాతు ర్వచన మనాదృత్య శ్రీరామేణ పితుర్వచన మనతిక్రమణీయ మిత్యుక్తం యుక్తమేవేతి ప్రతిజ్ఞేయం.

*నీకు రాజు పూజ్యుడైనట్లు నేనును బూజనీయనే కదా! నా మాటను మాత్రము నీవెట్లు నిరాకరింతువు? కాన నావచన మనుసరింపుము. అను మొదలగు వాక్యములచే తల్లిచేత వనవాసనివారణమునకై యాజ్ఞాపింపబడినను నామె వచనమును ద్రోసి పుచ్చి రామభద్రుడు పితృవాక్యము ననుసరించి వనగమనమునకే నిశ్చయించికొని, 'పిత్రాజ్ఞను నిరాకరించుటకు నాకు శక్తి లేదు" అను మొదలగు వాక్యముల నిచట చెప్పెను. కాని జనకుని యాజ్ఞను బరిపాలించినట్లే తల్లియాజ్ఞయు నొనర్పవలసిన విధి కాన రాముని పై వాక్యములు యుక్తములుగా

దివ్య జ్ఞానము గలవాఁడును, ఎల్లప్పుడును వ్రతంబులు సేయుచుండు వాఁడును, ధర్మరహస్యం బెఱింగిన వాఁడును, బందితుఁడునగు కందు మహర్షియును తండ్రిపనుపు సేయంబూని, ఆవునుం గూడఁ జంపినాడు.

**అస్మాకం చ కులే పూర్వం సగర స్యాజ్ఞయా పితుః,
ఖనద్భిస్సాగరైర్భూమిమవాప్తస్సుమహాన్వధః. 48½

** మున్ను, మావంశంబునందును, దండ్రి సగరుని యాజ్ఞచే, సగర పుత్రులందఱు భూమిం ద్రవ్వి, భయంకరముగా మరణంబు నొందిరి. అట్లు వారలు ప్రాణంబును పోగొట్టుకొని యయినను దండ్రియాజ్ఞను బాలించిరి. కొంతకాల మడవియందు సుఖం బుండుట కేమి కష్టము?

*జామదగ్న్యేన రామేణ రేణుకా జననీ స్వయమ్,
కృత్తా పరశునారణ్యే పితుర్వచన కారిణా. 49½

లేదని యాశంక గలుగుచున్నది. (శాస్త్రముల యందును మాతకే ప్రాబల్యము చెప్పబడినది.)

ఎట్లన :- పతితులయిన యెడల తండ్రి మొదలగు గురువులను పరిత్యజించవచ్చును. కాని గర్భమున ధరించి పోషించినది కాన తల్లిమాత్ర మెన్నటికిని పతితయైనను విడువతగినది కాదు. కావున తల్లి యధికురాలు అను వాక్యముచే తల్లికే యాధిక్యము కాన ననాదరించుట యుక్తము కాదు. కాని, "స్త్రీని బాల్యమునందు తండ్రియు యౌవన కాలమునందు భర్తయు, వార్ధక్యమున గుమారుడును రక్షించుచున్నారు, గాన స్త్రీకి స్వాతంత్ర్యము లేదు - అను మనువచనము నాలోచింపఁగా నస్వతంత్రురాలగు తల్లికి నాజ్ఞ యిచ్చుటయందే సామర్థ్యము లేదు, కాన భర్తకు విరుద్ధమైన యాజ్ఞ నిచ్చుట వీలులేదనుట స్పష్టము.

అట్లైన తల్లికి గౌరవము చెప్పు వచనము లేమి కావలయును? అనిన, సర్వవిధముల మాత పోషింపతగినది యను నభిప్రాయమే యా వాక్యముల కర్థము కాని, వేరభిప్రాయము కాదు. భారతమున కూడ తండ్రి సంతసించిన యెల్లదేవతలును సంతసించుచున్నారని చెప్పబడియున్నది. కాన, నాజ్ఞ యిచ్చుట యందుఁ దండ్రికిఁబ్రాధాన్యమనియు, పోషణవిషయమునఁ దల్లికిఁబ్రాధాన్యమనియు తెలియ వీలగుచున్నది. కావున మాతృవచనము నుపేక్షించి శ్రీరాముడు తండ్రి యాజ్ఞనే యాదరించుట యుక్తమనియే తెలియ నగును.

**అస్మాకమితి:-సగరస్యాజ్ఞయా తత్పుత్రాష్షష్టి సహస్రసంఖ్యాకాః పితృకృతాశ్వమేధే సంవత్సరదీక్షయా విసృష్టతురగరాజే ఇంద్రేణ, "అశ్వమేధ పూర్తౌ ఇంద్రత్వం దేయ"మితి విచార్య మానభంగః కర్తవ్య ఇతి నిశ్చిన్వతా అపహృత్య పాతాళే తపస్యతః కపిలస్య పశ్చాద్భాగే గుప్తే సతి, తదానయనార్థం సాయుధా గత్వా స్వర్గే మర్త్యే విచిత్య పాతాళే ప్రవేష్టుమనసః మార్గాభావాదిత స్తతో౽వలోక్య ఘనాయుధై స్సముద్రస్య తీరం భిత్త్వా తత్ర ప్రవిశ్య తత్ర స్థితం కపిలం తురగం చ వీక్ష్యా౽యమేవాపహర్తేతి భర్త్స్యమానాః తన్మునినేత్రాగ్ని జ్వాలాభిర్దగ్ధా బభూవు.

** సగర చక్రవర్తి యశ్వమేధయాగముఁజేయ సమకట్టి యశ్వమేధాశ్వమును విడుచుచు దానిని వెన్నంటిపోవ తన యరువది వేల పుత్రులకు నాజ్ఞ నొసంగెను. వారును వల్లెయని దాని వెంబడి జనిరి. అప్పుడింద్రుఁడు "ఈ యశ్వమేధము పూర్తయిన నీ రాజునకు నింద్ర పదవి నొసంగ వలసి యుండును. కాన నీ యజ్ఞమునకు విఘ్నము చేయవలయును" అని సంకల్పించి

*జమదగ్నికొడుకు పరశురాముఁడు తండ్రి వాక్యము సేయబూని యరణ్యంబున గొడ్డలిచేఁ దన్నుగన్న తల్లియగు రేణుకను జంపినాఁడు. అట్లుండుటం జేసి నీకు దుఃఖంబైనను, నేను దండ్రియాజ్ఞ చొప్పున నడవికిఁబోవుట వలన నేమి దోషమును లేదు.

న ఖల్వేతన్మయైకేన క్రియతే పితృశాసనమ్,
ఏతైరపి కృతం దేవి యే మయా తవ కీర్తితాః. 50½

యా గుఱ్ఱమును దొంగిలించి పాతాళలోకమున తపస్సు చేసికొనుచున్న కపిల మహామునికి వెనుక భాగమున దాచెను. దానిని వెన్నంటి వచ్చిన సగరుని పుత్రులు తురగమును కానక స్వర్గ మర్త్యలోకము లెల్ల గాలించి పాతాళంబున కేగుటకు సముద్రముయొక్క తీరమును నాయుధములతో త్రవ్వి పాతాళమునఁ బ్రవేశించి అట తపస్సు చేయుచున్న కపిలుని అతని వెనుక గుప్తపఱచియున్న గుఱ్ఱమును జూచి యా కపిలుడే మన గుఱ్ఱమును హరించెను అని యాతని దండింపబోయి యాతని కోపాగ్నిచే దగ్ధమయిరి.

*జామదగ్న్యేనేతి :- జమదగ్ని ర్నామ భృంగువంశ్యః కశ్చన ఋషిః తస్య భార్యా రేణుకా నామ తయోర్వసుమనాదయః కేచన పుత్రాస్సంతి తేషాం కనిష్ఠః పరశురామః భగవదంశసంభూత అస్తి. సర్వేఽపి తే గంగాతీరే స్వాశ్రమే న్యవసన్. రేణుకా ప్రత్యహమగ్ని కార్యనిమిత్తం భర్త్రే గంగాజలమానీయ సమర్పయంతీ. పాతివ్రత్యమహిమ్నా తత్ర తీర్థే చిత్రరథే నామ్ని గంధర్వే అప్సరోభిస్సహ జలక్రీడాం కుర్వతి సతి తం దృష్ట్వా తత్సౌందర్యాతిశయేన విముహ్య హోమవేళాం విస్మృత్య చిరాత్పతిశాపశంకయా సత్వరం కుంభే జలమాదాయ హోమానంతర మాశ్రమమాగతా. తాం పతిర్దృష్ట్వా, తన్మనో వ్యభిచారం జ్ఞాత్వా, తస్యాశ్శిర శ్ఛేధం కురుతేతి వసుమనాదీనాజ్ఞాప్య తేషు స్వాజ్ఞాన్యకృత్యా కుర్వత్సు తదుభయవధే కనిష్ఠం పరశురామం న్యయుంక్త. తదా పితృ ప్రభావజ్ఞః పరశురామ స్తదాజ్ఞాం శిరసా గృహీత్వా మాతరం భ్రాతౄంశ్చ పరశునాఽవధీత్.

తథైవ భాగవతే - రామస్సంచోదితః పిత్రాభ్రాతౄన్ మాత్రా సహావధీత్, ప్రభావజ్ఞో మునిస్సమ్యక్ సమాధి తపసోశ్చ సః.

భృగువంశమున జమదగ్నియను నొకఋషి కలదు. అతనికి రేణుక యను భార్య కలదు. వారిద్దరకు వసుమనుఁడు మొదలగు కొందరు పుత్రులు గలరు. వారియందు కడసారివాఁడు పరశురాముఁడు. భగవదంశసంభూతుఁడు. వీరందఱును గంగాతీరమందున్న తమయాశ్రమమునఁ గాపురముండిరి. రేణుక ప్రతిదినమును భర్తకు నగ్ని కార్య నిమిత్తమై గంగాజలమును దెచ్చి సమర్పించుకొనుచుండెడిది. ఒక్క నాఁడెప్పటివలె కలశముతో గూడి జలక్రీడలాడుచున్న చిత్రరథుఁడను గంధర్వుని జూచి వాని సౌందర్యాతిశయముచేఁ బరవశయై హోమవేళను గూడ మరచి కొంతకాలమునకు తనదోషమును దెలిసి కొని పతి శపించునను శంక చేత వడిగా బిందెతో జలము తీసికొని హోమవేళ యతిక్రమించిన వెనుక యాశ్రమమున కేగెను. ఆమెను జమదగ్ని చూచి యామె మానసిక దోషమును దెలిసికొని యామెశిరంబును చేదింపుఁడని వసుమ నాది పుత్రుల కాజ్ఞయిచ్చెను. వారు నిరాకరించుటచే మిక్కిలి కృద్ధుఁడై జమదగ్ని "నీ సోదరులతో గూడ నీ జననిని వధింపు "మని తనకడసారి పుత్రుఁడగు పరశురామున కాజ్ఞ నొసంగెను. తండ్రిమహిమను గుర్తెరింగిన వాఁడుగానఁ బరశురాముడు వెంటనే పిత్రాజ్ఞను శిరసావహించి తనతల్లిని, తనసోదరులను వధించెను.

ఇట్లే భాగవతమునఁగూడ గలదు. "తనతండ్రియాజ్ఞచే పరశురాముఁడు తండ్రి తపోమహిమ నెఱింగిన వాఁడుగాన, తన సోదరులను, తనమాతను గూడ జంకులేక వధించెను. "అని.

తల్లీ! నే నొక్కండనే తండ్రి యాజ్ఞ చెప్పున జేయుట లేదు గదా ఇప్పుడు నేను చెప్పిన మహాత్ములును జేసియున్నారే.

తచ్ఛ్రుత్వా రాఘవం ప్రాహ కౌసల్యా దీనమానసా,
నయ మామపి కాకుత్స్థ వనం వన్యాం మృగీమివ. 51½

అని రాముడు పై విధముగ చెప్పిన వాక్యములను కౌసల్య విని దీనయై ఓ కకుత్స్థకుల ప్రదీపా!రామా! దీనమగు నాడులేడి చందమున నున్న నన్ను గూడ వనమునకుఁ గొంపొమ్ము తండ్రీ!

ఇత్యుక్త్వా రుదతీం రామో వచనం ప్రాహ మాతరమ్,
జీవన్త్యాహి స్త్రియా భర్తా దైవతం ప్రభురేవ చ,
భవత్యా మమ దైవాద్య రాజా ప్రభవతి ప్రభుః. 52-53

ఇట్లు విలపించుచుఁ బలుకుచున్న తల్లిని చూచి రాముడిట్లు పలికెను. బ్రతికియున్నంతకాలమును స్త్రీలకు భర్తయే దైవమును, ప్రభువునై యున్నాడు. ఇప్పుడు భర్త యగుటచే నీకును, దండ్రి యగుటచే నాకును బ్రభువు రాజే (దశరథుడు) అయియున్నాడు.

యథా మయి తు నిష్క్రాంతే పుత్రశోకేన పార్థివః,
శ్రమం నావాప్నుయాత్కించిదప్రమత్తా తథా కురు. 54

నేను వనవాసమున కరిగిన పిమ్మట పుత్రశోకముచేత శ్రమను పొందని తీరున నరసి రాజును (తండ్రిని) రక్షింప వలయును సుమా!

భర్తారం నానువర్తేత సా తు పాపగతిర్భవేత్,
భర్తుశ్శుశ్రూషయా నారీ లభతే స్వర్గముత్తమమ్. 55

భర్తకుఁ దోడునీడయై యుండని యెడల స్త్రీకి పాపలోకములు ప్రాప్తించును. భర్తకు భయభక్తులతో శుశ్రూషచేసిన స్త్రీ రత్నము ఉత్తమమగు స్వర్గమును బొందగలదు.

తామేవ ముక్త్వా జననీం లక్ష్మణం పునరబ్రవీత్,

త్వం వీరస్త్వితిమత్త్రియాధికకృతో దక్షోఽభవ స్త్వంత్వితి,
జానామ్యేవ పరం త్వయం న సమయస్త్వాద్వీర్యసందర్శనే

దృశ్యంతే సుతవిత్త రాజ్యవిభవాంగాద్యాస్సమాస్త్రాశ్చ యే,
సత్యార్థా యది తే శ్రమోఽపి సఫలస్స్యాదద్య తే, లక్ష్మణ. 56½

ఇట్లు జనని నోదార్చి తిరిగి లక్ష్మణునితో రాముఁడిట్లు పలికెను. లక్ష్మణా! నీవు వీరుఁడ వనియు నాకుఁ బ్రీతికరములగు కృత్యములు చేయుట యందు నేర్పరి వనియు నేనెఱుంగుదును.కాని, నీ పరాక్రమముఁ జూపించుట కిది సమయము కాదు. తమ్ముడా, యీ చూడబడు సుతులు, విత్తము, రాజ్యము, భోగములు, శరీరములు మొదలయిన పదార్థము లెల్ల సత్యములే యైన నాడు నీశ్రమ యెల్ల సఫలము కాఁగలదు. (రాజ్యము మొదలగునవి మిథ్యయైనప్పుడు నీ శ్రమ యెందుకని భావము)

సుతప్తలోహస్థిత వారిబిందువ త్త దృశ్యతే చాయురిదం హ్యాని త్యం
అపేక్షతే మృత్యువశో జనస్సుఖం యథైవ దంశా న హి కంతభేక.
57½

కాలిన పెనముపైఁబడిన నీటిబిందువువలె నాయుష్యమును ననిత్యమై చూడఁబడుచున్నది. పాముచే మ్రింగబడుచుండియు నెట్లు కప్ప తననోటిముందున్న దోమలను తినుచుండుటకు యత్నించునో యట్లే జడుఁడగు జనుఁడును మృత్యువుచే తలపట్టి యీడ్వఁబడుచుఁగూడ సుఖమునకై దేవులాడుచున్నాఁడు.

పితృమాతృసుత భ్రాతృదారబంధ్వాది సంగమః,
ప్రపాయామివ జంతూనాం నద్యాం కాష్ఠౌఘువచ్చలః. 58½

తల్లి, తండ్రి, అన్న, తమ్ముఁడు, భార్య, బంధువు అను వారితోడ సంబంధము చలివేంద్రమందు బాటసారుల గూడికవలెను, నదీప్రవాహంబున కట్టెల కలియకవలె ననిత్యమైనది.

ఛాయేవ లక్ష్మీశ్చపలా ప్రతీతా తారుణ్యమంబూర్మివద్ధ్రువంచ
స్వప్నోపమం స్త్రీసుఖమాయురల్పం తథాపి జం తోరభిమాన ఏషః.
59½

నీడవలె నైశ్వర్యమును చంచలమైనది. యౌవనము నీటిబుడగవలె నస్థిరమైనది. స్త్రీ సుఖము స్వప్నము వంటిది. ఆయుష్యమును చాల నల్పమైనది. ఐనను వానియందభిమానము మెండుగా నుండును.

దేహాభిమానినస్సర్వే దోషాః ప్రాదుర్భవంతి హి,
దేహో ఽహమితి యా బుద్ధి రవిద్యా సా ప్రకీర్తితా. 60½

దేహాభిమానము (అనగా నీ శరీరమే నేనను భావము)వలననే సమస్త దోషములును పుట్టుచున్నవి. దేహమే నేనను బుద్ధియే యజ్ఞానమని చెప్పబడినది.

అవిద్యా సంసృతేర్హేతుర్విద్యా తస్యా నివర్తికా,
తస్మాద్యత్న స్సదా కార్యో విద్యాభ్యాసే ముముక్షుభిః. 61½

అవిద్య (అజ్ఞానము) సంసారమును పుట్టించునది. విద్య (జ్ఞానము) యజ్ఞానమును నశింపజేయుచున్నది. కావున మోక్షమునందు కోరిక గలవారు జ్ఞానసంపాదనమునకు పాటుబడవలయును.

కామక్రోధాదయ స్తత్ర శత్రవశ్శత్రుసూదన,
తత్రాపి క్రోధఏవాలం మోక్షవిఘ్నాయ సర్వదా.
యేనావిష్టో నిహంతా స్యాత్ పితృభ్రాతృ సుహృత్సఖీన్,
క్రోధమూలో మనస్తాపః క్రోధస్సంసార బంధనమ్,
ధర్మక్షయకరః క్రోధస్తస్మాత్క్రోధం పరిత్యజ. 62-64

ఓ శత్రుభయంకరా! కామము, క్రోధము మొదలగునవి జ్ఞాన సంపాదనమునకు శత్రువులు. ఆ కామక్రోధముల యందును క్రోధమే మోక్షమునకు విఘ్నము కల్పించుటకు మిక్కిలి సమర్థ మయినది. క్రోధము కలవాఁడే తల్లితండ్రులను అన్నదమ్ములను, స్నేహితులను గూడ చంపుచున్నాఁడు. మనస్తాపము కోపమువలనఁ బుట్టుచున్నది. క్రోధమే సంసారమునకుఁ గట్టుతాడు. క్రోధమే ధర్మమును నశింపజేయుచున్నది. కావున లక్ష్మణా! క్రోధమును విడువుము.

క్రోధ ఏష మహాన్ శత్రుస్తృష్ణా వైతరణీ నదీ,
సంతోషో నందనవనం శాంతిరేవ హి కామధుక్.
తస్మాచ్ఛాంతిం భజస్వాద్య శత్రురేవం భవేన్న తే. 65½

క్రోధమే మహాశత్రువు. ఆశయే వైతరణీనది. సంతోషమే నందన వనము. శాంతియే కామధేనువు. కాన శాంతిని(శాంతము)భజించుము. శాంతమును కోరితివేని నీకు శత్రువు కలుగఁడు.

ఏతన్మయోదితం కృత్స్నం హృది భావయ సర్వదా,
సంసారదుఃఖైరఖిలై ర్బాధ్యసే న కదాచన. 66½

నేనిప్పుడు చెప్పిన యీ సమస్తమును మనసునం దుంచుకొనిన నీ వెన్నడును సంసార దుఃఖముల చేతను నెప్పుడు బాధింపఁబడవు.

త్వమప్యంబ! మయాదిష్టం హృది భావయ సర్వదా,
సమాగమం ప్రతీక్షస్వ న దుఃఖై ర్దైపీడ్యసే చిరమ్.
న సదైకత్ర సంవాసః కర్మమార్గానువర్తినామ్. 67½

తల్లీ! నే చెప్పిన యీ వాక్యములను నీవును మదిని భావించు కొనుచుండుము. ఎల్లప్పుడు నారాకకై నిరీక్షించుము. అట్లయిన నీ కే దుఃఖములును కలుగవు. కర్మమార్గము ననుసరించువా రెల్లప్పుడు నొకచోట నుండుటకు వీలుండదు కదా.

అనుమన్యస్వ మామంబ! దుఃఖం సంత్యజ్య దూరతః,
ఏవం చేత్సుఖసంవాసో భవిష్యతి వనే మమ. 69

ఓ తల్లీ! దుఃఖమును దూరముగఁబారదోలి నా కనుజ్ఞనిమ్ము. నీ వాజ్ఞయిచ్చిన నాకు వనమున సుఖనివాసము కలుగగలదు.

శాపితాఽసి మమ ప్రాణైః కురు స్వస్త్యయనాని మే,
ఇత్యుక్తవంతం తం ప్రాహ కౌసల్యా రాఘవం పునః. 70

ఓ తల్లీ! నా ప్రాణములపై నొట్టుపెట్టిన దాననైతివి. నాకు మంగళ మును జేయుము. ఇట్లు పలుకుచున్న రాముని గూర్చి కౌసల్య దిరిగి యిట్లు పలికెను.

గమనే సుకృతాం బుద్ధిం న తే శక్నోమి పుత్రక!
వినివర్తయితుం వీర నూనం కాలో దురత్యయః.

యం పాలయసి ధర్మం త్వం ధృత్యా చ నియమేన చ,
స వై రాఘవశార్దూల! ధర్మస్త్వామభిరక్షతు. 71-72

రఘువంశశార్దూలా! ఏ ధర్మము నీవు ప్రతినిత్యము నియమముచే గాపాడు చుంటివో, అ ధర్మము నిన్ను రక్షించుగాక. ఓ పుత్రా! నీ వనవాస బుద్ధిని నేనింక మరల్పఁజాలకుంటిని.కాలము దురతిక్రమమైనది.

***యన్మంగళం సుపర్ణస్య వినతాఽకల్పయత్పురా,**
అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మంగళమ్. 73-74

*అమృతము తెచ్చుట కఱుగుచున్న గరుత్మంతునకు నాతని తల్లి యగు వినత యే మంగళ మొసగి యుండెనో, యట్టి మంగళమే (శుభము) నీకగు గాక!

---

*యన్మంగళమితి :- సువర్ణస్య గరుడస్య మాతృదాసీత్వాపాకరణహేతుతయా శోభన పక్షత్వం వ్యజ్యతే. వినతా సుపర్ణమాతా పురా స్వదాసీత్వాపాకరణకాలే అమృతం ప్రార్థయానస్య అమృతమాహరిష్యామీతి స్వమాతరం సువర్ణీం పితరం కశ్యపం చ యన్మంగళం "అయోజాలాని నిర్మథ్య భిత్త్వా రత్నమయం గృహం, మహేన్ద్రభవనా ద్గుప్తమాజహారామృతం తత "ఇత్యుక్తామృతాహరణం యథా భవతి మంగళమకల్పయత్; తన్మంగళం తాదృఙ్మంగళం తే భవతు. తేన దుర్భేద్య దేశప్రదేశే తత్ర స్థిత రత్నాహరణాదౌ సామాన్యే నాశీః, సీతావాప్తి విశేషతః ఫలిష్యతి.

*ఇచ్చట గరుత్మంతునకు సుపర్ణుడు అనువిశేషణ ముంచుటచే, దల్లి దాస్యమును బోఁగొట్టుటయందు సమర్థములైన రెక్కలు గల గరుడుఁడు అని సూచింపఁబడినది. వినత యనగా సుపర్ణుని (గరుత్మంతుని) తల్లి, పూర్వము (అనగా తన దాస్యమును పోగొట్టుకాలమందు) అమృతము బ్రార్థించుచున్న గరుడునకు అనగా (అమృతము తెచ్చుట కనుజ్ఞ నిండని) తనతల్లియగు సుపర్ణిని, తండ్రియగు కశ్యపుని బ్రార్థించుచున్న గరుడునకు అని యర్థము. (మంగళము) ఇనుపద్వారములను బ్రద్దలుచేసి రత్నమయములైన గృహములను బడఁగొట్టి మహేంద్రుని గృహమందు దాచియుంచిన యమృతమును బ్రమాదము లేకుండ తెచ్చునంతటి బలమిచ్చు మహిమ గల యే మంగళము (ఆశీర్వచనము)వినత గరుత్మంతునకు నమృతమును దేఁబోవు కాలమున ఁజేసెనో, అ మంగళము నీకగు గాక. ఇట్టి మంగళాచరణమును గౌసల్య చేయుట చేతఁ గరుత్మంతుఁడు దుర్భేద్య ప్రదేశమగు మహేంద్రు గృహంబున బ్రవేశించి యింద్రుని జయించి యమృతమును దెచ్చినటులనే దుర్భేద్య ప్రదేశమైన లంకలోఁగూడ రాముఁడు బ్రవేశించి రావణుని జయించి సీతారత్నమును తీసికొని వచ్చుగాక యని యర్థము వ్యంగ్యమగు చున్నది.

మయార్చితా దేవగణాశ్శివాదయో
మహర్షయో భూతమహా సురోరగాః
అభిప్రయాతస్య వనం చిరాయ
తే హితాని కాంక్షంతు దిశశ్చ రాఘవ! 75

నేను పూజించిన శివుడు మొదలగు మహర్షులును, భూతములును, పిశాచములును, సర్పములును, దిక్పతులును వనమున కరుగుచున్న నీకు మిక్కిలి హితము నొనగూర్తురు గాత!

ఇత్యుక్తో రాఘవో మాతుర్నిపీడ్య చరణౌ పునః,
తదనుజ్ఞామవాప్యైవ భూమిజా భవనం యయౌ. 76

ఇట్లు తల్లిచే నాశీర్వదించబడి రాముఁడు కౌసల్యకు ధైర్యము చెప్పి యామెకు భక్తిచే మాటిమాటికి నమస్కరించి ఆమె యనుజ్ఞను పొంది సీతాగృహంబున కరిగెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
అష్టమ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున ప్రథమభాగమున
ఎనిమిదవ సర్గము ముగిసినది.

నవమస్సర్గః - తొమ్మిదవ సర్గ

వైదేహీ చాపి తత్సర్వం న శుశ్రావ తపస్వినీ,
తదేవ హృది తస్యాశ్చ యౌవరాజ్యాభిషేచనమ్.
*దేవకార్యం స్వయం కృత్వా కృతజ్ఞా హృష్టచేతనా,
అభిజ్ఞా రాజధర్మాణాం రాజపుత్రం ప్రతీక్షతే. 1-2

*ఆ సీత యౌవరాజ్యాభిషేక సంతోషమున మునిగి యుండుటచే భయోత్పాత మేమియు నెఱుంగకుండెను. రాజధర్మముల నెఱింగి నదియును, కృతజ్ఞురాలు నగు సీత సంతుష్టమనస్సుతో దేవకార్యమును స్వయముగా ముగించి రాముని రాకకై యెదురు చూచుచుండెను.

ప్రవివేశాథ రామస్తు స్వం వేశ్మ సువిభూషితమ్,
భూమిజాఽపి సముత్పత్య వేపమానాచ తం పతిమ్,
**అపశ్యచ్ఛోక సంతప్తం చింతావ్యాకులి తేంద్రియమ్. 3½

రాముడును జక్కగ నలంకరించి యున్న తనగృహమునఁబ్రవేశించెను. జానకియు నాతని సమీపించి, శోక సంతప్తుడై చింతచే వివశుఁడై యున్న రాముని జూచి వెఱగందెను.

సాఽఽహ దుఃఖాభిసంతప్తా కిమిదానీమిదం ప్రభో,
వినా రథేన కరిణా వినాఽఽగమనమద్య కిమ్,
అపూర్వో ముఖవర్ణశ్చ న ప్రహర్షశ్చ లక్ష్యతే. 4-5

---

*దేవకార్యమితి. స్త్రీణామపి భర్తురనుజ్ఞయా దేవ పూజాదికమ స్త్రీత్యవగంతవ్యమితి.

*స్త్రీలకును భర్తయాజ్ఞచొప్పున దేవపూజాదికమునందు ప్రవర్తించుట కధికారము కలదని తెలియఁదగును.

**అపశ్యచ్ఛోకసంతప్తమితి. కథమద్య పట్టాభిషేక సంతోషనిమగ్నాయా స్సీతాయా స్తద్దుఃఖ కారణ వచనాని మయా కథయితవ్యానీతి పరదుఃఖ మూలక దుఃఖమేవ రామస్య న తు స్వ దుఃఖమితి జ్ఞేయం.

పట్టాభిషేక సంతోషమందు మునిగియున్న సీత కీ దుఃఖవార్త నెట్లు చెప్పుదునా యని పరులకు దుఃఖము గలిగించుట కిష్టము లేకపోవుటచే గల్గినచింతగాని రామునకు రాజ్యము లేకపోయె నే యను చింత కాదని తెలియఁదగును.

పిదప సీతయును దుఃఖితురాలై వణకుచు రామునితో నిట్లనియెను. ఇదేమి నాథా! రథము లేక, యేనుగయు లేక కాలినడకతోడనే వచ్చితివి. మీముఖమం దెన్నడును గన్పట్టని వైవర్ణ్యము గన్పట్టుచున్నది. సహజసిద్ధమైన హర్షము మీ ముఖమునఁ దోచుట లేదు. కారణమేమి?

ఇత్యుక్త్వా విలపంతీం తం ప్రోవాచ రఘునందనః,
రాజ్ఞా సత్యప్రతిజ్ఞేన పిత్రా దశరథేన మే,
కైకేయ్యై ప్రీతమనసా పురా దత్తౌ మహావరౌ,
తయాఽద్య మమ సజ్జేఽస్మిన్నభిషేకే నృపోఽద్య తే,
ప్రచోదితస్స సమయో ధర్మేణ ప్రతినిర్జితః,
చతుర్దశ హి వర్షాణి వస్తవ్యం దండకే మయా,
పిత్రా మే భరతశ్చాపి యౌవరాజ్యే నియోజితః,
సోఽహం త్వామాగతో ద్రష్టుం ప్రస్థితో విజనం వనమ్. 6-9

ఇట్లని విలపించుచుఁ గారణ మడుగుచున్న సీతను గూర్చి రాము డిట్లు పలికెను. సత్యమైన ప్రతిజ్ఞ కలవాడును, రాజును నగు నాతండ్రి పూర్వమొక్క సంతోషకార్యమునకై కైకేయికి రెండువరము లిచ్చ వచ్చినపుడు కోరుకొనుటకు మాట యిచ్చియున్నాడు. ఇప్పు డాకైక రాజ్యమునందు నన్నభిషేకింప. యత్నించుచున్నట్టియు ధర్మబద్ధుడు నగు నాతండ్రిని బూర్వవరద్వయము నిపుడిమ్మని కోరెను.ఆవరము లెట్టివనఁగా, పదునాలుగేడులు నేను దండకారణ్యమున వసించుటయు, భరతుని యౌవరాజ్యాభిషేకమున నియోగించుటయునై యున్నవి. కావున విజనమగు వనమునకు బ్రయాణమగుచు నేను నిన్నుచూచి పోవుటకు వచ్చియున్నాఁడను.

**భరతస్య సమీపే తు నాహం కథ్యః కదాచన,
సుసంపన్నాస్తు పురుషా న సహంతే పరస్తవమ్. 10

** భరతుని సమీపమున మాత్రము నీ వెన్నడును నన్ను స్తుతింపకుము. ఐశ్వర్యవంతులగు పురుషు లితరులను దమ యెదుట స్తుతించుటకు నోర్వరు.

**భరతస్యేతి. అనేన శ్రీమతాం సమీపే పరస్తవో న కర్తవ్య ఇతి సూచితం.
** దీనిచే శ్రీమంతుల సమీపమున పరస్తవము చేయగూడదనుట సూచింపఁబడినది.

*యాతే చ మయి కల్యాణి వనం మునినిషేవితమ్,
వ్రతోపవాసరతయా భవితవ్యం త్వయాఽనఘే! 11

*నేను మునిజన సేవితమగు నరణ్యంబున నున్నంత కాలమును నోపుణ్యాత్మురాలా! నీవు వ్రతములతోడను, నుపవాసములతోడను నిట వసింపవలయును.

వందితవ్యో దశరథః పితా మమ నరేశ్వరః,
మాతా చ మమ కౌసల్యా త్వత్రస్సన్మాన మర్హతి. 12

నీవు నిత్యమును నాతండ్రిని, వృద్ధురాలగు నాతల్లి యగు కౌసల్యను, నమస్కరించుచు గౌరవించుచుండుము.

వందితవ్యాశ్చ తా నిత్యం యాశ్శేషా మమ మాతరః,
త్వయా భరతశత్రుఘ్నౌ ద్రష్టవ్యౌ చ విశేషతః,
ఇత్యుక్త్వా భూమిజా ప్రాహ రాఘవం ధర్మపూర్వకమ్. 13½

మాతల్లి చూచి నటులనే నన్ను ప్రేమతో రాజపత్ను లందరును చూచెదరు గాన వారినందరను నీవు మాతల్లిని వలె నమస్కరించుచుండుము. భరత శత్రుఘ్నులను గూడ నీవు ప్రీతితో చూచుచుండుము. ఇట్లు రాముడనగా విని సీత రామునితో ధర్మపూర్వకముగా నిట్లు పలికెను.

---

* అనేన ప్రోషితే భర్తరి వ్రతోపవాసిరతయా స్థేయ మితి సూచితం.తథా చ భారతే అనుశాసనికే శాండిలీ వచనం,

'ప్రవాసం యది మే భర్తాయాతి కార్యేణ కేనచిత్, మంగళైర్బహుభిర్యుక్తా భవామి నియతా తదాఽంజనం రోచనాం చైవ స్నానమాల్యానులేపనం, ప్రసాధనం చ నిష్క్రాంతే నాభినందామి భర్తరి' ఇతి.

*ఈ వాక్యముచే భర్త పరదేశమున కేగి యున్నప్పుడు భార్య వ్రతోపవాసములయందు మనస్సు నుంచి కాలము గడుపవలయునని సూచిత మైనది. భారతమం దానుశాసనిక పర్వమున గూడ శాండిలీవచన మిట్లు గనపడుచున్నది. ఎద్దియేని కార్యావసరమునుబట్టి నాపతి దేశాంతర మేగినప్పుడు నేననేక మంగళద్రవ్య సమేతనై వ్రతపరురాలనై యుందును. కాటుకను గాని, గోరోచనమును గాని, అభ్యంగస్నానమును గాని, గంధమాల్యాదులను గాని సేవింపను అలంకారము లసలే ముట్టను, అని.

*భర్తుర్భాగ్యం హి భార్యైకా ప్రాప్నోతి పురుషర్షభ!
అతశ్చాహమాదిష్టా వనే వస్తవ్యమిత్యపి. 14½

భర్తయర్ధశరీరమైన భార్య యొక్కతియే భర్తయొక్క భాగ్యము ననుభవించుచున్నది. నిన్ను నీ తండ్రి వనవాసమున కాజ్ఞాపించుటచే నీ సహధర్మచారిణి యగు నన్ను గూడ వనవాసమున కాజ్ఞాపించినట్లే యగుచున్నది.

న పితా నాత్మజో నాత్మా న మాతా న సఖీజనః,
ఇహ ప్రేత్య చ నారీణాం పతిరేకో గతిస్సదా. 15½

తండ్రి కాని, కొమరుడు గాని, తల్లిగాని, చెలికత్తెలు గాని, యెవ్వరు నుభయ లోకములందును స్త్రీలకు గతి కానేరరు. పెనిమిటి యొక్కడు మాత్రమే వారల కీలోకమునందును, బరలోకమునందును ఎల్లప్పుడు గతి యగును. మఱి యెవ్వరును కారు.

◆◆ అనన్య భావామనురక్తచేతసం
త్వయా వియుక్తాం మరణాయ నిశ్చితా,
నయస్వ మాం సాధు కురుష్వ యాచనాం
న తే మయా తే గురుతా భవిష్యతి. 16½

◆ నిన్ను దక్క మఱియెవ్వనిం గన్నెత్తిచూడని దానను, నీయందనురాగము కలదానను. నీవు నన్ను విడిచి పోవుదు వేని, మరణము నొంద నిశ్చయించిన

---

*అవతారికా :- భర్తృసంబంధి బంధవస్సర్వేఽపి స్వకీయ కర్మఫలాన్యనుభవన్తి; భర్తురర్ధశరీర భూత భార్యా కృతభాగ్యఫలమేవానుభవతి.

అనేన భర్తురతిక్లేశసమయేఽపి తం విహాయ న స్థేయ మితి సూచితం. తథా చ వనపర్వణి నలం ప్రతి దమయన్తీ వచనం "హృతరాజ్యం హృతద్రవ్యం వివస్త్రం తృట్సమాశ్రితం, కథముత్సృజ్య గచ్ఛేయ మహం హి విజనే వనే, న చ భార్యా సమం కించి ద్భేషజం విద్యతే మహత్ 'ఇతి.

**అవతారిక :- భర్తయొక్క బంధువులు తమతమ కర్మఫలములనే యనుభవించెదరు. భర్తకు నర్ధశరీర భూతురాలగు భార్య మాత్రము భర్తృ భాగ్యఫలమునే యనుభవించునని యిచట చెప్పబడుచున్నది.

ఈ వాక్యముచే, భర్త క్లిష్టదశయందుండ భార్య వానిని విడిచి యెన్నడు నుండకూడదని సూచింపఁబడినది. ఇట్లే భారతమందలి వనపర్వమున గూడ నలుని గూర్చి దమయంతి వాక్యము కాననగు చున్నది. "రాజ్య హీనుఁడవును, ద్రవ్యహీనుడవును, వస్త్రహీనుడవు, దప్పిక జెందియున్న వాడవునగు నిన్ను విజనమగు మహారణ్యమున విడచి యెట్లు నేను వెడలగల"నని.

దానను, ఇట్టి నన్ను నీతో గూడ వనంబునకుఁ దీసికొని పొమ్ము. నన్ను గొనిపోవుట వలన నీకేమియు భారము లేదు.

కిం హి కృత్వా విషణ్ణస్త్వం కుతో వా భయమస్తి తే,
యత్పరిత్యక్తు కామస్త్వం మా మనన్యపరాయణామ్. 17½

+ఓ నాథా! నీవేమి యకార్యమును జేసితివని యిట్టి విషాదము నొందితివి? నన్ను వనమునకుఁ గొంపోవుటకు నీకు భయమేల? గత్యంతరము లేని నన్ను విడిచి వెళ్ళుటకుఁ గారణమేమి?

ఇత్యుక్తో రాఘవః ప్రాహ భూమిజాం ప్రతి వై తతః. 18

పై విధముగ సీత పలుకఁగా విని రాముడు సీతతో నిట్లనియె -

విశేషార్థము

◆ అనన్య భావామితి - విశేషార్థః (అనన్య భావామిత్యనేన) రావణ గృహీతామపి త్వయ్యేవాసక్తామిత్యర్థః (మరణాయ నిశ్చితాం) వేణ్యుద్గ్రథనేన మరణాయ నిశ్చితాం (మాం నయస్వేత్యనేన) హనుమత్ప్రేషణాదిముఖేన నయస్వేత్యర్థః అతః అనుగమనాత్తే గురుతా న భవిష్యతీత్యర్థః.

◆ నిన్ను దక్క మఱియెవ్వనిం గన్నెత్తి చూడని దానను అనుటచే రావణునిచే నపహరింపఁబడిన దానినైనను, నీయందే యాసక్తి కల దానవని యర్థము వ్యంగ్య మగుచున్నది. 'మరణంబునకై నిశ్చయించిన దానను' అనుటచే అశోక వనమునందున్నప్పుడు నీ జాడ నాకుఁ దెలియక పోవుటచే కేశపాశముచే నురిబోసికొని చావ నిశ్చయించు దానవని వ్యంగ్యమగుచున్నది. 'నన్ను దీసికొని పొమ్ము' అనుటచే హనుమంతుని పంపుట ద్వారా నన్ను జేర్చుకొమ్ము అని భావము వ్యంగ్యము 'ప్రార్థన నంగీకరింపుము' అనుటచే రావణుని వధింపు మను దేవతల ప్రార్థనను జక్కఁబెట్టుము అను నర్థము వ్యంగ్యము. కావున నేను నీతో వచ్చుట వలన నీకు భారమేమియు, సంభవింపదు.

కిం హీతి. కిం కృత్వా కిమకార్యం కృత్వా విషణ్ణోఽసి? "అప్యకార్య శతం కృత్వా భర్తవ్యా మనురబ్రవీత్ "ఇత్యుక్తా వశ్యభరణీయవిషయే విషాదో న యుక్త ఇతి భావః. మదనుసరణే కాలాగ్ని సదృశో క్రోధస్య తవ కుతో వా భయమస్తి?

యస్మాత్కారణాన్మాం పరిత్యక్తుకామోఽసి తాదృశం కారణం న దృశ్యతే, ఇతి భావ.

+ ఏమి యకార్యము చేసితివని ఇట్టి విషాదము నొందితివి?- అనుటచే నూరు కూడని పనులు చేసియైనను భార్యను భరింప వలయు ననెడి మనువచనము నాలోచింపగా నవశ్యముగ భార్యను భరించవలసిన విషయములో నీకిట్టి విషాదము కూడదని భావము. 'నీకు భయమేల?' యనుటచే నీవు కాలాగ్నితో సమానమైన క్రోధము కలవాఁడవు గాన నీకెవ్వరివలనను భయము లేదని వ్యంగ్య మగుచున్నది.

[1]నేష్యేఽహం త్వటవీం కథం ను భవతీం రాత్రించరైర్భీకరాం
సింహ వ్యాఘ్ర మృగాది జంతునివహోఽటవ్యాం చరే ద్భీకరః.
వీక్ష్యంతే యది తే త్వయా త్వదసవస్స్వ్యుర్నిర్గతా స్స త్వర
తస్మాత్త్వం గృహ ఏవ తిష్ఠ సుభగే! ద్రక్ష్య స్యరం మాం పునః. 19

వనములందు రాక్షసులును, సింహములును, పెద్దపులులను మొదలగు క్రూరమృగములు సంచరించుచుండును. అట్టి భయంకరమగు నరణ్యంబునకు నిన్నెట్లు దోడ్కొని పోఁగలను. ఆ భయంకరమృగములను నీవు చూచిన యెడలను వెంటనే భయముచే ప్రాణములఁ గూడ బాసెదవు. కావున నో సుందరీ! నీ వింటనే యుండుము. నన్ను తిరిగి త్వరలోనే చూడగలవు.

ఏతత్తు వచనం శ్రుత్వా దుఃఖితా ప్రాహ రాఘవమ్,
యే త్వయా కీర్తితా దోషాస్త్వత్సంగాద్విద్ధి తాన్గుణాన్. 20

ఆ వచనమును విని దుఃఖితయై సీత రామునితో నిట్లు పలికెను. ఓ రామా! నీవిప్పుడు చెప్పిన దోషము లెల్ల నీ సమీపమునందుండిన నాకు గుణములే కాఁగలవు.

ధర్మజ్ఞోఽసి దయాపరోఽసి న హి తే త్య క్తేవినీం మాం పున,
ర్నిర్దోషాం చ సతీ మనన్యహృదయం సంత్యాజ్య ధర్మ్యా గతిః,
నాథ త్వన్నికటే స్థితాం పరిజనః కస్త్వత్ర మాం ధర్షయేత్,
నాఽహం క్లేశకరీ భవేయమపి తు స్యాం కార్య సిద్ధావలమ్. 21

నాథా! నీ వద్దనున్న న న్నే జనుఁడు బాధింపఁగలడు? ధర్మజ్ఞుఁడవును, దయాపరుఁడవునగు నీకు నీ సేవకురాలను, నిర్దోషిని, భార్యను, నీయందే ప్రేమకలదానను నగు నన్ను విడిచి పోవుట ధర్మము కాదు. నీకు నేను కష్టము గల్గించు దానను కాను, పైపెచ్చు, నీకు కార్యసిద్ధి యందుఁగూడ దోడ్పడఁగలను.

1క.వి.

**అన్యద్వచ్మి విభో! మదాగమవిధౌ హేతుత్రయం వర్తతే
బాల్యే మచ్ఛ్రయదర్శనా దకథయద్వన్యాం గతిం మే ద్విజః,
తిష్ఠేయం వన ఏవమర్థితవతీ దేవాన్ధనుర్భంజనే
కిం చాహం తు వృణోమి చాశ్రమతతిం ద్రష్టుం చిరాత్త్వాం విభో!** 22

ఓ నాథా! మఱియొక్క మాట చెప్పెదను. నేను నీవెంట వచ్చుటకు మూడు కారణాలు గలవు. అవి యేవనగా (ఒకటి)నా చిన్నతనమున నొక బ్రాహ్మణుఁడు నా హస్తమును జూచి "నాకు నరణ్య వాసము కల"దని చెప్పెను. (రెండవది)నీవు ధనుర్భంగ మొనర్చిన సమయమున నేను కొంతకాలము వనవాసము చేయుదునని దేవతలకు మ్రొక్కియుంటిని. (మూడవది) వనము నందలి యాశ్రమములను జూడవలెనని చాలకాలము నుండియు మిమ్ములను గోరియుంటిని.

**గ్రథ్యంతే కుసుమైస్తు యే శిరసిజా భ్రష్టాం స్త్యజేమశ్చ తాన్,
ప్రస్తా సాల శిలార్చకాద్యది పల గ్రావత్వమాప్తా భవేత్.
భ్రష్టా భర్తృపదాద్భవేద్యది వధూర్భ్యామ్యాం నిరరా భవేత్
తత్తత్స్థానవిశేషతస్తు లభతే నైచ్యం జనశ్చోన్నతిమ్.** 23

ఏ కేశములను (వెంట్రుకలను) బుష్పముల చేత నిత్యము నలంకరించుదుమో, ఆ కేశములకు శిరస్సునందున్నంత వరకే పూజ్యతగాని యవి శిరస్సునుండి భ్రష్టమైనచో దూరముగ వానిని విసర్జింతుము. అర్చకుని హస్తములో నున్నంతవరకే సాలగ్రామమునకుఁ బూజ్యత గాని యది యర్చకుని హస్తమునుండి భ్రష్టమైన (జారిపడిపోయిన), నా సాలగ్రామమును దూనిక రాయిగఁ జేసివైతుము. అట్లే భర్తయొద్ద నున్నంత వరకే స్త్రీకి పూజ్యతగాని యాస్థానమును విడచినచో స్త్రీ వ్యర్థురాలగుచున్నది. కాన కొన్ని వస్తువులకు స్థానవిశేషమును బట్టియే నీచదశయు నున్నత దశయుఁ గలుగు చున్నవి.

*** కిం త్వామన్యత వైదేహః పితా మే మిథిలాధిపః,
రామ జామాతరం ప్రాప్య స్త్రియం పురుష విగ్రహమ్.** 24

*ఓ రామా! నన్ను విడిచి నీ వొక్కఁడవే వనమున కేగినచో మిథిలాధిపతియును నా తండ్రియు నగు వై దేహుఁడు జామాతవగు (అనగా

అల్లు(డవగు)నిన్ను పైకి బురుష వి(గహుని గాను, వాస్తవికముగ స్త్రీనిగను దలంచునేమో!

---

*వనగమన ప్రతిషేధే రామేణ కృతే సతి ప్రణే క్షార మివ మన్యమానా సీతా ప్రణయాభిమానాభ్యాం రామం ప్రతి క్షేపో క్తిమాహ కిం త్వేతి. 'మే పితా మిథిలాధిప ఇత్య నేన' సర్వేషు రాజసు మన్నిమిత్తం మిథిలోపరోధ కేషు సర్వాన్పలాయ్య ఏక ఏవ పుర నిర్వాహక ఇతి వ్యజ్యతే. యద్వా 'మిథిలాధిప ఇత్యనేన' స్వయం సకల దేశపరిపాలనం భుజేన కరోతి త్వం తు కోసల దేశాధిపస్సన్నేకాం స్త్రియం న పరిపాలిత వానితి వ్యజ్యతే. యద్వా 'మిథిలాధిప ఇత్యనేన పితుర్మమ మనసి దుఃఖితే సర్వోఽపి జనో దుఃఖితో భవతీతి సూచ్యతే.

'వైదేహ ఇత్యనేన' కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయ ఇతి కర్మకలాపమజహ న్నృత్తిమత్యజంశ్చైవ ముక్తిం సంపాదయన్నితి వ్యజ్యతే.

'త్వా ఇత్యనేన' అసారధనుర్భంగేన సర్వజన భ్రామకం. యద్వా (త్వా) వసిష్ఠాను వృత్త్యాఽహామేవ సూక్ష్మధర్మజ్ఞ ఇత్యభిమానినం. యద్వా (త్వా) సౌందర్య మాత్ర సారం 'కి మమన్యతే త్యనేన రాజేతి రాజధర్మజ్ఞ ఇతి కులక్రమాగత ధర్మజ్ఞ ఇతి మనుతే కిం? న మనుత ఇతి భావః. యద్వా (కిమమన్యత) కుత్సితం మనుత ఇతి.

యద్వా (కిమమన్యత) కులస్త్రీణాం భర్తృసహవాస అవాస ఆవశ్యకస్త్వం న వేత్సి తదితి మనుతే కిమితి భావః,

'కిం త్వామన్యత వైదేహః' ఇత్యనేన శ్వశ్రూశ్వశురాదయో మద్భరణ సమర్థా ఇతి తేషు నార్పితవాన్ మే పితా, ఇయం సీతేతి త్వయ్యేవ ఖల్వర్పితవాన్ మదనయనే ఏకదారత్వ నియమవాన్న భవసీతి మనుత ఇతి వ్యజ్యతే.

'రామ' ఇత్యనేన శౌర్యాదిగుణైః రమయతీతి తవ నామ ప్రసిద్ధమపి ఘృతకోశాతకీవ బభూవేతి వ్యజ్యతే, యద్వా రామ ఇత్యనేనాభి రామత్వస్యాపి తదర్థత్వేన సౌందర్యప్రవృత్తి నిమిత్తకమేవ త్వన్నా మేతి సూచ్యతే.

పురుష విగ్రహం త్వాం జామాతరం ప్రాప్య స్త్రీ యమమన్యత కిం అయం పుమాన్వా స్త్రీవేతి సమ్యగవిచార్య కథం దత్తమిత్యమన్యత కిమితి భావః, మాం త్యక్త్వా వనం గతం త్వాం యది మే పితా శ్రుణుయాత్ తదాత్వాం స్త్రీవ కాచిత్పురుష వేషం ధృత్వా మత్కన్యా పయేమే ఇతి మన్యత ఇతి భావః.

జామాతర మిత్యనేన తవ పితుర్జ్యేష్ఠపుత్ర వన్మమ పితుర్జ్యేష్ఠ జామాతా ఖలు భవాన్ "జామాతా దశమో గ్రహః ఇతి న్యాయేన కన్యాపితు ర్దశగ్రహః పీడకః ఖలు, త్వత్తః జనకస్య పీడాఽపి యుక్తైవేతి వ్యజ్యతే, పురుష విగ్రహ మిత్యనేన బహిర్దృశ్యమాన పురుషాకృతిమాత్రం శత్రుపరిభవ శాలి కిం, సస్య మధ్యే పురుషాకృతి స్థాపనవత్పురుష శరీర ధారణం కృతవానితి వ్యజ్యతే.

పురుష విగ్రహ మిత్యనేన అంతః స్త్రీ బహిః పుమా నిత్యుభయమిశ్రతయా తృతీయ ప్రకృతిరితి వ్యజ్యతే.

అత్ర సీతాకర్తృక భర్త్రధిక్షేప దోషనిరాసార్థ మన్య థాపి వ్యాఖ్యాతుం శక్యతే. అస్మిన్పక్షే రామజ. అమాతరం. ప్రాప్య. స్త్రియం. పురుష. విగ్రహం. ఇతి చ్ఛేదః. హే రామజ! సౌందర్య సౌశీల్యాదిభిర్లోకాన్రమయితుం సంజాత. హే పురుష! పరమ పురుష! అమారతం స్త్రియం సాదృశ్యస్యాపి న కారార్థ త్వేన మాతృ సదృశీం కైకేయీం (ప్రాప్య) సముద్దిశ్య మిథిలాధిపః మే పితా వైదేహః (విగ్రహం) విరోధం (అమన్యత కిం) కైకేయ్యా విరోధస్సమాపతేదిత్యమన్యత కిం. యద్వా. పురుష విగ్రహమి త్యేకం పదం. (పురుష విగ్రహం) పురుషాన్నాశ్రిత పురుషాన్విశేషేణ గృహ్ణాతి వశం కరోతీతివ్యుత్పత్త్యా. ఆశ్రితజనవశంకరం. (రామజామాతరం) రమంతే యోగిన ఇతి వ్యుత్పత్త్యా సచ్చిదానందరూపజామాతరం ప్రాప్య. లబ్ధ్వా (స్త్రియం) స్వస్త్రియం ఉపలక్షణవిధయా దారా పుత్ర మిత్ర రాజ్యాదికం సర్వం అమన్యత కిం. సత్యమమన్యత కిం. సర్వం మిథ్యేతి మన్వానో భవేత్. ఏతాదృక్సర్వజనానందకరస్త్వం నిత్యసంబంధినీం మాం కిమర్థం తుదసీతిభావ.

*అరణ్యమునకు రావలదని రాముఁడు పలుకఁగా వ్రణమునందు నుప్పు గూరినయట్లు సీత బాధజెంది ప్రణయముచే (చనవుచే) రాముని నాక్షేపించుచు నిటులఁబలుకు చుండెను. మిథిలాధిపతి యనుటచేఁబౌరుషవంతుఁడును, నసహాయశూరుఁడు నగు మహాత్ముఁడు నా కొఱకు మిథిలను ముట్టడించిన క్రూర రాజుల నెల్లఁ బారదోలి తన మిథిలాపురము నంతయు రక్షించినాఁడో యట్టి మిథిలాపతియని వ్యంగ్యము. లేక.

మిథిలాధిపతి యనుటచే నాతండ్రి తా నొక్కఁడే యవలీలగఁదన దేశములోని ప్రజల నెల్లఁ బరిపాలించుచున్నాఁడు. నీవో? కోసల దేశమున కధిపతి వయ్యు నొక స్త్రీ ని రక్షింప లేక పోయినా వనియు వ్యంగ్యమగుచున్నది. మఱియు మిథిలాధిపతి యనుటచే నా తండ్రి మనమున జింతనొందిన మిథిలా జనమంతయుఁగూడ దుఃఖపడఁగలదనియు విశేషము సూచింపఁబడినది.

వైదేహుఁడు అనుటచే "కర్మ చేతనే జనకాదులు మోక్షము నొందిరి."యను వాక్యముచేఁ గర్మను విడకయే భార్యను వదలకయే ముక్తిని సంపాదించువాఁడని వ్యంగ్య మగుచున్నది.

నిన్ను అనుటచే బెండువంటి సారము లేని శివధనుస్సును విఱిచి సర్వజగత్తును భ్రమపెట్టిన వానిని. లేక నిన్ను అనుటచే వసిష్ఠుని సేవించి సమస్త సూక్ష్మధర్మముల నెఱింగితినను దురభిమానము గలవానిని. "లేక" నిన్ను అనుటచే కేవలము సౌందర్య రాశి యగు వానిని అనియు ఁదోచుచున్నది.

తలంచునేమో యనుటచే రాజవు కావనియు. రాజధర్మజ్ఞుఁడవు కావనియు తలంచునేమో యనియు లేక (తలంచునేమో యనుటచే) గుత్సితునిగఁదలంచు నేమోయనియు భావము వ్యంగ్యమవుచున్నది. వైదేహుఁడు నిన్ను తలంచునేమో యనుటచే అత్తమామలు మొదలగు వారు భరించుటకు సమర్థులని నాతండ్రి వారికి నన్నర్పింపలేదు. "ఈ సీతను నీ కర్పించుచున్నానని" నీకే నన్ను సమర్పించినాఁడు. నన్నుఁ గొంపోవకున్న నేకపత్నీవ్రతము లేని వాఁడనియు నిన్నుఁ దలంచు నేమోయని తోచుచున్నది.

ఓ రామా యను సంబోధనచే శౌర్యము మొదలగు గుణముల చేత రంజింపఁజేయు వాడవు అను నీపేరునకుఁ గల ప్రసిద్ధియు నేతి బీరకాయ వంటిదయ్యెనని తోచుచున్నది. లేక 'రాముఁడా' అనుటచే సౌందర్యము గూడ రామశబ్దమున కర్థమే కాన నీ పేరునకు సౌందర్యమే కారణమని సూచింపఁ బడుచున్నది.

పైకి పురుషస్వరూపుఁడవగు నిన్ను వాస్తవముగఁస్త్రీ నిగఁ దలంచు నేమో? అనుటచే ఇతఁడు పురుషుఁడా లేక స్త్రీయా యని బాగుగా విచారింప కుండఁగా నేనెట్లు పిల్లనిచ్చితినని విచారించునేమో యని భావము, అనగా నన్ను విడిచి నీవొకడవే యడవికి వెళ్ళి నట్లు మాతండ్రి వినినచో స్త్రీ యే పురుషవేషము వేసికొని నా కన్యకను వివాహము చేసికొనెనని తలంచు నేమోయని భావము. జామాతవు అల్లుడవు అనుటచే నీతండ్రికి నీవు జ్యేష్ఠపుత్రుడవైనట్లు నా తండ్రికి నీవు పెద్ద యల్లుఁడవు గదా? "అల్లుఁడు పదియవ గ్రహ" మను లోకోక్తి చొప్పున నారు పిల్లలు గల తండ్రిని పదిగ్రహములు గదా పీడించునవి? కావున నీవలనజనక రాజునకుఁ బిరగల్గుట యుక్తమనియు వ్యంగ్య మగుచున్నది.

పురుష విగ్రహాంఁడ వనుటచే పైకి కనబఁడు బురుషాకృతి మాత్రము శత్రువులను బరిభవింప సమర్థము కాదనియుఁ బొలములో బురుషాకృతి గల దిష్టి బొమ్మను స్థాపించినటుల నీవు పురుష శరీరమును ధరించితివనియు వ్యంగ్యమవుచున్నది. (లేక)

పురుష విగ్రహాఁడ వనుటచే లోపల స్త్రీ యును బైకి పురుషుడు నిట్లు రెండును మిశ్రమ మగుటచే స్త్రీ యును బురుషుఁడును గాని మూఁడవ ప్రకృతి యనియు వ్యంగ్య మగుచున్నది.

ఈ శ్లోకమున సీత భర్తను నిందించుటయను దోషము లేకుండుటకై యీ శ్లోకమునకు వేరు విశేషార్థము చెప్పబడుచున్నది. (ఎట్లన) రామజా - సౌందర్య సౌశీల్యాది గుణములచే లోకులను సంతోషపెట్టుటకుఁ బుట్టినవాఁడా! అని సంబోధనము (పురుష) పరమ పురుషుఁడా1 (అమాతరం స్త్రియం) తల్లితో సమానయైన కైకేయిని (ప్రాప్య) ఉద్దేశించి (మిథిలాధిపః) మిథిలకు నధిపతియగు (మే) నా యొక్క (పితా) తండ్రియైన (వైదేహః) జనకుఁడు (విగ్రహం) విరోధమును (అమన్యత కిం) తలంచెనా? (అనగా కైకేయితో విరోధము వచ్చునని నాతండ్రి తలచి యుండెనా? లేదని భావము. లేక యీ శ్లోకమునకు మఱియొక యర్థమును వర్ణించెదరు. (పురుష విగ్రహాడు) ఆశ్రితులగు పురుషులను విశేషముగా గ్రహించు వాఁడును (అనగా ఆశ్రితజనులను వశము చేసికొనువాఁడును) (రామ జామాతరం) సచ్చిదానంద రూపుఁడునగు నల్లుని (ప్రాప్య) పొంది (స్త్రియం)తన స్త్రీని అనఁగా నుపలక్షణముచే పుత్ర మిత్ర కళత్రాది పరివారము నంతను (మిథిలాధిపః మేపితా) మిథిలాధిపతియైన నా తండ్రియగు జనకుఁడు (అమన్యత కిం) సత్యమును గాఁదలఁచెనా? అనగా సచ్చిదానంద స్వరూపుడవగు నిన్నల్లునిఁగాఁబొందుటవలన నా తండ్రియగు జనకుఁడు పుత్ర మిత్ర కళత్రాది పరివారమంతయు మిథ్యయని తెలిసికొనఁ గల్గు విజ్ఞానము కలవాఁడని భావము. కాన సర్వజనానంద కరుడవును సర్వజ్ఞుఁడవు నగు నీవు నిత్య సన్నిహిత నగు నన్ను బాధించుట తగదని పర్యవసానము.

*ద్యుమత్సేనసుతం వీరం సత్యవంత మనువ్రతామ్,
సావిత్రీ మివ మాం విద్ధి త్వమాత్మవశవర్తినీమ్. 25

*ద్యుమత్సేనుని కుమారుడగు సత్యవంతుని సావిత్రి యనుసరించినటుల నిన్ను నేననుసరించెదను. నేను నీ వశములో నుండుదానను.

---

*అత్ర అన్యాసు బహ్వీషు పతివ్రతాసు సతీషు సావిత్ర్యా ఏవ దృష్టాంత త్వేనోపాదానం తస్యాః భర్త్రాత్మ పితృ మాతృ శ్వశ్రూ శ్వశురోద్ధారకత్వేన సర్వాపేక్షయాతిశయితత్వాత్. తథా చ భారతే మద్ర దేశాధిపతిస్సుతార్థం సావిత్రీం పరిచర్య తత్ప్రసాదాద్రూపిణీమివ శ్రీదేవీం సావిత్రీనామ్నీం కన్యామవాప్య సదృశ వరలాభ ఖిద్యమానమానసస్తా మేవ దుహితర మఖిలపితవ రాన్వేషణాయ ప్రేషయామాస. సాతు హైమం రథమాస్థాయ వృద్ధామాత్త్యైస్సహ నగరోపవ నాశ్రమాదీ నభిగమ్య పునరపి సభాయాం నారదేన సహితాస్తాః కథాః కథయంతం స్వపితర మాసాద్య సవినయ మయాచత.

అస్తి ఖలు సాల్వాధిపతిర్ద్యుమత్సేనో నామ నరపతిః.న తు శత్రుపరిగృహీత రాజ్యో బాలపుత్రయా భార్యయా సహ. వనం ప్రవిశ్య తపస్యమానః కాలేనాంధో బభూవ. తత్పుత్రస్సత్యవానఖిలకలాకుశల, దర్శనమాత్రేణ హృదయానందకరః, మమానురూపో భ ర్తేతి మనసా నిశ్చయమకరవం. తచ్ఛ్రుత్వా నారదస్సముదాజహార. సతు సర్వగుణపూర్ణ ఏవ. ఏక ఏవాస్య దోషోఽస్తి సంవత్సరేణ క్షీణాయుర్భవిష్యతీతి. తస్మాదన్యం వృణీష్వేతి వదంతం పితరం సావిత్ర్యువాచ. ||శ్లో|| "దీర్ఘాయు రథవాల్పాయు స్సగుణో నిర్గుణోఽపి వా| సకృద్వృతో మయా భర్తా న ద్వితీయం వృణోమ్యహ. "మితి.

తతః స్థిరబుద్ధిం దుహితరమవలోక్య సత్యవతా పాణిం గ్రాహయామాస సావిత్ర్యప్య పరమివ దైవతం భర్తారం పరిచరన్తీ నారదోక్త పతిమరణదివసం సన్నిహితమేవావగత్య త్రిరాత్రం వ్రతమకరోత్. ప్రాప్తే చ తస్మిన్దినే విధివదగ్నిం ప్రజ్వాల్య హుత్వా చాహుతీః శ్వశురౌ బ్రాహ్మణాంశ్చ ప్రణమ్య తేభ్య ఆశిషం ప్రగృహ్య సమిదాహరణాయ వనం గచ్ఛంతం భర్తార మనువవ్రాజ.సత్యవానపి కాష్ఠానయన జనిత శిరోవేదనయా తస్యా ఉత్సంగే సుష్వాప. తతస్సత్యవతః పార్శ్వే పాశహస్తం యమమవలోక్య కిమాగమనకృత్యం? కింనిమిత్తం వా దూతాన్నైషితవాన్నా సీ? తి సావిత్ర్యా పృష్టో యమః, త్వమపి పతివ్రతానామగ్రగణ్యేతి బ్రవీమి. ధర్మ సంయుక్త స్సత్య వానస్యై ర్నేతుమశక్య ఇతి స్వయమేవాగతోఽ స్మీత్యవదత్, శ్లో|| తతస్సత్యవతః కాయాత్పాశబద్ధం వశం గతం|| అంగుష్ఠ మాత్రం పురుషం నిశ్చకర్ష యమో బలాత్|| అథ సత్యవంత మాదాయ దక్షిణాం దిశమభివ్రజంతం యమమనుసరన్తీ సావిత్రీ నివర్తయేతి తేనోక్తా తమాహ. శ్లో|| యత్ర వై నీయతే భర్తా స్వయం వాఽయత్ర గచ్ఛతి. మయాఽపి తత్ర గంతవ్యమేష ధర్మస్సనాతనః|| ఇతి. వరం వృణీ ష్వేహ వినాస్య జీవితం దదామి తే సర్వమనిందితే వరం |ఇతి యమేన పృష్టా సావిత్రీ ||వినష్ట చక్షుశ్శ్వశురో మమాశ్రమే తవ కృపాతోద్య సునేత్ర వాన్స్యాత్ || ఇతి పృష్టస్సోఽపి తథా స్త్విత్యుక్త్వా పునః వరం వృణీష్వేత్యవదత్. పునః రాజ్యం సా వవ్రే. తదపి దత్తవాన్. పునః వరం వృణీష్వేత్యుక్తా

సత్యవానయం జీవతు. న భర్తృహీనా నివసామి జీవితు మిత్యుక్తే యమ అహ. ఏష భద్రే! మయా ముక్తో భర్తా తే కులనందిని,

అరోగః ప్రవనీయశ్చ సిద్ధార్థశ్చ భవిష్యతి.
త్వయి పుత్రశతం చైవ సత్యవాన్ జనయిష్యతి,
భ్రాతరస్తే భవిష్యన్తి క్షత్రియా స్త్రిదశోపమాః.
నివర్తయిత్వా సావిత్రీం స్వమేవ భవనం యయౌ.

సత్యవానుత్థితః. తతస్సావిత్రీ సత్యవన్త మాదాయ స్వాశ్రమం గతా. తతస్సార్వా కృతయో ఽ రాతివర్గం సంహృత్య సప్రజాస్సమాగత్య రాజ్యం పాలయేతి ద్యుమత్సేనం వవ్రు. న తు సత్యవన్తం యౌవరాజ్యేఽభ్యషించత్. తతః కాలేన మహతా పుత్ర శతం జజ్ఞే. సోదర శతం చ బభూవ. ఏవమాత్మా పితా మాతా శ్వశ్రూశ్వశుర ఏవ చ. భర్తుః కులం చ సావిత్ర్యా సర్వం కృచ్ఛ్రాత్స ముద్ధృతమ్. ఇతి సావిత్ర్యుపాఖ్యానమ్.

*సావిత్రి తన భర్తను, నత్తమామలను, దల్లిదండ్రులను తన పాతివ్రత్యమహిమచే నుద్ధరించిన దగుటచే నెల్ల పతివ్రతలయందు నీమె మిన్నయైనది. కావుననే యితర పతివ్రత లెందరున్నను సావిత్రినే యిచ్చట దృష్టాంతముగా గైకొనుట యైనది. భారతమం దీమె చరిత్ర మిట్లు చెప్పఁబడినది. మద్రదేశాధిపతి సంతానము కొఱకై సావిత్రీ దేవతను సేవించి యాదేవి యనుగ్రహమువలన నొక పుత్రికను కనెను. ఆమెకు సావిత్రి యని నామకరణము చేసెను. క్రమముగా నామె వృద్ధిచెందెను. ఆమెకుఁ దగిన వరుఁడెచ్చట నైనఁగలఁడా యని యారాజు చింతించి తుదకుఁ దన కూతురగు సావిత్రినే "నీకు నచ్చిన మగని వెదకి కొనుము" అని చెప్పెను. ఆమెయు వృద్ధులగు మంత్రిశేఖరులు తోడు రాగా బంగారపు రథము నెక్కి యఱిగి పట్టణములను, ఉద్యానవనములను, మహారణ్యములను, ఆశ్రమ భూములను, వెదకి తిరిగి వచ్చి, నారదమునీశ్వరునితోడ వినోదించుచుఁ గొలువు దీర్చియున్న తన తండ్రిని సమీపించి వినయము తోడ నిట్లనియెను. "జనకా ! సాళ్వదేశాధీశ్వరుఁడగు ద్యుమత్సేనుడను రాజొక్కఁడు కలఁడు.అతఁడు కాలగతిచే శత్రువులచే నోడి రాజ్యమును విడి తన దారాపుత్రాదులతో నరణ్యమున కేగి యట తపస్సు చేసికొనుచుండెను. కాలగతిచే నాతఁ డంధుఁడుగూడ నయ్యెను.

ఎల్లవిద్యల యందును గుశలుఁడును జూపుచేతనే సంతసమును గలుగఁజేయు వాడు నగు నాద్యుమత్సేనుని పుత్రుడగు సత్యవంతుఁడను వానిని నాకు ఁదగిన వానినిగా నెంచి మనస్సాక్షిగా వరించితిని. "అని చెప్పెను.

ఆ మాట విని నారదుఁడిట్లు పలికెను. "అతఁడు సకల సద్గుణ పరిపూర్ణుఁడే గాని యతనికి నొక సంవత్సరము మాత్రమే యాయుష్యమున్నది. ఆ దోషమొకటియే యతనికి కలదు. "అని (పలుకగా)

అంతట సావిత్రి తండ్రి పుత్రికతో మఱియొక వరుని గోరు కొమ్మని చెప్పెను. అప్పుడు సావిత్రి యిట్లనియెను. అతఁడు దీర్ఘాయుష్కుఁడైనను, అల్పాయుష్కుఁడైనను, గుణవంతుడైనను, కాకపోయినను సరియే. ఒక మారు మనస్సాక్షిగా వరించిన భర్తను విడిచి నేనన్యుని వరింపఁజాలను (అని తండ్రితో సావిత్రి పలికెను).

అటు పిమ్మట రాజు తన కూతురి నిశ్చయమును మరల్పఁజాలక సత్యవంతునకు సావిత్రి నిచ్చి వివాహము చేసెను.సావిత్రియు రెండవ దైవము వలె తన భర్తను సేవించుచు, నారదుఁడు చెప్పిన తన భర్తయొక్క మరణదినము సమీపించెనని తెలిసికొని మూఁడు రాత్రులు వ్రతమాచరించెను. భర్తయొక్క మరణదినమున నగ్నియందు హోమము చేసి యత్తమామలకును, బ్రాహ్మణులకును నమస్కరించి వారల యాశీస్సులను గైకొని, సమిధలు తెచ్చుటకై వనమున కరుగు చున్న భర్త ననుసరించి వెడలెను. సత్యవంతుడును సమిధలను గొట్టుట వల్ల కలిగిన తలనొప్పిచే సావిత్రి యంకమున శయనించి నిద్రఁజెందెను.

పిమ్మట సత్యవంతుని సమీపమున యమదండమును ధరించి నిలిచియున్న యముని సావిత్రి జూచి, నీరాకకుఁ గారణ మేమి? దూతలనుఁ బంపక నీవే స్వయముగ నేల వచ్చితివి? అని సావిత్రి యముని బ్రశ్నించెను. అప్పుడు యముఁడు "నీవు పతివ్రతలలో పూజ్యురాలవు గాన ధార్మికుఁడైన సత్యవంతుని గొంపోవ నన్యులకు శక్యము కాదని నేనే స్వయముగ వచ్చితిని" అని పలికి సత్యవంతుని శరీరమునుండి యంగుష్ఠ మాత్రము పరిమాణముగల జీవుని తన యమపాశముచేత బంధించి బలాత్కారముగ పెకలించుకొని దక్షిణదిక్కును బట్టి యఱుగుచుండెను. సావిత్రియు నాతని వెంబడించెను. యముడు నివారించెను. భర్త యెటకుఁగొంపోబడునో యెటకాతఁడరుగునో, యచ్చట కఱుగుట పతివ్రతయగు స్త్రీ కి ధర్మముగాన నేనును నాభర్తను వెంబడించి వచ్చుచున్నాను- అని సావిత్రి పలికెను. ఓ పవిత్రురాలా! నీ భర్త జీవమును గాక యెద్దియేని వరము నిచ్చెదను గోరుకొమ్మని యముడు పలుకగా, అశ్రమమున గ్రుడ్డి వాడైయున్న నామామ గారికి నేత్రములు వచ్చునటుల వరమిమ్మని సావిత్రి కోరగా నవ్విధముగ యముడు వరమిచ్చెను. ఇంకను సావిత్రి తనను వెంబడింప మఱియొక వరమును కోరికొనుమని సావిత్రితో యముడు చెప్పెను. మఱియు, వెంబడించుచున్న సావిత్రికి క్రమమున నామె మామగారికి రాజ్య ప్రాప్తియు కలుగునట్లు వరమిచ్చి తుదకు భర్త లేకున్న నేను జీవింప లేనని వాపోవుచున్న యామెకు సత్యవంతుని జీవమును గూడ నిచ్చెను.

మఱియు నిట్లనియెను. ఓ భద్రురాలా! నీ భర్త బ్రతుకుటయే కాక యారోగ్యవంతుఁడును స్తోత్రార్హుడును నై నీ యందు నూర్గురు పుత్రులను గూడ పొందగలడు- అని యాశీర్వదించి యముఁడంతర్ధాన మయ్యెను. సావిత్రియు భర్తయొద్దకు వచ్చినంతలో నతడు మేల్కొన నాతనితో తన యాశ్రమమున కేగెను. తరువాత సాళ్వదేశపు రాజు మంత్రులు శత్రువులను బంపి ప్రజల తోడ వచ్చి రాజ్యము పాలింపు మని సత్యవంతుని తండ్రియగు ద్యుమత్సేనుని కోరిరి. ద్యుమత్సేనుఁడును రాజ్యమేలుచు సత్యవంతుని యువరాజుగ జేసెను. అతఁడును తరువాత నూర్వురు పుత్రులను గాంచెను. సావిత్రికి నూర్వురు సోదరులును లభించిరి. ఈ విధముగా తనను, నత్తమామలను, తల్లితండ్రులను, భర్తకులమును గూడ సావిత్రి తన పాతివ్రత్యమహిమచే నుద్ధరించెను. ఇది సావిత్రి చరితము.

శ్రీరామానుపమాన సౌభగఖనిం త్వాఽపశ్యతీ చక్షుషీ,
త్వన్మాధుర్య వచోఽప్యశ్రుణ్వదమలం శ్రోత్రద్వయం భోవిభో!
జిహ్వాఽసంస్తవ కారిణీ తవ పదాంభోజేఽనమంతౌ శయౌ,
వ్యర్థా ఇత్యనుచింతినీ మనుదినం త్యక్త్వేహ మాం మా వ్రజ. 26

ఓ రామచంద్రా! లోకోత్తర సౌందర్యమునకు గనివగు నిన్ను చూడని నేత్రములను తేనెలొలుకు నీ ముద్దుపలుకులు వినని చెవులును, నీ గుణములను గీర్తించని నోరును; నీపాదములకు నమస్కరించని హస్తములును, వ్యర్థములని తలంచుచు నిన్నుఁ గొలుచు చుండిన నన్ను వీడుట న్యాయమా! (అని సీత రామునితోఁ బలికెను.)

పత్రం మూలం ఫలం యత్త్వమల్పం వా యది వా బహు,
దాస్యసి స్వయమాహృత్య తన్మేఽమృతరసోపమమ్. 27

ఓ నాథా! నీవు స్వయముగ తెచ్చి యిచ్చిన పత్రమైనను, కందమూల మైనను, ఫలమైనను నా కది యమృతముతోడ సమమైనది యని భావించెదను.

*ఇత్యుక్త్వా రామపాదాబ్జతలే తు పతితాం పునః,
విలపంతీం రాఘవస్తాం సముత్థాప్య త్వసాంత్వయత్. 28

* ఇట్లు పలికి తన పాదపద్మములందు వ్రాలి దుఃఖించుచున్న సీతను రాముఁడు చేతులతో లేవనెత్తి యోదార్చెను.

---

* అత్ర కిం-- త్వా మన్యత ఇత్యాదినా బహుధా ఆక్షిప్తో ఽపి రామభద్రః అసాంత్వయదిత్యనేన సాంత్వవచనమేవోక్తవానిత్యవగమ్యతే. "విసృజ్య బాష్పం పరిసాంత్వ్య చాసకృత్ సలక్షణం రాఘువవంశవర్ధనః "ఇత్యాది ప్రకారేణ అధిక్షిప్తవంతం లక్ష్మణం ప్రత్యపి సాంత్వ వచనమేవోక్తవానితి గమ్యతే. నను మాత్రధిక్షేప సహనం న్యాయ్యమపి సీతా లక్ష్మణయోస్తు శిక్షణీయత్వేన తత్కృతాధిక్షేప సహనం న యుక్తమితి చేన్న "మాతాపితృభ్యాం చ తథా భ్రాత్రాపుత్రేణ భార్యయా, దుహిత్రా దాసవర్గేణ వివాదం సమాచరే" దితి మనుస్మృతి పర్యాలోచనయా సీతాలక్ష్మణ విషయేఽపి సహన మేవ న్యాయ్యమితి ప్రతీయతే. అత ఏవ "న తితిక్షాసమమస్తి సాధన "మిత్యభియుక్తో క్తిరితి జ్ఞేయం.

* "జనకుడు నిన్ను స్త్రీనిగ తలంచునేమో" యను మొదలగు వాక్యములచేత సీత రాముని నాక్షేపించినను "ఓ దార్చెను" అనుటచే రాముడు సీతతో నోదార్పు వచనములనే పలికెనని తోచుచున్నది.

ఇట్లే "రఘువంశవర్ధనుఁడగు నా రాముఁడు లక్ష్మణుని నోదార్చెను. "ఇది మొదలగు వాక్యములచే రాముఁడు తన నాక్షేపించుచున్న లక్ష్మణుని గూర్చిగూడ నోదార్పు మాటలనే పలికినాడని తోచుచున్నది. తల్లి తన నాక్షేపించినను, సహించుట న్యాయమైన నగుగాక

న దేవి తవ దుఃఖేన స్వర్గమప్యభిరోచయే.
తవ సర్వమభిప్రాయ మవిజ్ఞాయ శుభాననే,
వాసం న రోచయేఽరణ్యే శక్తిమానపి రక్షణే.
బ్రాహ్మణేభ్యశ్చ రత్నాని భిక్షుకేభ్యశ్చ భోజనమ్,
దత్వా ప్రియే ప్రయాణాయ సంసిద్ధాభవ మాచిరమ్.
*ఏవం శ్రుత్వా తు సంవాదం లక్ష్మణః పూర్వమాగతః,
బాష్పపర్యాకులముఖః శోకం సోఢు మశక్నువన్. 29-31½

ఓ దేవీ ! నీవు దుఃఖించుచుండ, స్వర్గ పదవి లభించినను నేనిష్టపడను. నిన్ను రక్షింప శక్తుఁడనయ్యు నీ యభిప్రాయమునుఁ దెలిసి కొనకుండ నిన్ను తీసికొని వెళ్ళుట కిష్టము లేక యిట్లు మాట్లాడితిని. నీవూరడిల్లుము. బ్రాహ్మణులను దానముల చేతను, భిక్షకులను భోజనముల చేతను దృప్తిపరచి వెంటనే వనగమనమునకు బయనమై సిద్ధముగ నుండుము. (అని రాముఁడు సీతతోఁజెప్పెను.)

*అచ్చటికి బూర్వమే వచ్చియున్న లక్ష్మణుఁడు సీతను రాముడతి కష్టముచే వనవాసమున కంగీకరించుటను జూచి శోకముచేఁ గన్నీరు గార్వజొచ్చెను.

శిక్షణీయులగు సీతాలక్ష్మణు లాక్షేపించినను సహించియుండుట న్యాయ మగునా? యని యాశంక కలుగును. అందునకు సమాధానము చెప్పబడుచున్నది. "తల్లి దండ్రులతోడను, అన్నదమ్ముల తోడను, దారాపుత్రుల తోడను, కూతురు తోడను, సేవకుల తోడను, పణ్డితుఁడు వివాదము చేయుట తగదు-అనెడి మనుస్మృతి వాక్యము,వాలోచింపగా రాముఁడు సీతాలక్ష్మణులతో వివాదమాడక సహించుట న్యాయమని తోచుచున్నది. కావుననే "ఓర్పునకు సమానమైన సాధనము మఱియొకటి లేదను ధర్మమును లోకమునకు బోధించుటకే రాముడట్లు సహించెనని యెరుగనగును.

*(శోకం) అర్ధ శరీర భూతాయాస్సీతాయా అపి వనగమనం కృచ్ఛ్రాదంగీకృతం, మమ తు కథం సంభవిష్యతీతి విరహజం శోకం (పూర్వమాగతః) సీతారామ సంవాద ప్రవృత్తేః పూర్వమేవాగతో లక్ష్మణ ఇతి భావః.

*అచ్చట లక్ష్మణునకు శోక మెందుల కనఁగా నర్ధశరీరిణి యగు సీతయే తనతో వచ్చెదనన్న నెంతో కష్టము మీఁద గాని యొప్పుకొనని రాముడు తన వనవాసగమనము నంగీకరించునో లేదో యని శోకమని తెలియనగును. పూర్వమే వచ్చియున్న లక్ష్మణుఁడు; అనుటచే గౌసల్యా గృహమునుండి సీతారాముల సంవాదమునకుఁ బూర్వమే రామునితో గూడ వచ్చియున్న లక్ష్మణుఁడని యర్థము.

* సభ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః,
సీతామువాచాతియశా రాఘవం చ మహావ్రతమ్. 32½

* కీర్తిమంతుఁడగు నారఘునందనుఁడు (లక్ష్మణుడు) తన వనవాసము నకై మొదట సీతను ప్రార్థించి పిమ్మట దన భ్రాత (అన్న) యగు రామచంద్రుని పాదములను గట్టిగఁ బట్టుకొని మహావ్రతుఁడగు రామునితో నిట్లు పలికెను.

విశేషార్థము

*సభ్రాతురితి (సః) కైంకర్యార్థ మేవ పరమపదా దవతీర్ణః బాల్యాత్ప్రభృతి సర్వదాఽవిశేషేణ సితః (భ్రాతుః) లక్ష్మణానువర్తన మంగీకృత్య తద్వారా తద్భరణశీలస్య, యద్వా (భ్రాతుః) సర్వవిధబంధోః (చరణౌ) హస్తే గృహీత్వా ప్రార్థనాయామంగీకారో భవతి న భవతి వా. పాదగ్రహణే త్వవశ్యమంగీకార ఇతి. (గాఢం) దృఢం ఇష్టప్రాప్త్యనిష్ట నివారణయో రవశ్య సాధనత్వేన స్వీకారదార్ఢ్యం (నిపీడ్య) స్వీకృత్య (రఘునందనః) జ్యేష్ఠానువర్తినాం రఘుకులజానా మానంద జనకః, యద్వా, రఘువంశ పవిత్ర కరః, (అతియశా) నిత్యయశాః జ్యేష్ఠానువృత్తి జన్యనిత్యయశాః (మహావ్రతం) శరణాగతరక్షణైక వ్రతం, (రాఘవం) శరణాగత రక్షణ ధర్మః కులక్రమాగత ఇతి (సీతాం చ) పురుషకారవరణ ద్యోతనాయేదం (ఉవాచ) వినయేనోక్తవానితి. అత్ర సీతాం రాఘవం చోవాచేత్యస్య సీతాం ప్రార్థయన్ రాఘవమువాచేత్యర్థః. సీతాం ప్రార్థయన్నిత్యనేన స్వాభిమతప్రాప్తౌ సీతా ప్రార్థనాం వినా నహ్యన్యోఽమోఘోపాయ ఇతి మత్వా సీతాం పురుషకార త్వేన ప్రార్థిత వానితి వ్యజ్యతే. అనేన సాంగశరణా గతిఇతి ర్వ్యజ్యతే.

* ఆ రఘునందనుఁడు అనుటచే - రాముని సేవించుటకై వైకుంఠమునుండి యవతరించిన వాఁడనియు, బాల్యమునుండియు నెల్లప్పుడును రాముని విడువనివాఁడనియు నర్థము వ్యంగ్యమగుచున్నది. భ్రాత అనుటచే లక్ష్మణుని సేవ నంగీకరించియతనిని రక్షించు స్వభావము గల రాముని యొక్క యని యర్థము. లేక భ్రాత యనుటచే అన్నివిధములను బంధువగు రాముని యొక్క యని యర్థము.

పాదములను బట్టుకొని యనుటచే చేతులు పట్టుకొని ప్రార్థించినఁ దన నంగీకరించక పోవచ్చుననియు పాదములను పట్టుకొని ప్రార్థించిన నవశ్యముగ (తప్పక) నంగీకరించునను భావముతోఁ బాదములను బట్టుకొని యని చెప్పఁబడెను.

గట్టిగ అనుటచే ఇష్ట ప్రాప్తియు ననిష్టనివారణము గూడ తప్పని సరిగ సాధించుటకై గట్టిగ పట్టుకొనుట యని యర్థము.

పట్టుకొని యనుటచే స్వీకరించి యని యర్థము.

రఘునందనుడు అనుటచే జ్యేష్ఠననుసరించు స్వభావము గల రఘువంశసంభూతులకు నెల్ల నానందమును గూర్చువాఁడని యర్థము. లేక రఘునందనుడు అనుటచే రఘువంశమును బవిత్ర మొనరించువాడని విశేషార్థము.

కీర్తిమంతుడు అనుటచే స్థిరమైన యశస్సు కలవాఁడని యర్థము (అనగా అన్న ననుసరించుట వలన గల్గిన ధ్రువమయిన యశస్సు కలవాడని విశేషార్థము) మహావ్రతుఁడు అనుటచే - శరణు పొందిన వారిని రక్షించుట యను ముఖ్యమగు గొప్పవ్రతము కలవాడని వ్యంగ్య మగుచున్నది.

రాఘవుఁడు అనుటచే శరణాగతులను రక్షించుట యను ధర్మము వంశపరంపరచే బొందిన రాముఁడని విశేషము వ్యంగ్యమగును.

సీతను ప్రార్థించి యనుటచేత నభిమత సిద్ధికి సీతను ప్రార్థించుటకంటె నితరమైన యమోఘమైన యుపాయము వేఱులేదని తలచి సీతను పురుషకారముగ ప్రార్థించెను.

*భవాంస్తు సహ వైదేహ్యా గిరిసానుషు రంస్యతే,
అహం సర్వం కరిష్యామి జాగ్రతస్స్వపతశ్చ తే. 32½

*అన్నా ! నీవు సీతతో గూడ కొండచరియల యందు విహరించుచుండ రాత్రింబవళ్లు (అనగా నీవు నిద్రించునప్పుడును, మేలుకొని యున్నప్పుడును) సమస్తమైన కైంకర్యములను నీకు నేను చేయగలను.

---

*భవాం స్త్వితి (భవాంస్తు) కైంకర్యైక ప్రయోజనతయా ఉత్పన్నో ఽహం పూర్ణత్వేన మత్కైంకర్య నిరపేక్షో ఽప్యస్మదనుగ్రహార్థం కైంకర్యం స్వీకురుష్వ. కిం తు సీతయా సహిత స్త్వైవ కైంకర్యం కరోమి. (గిరిసానుషు రంస్యతే) న కేవలం పర్ణ శాలాయామేవ జలక్రీడాది సర్వక్రీడాస్థానేషు కైంకర్యం కరోమి (అహం)

తత్తదవస్థోచితసర్వవిధ కైంకర్యైక స్వరూపకధర్మః (సర్వం కరిష్యామి) సర్వవిధ కైంకర్యం కరిష్యామి (జాగ్రత స్స్వపతశ్చ తే) జాగ్రదవస్థాయాం దంతధావన కాష్ఠమారభ్య శయ్యాతల్పనిర్మాణ పర్యన్తం స్వపతః రాత్రౌ దుష్టజంతుభ్యః రాక్షసేభ్యశ్చానిష్ట నివర్తనేన ప్రభాత పర్యన్తం.

*'నీవు' అనుటచే నేను నీకు కైంకర్యము చేయుటకు మాత్రమే భూమియందవతరించితిని. నీవు పరిపూర్ణుడవు గాన నేను చేయు కైంకర్యము నపేక్షింపకున్నను నన్ననుగ్రహించుటకైన నా కైంకర్యము (సేవ) నంగీకరింపుము. 'సీతతో గూడ' ననుటచే సీతాసహితుడవైన నీకు కైంకర్యము చేయుదునని విశేషము. 'కొండచరియలందు విహరించుచుండ' అనుటచే, కేవలము పర్ణశాలలయందు విహరించు నప్పుడే కాక సమస్త క్రీడాస్థానములయందును కైంకర్యము చేయఁగలనని విశేషము. 'నేను' అనుటచే ఆయా దాస్యముల నెల్లఁ దగిన విధంబున నెఱింగి కైంకర్యము చేయగలవాడను అని విశేషము. లేక 'నేను' అనుటచే ఆయా యవస్థలయం దుచితములగు సర్వ కైంకర్యముల యొక్కయు ముఖ్య స్వరూపము నేను నిరూపించు వాఁడనని. 'సమస్తమైన కైంకర్యములు' అనుటచే సర్వవిధ కైంకర్యమును పూర్ణముగానని విశేషము. 'నిద్రించు నప్పుడును' అనుటచే 'రాత్రియందు' రాక్షసుల వల్లను పిశాచముల వల్లను గలిగెడి యనిష్టములను నివారించుట మొదలగు సేవచేతను తెల్లవారు వరకును, 'మేలుకొనునప్పుడును' అనుటచే 'పగటియందు' మొగము పుల్లలందించుట మొదలు శయ్య నిర్మించు పర్యంతమును సేవించగలనని విశేషము.

***యది గంతుం కృతా బుద్ధిర్వనం మృగగజాయుతమ్,**
అహం త్వానుగమిష్యామి వనమగ్రే ధనుర్ధరః. 34½

అన్నా! రామచంద్రా! సింహవ్యాఘ్రగజాదులతో గూడియుండెడి వనమున కేగుటకు నీవు నిశ్చయము చేసికొనిన యెడల ధనుర్ధరుఁడనై నేను కూడ నిన్ను ననుసరించి వనమునకు వచ్చెదను. (ధనువును ధరించుటకు కారణము వనములో సింహవ్యాఘ్రాదు లున్నందున నని యెరుగ వలయును).

---

*యది గంతుమితి :- నను "జ్యేష్ఠభ్రాతా పితృసమః మృతే పితరి" ఇత్యాది స్మృతి పర్యాలోకనయా, పిత్రనంతర మేవ జ్యేష్ఠభ్రాత్రనుసరణస్య కర్తవ్యత్వావగమేన తద్విరుద్ధ తయా విద్యమాన ఏవ పితర లక్ష్మణేన జ్యేష్ఠ భ్రాత్రనుసరణం కథం కృతం? అపి చ, "తస్యాం శుశ్రూషానిత్యా పతితా యామపి"త్యాపస్తంబవచనేన మాతృశుశ్రూషణస్యాప్యవశ్యకర్తవ్యత్వేన" తత్కిమర్థం న కృతమితి చేన్న, "రామం శుశ్రూషతా భక్త్యా ప్రాప్తం ధర్మఫలం త్వయా" ఇతి యుద్ధ కాండస్థదశరథ వచనేన, "వ్యసనీ వా సమలద్ధో వా గతిరేష తవానఘ. ఇతి సుమిత్రా వచనేన చ మాతా పిత్రో స్సమ్మతత్వేన జ్యేష్ఠానువర్తనం యుక్తమేవ."

* "తండ్రి మృతి పొందిన పిమ్మట జ్యేష్ఠ భ్రాత (అన్నగారు) తండ్రితో సమానుఁడను స్మృతి వచనము నాలోచింపగాఁదండ్రి యనంతరమే జ్యేష్ఠభ్రాత ననుసరించుట కర్తవ్యమని తెలియుటచేఁ దద్విరుద్ధముగాఁదండ్రియుండగా లక్ష్మణుఁడు జ్యేష్ఠభ్రాత ననుసరించి యెటుల వెడలుచుండెననియు, ఇదియునుం గాక "పతితురాలైనను దల్లిని కుమారుఁడు తప్పక శుశ్రూష చేయవలయు" ననెడు నాపస్తంబవచనముచే మాతృశుశ్రూష నెట్లు చేయకుండ వెడలుచుండె ననియు నాశంక కలుగుచున్నది. కాని, "రాముని శుశ్రూషచేయుటవలన నీకు ధర్మఫలము ప్రాప్తించినదని"రావణ సంహారానంతరమున దేవతలతో గూడ నాకసమున విమానమందుండి దశరథుడు లక్ష్మణుని కొనియాడినట్లు యుద్ధకాండలో చెప్పియుండుట చేతను "ఓ లక్ష్మణా!రాముడు కష్టములో నుండినను, సుఖములో నున్నను నీ కతఁడే గతి" యని ముందు చెప్పునట్టి సుమిత్రావచనము చేతను లక్ష్మణుఁడు రాము ననుసరించుట మాతా పితరులకు సమ్మత మగుటచే యుక్తమనియే తోచుచున్నది.

* న దేవలోకాక్రమణం నామరత్వ మహం వృణే,
ఐశ్వర్యం చాపి లోకానాం కామయే న త్వయా వినా. 35½

* ఓ రామా! నిన్ను విడిచి స్వర్గాధిపత్యము కాని, మోక్షము కాని, త్రిలోకాధిపత్యము (బ్రహ్మత్వము) గాని నాకు సమ్మతము కాదు.

తచ్ఛ్రుత్వా రాఘవః ప్రాహ సౌమిత్రిం సాంత్వయన్వచః.
మయాద్య సహ సౌమిత్రే! త్వయి గచ్ఛతి తద్వనమ్,
కో భరిష్యతి కౌసల్యాం సుమిత్రాం వా యశస్వినీమ్. 36½

ఆ మాటలు విని రాముఁడు లక్ష్మణుని నోదార్చుచు నిట్లు పలికెను. ఓ తమ్ముఁడా! నీవు నాతోడ నిప్పుడు వనమునకు వచ్చిన యెడల నీతల్లి యగు సుమిత్రను గాని, నా తల్లియగుఁ గౌసల్యను గాని, యెవ్వరు పోషించెదరు?

తచ్ఛ్రుత్వా రాఘవం ప్రాహ సౌమిత్రిః ప్రాంజలి స్తదా,
కౌసల్యా బిభృయాదార్యా సహస్రమపి మద్విధాన్.
యస్యాస్సహస్రం గ్రామాణాం సంప్రాప్తముపజీవనమ్,
తదాత్మభరణే చైవ మమ మాతుస్తథైవ చ,
పర్యాప్తా మద్విధానాంచ భరణాయ యశస్వినీ. 37-39½

---

*అనేన ఇతరైరపి కనిష్ఠైః ప్రాప్త స్వర్గాదిసుఖ పరిత్యాగ పూర్వక మత్క్లేశ మనుభూయాపి "పితృసమో జ్యేష్ఠో భ్రాతాఽనువర్తనీయ ఇతి ధర్మస్సూచితః తథా చ మనుః "పితేవ పాలయేత్ పుత్రాన్ జ్యేష్ఠో భ్రాతా యవీయసః . పుత్రవ చ్చాపి వర్తేత జ్యేష్ఠే భ్రాతరి ధర్మవిదితి. భారతేఽపి మహాప్రస్థానే - కనిష్ఠ కృతం జ్యేష్ఠానువర్తనం శ్రూయతే - "యుధిష్ఠిరో యయావగ్రే భీమస్తు తదనంతరం" ఇత్యాది.

*లోకములో నితర కనిష్ఠ సోదరులును తమకు లభ్యమగుచున్న స్వర్గము మొదలగు సుఖము లనేవి లక్ష్యపెట్టక యెంతటి క్లేశమైన ననుభవించి "జ్యేష్ఠ భ్రాత తండ్రితో సమానుడు "కావున నతనిని నిత్యము సేవింపవలయుననెడి ధర్మముపై లక్ష్మణవాక్యముచే సూచింపఁబడినది. ఇట్లే మనువుగూడ చెప్పెను. (ఏమన) "తండ్రి పుత్రులను రక్షించినట్లు జ్యేష్ఠభ్రాత తన చిన్నతమ్ములను రక్షింప వలయును. పుత్రులు తండ్రిని గౌరవించినట్లు తమ్ములు గూడ జ్యేష్ఠ భ్రాతను బూజింప వలయును" అని. భారతమందు మహాప్రస్థానమున గూడ కనిష్ఠుడు (చిన్న తమ్ముడు) జ్యేష్ఠుని (అన్నగారిని) ననుసరించినట్లు చెప్పబడినది. ధర్మరాజు ముందేగుచుండ నతని ననుసరించి భీము డరిగెను. అతని ననుసరించి యర్జునుడు నిటులనే యథాక్రమముగ నరిగిరి యని.

అది విని లక్ష్మణుఁడు సంజలి బద్ధుఁడై యిట్లనియెను. రామా! నీతల్లి యగు గౌసల్య నావంటి వారల వేయిమంది నేని భరించగలదు. ఆమె వలన వేయి గ్రామములనే యితరులు పొందఁ గల్గిరి కావున నీతల్లిని, తననే గాక నాతల్లిని నా వంటి వారల నెందరైనను బోషింపఁగలదు.

*కురుష్వ మామనుచరం వైధర్మ్యం నేహ విద్యతే,
కృతార్థోఽహం భవిష్యామి తవ చార్థః ప్రకల్పతే. 40

నన్ను నీ సేవకునిగాఁ జేసికొమ్ము. ఇం దధర్మమేమియును లేదు. ఇందువలన నేనును గృతార్థుఁ డనగుదును. నీకును నావలనఁగొంత ప్రయోజనము సిద్ధించఁ గలదు.

శ్రుత్వా తద్వచనం. ప్రీత స్సౌమిత్రిం ప్రాహ రాఘవః,
వ్రజా పృచ్ఛస్వ సౌమిత్రే! సర్వమేవ సుహృజ్జనమ్,
అభేద్యే కవచే దివ్యే తూణీ చాక్షయసాయకౌ,
ఆదిత్యవిమలౌ చోభౌ ఖడ్గౌ హేమపరిష్కృతౌ,
ఆచార్యస్య గృహేత్త్వం తు గృహిత్వా క్షిప్రమావ్రజ. 41-42½

రాముఁ డామాటను విని సంతోషముతో లక్ష్మణున కిట్లనియెను. లక్ష్మణా! అట్లైనా, నీవిప్పుడే వెడలి స్నేహితుల నెల్లరను సెలవడిగి మనకు దేవతలు బ్రసాదింపఁగా, బూజార్థమై వసిష్ఠుని గృహము నందుంచిన యక్షయ తూణీరములను నమోఘములగు గవచములను సూర్యకాంతి సదృశములైన బంగరు ఖడ్గముల నాచార్యులగు వసిష్ఠుని యింటికరిగి శీఘ్రముగ తీసుకొనిరమ్ము.

---

* కురుష్వేతి ॥వైధర్మ్యం నేహ విద్యతే - ఇత్యనేన ఆవయోస్సేవ్య సేవకభావస్స్వనివార్య ఇతి వ్యజ్యతే "కృతార్థోఽహం భవిష్యామి "త్యనేన సేవ్యత్వ స్వరూపానుగుణకైంకర్య లాభాత్ లబ్ధస్వరూప ఇతి విశేషః. "తవ చార్థః" ఇత్యనేన అస్మద్రక్షణ రూపఫలం చ సిద్ధ్యతీతి, యద్వా, కందమూల ఫలాద్యానయన రూప ప్రయోజనం సిద్ధ్యతీతి, యద్వా ఇంద్రజిద్వధకాలే మత్తః ప్రయోజనం తవ సిద్ధ్యతీతి వా.

'ఇందధర్మమేమియు లేదు' అనుటచే మన కిద్దరకును సేవ్య సేవక భావ ధర్మ రాహిత్య మేమియు లేదని తాత్పర్యము. 'కృతార్థుఁడనగుదును.' అనుటచే నీకు సేవ చేయుటయను కైంకర్యము నాకు లభించుట వలన నేను గృతార్థుఁడ నగుదునని విశేషార్థము, 'నీకును గొంత ప్రయోజనము సిద్ధింపఁ గలదు' అనుటచే నన్ను రక్షించుట రూపమైన ఫలము గూడ నీకు లభించఁగలదనియు, లేక వనములోఁ గందమూల ఫలాదులను దీసికొని నేను వచ్చుచుందును గాన నీకుఁ బ్రయోజనము కలదనియు లేక, ఇంద్రజిత్తును సంహరించవలసి వచ్చినప్పుడు నీకు నావలనఁబ్రయోజనము గలుగుననియు వ్యంగ్య మగుచున్నది.

*అహం ప్రదాతు మిచ్ఛామి యదిదం మామకం ధనమ్,
వసిష్ఠపుత్రమపరాన్బ్రాహ్మణానానయ త్వరమ్,
ఇత్యుక్తో ఒగాత్త్వరం తుష్టో సౌమిత్రిర్గురు మందిరమ్. 43-44

నాధనము నెల్ల బ్రాహ్మణులకు దానమీయ నపేక్షించుచుంటిని, కాన వెంటనే వసిష్ఠపుత్రుని నింక నితరులగు బ్రాహ్మణులను గూడఁ దోడ్కొని రమ్ము. (అని రామచంద్రమూర్తి లక్ష్మణునితో జెప్పెను)

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే నవమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
తొమ్మిదవ సర్గము సమాప్తము.

---

*అనేన జీవతి పితరి ద్రవ్యదానం రామేణ కృతమిత్యవగమ్యతే. "ఊర్ధ్వం పితుశ్చ మాతుశ్చ సమేత్య భ్రాతర స్తథా. భజేరన్పైతృకం రిక్థమనీశాస్తే హి జీవితః. ఇతి వచన పర్యాలోచనయా పితరి జీవతి పుత్రాణాం చరేష్వప్యస్వాతంత్ర్యావగమేన రామేణ ద్రవ్యదాన మనుపపన్నమితి చేన్న "పితృద్రవ్యావిరోధేనయద్ద్రవ్యం సముపార్జితం| మైత్రమౌద్వాహికం చైవ విభాజ్యం న హి సర్వధా"ఇతి యాజ్ఞవల్క్యవచనేన పూర్వోక్తధనేషు పూర్ణస్వాతంత్ర్యసంభవాత్. అతః శ్రీరామకృతం దానం యుక్తమేవ.

* ఈ వాక్యము చేత తండ్రి జీవించియుండఁగనే రాముఁడు ద్రవ్య దాన మొనర్చెనని తోచుచున్నది. "తల్లిదండ్రులు గతించిన వెనుక సోదరు లెల్ల తమ తల్లిదండ్రుల ద్రవ్యమును స్వీకరించ వలయును గాని, వారు బ్రతికి యున్నప్పుడు మాత్రము వారి ధనమందు పుత్రులకు స్వతంత్రత లేదు" అనువచనము నాలోచింపఁగా తండ్రి బ్రతికియుండఁగా పుత్రులకు చరాస్తులయందు గూడ స్వాతంత్ర్యములేదని తోచుటచే రాముఁడు ద్రవ్యదాన, మొనర్చుట యయుక్తము అనిన సమాధానము చెప్పబడుచున్నది. "పిత్రార్జిత ద్రవ్యమునకు విరోధము లేకుండ తాను సంపాదించుకొనిన ద్రవ్యమునందును వివాహాదుల వలన వచ్చిన ధనమునందును, తనకు లభించిన ద్రవ్యమునందు నెల్లప్పుడును పంచుకొనుట దగినది కాదు" అను యాజ్ఞవల్క్యవాక్యము నాలోచింప పై విధముగా లభ్యమైన ద్రవ్యము నందు స్వాతంత్ర్యము రామునకు కలదు గాన రాముడు ద్రవ్యము నిచ్చుట యుక్తమనియే తోచుచున్నవి.

దశమ స్సర్గః - పదవ సర్గ

1అథ గత్వా లక్ష్మణశ్చ గురుగేహే సుపూజితమ్,
చాప ఖడ్గాదికం సర్వం సమాదాయ గురోస్సుతమ్,
సుయజ్ఞం చ సమానీయ సమాగాద్రామ సన్నిధిమ్. 1½

తరువాత లక్ష్మణుఁడు వసిష్ఠుని యింటికరిగి యచ్చటఁ బూజా మందిరమునఁ గల ధనుస్సులు మొదలగు వాని నన్నింటిని దీసికొని గురుపుత్రుడగు సుయజ్ఞునిఁ దోడ్కొని రాముని సన్నిధి కరుదెంచెను.

సమాగతం వేదవిదం సుయజ్ఞం
సంపూజ్య తస్మై బహురత్న జాలం,
స్వీయాశ్చ భూషాస్సకలా వితీర్య
తమాహ రామః పరితుష్ట చేతాః. 2½

వేదవిదుఁడగు నా వసిష్ఠ పుత్రుని (సుయజ్ఞుని)రాముడు పూజించి యాగురుపుత్త్రున కనేక రత్నములను దన యెల్ల భూషణములను గూడ దాన మిచ్చి సంతోషముతో నిట్లనియెను.

హారం హేమమయాంగదాని రశనాం పర్యంకమగ్ర్యం సఖే,
నానారత్న విభూషితం సువిమలం కేయూరయుగ్మం తథా,
భార్యాయై తవ గచ్ఛతీ వనమియం సీతా దదాత్యద్య తే,
గత్వాంతస్తు సుయజ్ఞ సర్వమపి తద్గృహ్ణీష్వ సీతాశయాత్. 3½

ఓ సఖా! యీ సీత గూడ వనమునకు బ్రయాణ మయ్యెను. కానఁ దన హారమును, హేమమయములగు నాభరణములను, వడ్డాణమును శ్రేష్ఠమైన రత్నభూషితమగు పర్యంకమును నీ భార్యకు సమర్పించుచున్నది; గాన నంతఃపురమున కరిగి యామె చేతిమీదుగ నవి గూడఁ బరిగ్రహింపుము.

ఇత్యుక్తో గురుపుత్రోఽపి సీతానికటమాగతః,
వితీర్ణంసీతయా సర్వం తద్భూషాచయమాదదౌ. 4½

1.కవి.

అంత సుయజ్ఞుఁడును సీత యొద్దకేగి యామెచేఁ బూజితుఁడై యామె యిచ్చిన సమస్త భూషణముల నందుకొనెను.

ఏవం తదుభయావాప్తం వస్తుజాతం ప్రగృహ్య సః,
రామలక్ష్మణ సీతానాం ప్రయుయోజాశిషశ్శివాః. 5½

ఈ విధముగ సీతారాము లొసంగిన యాభరణాదులను బరిగ్రహించి సుయజ్ఞుఁడు వారలకును లక్ష్మణునకును నాశిస్సు లొసంగెను.

అథాఽఽహ రామః కోశం ధనమానీయతామితి,
తతోఽస్య ధనమాజహ్రుస్సర్వమేవోప జీవినః. 6½

అనంతరము రాముఁడు "నా ధనమెల్ల నిటకుఁ దెప్పింపుమని "కోశాధిపతి కాజ్ఞాపింప నాతఁడును సేవకులచే నాధనము నెల్ల తెప్పించి రాశిగ నచ్చట బోయించెను.

సరాశిస్సుమహాం స్తత్ర దర్శనీయో హ్యదృశ్యత,
తతస్స పురుషవ్యాఘ్ర స్తద్ధనం సహలక్ష్మణః,
*ద్విజేభ్యోఽనుచరేభ్యశ్చ కృపణేభ్యో హ్యదాపయత్, 7-8

గొప్పది యైన యా ధనరాశి, చూచు వారలకుఁ గన్నుల పండువై కన్పట్టెను. అప్పుడు రామలక్ష్మణు లిద్దరు నాధనము నెల్ల బ్రాహ్మణులకును, సేవకులకును, దీనులకును (కుంటి గ్రుడ్డి వాంద్రకు) బంచి పెట్టిరి. * (దానమిచ్చిరి)

ద్విజేభ్య ఇతి దానం నామ స్వార్థసమర్పణం "తస్మాద్దానం పరమం వదంతీ"తి శ్రుతిరపి సర్వేభ్యోఽపి దానస్య శ్రేష్ఠతాం వ్యనక్తి. కామక్రోధాదీనాం నరకద్వారత్వేన పరిగణితత్వాత్తేషు లోభగుణస్యాత్యన్తం పరమనీచత్వాచ్చ తాదృశలోభస్య విరోధిత్వేన దానస్య శ్రైష్ఠ్యం ప్రతిపాదితమ్ తత్త్రివిధం సాత్త్విక రాజసతామసభేదాత్. ఏక మాముష్మిక సాధనమ్ సాత్త్వికం దానం; ప్రతిఫలాపేక్షయా క్రియమాణం ద్వితీయం రాజసం; తృతీయం తామసం నరకహేతు. సర్వగుణేష్వపి దాతృత్వమేవ శ్లాఘ్యోగుణః. రామస్యైతాదృశ సాత్త్విక దానగుణవత్త్వాదేవ "కృతే యుగే బలిర్దాతా త్రేతాయాం రఘునందనః ద్వాపరే సూర్యపుత్రశ్చే"త్యద్యాపి రామచంద్రస్య దాతృత్వ ప్రసిద్ధి రభూత్. కేషాంచిద్దానకాలే దాన ఏవ దృష్టిర్న భవతి కిం తు ధనం గచ్ఛతీతి మననమేవ భవేత్. అత్ర అనాపృష్టేనాపి రామభద్రేణ పుష్కలం కృతం సాత్త్వికం దానమేవ సంశ్లాఘ్యమ్.

*దానమనఁగా తన సొత్తు నితరులకు సమర్పించుట. దానమును, ధర్మములందెల్ల నుత్తమముగా శ్రుతిగూడ చెప్పెను. కామము, క్రోధము మొదలగునవి నరకమునకు ద్వారములు.

అత్రాంతరే సమాగత్య త్రిజటోప్యాహ రాఘవమ్,
నిర్ధనో బహుపుత్రో ఽస్మి రాజపుత్ర మహాయశః,
ఉంఛవృత్తిర్వనే నిత్యం ప్రత్యుపేక్షస్వ మామితి. 9½

ఇంతలోఁ ద్రిజటుఁడను నాతడు రాముని సమీపించి, ఓరాజపుత్రా! నేను పిల్లలు కలవాఁడను, దరిద్రుడను, వనమునం దుంఛవృత్తితో బ్రదుకుచుంటిని, ఒక్కింత నన్ను 'గూడ ననుగ్రహించి పుణ్యముఁగట్టుకొమ్ము, అనియెను.

ప్రహసన్నథ రామోఽపి త్రిజటం ప్రాహ నిర్ధనమ్,
పరిక్షిపసి దండం త్వం యావద్గాస్తావదాప్నుషే. 10½

ఆ మాటలు విని రాముఁడు నవ్వి యతనితో నిట్లనియెను. ఓ బ్రాహ్మణోత్తమా! నీ చేతనున్న దండమును నీ వెంతవఱకు విసరఁగలవో యంతమేరకుఁ దగిన గోవుల నిత్తును.

ఇత్యుక్తస్స్వీయదండం తు చిక్షేప త్రిజటస్తదా,
స దండస్సరయూపారముత్తీర్య పతితో ఽభవత్. 11½

అనగా విని త్రిజటుఁడు తన చేతికఱ్ఱను గట్టిగ విసరివైచెను. ఆ కఱ్ఱయు సరయూనదికి నవ్వలి భాగమునఁ బడెను.

కావున వాని యందు లోభగుణము మిక్కిలి నీచము, కాన లోభమునకు శత్రువగు దానము శ్రేష్ఠమని చెప్పబడుచున్నది. దానము సాత్త్విక మనియు, రాజసమనియు తామసమనియు, మూడు విధములు, అందు మొదటిది (సాత్త్వికము) మోక్షమునకు మార్గము. రెండవది ప్రతిఫలము నపేక్షించి చేయఁబడును గాన రాజస మనంబడు. మూడవది నరకమునకు హేతువు గాన తామస మనంబరగు. సర్వగుణములయందును దానగుణమే కొనియాడఁదగినది. శ్రీరామచంద్రుఁడు సాత్త్విక దానమే ప్రధానముగాఁ గలవాఁడు. కావుననే 'కృతయుగ మందు బలియు, త్రేతాయుగమునందు రామచంద్రుడును, ద్వాపర యుగమునందుఁ గర్ణుఁడును, దానగుణము కలవారు" అను మొదలగు వాక్యములచే రాముని దాతృత్వ ప్రఖ్యాతి నేటికిఁగూడ మరువబడకున్నది. కొందరు దానమిచ్చుచుఁగూడ ధనము పోవుచున్నదే." యను చింతతో దానమందు దృష్టిని పెట్టరు. అది తామసదానము. ఇట రామచంద్రు దయాచితముగనే దానము చేసెనుగాన, నిది సాత్త్వికదానము. ఇది మిక్కిలి నుతింపఁదగినది.

*తం పరిష్వజ్య రామోఽపి అ తస్మాత్సరయూ తటాత్,
అనాయ్య దత్వా తాగోపైర్నినాయ త్రిజటాశ్రమమ్. 12½

*అంతట రాముఁడు మిక్కిలి సంతోషముచే వివశుఁడై యాతని గట్టిగఁ గౌగిలించుకొని వెంటనే యంతమేర గల గోవులను తెప్పించి యా గోవుల మందను త్రిజటునకు దానము చేసి గోపాలకులతో నతని యాశ్రమమునకు దోలిపంపెను.

---

*అత్ర శ్రీరామకృత గోదాన ప్రసక్త్యా కించిద్విషయే ప్రస్తూయతే. గోసహస్రప్రదాతౄణాం స్వర్గలోక ప్రాప్తిమాహానుశాసనికే. "అనేన విధినా యస్తు గో సహస్రప్రదో నరః తద్రోమ సంఖ్య వర్షాణి స్వర్గలోకే మహీయతే. "సంవర్త్తోఽపి "గాం దత్వాఽపి ప్రసూతాం చ స్వర్గలోకే మహీయతే. ఇతి కించ గో దానస్య సర్వదానో త్తమత్వం సంసార తారకత్వంచ స్కాందే ప్రతిపాదితమ్. తథాఽపి "గోదానాత్పరమం దానం సంసారార్ణవ తారకం. న దృశ్యతే హి లోకేఽస్మిన్ సుశర్మా బ్రాహ్మణో యథా" ఇతి.

అత్ర సుశర్మకతా దృష్టాన్తీక్రియతే. కశ్చిత్సుశర్మా నామ బ్రాహ్మణః బహుపుత్రవానాసీత్ స ఉత్తరే వయసి గృహభారం పుత్రేషు నిక్షిప్య విష్ణుమారాధయన్ స్వర్గం ప్రాప. తత్రైకదా యమదూతాన్తతింద్ర ఏవ మాహ. "గోప్రదాతారః పాపినో ఽపి దివం యాంతు" ఇతీంద్రవచశ్శ్రుత్వా స్వపుత్రా న్బోధయితు మన్తరిక్షాదాగత్య పుత్రానుద్దిశ్య చైవముక్తవాన్ సుశర్మా. పుత్రాః యూయం స్వర్గమిచ్ఛథచేత్, భవద్భిర్గోదానం కర్తవ్యమితి తే తచ్ఛ్రుత్వా గోదానం కృత్వా పాపినోఽపి తేన స్వర్గతి ప్రాపురితి - ఏతదుపాఖ్యానేన గవామాముష్మిక ఫలసాధనతా వ్యక్తా. గవామైహిక ఫలసాధనతాతు లోకైరనుదినమనుభూయత ఏవ. గోక్షీరస్య మాతృస్తన్య పానహీనానాం శిశూనాం జీవన సాధనత్వ ప్రతిపాదనేన. బలహీనానాం రోగిణాంచ పరమహిత పథ్యకథనేన. గోమూత్రస్య కలుషితభూమివిశోధకత్వేన సర్వరుక్పరిహారకత్వేన "ఆయుష్కం ఘృతమితి శ్రుత్వా గోఘృతస్యాయుర్వృద్ధికత్వేన చ గోదధ్న ఆరోగ్యకారిత్వేన చ పరిదృశ్యమానత్వా త్తాసామైహిక సాధనతా దరీదృశ్యతే - కించ సర్వేషాం పంచగవ్యానాం దేవస్నానపూజాద్యావశ్యకత్వేన చాముష్మిక సాధన తా చ ద్విధాపిద్గుపకారకం న కించిదపి పశ్యామో జగత్యాం.

తస్మాదేవార్య పాద్యైః గోమాతేతి గోషు మాతృత్వ మారోపితమ్. తథాహి గార్గ్యాత్రి చ తథా పృథ్వీబ్రాహ్మణీరాజపత్నికాః, ఆత్మమాతా గురోః పత్నీ సప్తైతా మాతరః స్మృతాః "ఇతి.

హంహో! కష్టం మాతృసదృశీమపి తామస్మిన్కాలే కేచన వ్యాపాద్య స్వోదరం యత్పూరయన్తి తస్మాదేవ వర్తమానే భారతే తద్రక్షణ శాలా విరళాశ్చ ఉపసర్పన్తి, పురా సహృదయాః గోచారణార్థం ప్రభూతాం భూమిం తటాకాదికం చ నియోజ్య గోకులానామాయతిసమున్నయన్. ఇదానీం గోచారణ భూమే రభావాద్గవాం స్వేచ్ఛాహారవిహార విరహతయా క్రమేణ తత్కులానిక్షీయన్తేపురా గవాం ద్రవ్యేణ వినిమయమపి కర్తు మవకాశోఽస్తీతి రామకృత గోదానప్రసక్త్యా ద్యోత్యతే. నోచేన్నిర్ధనస్య త్రిజటస్య లక్షోపలక్షసంఖ్యాక గోపరిపాలనం కథం వా సంభవేదితి అతః గోదానకారిణః తద్రక్షణ కారిణశ్చ తాన్సంస్తుత్య విరమ్యతే.

*శ్రీరాముఁడు చేసిన గోదాన ప్రసంగము చేత నా విషయమే యిచ్చుటఁ గొంచెము స్తుతింప బడుచున్నది. అనేక గోవులను దాన మిచ్చు వానికి స్వర్గలోక ప్రాప్తి కలుగునని

యానుశాసనిక మందుఁ గలదు. విధిచేత నెవ్వఁడనేక గోవులను దాన మిచ్చునో యా మనుష్యుఁడు తాను దానమిచ్చిన గోవుల కెన్ని రోమములు గలవో, యన్ని సంవత్సరములు స్వర్గలోకమునందు వసింపఁగలడని, ఇంతియేకాక సంవర్త స్మృతియందుఁగూడ "ఈనిన యావును దానమిచ్చిన స్వర్గప్రాప్తి కలుగును- అని చెప్పబడియున్నది. మఱియు గోదానమునకు ఎల్ల దానములకంటె నుత్తమత్వమును, సంసార తారకత్వమును గూడ స్కాంద పురాణమునఁ జక్కగఁజెప్పియున్నది. (ఏమన) "సంసార సముద్రమును దరింపఁజేయునట్టి గోదానము కంటె మించిన దానము వేరొకటి యీ జగమందు లేదు. దీనికి దృష్టాంతము సుశర్మ యను బ్రాహ్మణుడే (అని చెప్పబడినది.)

సుశర్ముఁడను బహుపుత్త్రవంతుఁడగు బ్రాహ్మణుం డొక్కఁడు గలఁడు అతఁడు వార్ధక్యమున గృహభారము నెల్ల బుత్రుల పైనిడి విష్ణువును బూజించుచు చచ్చి స్వర్గముం జేరెను. అటనొక నాఁడు యమదూతలతో నింద్రుఁడిట్లు పలికెను- "ఓ యమకింకరులారా! గోదానమును జేసిన వారు పాపులైనను స్వర్గమునే పొందుదురు. కాన వారల యొద్దకు మీరలు వెళ్ళకుడు". అది విని యా బ్రాహ్మణుడు తన పుత్రులకు నది బోధించుటకై యంతరిక్ష మార్గమున వచ్చి తన పుత్రులతో నిట్లనియెను- ఓపుత్రులారా! మీరు స్వర్గమును బొందగోరిన యెడల గోదానము నాచరింపుఁడు. అనగా విని సుశర్మ పుత్రులు వల్లెయని క్రమముగ గోదాన మాచరించి స్వర్గమును జెందిరి. ఈ యుపాఖ్యానము చేత గోవులు పరలోక సుఖంబులకు సాధనంబులని వ్యక్తమగుచున్నది. ఇంక గోవులవలన నైహిక ఫలంబు లనేకములు. జనులచేత బ్రతిదినమును ననుభవింపఁబడుచునే యున్నవి. ఎట్లనగా-

గోక్షీరము తల్లిపాలకు నోచుకొనని బిడ్డలకు నమృతాయమాన మగుచున్నది. రోగులకును, బలహీనులకును మిక్కిలి పథ్యాహార మగుచున్నది. గోమూత్రము కలుషిత భూములను శుభ్రపఱచుచున్నది. కొన్ని రోగములకుఁగూఁడ గోమూత్ర మౌషధరాజ మగుచున్నది. "ఆవు నెయ్యి యాయుష్యమును వృద్ధి జేయును" అను శ్రుతి నాలోచింపఁగా గోఘృత మాయుర్వృద్ధికరమని తెలుచున్నది. ఆవుపెరు గారోగ్యము నొసంగుచున్నది. కావునఁగోవుల వలన నైహికాముష్మిక ఫలంబులు మెండు, ఇదియునుంగాక పంచగవ్యులైదును దేవపూజాదులయందు నావశ్యకములని విధి గూడ గలదు. కాన నైహికాముష్మిక ఫలంబు లొసంగుట పట్ల గోవులు తప్ప మఱి యేమియు నింతగ నుపయోగింపవనుట యతిశయోక్తి కాదు.

కావుననే పూజ్యులగు ఋషులు "గోమాత యని గోవులయందు మాతృభావ మారోపించిరి గోవులును, బెంపుడు తల్లియు, భూమియు, బ్రాహ్మణ స్త్రీయు, రాజ పత్నియు, కన్నతల్లియు, గురు పత్నియునను నీ యేడ్గురును దల్లులని పెద్దలు వచించి యున్నారు. ఇట్టి కన్నతల్లుల వంటి గోమాతలను వధించి కొంద రీకాలమునఁ దమ పొట్టలను నింపుకొనుచున్నారు. అహా!యెంత కష్టము, కావుననే దయావంతులగు కొందరు మహాత్ములు గో రక్షణ శాలల నచ్చటచ్చట స్థాపించుచున్నారు. పూర్వకాలమున సజ్జనులు గోవుల కాహారపానీయములకు గొరంత లేకుండ ననేకములగు పచ్చిక బయళ్ళను, తటాకములను కల్పించి వానిని పోషించినారు. ఇప్పుడట్టి సదుపాయముల లేమిచే గోవుల మందలు చాలవఱకు క్షీణించుచున్నవి. పూర్వకాలము గోవులను ధనముగ వాఁడుచుండెడి వారని రాముని గోదాన ప్రసంగమువలనఁ దేలుచున్నది. లేకున్న నిర్ధనుఁడగు త్రిజటునకుఁ గొన్ని లక్షల సంఖ్యగల గోవులను సంరక్షించు శక్తి యెట్లు కలుగును? కావున గోదాతలను, వానిని రక్షించు వారిని కృతజ్ఞతాపూర్వకముగ నభినందించుచు నింతటితో విరమించుకొనుచున్నాను.

మన్యుర్న ఖలు కర్తవ్యో పరిహాసో ఽ హ్యయం మమ,
ఇతి తం త్రిజటం రామస్సాంత్వయామాస నైకధా. 13½

అనంతరము రాముఁడు నా పరిహాసమునకు కోపింపకుఁడు, నన్ను దయతో మన్నింపుఁడని యా త్రిజటుని ననేక విధములఁ బ్రార్థించెను.

యథా ఽర్థ దానసమ్మానైస్సర్వయామాన స ద్విజాన్,
అతర్పితో రాఘవేణ న కశ్చిత్తత్ర విద్యతే. 14½

తరువాత నటగల బ్రాహ్మణు లెల్లరును దాన పూజాదికముచే తృప్తినొందిరి. పలు మాటలేల? రాజుచేఁ బూజితుఁడై తృప్తి పడని బ్రాహ్మణుఁ డొక్కఁడును నట లేదు.

*దత్త్వైవం సహ వైదేహ్యా బ్రాహ్మణేభ్యో ధనం బహు,
జగ్మతుః పితరం ద్రష్టుం సీతయా సహ రాఘవౌ. 15½

*ఇట్లు శ్రీరామభద్రుఁడు తన ధనము నెల్ల బ్రాహ్మణులకు దానము చేసి సీతాలక్ష్మణులతోడ నటనుండి దశరథుని దర్శనమునకై కాలినడకతో జనుచుండెను.

పౌరాస్త్వారుహ్య హర్మ్యాణ్యథ వికలహృదో ఽ
న్యోన్యమిత్థమ్ త్వజల్పన్,
యం యాంతం సర్వసైన్యం త్వనుసృతమధునా
తం పదాతిం వయం హి|

---

*అనేన సర్వైరపి యాత్రా సమయే బ్రాహ్మణేభ్యః గోహిరణ్యాది దానాని కృత్వా తదాశిషః పరిగ్రాహ్య ఇతి సూచితం. తథైవోద్యోగ పర్వణిస్కంధావారేణ మహతా ప్రయయుః పాండునందనాః దదతో గోహిరణ్యం చ బ్రాహ్మణైరభిపూజితాః ఇతి.

*ఇట రామచంద్రుని ధనదానప్రసక్తి వలన ఎల్ల జనులును యాత్రలకు నరుగు సమయములందు బ్రాహ్మణులకు గోదానాదులను సమర్పించి వారి యాశీర్వచనములను బొందవలయునని సూచింపఁబడుచున్నది.

ఇట్లే భారతమం దుద్యోగపర్వమునఁగూడ నున్నది. "పాండు నందనులు బ్రాహ్మణులకు గోహిరణ్యాది దానములను సమర్పించి వారి యాశిస్సులను పొంది గొప్ప సైన్యములతోడ ప్రయాణమైరి." అని.

పశ్యామో యా మహిజా గగన చరచయా
గోచరీ సంస్థితాఽంత స్సా
దృష్టా రాజమార్గే భవతి జనకజా
ప్రాకృ తైర్హా జనౌఘైః. 16½

అప్పుడు పౌరులెల్లరును తమతమ హర్మ్యముల నెక్కి పితృగృహం బున కరుగుచున్న వారలఁజూచి యొకరితో నొక్కరిట్లనుకొనఁజొచ్చిరి. అహా! యే మహాత్ముఁడు చతురంగ బలసమేతుఁడై రాజమార్గమున వెడలఁగాఁ జూచుచుండెడివారమో, అట్టి రాకుమారుని నేడు పాదచారినిగా జూచుచున్నాము. ఏ జానకి గగన చరములగు పక్షుల కేని దర్శన మీయక యంతఃపురమున మెలఁగుచుండెడిదో, యా మహాతల్లి నేఁడీ రాజమార్గమున నిట్లు ప్రాకృత జనులచేఁ జూడఁబడుచున్నది. ఎంత కష్టము!

దుష్టం పుత్రమపి క్షితౌ తు జనకః కో వా వినా భూపతిమ్
త్యక్తుం కామయతే గుణైర్జితహరిం షాడ్గుణ్యయుక్తం విభుమ్
రామం జ్యేష్ఠసుతం కథం ను నృపతి స్త్యక్తుం సముద్యుక్తవాన్
దుష్కాలోఽ యమితి బ్రువద్భిరఖిలైః పౌరైస్తు రోరుద్యతే. 17½

లోకమున పుత్రుడు దుష్టుఁడైనను దశరథుఁడు తప్ప ఏ జనకుడు తన పుత్రుని చేతులారా యిట్లు వెడలఁగొట్ట నిష్టపడును?. గుణగణముల యందింద్రుని మించెడు వాఁడును, షడ్గుణ పరిపూర్ణుఁడును, సమర్థుఁడును, మనోహరుఁడును, జ్యేష్ఠుఁడు నగు నీ పుత్ర రత్నమును విడుచుటకు రాజెట్లుద్యుక్తుఁడయ్యెనో! కటకటా యెంతటి కష్ట కాలము వచ్చినది.! అని పౌరులెల్లరును వాపోవఁ జొచ్చిరి.

తత్సాకేతపురం భవేద్రఘుపతిర్యత్రాస్తి నూనం జనాః
అస్మత్త్వక్తపురం భవేద్వననిభం వ్యాఘ్రాదిభిస్సేవితమ్,
కైకేయీ న సుతాఽత్ర తిష్ఠతు వనప్రాయే పురేఽ స్మిన్నితి
ప్రోక్త్వా పౌరజనా మిథో వనగతిం రామేణ కర్తుం మతాః. 18½

మఱియు మన మెల్లరమును రాముని వెంట నరిగెదము గాక, రాముడెచ్చట నున్న నదియే సాకేతపుర మగు గాక, ఈ యయోధ్య యెల్ల భయంకర మృగ

పర్యాప్తమై మహారణ్యముగా మారు గాక. తన కొడుకుతోడ కైక వనప్రాయమైన నీ పురముననే కాపుర ముండుఁగాక ! యిట్లరచుచు పౌరజను లెల్ల రాముని వెంట నఱుగుటకై యుద్యమించుచుండిరి.

*సంక్షుభ్యాయ పుంసియో౽పి బహుధా జల్పంతి పుర్యామితి
యో౽క్ష్ణా పశ్యతి నోపరస్త్రియమలం దృష్ట్వా౽పి మాత్రాసమమ్
పశ్యేచ్చాపి చ యో౽స్మదీయకుశలం ప్రత్యేక మాపృచ్ఛతి
ప్రేమ్ణా సో౽ద్య రఘూత్తమో వనమహో సీతాయుతో గచ్ఛతి. 19½

సాకేతపురమునందలి స్త్రీలందరును గుంపులుగ కూడి యిట్లనుకొనుచుండిరి. రాముడెన్నడును పరస్త్రీని కన్నెత్తి యైని చూచి యెఱుగఁడు. ఒక వేళ చూచినను ప్రేమతో తన తల్లినిఁబోలె జూచి మన క్షేమముల నడుగుచుండెడి వాఁడు. అట్టి రామచంద్రుఁడు నేడు సీతతో గూఁడ వనమున కరుగుచున్నాడు గదా! అకటా యెంతటి కష్టము.

జల్పంతి కేచిదన్యోన్య మేవం కలుషమానసాః,
సాకేత నగరాటవ్యాః కైకేయ్యాసీద్దవానలః.
నేత్రాభ్యామశ్రుకం చిత్తే శోకస్త్వాన్యే తు శుష్కతా,
ఏవం స్థితా జనాస్సర్వే కైకేయీం తామనిందయన్.
స్త్రీ స్వభావో నిగూఢో హి న హ్యేతావన్నివేదితమ్,
అగ్నిః కిం న దహేద్వా తత్తుల్యా స్త్రీర్న దహేత్కిము. 20-22½

మఱియుఁ గొందఱు వీథులలో గుంపులు గూడి ముఖముల యందు దైన్యము తోపఁ గైకేయిని సాకేత మను నడవికిఁ గార్చిచ్చుగ నెంచుచుఁ జాలఁగ విలపించిరి. నాఁడా సాకేతమున నే మనుజుడును, ఏస్త్రీయును గూడ నేత్రములయం దశ్రువులును, చిత్తమందు శోకమును, ముఖమందు వైవర్ణ్యమును లేక కన్పట్టుట లేదు. ఇట్లుండి యాజను లెల్లరును గైకేయి నిట్లనేక విధముల నిందింప జొచ్చిరి. "అహా స్త్రీ స్వభావమెంత నిగూఢమైనది." ఈదుష్టురాలగుఁ గైకేయి గుప్పున తన దుర్బుద్ధిని నేటి దాకా దాచియుంచి తుపాకి ప్రేల్చినట్లు గుప్పున బయట పెట్టినది. ఔను, అగ్ని దహింపకుండునా! అట్లే స్త్రీయును నగ్నితుల్యురాలే కానఁ గులనాశన మొనరింపక తీరునా!" (అని కొందరనిరి.)

ఆహు స్త్రత్రాపరే రాజా సమీచీనం న చాకరోత్,
కైకేయీ నృపతిస్తౌ ద్వౌ నిందనీయౌ న సంశయః. 23½

ఇందు రాజు మాత్రము బుద్ధిగల పనిచేసెనా? మనకు గైకేయియు దశరథుఁడును గూడ నింద్యులే యని మఱి కొందరనిరి.

రామప్రవ్రాజనం కచ్చిద్భరతస్యాపి సంమతమ్,
ఇత్యేక స్మిన్ప్రశ్నకృతి సర్వ్యేతం ప్రాబ్రువన్నితి. 24½

రాముని నరణ్య భూములకు పంపుట భరతునకుఁగూడ సమ్మతమేమో? యని యా గుంపులలో నొకఁడు పలికెను. అంత నచ్చటి పౌరు లెల్లరు నిట్లు పలికిరి.

శాంతం పాపం తథా వక్తుం నార్హసి త్వమనుత్తమ,
భరతస్యాగ్రజః ప్రాణతుల్యోఽ భూన్నాత్ర సంశయః. 25½

పాపము శాంతించును గాక, ఓరి! మూఢుడా! మహాత్ముఁడగు భరతుని విషయమై మాత్రము, నీవట్లనఁ జనదు సుమా! భరతునకు రాముఁడనినఁ బ్రాణము సుమా? ఇందు మాత్రము సంశయము లేదు. (అని పలికిరి.)

తత్రాహుశ్చ పరే న చిత్రమధికం పిత్రాజ్ఞయా రాఘవః,
భర్తారం త్వనుసృత్య భూమితనయా నిర్గచ్ఛతో యద్వనమ్,
ఏతచ్చిత్ర మను వ్రజేదితి వనం భిన్నోదరం రాఘవమ్,
సౌమిత్రి స్స్వకళత్ర సౌఖ్య జననీ స్త్యక్త్వా స్వజన్మ స్థిరామ్. 26½

మఱికొంద రిట్లనుకొనఁజొచ్చిరి. జనకుని యాజ్ఞచేత రాముఁడరణ్యావాసమున కఱుగుటయందు నంతగా చిత్రము లేదు. తన భర్త ననుసరించి వనమునకుఁ బోనున్న సీతా విషయమై గూడ మనమంతగ విచిత్ర పడ నవసరము లేదు. కాని, తన ధనమును, భార్యను,తల్లిని, సౌఖ్యమును గూడ వీడి యెక్కడో, సవతి తల్లి పుత్రుడైన రాముని సేవింప వెంటబడుచున్న యా లక్ష్మణుని పోకడ యెంత చిత్రము. ఆహా! ఏమి భ్రాతృభక్తి యనిరి.

బ్రహ్మ ఉమృతం దర్శయిత్వాత్వస్మాకం ప్రదదౌ విషమ్,
కింకుర్మ స్త్వదద్య రామేణ వయం గచ్ఛేమ వై వనమ్.
ఇతి సర్వేజనా రామం సీతాం లక్ష్మణమేవ చ,
దృష్ట్వా దుఃఖాభిసంతప్తాః వనం గంతుం సముద్యతాః. 27-28½

బ్రహ్మ మన కమృతమును జూపించి విషమును బెట్టినాడు. ఇంక నాలోచన లేల, మనమెల్ల రామునితోడ వనమునకు బ్రయాణము కట్టుదము- అని సీతారామలక్ష్మణులను జూచి శోకావేశమును పట్టఁజాలక రామునితో వనమునకు బ్రయాణ మగుచుండిరి.

రాఘవో ఉపి క్రమాద్రాజమార్గాత్సీతానుజాన్వితః,

సమాయయౌ పితుర్గేహం పౌరై రేవమభిష్టుతః. 29½

అట రాముఁడును సీతాలక్ష్మణసమేతుఁడై ముఖశోభ ఏమియు, మార్పుఁ జెందకయే తండ్రిగృహంబున కఱిగెను.

ఇత్యాశ్చర్య రామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే దశమసర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
బదియవ సర్గము సమాప్తము.

ఏకాదశస్సర్గః - పదునొకటవ సర్గ

[1]నిరీక్ష్య రాఘవం దూరాత్సుమంత్రో ఽభిముఖం గతః,
రాఘవం లక్ష్మణం సీతాం సమానీయాంతరావిశత్. 1

అట్లు దశరథుని దర్శనమునకై వచ్చుచున్న సీతారామలక్ష్మణులను దూరముననే చూచి, సుమంత్రుఁడెదుర్కొని, వారిం దోడ్కొని యంతఃపురమున కఱిగెను.

[2]సో ఽభిదుద్రావ వేగేన రామం దృష్ట్వా విశాంపతిః,
తమసంప్రాప్య దుఃఖార్తః పపాత భువి మూర్ఛితః. 2

అట్లు వచ్చియున్న రాముని జూచి దశరథుండు వేగమునఁ గౌగిలింపఁబోయి శోకావేశముచేత వివశుఁడై యతని సమీపించకయే భూమిపైఁబడి మూర్ఛిల్లెను.

తం పరిష్వజ్య బాహుభ్యాం తావుభౌ రామలక్ష్మణౌ,
సీతయా సహ పర్యఙ్కే రుద న్తస్సమవేశయన్. 3

అంత సీతారామలక్ష్మణులు చాలఁగ విలపించుచు, దశరథునిఁ జేతుల మీద మెల్లఁగ శయ్యయందుఁ జేర్చిరి.

అథ రామో ముహూర్తేన లబ్ధసంజ్ఞం మహీపతిమ్,
ఉవాచ ప్రాంజలిర్భూత్వా శోకార్ణవపరిప్లుతమ్. 4

అనంతరము మూర్ఛ నుండి తెలివి నొందిన దశరథునితో రాముఁడు చేతులు జోడించి ఇట్లనియెను -

***ఆపృచ్ఛే త్వాం మహారాజ సర్వేషామీశ్వరో ఽసి నః,**
లక్ష్మణం చా ఽనుజానీహి సీతా చాన్వేతు మాం వనమ్,
కారణైర్బహుభి స్తథ్యైర్వార్యమాణౌ న చేచ్ఛతః. 5½

1క|| 2వా|| రా||

*ఓ మహారాజా! నీవు మా కెల్లరకు నీశ్వరుండవు. నాతోడ వనమున కరుదెంచుటకు సీతాలక్ష్మణులకుఁగూడ ననుజ్ఞ నిమ్ము. ఎన్నికారణములను జెప్పి వారించినను వారు వనగమనమునకు వెనుదీయ కున్నారు.

శ్రుత్వా తద్వచనం రాజా ప్రాహ తం రాఘవంప్రతి. 6

అనఁగా విని దశరథుఁడు రామునితో నిట్లనియెను.

♦అహం రాఘవ కైకేయ్యా వరదానేన మోహితః,
అయోధ్యాయా స్త్వమేవాఽద్య భవ రాజా నిగృహ్య మామ్. 7

♦ఓ రాఘవా! వరదానమను మిషచేఁ గైకేయి నన్ను మోహింపఁజేసెను. కావునా నాయనా! నన్ను నిగ్రహించి నీవే రాజవగుము.

---

*అత్ర త్రయాణా మనుజ్ఞాప్రార్థన మనుపపన్నమ్ రామలక్ష్మణయోరుభయోరేవ పిత్రధీనత్వేన తదాజ్ఞాపేక్షాయామపి భర్త్రధీనాయాస్సీతాయాః దశరథానుజ్ఞాం వినాపి వనగమన సంభవాదితి చేన్న. స్వస్య పిత్రధీనతయా స్వకర్తవ్య కార్యస్యాపి పిత్రాజ్ఞాం వినా కరణే ప్రత్యవాయో భవేదిత్యభిప్రాయేణైవ వనం ప్రతి సీతాం నేతుం విజ్ఞాపన పూర్వక మనుజ్ఞా గృహీతా రామేణేతి జ్ఞేయం.

ఇచ్చట తమమువ్వురి వనగమమునకు రాముఁ డనుజ్ఞ గోరుట యుపపన్నము గాదు. రామలక్ష్మణు లిర్వురును దండ్రికధీనులు. కావున దశరథుని యనుజ్ఞగోరుట యుక్తమయిన నగుఁగాక. తన పెనిమిటి కధీనయగు సీతకు దశరథానుజ్ఞ లేకున్నను వనగమనమునకు స్వాతంత్ర్యము గలదు. కాన సీతకుఁగూడ ననుజ్ఞాప్రార్థనమేల? యని యాశంక గలుగఁగా సమాధానము చెప్పఁబడుచున్నది. రాముఁడు జనకున కధీనుఁడు గానఁ దాను జేయఁబూనిన కార్యము తండ్రియాజ్ఞ లేకయే చేయుట యధర్మ మగునని భావించి వనమునకు సీతను గొంపోవుటకుఁగూడ రాముఁడు తండ్రియొద్ద ననుజ్ఞఁ బుచ్చు కొనెనని తెలియఁదగును.

♦ అత్ర యద్యపి"భవ రాజా నిగృహ్య మా "మితి వచనానుగతం తన్నిగ్రహ పూర్వకం స్వస్య రాజ్యే అభిషేక మపి పిత్రాజ్ఞప్తమితి వనగమనవత్త దప్యవశ్యం కర్తవ్యమితి ప్రతీయతే; తథాఽపి వనే గచ్ఛతః పుత్రస్య భూయాన్స్నేహ భవిష్యతీతి విచిన్త్య స్నేహవశాత్తథోక్తవాన్న తాత్పర్యేణేతి జ్ఞేయం. అన్యథా "న హి సత్యాత్పునస్తాతే "త్యానంతరిక దశరథ వచనవిరోధాదితి జ్ఞేయమ్. నన్వేవమపి పూర్వదిన ప్రతిజ్ఞాత రామాభిషేక రూపసత్య ప్రతిజ్ఞాభంగః ప్రసజ్యే తేతి చేన్న, ద్వయోర్ధర్మత్వావిశేషేఽపి ఆపత్కాలీన ధర్మరక్షణస్య అవశ్యకర్తవ్యత్వేన ఏహితత్వాత్ పూర్వదిన ప్రతిజ్ఞాభంగేఽపి స్వప్రాణరక్షణార్థప్రద త్తకైకేయీ వరద్వయ పాలనమేవ దశరథః కృతవాన్. అనేనాపద్ధర్మాః సర్వథా రక్షణీయా ఇతి చ సూచితం.

తచ్ఛ్రుత్వా రాఘవః ప్రాహ ప్రాంజలిః పితరం తదా. 7½

అనఁగా విని రాముఁడంజలి బద్ధుఁడై తండ్రితో నిట్లనియెను.

***నాహమిచ్ఛామి రాజ్యం చ న సౌఖ్యం చ వృణోమ్యహమ్,**
త్వా మహం సత్యమిచ్ఛామి నానృతాత్పాతకం యతః. 8½

*నేను రాజ్యమును గోరను, సౌఖ్యమును గోరను, అనృతము కంటె గొప్పది యగు పాతకము వేరొకటి లేదు. కాన నిన్ను సత్యవంతుని గాఁజేయుటకే నేను గోరుచుంటిని.

◆ ఇచ్చట "నన్ను నిగ్రహించి నీవే రాజవగుము" అను దశరథుని వాక్యముచే రాముని కిదియు నరణ్యగమనము వలె నవశ్యము కర్తవ్యమే యను నాశంక కలుగును. కాని, వనమున కేగిన యెడలఁ బుత్రుఁడు కష్టపడునేమోయను చింత కలిగి ప్రేమావేశముచే నట్లు దశరథుఁడు పలికెను గాని మనసారఁ జెప్పిన మాట కాదని గ్రహింపనగును. అట్లు గ్రహింపకున్న 'సత్యమనస్కుఁడవైన నీకుఁ గలిగిన వనవాస బుద్ధిని నేను మరల్ప లేనని" ముందు చెప్పఁబోవు దశరథుని వాక్యమునకు విరోధము కలుగును. అట్లైనను బూర్వదినమందు "రామునకు పట్టాభిషేకముఁ గావింతును" అని ప్రతిజ్ఞ చేసి చెప్పిన దశరథుని వాక్యమసత్యమగుట లేదా? అను శంకకు సమాధానము జూపఁబడుచున్నది. 1 కైకకు వరము లిచ్చుట 2 రాముని రాజ్యమం దభిషేకించుట- అను నీ రెండును దశరథున కత్యంతావశ్యక ధర్మములే యైనను, ఆపత్కాల ధర్మరక్షణ మవశ్యకర్తవ్యము గాన రామాభిషేకము చేసెదనను పూర్వదిన ప్రతిజ్ఞకు భంగము వాటిల్లినను శంబరాసురుని బారినుండి తనను తప్పించి తన ప్రాణరక్షణము చేసినందులకై తాను కైకేయి కొసంగిన వరములను నెరవేర్చుటే యుక్తమని దశరథుఁ డట్లు చేసెను. (అని యెఱుఁగనగును)

దీనిచే నాపద్ధర్మము లన్నివిధములచేతను రక్షింపఁదగినవని సూచింపఁబడినది.

*నానృతాత్పాతకమితి అత్ర కించిద్విమృశ్యతే అనృతం నామ మిథ్యాకథనమితి యావత్.

ఇహ ఖలు వసుధాయాం యావన్తి సన్తి దుష్ట కార్యాణి తేషు మిథ్యాకథన రూపమయశస్య మవమానకరమితి ఘృణితం చ కర్మ న కించిదపి విద్యతే మనుజానామ్, య ఏవ మిథ్యా భాషతే స హి పండితోఽపి న పరామృశ్యతే, వర్ణశ్రేష్ఠోఽపి న మహీయతే, సమవలోకనాచ్చ బిభ్యన్తి, న జాతు తేన భాషితం స్వయమపి యాథార్థ్యేన పరిగృహ్ణంతి సాధనః. కిమహో, జీవనావసానే ప్రేతలోకేఽపి భీషణతో భీషణతరం శాసనమస్య భవేదితి గమ్యతే. సర్వజనవిదిత స్తావత్కురు పాండవ యుద్ధవృత్తాన్తః, తస్మిన్ ద్రోణవధార్థం వాసుదేవస్య నిర్బంధాతిశయేన ముహురనురుధ్యమానేన రాజ్ఞా యుధిష్ఠిరేణ "అశ్వత్థామా హతః" ఇత్యుచ్చైః "కుంజరః" ఇతి నీచై ర్భాషితేన ద్రౌణిర్హత ఇతి బుద్ధ్వా ద్రోణస్త ద్చ్ఛోకేన నాసాగ్ర వర్తిప్రాణో రథోలగ్నః ధృష్టద్యుమ్నేన

తచ్ఛ్రుత్వా రాఘవం ప్రాహ రాజా దశరథస్తదా. 9

ఆ మాట విని దశరథుఁడు పుత్రున కిట్లనియె.

దుష్కరం క్రియతే పుత్ర సర్వదా రాఘవ! త్వయా,
మత్ప్రియార్థం ప్రియాం స్త్యక్త్వా నిర్యాసి విజనం వనమ్. 10

తండ్రీ! రామచంద్రా! నీ వితరులకుఁ జేయశక్యము కాని దుష్కర కార్యము చేయుచుంటివి. అది యేమనియెదవేమో! చెప్పెదను వినుము. నాకు బ్రియ మాచరించుటకై నీ బంధు మిత్రాదుల నెల్ల వదలి యరణ్యమున కేగుటయే (యని తెలియనగును)

హతః. ఇతి యదనృత భాషణాద్దుష్కృత ముపజాయతే అజన్మసత్యవ్రతానుసంశీలయతోఽ జాతశత్రో స్తేనైవ దుష్కృతమూలేన మహాప్రస్థానపథే శమనభవన దర్శన వ్యపదేశేన పాపాసక్తానాం కావా శాస్తిః. కియాంశ్చాపి యమానుచరాణాం వ్యవహార. ఇత్యాద్యైకైకశో దర్శన క్రమేణ చతురశీతిరౌరవాదినరకాణాం దర్శన మజాయత. నితాంతం మిథ్యావాదినో నేహాముత్ర శ్రేయస్సంఘటతే మవాక్, అత ఏవ "నానృతాత్పాతక "మితి రామేణ లోకహితార్థం యదుక్తం తద్యథార్థమేవేతి జ్ఞేయ మిత్యలమతివిస్తరేణ.

అనృతము కంటె పాతకము లేదు అను దానిని గూర్చి కొంచె మిచ్చట విమర్శింపఁబడుచున్నది. అనృతమనఁగా నబద్ధమాడుట యని భావము. భూమియందుఁగల దుష్ట కార్యములయందెల్ల ననృతమే మిక్కిలి నీచమైనదియు, నపకీర్తి నిచ్చునదియు, నింద్యము నగుచున్నది. అంతకు మించిన దుష్కార్య మింకొక్కటి పుడమియందు లేదు. అనృత మాడువాఁడు పండితుఁడైనను, వర్ణశ్రేష్ఠుఁడైనను, లోకమున మన్నింపఁబడఁడు.ఇంక నాతని జూచుటకును భయపడెదరు. అతని మాట నొకప్పుడును యథార్థముఁగా లోకులు తలంపరు. ఇటు లీతని కైహికముననే కాదు. అముష్మికమును విచారించినను గూడ యమలోకమున భయంకరమైన శాసనమున్నటుల నీ క్రింది కథచేఁ దేచఁబడును. కురు పాండవుల యుద్ధవృత్తాంతము జగద్విదితమే కదా! అందుఁ గృష్ణుని నిర్బంధము చేత ద్రోణవధార్థమై ధర్మరాజు "అశ్వత్థామ చచ్చెను" అని బిగ్గరగను "కుంజరః" "(అశ్వత్థామ యనుననది యేనుఁగు కాని ద్రోణపుత్రుడు గాడని యర్థమిచ్చు కుంజర మనుమాట) నెమ్మదిగను బలుకఁగాఁదన పుత్రుడగు నశ్వత్థామ చచ్చెనని తలంచి ద్రోణుఁడు శోకముచే నేలపై నొరుఁగగా ధృష్టద్యుమ్నుఁ డాద్రోణుని సంహరించెను. ఇందు ద్రోణుని చావు ధర్మరాజాడిన యనృతము వలనఁ గల్గినది కావున, జన్మము మొదలు సత్యవ్రతుఁడగు ధర్మరాజున కాయనృత దోషముచే మహా ప్రస్థానమున యమపట్టణ దర్శనమును, పాపాత్ముల బాధలును, యమదూతల వ్యవహారములును, మొదలగు ఘోరకృత్యముల కాటపట్టులగు రౌరవాది నరకముల దర్శనమును గలిగెను. కావున ననృత మాడువారల కిహముననను, బరముననను ముప్పు తప్పదు. కావుననే "అనృతమును మించిన పాతకము భూమియందు లేదు." అని యిచట రాముఁడు లోకుల కీ విషయమును బోధించుటకే చెప్పెనని యెఱుఁగనగును.

తచ్ఛ్రుత్వా వచనం రాజ్ఞః ప్రాహ తం ప్రతి రాఘవః. 10½

ఇట్లు దశరథుఁడు పలుకఁగా విని రాఘవుఁ డిట్లనియెను.

అర్థితో హ్యస్మి కైకేయ్యా వనం గచ్ఛేతి రాఘవ,
మయా చోక్తం వ్రజామీతి తత్సత్యమనుపాలయే. 11½

తండ్రీ! నేను వనగమనమునకుఁ దల్లియగు కైకచే నాజ్ఞాపింపఁబడి, యట్లే! యని వనవాసమునకు నొప్పుకుంటిని. కావున నాసత్యమును బాలించు కొనుటకైనను నేను తప్పక వెడలవలయును.

***పితరం సుచరిత్రేణ న తోషయతి యస్సుతః.**
సోఽస్తు వా మాస్తు వా తేన జీవితా కిం ఫలం పితుః. 12½

*ఏపుత్రుఁడు తన సత్ప్రవర్తనచే తన తండ్రిని సంతోషపెట్టఁడో, వాఁడున్నను లేకున్నను నొక్కటియే! అట్టివాఁడు బ్రతికియున్నను వానివలనఁ దండ్రికేమి యుపకారము?

---

*పితరమిత్యాదినా ప్రీణాతి యస్సుచరిత్రైః పితరం స పుత్ర" ఇత్యభియుక్తోక్తి ర్వ్యాఖ్యాతా భవతి, ఏతద్విషయే కించి త్తన్యూయతే జగత్యస్మిన్యస్యాఽనుగ్రహేణ తనయాస్సుఖ మయం సంసారమధికర్తుం శక్నువంతి, యస్తు స్వీయతనుక్షయే నాఽపి కర్మణా సర్వస్వం వినిమయేన సుఖయితుం కామయ తేఽతిమాత్రం, య ఏవ క్షుధా తృష్ణయా చ దందహ్యమాన జఠరోఽపి బిభర్తి తనూజాన్ యస్త్వనేక జన్మార్జితకష్టలబ్ధ విభవేన స్వాత్మజానాం వృత్తిం కల్పయతి, తం పరమకారుణికం ప్రత్యక్ష దైవం కల్పపాదపమివస్థితం పితరం త్యక్త్వా యోఽదృష్ట చర దైవోపాసనం కరోతి తస్యాఽజ్ఞానాంధ్యం వర్ణితుమశక్యమితి, పితా, హితమహితం వా, యుక్తమయుక్తం వా కఠోర మకఠోరం వా యదయమాదిశతి తత్సర్వధా విధాతవ్యం పుత్త్రేణేతి రామవచనేన సూచితో యం ధర్మః పిత్రాజ్ఞానుసంశీలనవతః తనయ స్య రామభద్రస్య వచన మిదం పితరం సుచరిత్రేణేతి పితృభక్తి మేవ ప్రకటయతి లోకస్యేతి జ్ఞేయం, న చైషాసాధారణీ వాణీ, న చానన్యసాధారణంమహత్త్వం యచ్ఛ్వో భావియౌవరాజ్యాభిషేక మపహాయ రామచంద్రస్య వచన ప్రవృత్తిః ధన్యో రామచంద్రః, ధన్యా తస్య పితృభక్తిః, ఏవమేవ కేచిత్పితృభక్తా స్తత్ర తత్ర శ్రూయన్తే, ఏవమేవ అపరస్య సోమవంశ ప్రసూతస్య శంతనునందన భీష్మస్య పితృసంతోషార్థమవిచలిత భావేన ససాగరా ఏవ ధరణ్యాః పరిత్యాగః స్మారయతి పిత్రాజ్ఞావర్తిత్వం జనానాం మనాంస్యతిమాత్రం. తృతీయః క్షత్రియకుల చూడామణిః పురురేవ సమాకర్షతి చేతనానాం చేతః స తు యౌవన సులభం సుఖజాతం తృణవన్మన్యమానః పితుర్యయాతేః జరాగ్రహణేన తమతితరాం తర్పితవాన్, ఇత్యనేనాపి పితృభక్తిర్లోకానాం సముపదిష్టేతి జ్ఞేయమ్.

చతుర్దశసు వర్షేషు గతేషు నరసత్తమ,
పునర్ద్రక్ష్యసి మాం ప్రాప్తం సంతాపోఽయం విముచ్యతామ్. 13½

ఓ రాజోత్తమా! ఈ పదునాలుగు వత్సరములు జరిగిన వెనుక నన్ను నీవు మరల చూడఁగలవు. సంతాపమును విడిచిపెట్టుము.

ఏవం బ్రువంత మాలింగ్య రాఘవం పుత్త్రవత్సలః,
రాజా దశరథో మోహాన్నష్టసంజ్ఞోఽభవత్తతః. 14½

ఇట్లు పలుకుచున్న రాముని నాలింగనము చేసికొని పుత్రవత్సలుఁడగు నా దశరథుఁడు పుత్రమోహమువలన మూర్ఛితు డయ్యెను.

---

* "ఎవఁడు తండ్రిని సంతోషపెట్టఁడో వా డుండినఁ దండ్రికి ఫలమేమి? "యను వాక్యముచే "తన సత్ప్రవర్తనచేఁ దండ్రిని సంతోషపెట్టిన వాఁడే పుత్రుఁడు 'అను నభియుక్తవచనము వ్యాఖ్యాత మగుచున్నది. ఈ విషయమే యిచటఁ గొంచెము ప్రస్తావింప బడుచున్నది. ఈ జగత్తులోనే తండ్రిమూలకముగాఁ బుత్రులు తమ సంసారమును సుఖముగఁ గడుపుచుందురో, ఏ తండ్రి తనజీవితమును, తన సర్వధనమును లెక్కజేయక తన పుత్రుల సుఖమునే మిక్కిలి కోరుచుండునో, ఏతండ్రి తాను ఆకలి దప్పులచే దహింపఁబడుచున్నను గూడఁ దనపుత్రులను పోషింపనెంచునో, ఏతండ్రి తాను జన్మము మొదలుకొని సంపాదించిన ధనమునంతయు నిచ్చి పుత్రులకు జీవనమును గల్పించునో, యట్టి పరమదయాళుఁడును, గల్పవృక్షమువంటి వాడును, ప్రత్యక్ష దైవము నగు దండ్రిని విడిచి, యప్రత్యక్షమగు దైవము నుపాసించువాని యజ్ఞానాంధత వర్ణనాతీత మనియు; హితము కాని, అహితము కాని, యుక్తము కాని, యయుక్తము కాని మృదువు కాని, కఠినము కాని, తండ్రి యెట్టిపని నాజ్ఞాపించినను, దానిని పుత్రుఁడు విధిగఁ జేయవలయుననియు - నీధర్మములను రాముఁడు దశరథుని గూర్చి చెప్పిన మాటలనే లోకమునకుఁబోధించెను. రాముఁడు దశరథుని గూర్చి చెప్పిన మాటలు "పిత్రాజ్ఞను విధిగఁ బుత్రుఁడు చేయగవలయును"అని లోకమునకుఁ బితృభక్తిని బోధించు చున్నవని యెఱుఁగనగును.

తనకు మఱునాఁడు జరుగనున్న యౌవరాజ్యాభిషేకమును విడిచి వనమునకు వెడలెదనని రామచంద్ర మూర్తి చెప్పుట యనునది సాధారణమైన మాటగా నెంచగూడదు. ఆయన మాహాత్మ్యముకూడ సర్వ సాధారణమైనది కాదు. రామచంద్రమూర్తియే ధన్యుఁడు.ఆయన పితృభక్తియే శ్లాఘ్యము. ఇవ్విధముగా బితృవాక్య పరిపాలకులగు మహాత్ములు కొందరచ్చటచ్చట వినఁబడుచున్నారు. చంద్రవంశములో శంతను పుత్రుఁడగు భీష్ముఁడు తన తండ్రిని సంతోషపెట్టుటకు సముద్ర పర్యంత మగు భూమిని బరిహరించె ననెడి సమాచారము కూడ నిట్లే పిత్రాజ్ఞావశవర్తులై పుత్రు లుండవలయునని లోకమునకు బోధించుచున్నది. మఱియుఁ బుర్షువను రాజు యౌవన సులభమగు సౌఖ్యమును దృణప్రాయముగఁ దలచి తండ్రి యగు యయాతి యొక్క ముసలితనమును దాను దీసుకొని తన యౌవనమును తండ్రి కిచ్చి సంతోషపెట్టెను అను విషయము గూడ లోకమునకు బితృభక్తి యావశ్యకమని తెలియజేయును.

దేవ్యస్తతస్సంరురుదుస్సమేతా
స్త్రాం వర్జయిత్వా నరదేవపత్నీమ్
రుదన్సుమంత్రోఽపి జగామ మూర్ఛాం
హాహాకృతం తత్ర బభూవ సర్వమ్. 15½

పిమ్మటఁ గౌసల్యాది రాజ భార్యలెల్లరు నచటకు వచ్చి బిగ్గరగ విలపింపఁ జొచ్చిరి. కైకమాత్రము మౌనముతో నచటనే నిలిచి యుండెను. ఇంతలో సుమంత్రుఁడును శోకావేశముచే మూర్ఛనొందెను. పలుమాటలేల! అంతఃపురమెల్ల యార్తనాదములతోను హాహాకారములతోను నిండిపోయెను.

లబ్ధసంజ్ఞస్తతః కించిద్దంతాన్కటకటాప్య చ,
భిందన్మర్మాణి కైకేయ్యా స్సుమంత్రో వాక్య మబ్రవీత్. 16½

అనంతరము సుమంత్రుడు స్మృతి కలవాడై పండ్లు పటపటకొఱుకుచు కైకేయితో హృదయ భేదకములగు మాటలచే నిట్లు పలికెను-

న హ్యకార్యతమం కించి త్తవ దేవీహ విద్యతే,
పతిఘ్నీం త్వామహం మన్యే కులఘ్నీమపి చాంతతః. 17½
మావమంస్థా దశరథం భర్తారం వరదం పతిమ్,
భర్తురిచ్ఛా హి నారీణాం పుత్రకోట్యా విశిష్యతే. 18½

ఓ దేవీ! ఇంతకంటెఁ జేయ గూడని పని మఱియొకటి లేదు. నీవు కేవలము భర్తకు మాత్రమే కాక, కులమునకు నుత్పాతముం దలపెట్టితివని నేనెఱుంగుదును. కోటిపుత్త్రులున్నను స్త్రీకి భర్తతోడి సుముఖత లేకున్న నేమియు లాభము లేదు. కావున నీకు వరము లిచ్చెనని నీ భర్తను మాత్ర మవమానింపకుము.

రాజా భవతు తే పుత్రో భరత శ్శాస్తు మేదినీమ్,
వయం తత్ర గమిష్యామో యత్ర రామో గమిష్యతి. 19½

నామాటను నీవు విననిచో నీపుత్రుఁడగు భరతుఁడే రాజ్యమేలును గాక, మేము మాత్రము రామఁడెచ్చటి కేగునో యచ్చటికే యఱిగెదము-

*[1]న హితే విషయే కశ్చిద్బ్రాహ్మణో వస్తుమర్హతి,
తాదృశం త్వమమర్యాద మద్య కర్మ చికీర్షసి. 20½

* నీ రాజ్యమునం దికనొక్క బ్రాహ్మణుఁడు గూడ నుండబోఁడు, ఇట్టి యమర్యాదకర మగు గృత్యమును దలపెట్టుకొంటివి.

ఆమ్రం ఛిత్వా కుఠారేణ నింబం పరిచరేత్తు యః,
యశ్చైవం పయసాసించే న్నైవాస్య మధురం భవేత్ 21½

మామిడి చెట్టును గొడ్డలితో నరికివైచి వేపచెట్టును బెంచుట కెవ్వఁడైన నిచ్చగించునా? వేప చెట్టును బాలువోసి పెంచినను దాని రసము చేదుగనే యుండును గాని మధురముగ నుండగలదా?

[2]*అభిజాత్యం చ తే మన్యే యథా మాతు స్తథైవ చ,
న హి నింబాత్స్రవే త్క్షౌద్రం లోకే నిగదితం వచః. 22½

1.*అనేన యత్ర ధర్మవిప్లవః జాయతే తత్ర వాసో న కర్తవ్య ఇతి సూచితం. తథా చ మోక్షధర్మే చతుర్ణాం యత్ర వర్ణానాం ధర్మవ్యతికరో భవేత్ న తత్ర వాసం కుర్వీత శ్రేయో౽ర్థీ వై కథంచన, ఇతి.

(1) *ఈ వాక్యము చేత ధర్మవిప్లవము కలుగుచోటులందు వసింపఁదగదని సూచిత మగుచున్నది. అట్లే, మోక్షధర్మమునుఁగూడ "ఎచ్చట వర్ణాశ్రమధర్మములకుఁ దబ్బిబ్బు వాటిల్లునో, యచ్చట శ్రేయః కాముఁడగు వాఁడు వసింపఁదగదు" అని చెప్పఁబడియున్నది.

2*అభిజాత్యమితి :- పురా ఖలు మహర్షి దత్తవరమహిమ్నా తిర్యక్కూజితాది భాషాభిజ్ఞం తవ పితరం స్వశయనే సంచరత్యాః జృంభికాయాశ్శబ్దశ్రవణేన బహుధా హసంతం తవ మాత్రా హసకారణేపృష్టే ఏతదాఖ్యానే స్వస్యమరణం భవేదితి ప్రతిషేధం చకార. తదా "త్వం జీవ వా మా వా" ఇతి నిర్దయం తే మాతా౽వదత్, తదా తవ జననీం, విససర్జ త్వత్పితా, మాతృ సమాన గుణా కన్య కేతి లోకప్రవాదానుసారేణ త్వమపి తాదృశ్యేవేతి భావః.

పూర్వము కేకయ రాజొక మహర్షి నాశ్రయించి "ఇతరులకుఁ దాను జెప్పిన యెడలఁ దన శిరస్సు బద్దలగునటుల శపథము చేసి యా మహర్షి వలన సకల జంతువుల సంభాషణము కూడ తెలిసికొను శక్తిని సంపాదించెను. ఒక దినమున నాతఁడు తనభార్యతో శయనమందిరమున నుండి పక్కయందు సంచరించు చీమల సంభాషణమును విని పక్కున నవ్వెను. అప్పుడాతని భార్య యనుమానించి యా నవ్వునకుఁ గారణమేమని తన భర్త నడిగెను. "నే నీకారణమును నీకుఁ జెప్పిన నాకు మరణము ప్రాప్తించును. గాన నీకది చెప్పగూడ"దని కేకయుఁడు పలికెను. అది విని యతని భార్య, "నీవు బ్రతికినను సరియే, మరణించినను సరియే, నా కా నవ్వునకుఁ గారణము చెప్పక తీరో"దని నిర్బంధించెను. అప్పుడు కేకయుడు తన భార్యబుద్ధిహీనతకుఁగోపించి యామెను విసర్జించెను. ఈ కథను మనమందుంచియే సుమంత్రుఁడు నీవామెకు, గూతురివే గాన "తల్లిగుణములు గూతునకుఁ గలుగును"అను లోక న్యాయము ననుసరించి నీవు నట్టిదానవే యను భావమును వెలిఁబుచ్చెను.

నీ పుట్టినింటి కుల గౌరవములు నిట్టివేయని తలంచెదను. "వేప చెట్టునుండి తేనె స్రవించునా" యను లోకోక్తి యూఱక చెప్పినదియా?

జ్యేష్ఠో వదాన్యః కర్మణ్యస్స్వధర్మ స్యాపి రక్షితా. 23
రక్షితా జీవలోకస్య బ్రూహి రామో ఽభిషిచ్యతామ్,
అన్యథా పరివాదస్తే మహాన్లోకే భవిష్యతి. 24

ఇప్పటికైన దుర్బుద్ధిని మాని, జేష్ఠ పుత్రుఁడును, దాతయును, కర్మిష్ఠుఁడును, స్వధర్మమును రక్షించువాఁడును, లోకమునెల్ల బాలింపఁజాలిన వాఁడునగు రాముని రాజ్యాభిషేకమున కంగీకరింపుము. అట్లు చేయకున్న నీకు లోకాపవాదము తప్పదు.

తచ్ఛ్రుత్వా సా చ కైకేయీ న చ స్మ పరిదూయతే,
న చాస్యా ముఖవర్ణస్య లక్ష్యతే విక్రియా తదా. 25

సుమంత్రుఁ డిన్నివిధములుగ బోధించినను గైకేయికి మనస్సులో నైనను బరితాపము కాని, ముఖవర్ణములో మార్పుగాని యేమియుఁగన్పడదయ్యెను.

సుమంత్రవచనం శ్రుత్వా ప్రాహ తం నృపతిర్వచః. 25½

ఆ సుమంత్రుని మాటలను విని పిమ్మటఁగూడఁ గైకేయి మార్పు జెందని కారణముచే నిక లాభము లేదని దశరథుఁడు సుమంత్రునితో నిట్లనియెను.

ధాన్యకోశశ్చ యః కశ్చిద్ధనకోశశ్చ మామకః.
తౌ రామమనుగచ్ఛేతాం వసన్తం నిర్జనే వనే,
యజన్పుణ్యేషు దేశేషు విసృంజశ్చాప్తదక్షిణాః,
ఋషిభిశ్చ సమాగమ్య ప్రవత్స్యతి సుఖం వనే. 26-27½

ఓ సుమంత్రుఁడా! రాముఁడరణ్యమందున్నను, నచ్చటి పుణ్యప్రదేశముల యందు మహర్షులతోఁ గలిసిమెలిసి యుండి వారలు కోరినంత దక్షిణ లిచ్చుచు, యాగములనుఁ జేయుచు నచ్చటనే సుఖముగ నుండును. కాన నా ధనధాన్యరాసులనెల్ల రాముని వెంటఁ బంపి వేయుము. (అని దశరథుఁడు సుమంత్రునితోఁ జెప్పెను.)

తచ్ఛ్రుత్వా వచనం భీతా కైకేయి ప్రాహ తం కృధా. 28

ఆ దశరథుని మాటలను గైక విని, ధనము పోవునని భయపడి కోపమున దశరథునితో నిటులఁ బలికెను.

రాజ్యం గతధనం సాధో పీతమండాం సురామివ,
నిరాస్వాద్యతమం శూన్యం భరతో నాభిపత్స్యతే. 29

ఓ రాజా! సురనంతయుఁ ద్రావి పిమ్మట వట్టిపాత్రను త్రాగుమని యిచ్చినట్లు, ధన ధాన్యము లన్నియుఁ దీసికొని వట్టి రాజ్యమును నీ విచ్చినచో నా కుమారున కక్కర లేదు- అనియెను.

తవైవ వంశే సగరో జ్యేష్ఠం పుత్రముపారుధత్,
అసమంజ ఇతి ఖ్యాతం తథాఽయం గంతు మర్హతి. 30

రాజా! నీ వొక్కఁడవేనా పెద్ద కొడుకును వనమునకుఁ బంపునది? మఱికొందరు కూడ కలరు. నీ వంశీకుఁడగు సగర చక్రవర్తి తన పెద్దకొడుకగు అసమంజుఁడను వానిని వనమునకుఁ బంపి యుండలేదా! అట్లే నీవును పంపెదవు. దీని కింత యేడ్పేలా? అని కైకేయి పలికెను.

తచ్ఛ్రుత్వా వచనం వృద్ధ స్సిద్ధార్థో వ్యవదచ్చ తామ్. 30½

ఆ మాటలను నచ్చట నున్న వృద్ధమంత్రి యగు సిద్ధార్థుఁడు విని కైకేయితో నిటుల జెప్పెను.

పాపకర్మకృతం పుత్త్రం తత్యాజ సగరః పురా,
రామః కిమకరోత్పాపం యేనైవ ముపరుధ్యతే. 31½

పూర్వము సగరుఁడు, తన పుత్రుఁడైన యసమంజుఁడు పురజనులను బాధించుచుఁ బాపకృత్యములఁ జేయుచుండుటచేఁ దన పుత్రుని వనమునకు బంపివేసినట్లు వినుచుందుము. అట్లు రాముఁడు నీచేత వనమునకు దరుమఁబడఁదగినంతటి పాపకృత్యమేమి చేసినాఁడు? చెప్పుము.

న హి కంచన పశ్యామో రాఘవస్యాగుణం వయమ్,
తమద్య బ్రూహి తత్త్వేన తతో రామో వివాస్యతామ్. 32½

రామునియందు, దుర్గుణము నొక్కటైనను, మేము చూచి గాని వినిగాని యెఱుఁగము.అట్టి దుర్గుణ మేమైన రామునియందున్నటుల నీవు చెప్పినచో వెడలఁగొట్టుటకు మేమును సమ్మతింతుము.

[1]స్వసంప్రాప్తార్థలాభేనాతుష్ట్వా యస్తు *దురాశయా.
ప్రనోదితస్స తు జనః స్థితభ్రంశాద్వినశ్యతి. 33½

తనకున్న దానితో, దృప్తి పడక యేజనుఁడు దురాశా.పీడితుఁడై యితరుల సంపదకుఁ దాపత్రయపడునో, వాఁడు తనకున్నది గూడఁ బోగొట్టుకొని పిమ్మట దుఃఖించును.

---

*అస్మిన్నర్థే దృష్టాన్తీభూతా కాచన కథోదాహ్రియతే, తథాహి, అస్తి కస్మింశ్చిదుపవన కంఠే కోఽపి స్థవిర కాష్ఠికః, స చ, స్వభావదారిద్ర్యేణ కథం కథమపి కాష్ఠాని సంఛిద్య స్వజనాన్పరిపాలయతి, అథైకదా సముద్రరోధసి గత్వా కుఠారేణ పాదపం కర్తితుముపచక్రమే, పరం తు దైవాగత్యా తస్మిన్నేవ క్షణే హస్తాద్భ్రష్టఃపరశు రంభసి పతిత్వా చక్షురవిషయోఽభవత్, తేన స పరమనిర్విణ్ణః ఉచ్చైః క్రందితు మారేభే, తత్పరిదేవనం శ్రుత్వా జలాధిపతే ర్నిరతిశయా ప్రీతిరుపజాతా, తతశ్శాతకుంభనిర్మితం పరశుమేక మంతఃకరణ పరీక్షార్థం తస్మైదదౌ, న హి మమాయం కుఠార ఇతి తం న ప్రతిజగ్రాహ, న పునరంభసి నిమజ్జ్య రజతనిర్మిత కుఠార ఇతి తం న జగ్రాహ, పునస్సలిలే నిమజ్జ్య లోహమయకుఠార మానీయదదౌ, నాయమపి, మే నష్ట కుఠార మానీయ దదౌ, అయమేవ మే కుఠార ఇతి తం గృహీ తవాన్, కాష్ఠికః, తస్మైతుష్టః స్వర్ణరజతమయౌ ద్వావేవకుఠారౌ ప్రత్యర్పితవాన్. స కాష్ఠకృత్తాని గృహీత్వా గృహం యయౌ.

గత్వా సర్వమప్యుదన్తం, గృహే కథనావసరే కశ్చిచ్ఛ్రుత్వా కుఠా రహస్తస్సముద్ర తీరం గత్వా, స్వేచ్ఛాపూర్వకం కుఠార మంభసి నిక్షిప్య, కపట ప్రబంధేన ఉచ్చైః క్రందితుమారేభే, తద్రోదన మాకర్ణ్య పూర్వవజ్జల దేవతా స్వర్ణకుఠార మానీయ "అప్యేష తే కుఠార" ఇత్యపృచ్ఛత్, అయమయం భో రిత్యుక్త్వా గ్రహీతుం కరౌ ప్రసారితవాన్. అస్య ధూర్తతామవగమ్య జలదేవతా అంభసి నిమజ్జ్యాంతర్దధే. కృత్స్నం దినం విలప్యాపి పునర్న కోఽపి సమాగతః, తతస్స్వకుఠారక్షయ జనిత దుఃఖేన స్వభాగ్యం నిందన్ గృహం గతః. అనేన పూర్వోక్త సిద్ధార్థవచనేన దురాశా త్యాజ్యేతి ధర్మ స్సూచితః.

*ఇందులకు దృష్టాంతముగ నొకకథ యిందుదాహరింపఁబడుచున్నది. ఒక యడవి యందొక కట్టెలు కొట్టుకొని జీవించు వాఁడు కలఁడు.వాఁడు చాలా దరిద్రుఁడు. ఒక నాఁడతఁడు సముద్రతీరమున కేగి సముద్రములోనికి వంగియున్న యొకచెట్టునెక్కి కట్టెలు కొట్టుటకుఁ బ్రారంభించెను. అప్పుడు దైవగతిచేత నతని చేతియందున్న గొడ్డలి సముద్రము నందు జారి పడెను. అందుచేత నాతఁడు ఖిన్నుఁడై బిగ్గరగ నేడ్చుటకు మొదలు పెట్టెను. సముద్రుఁడు మనుష్యాకారముతో వచ్చి యతని దీనాలాపములను విని మిక్కిలి దయతో నతని యంతఃకరణమును బరీక్షింపఁగోరి యొక బంగారు గొడ్డలి నాతనికిఁ దెచ్చియిచ్చెను. వాఁడా గొడ్డలిని జూచి యది నాది కాదని సముద్రునితో చెప్పెను. ఆ సముద్రుఁడు నీటియందు మునిగి వెండి గొడ్డలితోఁ బైకివచ్చి "యీ గొడ్డలియేనా నీది" యని ప్రశ్నించెను. అదియు నాది కాదని యాఁతడు బదులు చెప్పెను. మఱల సముద్రుఁడు నీటి యందు మునిగి యొక యినుప గొడ్డలిఁదెచ్చి "యీ గొడ్డలి యేనా? నీది "యని యడుగగా "నిదియే నా గొడ్డలి" యని సంతోషముతో దాని నందుకొనెను. వాని సత్యమునకు మెచ్చి సముద్రుఁడు అతనికి బంగారు

1.కవిః ||

తదలం తే శ్రియా మానమలం తే రాజ్యకాంక్షయా,
లోకతో ఽపి చ తే రక్ష్యః పరివాదశ్శుభాననే! 34½

కావున నో కైకేయీ! నీకున్న సంపదతోఁ దృప్తిపడి దురాశను విడిచి రాజ్య కాంక్షను గట్టిపెట్టుము. ఈయపయశస్సు నీకు శుభప్రదము గాదు. (అని సిద్ధార్థుఁడు పలికెను.)

శ్రుత్వా సిద్ధార్థవచనం కైకేయీం ప్రాహ తాం నృపః. 35

ఇంతలో దశరథుఁడు మూర్ఛనుండి మేల్కొని యట్లు పలుకుచున్న సిద్ధార్థుని వాక్యములు విని తాను గూడఁ గైకతో నిట్లు పలికెను -

ఏతద్వచో నేచ్ఛసి పాపవృత్తే
హితం న జానాసి మమాత్మనో వా.
అనువ్రజిష్యా మ్యహమద్య రామమ్,
రాజ్యం చిరం భుంక్ష్వ సుతేన సాకమ్. 36

పాపిని! నీవు నీ హితమును, నా హితమును గూడ తెలిసి కొనఁ జాలకుంటివి. ఇప్పటి కైనను నీ సిద్ధార్థుఁడు చెప్పినట్లు చేయుము. కాకున్న నీ కొడుకు రాజ్యమేలుచుండ నీవు కులుకుచు రాజ్య వైభవము లెల్ల ననుభవించుము. నేను గూడ రాము ననుసరించియే యఱిగెదను.

ఇత్యాశ్చర్య రామాయణే, అయోధ్యకాండే ప్రథమభాగే ఏకాదశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున అయోధ్యకాండమున ప్రథమభాగమున
పదునొకండవ సర్గము ముగిసినది.

గొడ్డలి, వెండి గొడ్డలి గూడ నిచ్చి యంతర్హానుఁడయ్యెను. ఆకట్టెల వాఁడును మిక్కిలి సంతుష్టుఁడై తన పల్లెకేగి యా వృత్తాంతము నెల్ల ప్రజలకు వినిపించెను.

అది విని మఱియొకడు గొడ్డలితో సముద్ర తీరమున కేగి యాతీరమునందలి చెట్టునెక్కి కట్టెలు కొట్టు చున్నట్టు నటించి బుద్ధిపూర్వకముగాఁ దన గొడ్డలిని సముద్రమున జారవిడచి బిగ్గరగా ఏడ్వ సాగెను. అదివిని పూర్వము వలెనే సముద్రుఁడు బంగరు గొడ్డలితో నతనికి ప్రత్యక్షమై "ఇది యేనా నీ గొడ్డలి" యని నడిగెను. వాఁడును "నిదియే నా గొడ్డలి " యని యందుకొనుటకై చేతులు సాచెను. వాని ధూర్తత్వమునకు సముద్రుఁడు కోపించి యా గొడ్డలితో గూడ నంతర్హానుఁడై తిరిగి రాఁడాయెను. ఆ కట్టెల వాఁడును సాయంకాలము వరకు నిరీక్షించి లాభము లేక విషణ్ణుఁడై చేతులు జాడించుకొనుచు నింటికఱిగెను. ఇట్లే పై సిద్ధార్థ వచనముచే దురాశ కూడదనియెడి ధర్మము లోకమునకు సూచిత మగుచున్నది.

ద్వాదశస్సర్గః - పండ్రెండవ సర్గ

[1]సిద్ధార్థస్య వచో నిశమ్య సహసా రామోఽబ్రవీత్తం ప్రతి
త్యక్త్వా రాజ్యమిదం వనే నివసతో కోశాదినా కిం మమ,
క్షిప్రం త్వం పితరం ఖనిత్ర మధునా చీరాణ్యరంత్వా నయే
త్యుక్తా కేకయ పుత్రికా ద్రుతమగా దానేతు మంతర్ముదా. 1

శ్రీ రామచంద్రుఁ డా సిద్ధార్థుని వాక్యములను విని యతని కిట్లనియెను. ఈ రాజ్యము నెల్ల వదలి వనమందు నివసించి కందమూలాదులను భుజించు నాకు నీ ధనాగారములతోఁ బనియేమి! నాకు గావలసినవి యొక గంపయు, నొక తవ్వుకోలయు, నారచీరలు మాత్రమే! కాన వానిని వెంటనే తెచ్చి యిమ్ము, అనఁగా విని యా కైక సంతోషముతో నా వస్తువులను దెచ్చుటకుఁ జరచర గృహములోని కఱిగెను.

గత్వాంతర్వర్ష సంఖ్యాని చీరాణ్యానీయ చాగతా,
కైకేయ్యదా ద్రాఘవాయ సీతాయై లక్ష్మణాయ చ. 2

అట్లఱిగి పదునాలుగు సంవత్సరములకును సరిపడు నార చీరలను దెచ్చి కైక రామునకును సీతకును లక్ష్మణునకును బ్రత్యేకముగా నిచ్చెను.

స్వచీరే పురుష వ్యాఘ్రః కైకేయ్యాః ప్రతిగృహ్యతే,
సూక్ష్మ వస్త్ర మవక్షిప్య మునివస్త్రాణి పర్యధాత్,
లక్ష్మణ శ్చాపి చ తథా చక్రే చ పితురగ్రతః. 3½

కైకేయి వలన నా నారచీరలను బురుష శ్రేష్ఠుఁడగు నారామచంద్రుఁడు స్వీకరించి యా మృదువస్త్రములను విసర్జించి మునివస్త్రములను ధరించెను. లక్ష్మణుఁడును రాముని వలె నా కైక యిచ్చిన మునివస్త్రములను దండ్రిముంగిట ధరించెను.

సీతా తత్పరిధానం చాజానతీ ప్రాహ రాఘవమ్,
కథంను చీరం బధ్నంతి మునయో వనవాసినః. 4½

1క.వి.

సీతమాత్ర మా నారచీరల నెట్లు ధరించవలయునో యెఱుంగక రామునితో నిట్లు పలికెను. నాథా! వనవాసులగు మును లీచీరల నెట్లు కట్టుకొనియెదరు?

ఇత్యుక్తే రాఘవ శ్చీరం బద్ధ్వా నంశుకోపరి,
తద్దృష్ట్వాఽంతః పురే నార్యో రుదన్త్యో బహుధా తదా,
కైకేయీం దూషయంత్యశ్చ వచనం రామ మబ్రువన్. 6

ఆమాట విని సీత కట్టుకొనియున్న కట్టుపుట్టముపై శ్రీరాముడే నార చీరను స్వయముగాఁ జుట్టుచుండెను. ఆ ఘోరమును జూచి యచ్చటి యంతఃపుర స్త్రీలెల్లను ననేక విధముల విలపించి కైక ననేకవిధముల దూషించియు బిదప రామునితో నిట్లు పలికిరి.

వత్స నైవం నియుక్తేయం వనవాసే మనస్వినీ,
నేయ మర్హతి కల్యాణీ వస్తుం తాపసవద్వనే. 7

నాయనా! రామా! మీతండ్రి సుమనస్కురాలైన యీ సీతను నిన్నువలె వనవాసమునకు నియమించి యుండలేదుగాన శుభప్రదురాలైన యీ సీతను తపోవనమునకుఁ దీసుకొని పోఁదగదు తండ్రీ! (అని యంతఃపుర కాంతలు పలికిరి.)

నివార్య రాఘవం సద్యో వసిష్ఠో వాక్య మబ్రవీత్,
మృదుచేల విభూషాది భూషితా మైథిలీ పునః,
అర్హత్యాగంతు మటవీం యతో సా న వృతా వనమ్. 8½

అప్పుడు వసిష్ఠుఁడు రాముని వారించి యిట్లు పలికెను. రామా! వనగమనమున కీమె యెవ్వరి చేతను నాజ్ఞాపింపఁబడియుండలేదు. కావున నీమె వస్త్రాభరణాదులను వదలకయే నిన్ననుసరించవలయును.

***తతో రాజా శుచిం ప్రాహ కోశాధీశ మిదం వచః,**
వాసాంసి చ మహార్హాణి భూషణాని వరాణి చ,
వర్షాణ్యేతాని సంఖ్యాయ వైదేహ్యాః క్షిప్రమానయ. 9-10

1.* పిమ్మట దశరథుఁడు శుచియగు ధన గృహాధిపతితో నిట్లు పలికెను.ఈ వనవాస కాలమునకు సరిపడు విలువ గల వస్త్రములను, శ్రేష్ఠములైన భూషణములను వెంటనే తెచ్చి వైదేహి కిమ్ము.

*[2]తత స్తదానీత సుభూషణాద్యైః
గాత్రాణి సా భూషయతిస్మ చిత్రైః,
సా భూషితా మైథిల రాజకన్యా
తదా ప్రభే వాంశుమతో రరాజ. 11

1.*అనేన కోశాధికారే శుచి రేవ నియోక్తవ్య ఇతి సూచితం. తథా చ రాజధర్మే కోశాఖ్య పటలం యస్య కోశవృద్ధి పరై ర్నరైః ఆప్తైశ్శుద్ధైశ్చ సతతం చీయ తే స నృపోత్తమః ఇతి.

1. *ఈ వాక్యమునఁగోశాధికారినిగ బరిశుద్ధునే నియోగించవలయునని సూచింపఁబడినది. ఇట్లే రాజధర్మమందు గూడఁ జెప్పఁబడినది. కోశాగారముల యందు (ధనపు కొటలో) ధనమును వృద్ధిచేయు సమర్థులును, ఆప్తులును, బరిశుద్ధులును (మంచి మనస్సుకలవారు)నగు వారినే రాజు నియమించ వలయు ననియు, నటుల నియమించుట వలన నతని కోశాగారములు వృద్ధిఁజెందు ననియు (జెప్పఁబడినది.)

2.*నను రామేణ చీరే ధృతే కౌశేయాదికం సీతా కథం న ధృతవతీ, పత్న్యాస్సమాన వ్రతచారిత్వస్య ధర్మత్వాత్ తథైవా ఽరణ్యకే పర్వణి ప్రాప్య భార్యా మగస్త్యస్తు లోపాముద్రా మువాచ హ, మహార్హాణ్యుత్సృజైతాని వాసాం స్యాభరణాని చ, ఇత్యుక్త్వా సాఽపి జగ్రాహ వల్కలా న్యజినాని. చ ఇతి అతః కౌశేయాదిధారణ మయుక్త మితిచేన్న, సత్యం యతో ఽసౌ వృతావన మితి వసిష్ఠ వచనం, వాసాంసి చ మహార్హాణి వై దేహ్యాః క్షి ప్రమానయేతి "దశరథ వచనం చ పరిపాలయతా రామేణా ఽప్రతిషేధా త్స్వభర్తృభిప్రాయేణాత్ర సీతాకృత కౌశేయాది ధారణం యుక్తమేవేతి జ్ఞేయమ్.

భార్య భర్తతో వ్రతాచరణాదులయందు సమాన ధర్మములు గలదిగ నుండవలెనని శాస్త్రము చెప్పుచుండ, రాముఁడు నార బట్టలు ధరించఁగా సీత పీతాంబరమును ధరించుట యుక్తముగా లేదు. ఇట్లే భారతమునం దరణ్యపర్వమందును గలదు. అగస్త్యుఁడు లోపాముద్రను పెండ్లాడి యామెతో నిట్లు పలికెను. ఓ ప్రేయసీ! తపోవనమున నీయమూల్యములగు వస్త్రములను నాభరణములను విడిచి నారచీరలను ధరించుము, అనగా విని లోపాముద్ర వాని నన్నిటిని వదలి నారచీరలను ధరించెను. (అని చెప్పఁబడియున్నది) కావున సీత దివ్యాంబరాభరణంబుల ధరించుట యయుక్తము అని యాశంక కలుగఁగా సమాధానము చెప్పఁబడుచున్నది. "సీతకు వనగమన మాజ్ఞాపింపఁబడలేదు, కాన దివ్య వస్త్రాభరణములతో సీత వెళ్ళవలయునుగాని నార చీరలతో వెళ్ళ గిట్టదు. "అను వసిష్ఠవచనము "అమూల్యములగు వస్త్రాభరణాదులను శీఘ్రముగఁ దెచ్చి వైదేహి కిమ్ము"అను దశరథుని వచనమునుగూడ రాముఁడు పరిపాలించుచు సీతను నిషేధింపక యూరకుండుట వలనను గూడ తన భర్తయొక్క యభిప్రాయము ననుసరించి సీత వస్త్రాభరణాదులను ధరించుట యుక్తమనియే తోచుచున్నది.

1క.వి.

అనంతర మాకోశాధిపతి తెచ్చియిచ్చిన విచిత్ర వస్త్రాభరణములను సీత ధరించి కేవలము సూర్యప్రభఁబోలె ప్రకాశించెను.

అథ తాం సంపరిష్వజ్య కౌసల్యాఽశ్రువిముంచతీ,
మూర్ధ్న్యుపాఘ్రాయ చ తదోపదిదేశ ముహు ర్ముహుః. 12

అప్పుడు కౌసల్య కన్నీరుఁ గార్చుచు సీతను గౌగిలించుకొని శిరంబు మూర్కొని మాటమాటికి నిట్లుపదేశింపఁజొచ్చెను.

[1]ఏష స్వభావో నారీణా మనుభూయ పురా సుఖమ్,
అల్పా మప్యాపదం ప్రాప్య దుష్యంతి ప్రజహత్యపి. 13

ఓ మైథిలీ! స్త్రీలు సంపత్కాలమందు భర్తవలన సమస్తసుఖములను బొంది, కొంచెమేని యాపద వచ్చినప్పుడాతని దూషించెదరు. మఱియు విడిచి పెట్టెదరు. ఇది స్త్రీలకు స్వభావము.

న త్వయా నావమంతవ్యః పుత్రః ప్రవ్రాజితో మమ,
తవ దైవత మస్త్వేష నిర్ధనస్సధనోఽపి వా,
తచ్ఛ్రుత్వా వచనం సీతా కౌసల్యాం ప్రాహ సా పునః. 14½

నా పుత్రుఁడు వనవాసి యయ్యెనని యెన్నఁడును నీ వవమానింపకుము సుమా! అతఁడు ధనవంతుఁడైనను ధనహీనుఁడైనను నీకు దైవ సముఁడు.

కరిష్యే సర్వమేవాహ మార్యా యదనుశాస్తి మామ్,
అభిజ్ఞాఽస్మి యథా భర్తుర్వర్తితవ్యం శ్రుతం చ మే. 15½

ఓ పూజ్యురాలా! నీ వాజ్ఞాపించినట్లు సమస్తమును నేను జేయగలను. భర్తతో నెట్లు సంచరింప వలయునో యా విషయము లెల్ల నేను బాగుగ నెఱుఁగుదును.మఱియు మీవంటి పూజ్యురాండ్ర వలనఁగూడ వినియుంటిని.

[2]సీతావచ శ్శ్రవణమజన్య సుమోదయుక్తా
మాతౄః ప్రణమ్య సకలా స్త్విద మాహ రామః
అజ్ఞానతః ప్రణయతః పరుషం పురోక్తం
యద్యస్తి తన్మమ వచో నిఖిలాః క్షమంతామ్. 16½

1కవిః 2 వా.రా.

అట్టి సీతా వాక్యములను వినుట వలనఁ గలిగిన యానందాతిశయమున బొంగి పోవుచున్న తల్లులకు నమస్కరించి రాముఁడిట్లు పలికెను. ఓ తల్లులారా! అజ్ఞానము వలనఁగాని, చనువు వలనఁగాని నేనెన్నఁడైన మిమ్ముఁగూర్చి పరుషముగా మాటలాడి యున్నయెడల వానినెల్ల క్షమింపఁ గోరుచున్నాను. (అని రాజపత్ను లందఱను రాముఁడు ప్రార్థించెను.)

అథ రామః పితుః పాదౌ గృహీత్వా ప్రాహ తం పునః,
మమ మాతా చ కౌసల్యా రక్షణీయా త్వయా తథా,
న త్య జేన్మద్వియోగేన యథాసూన్ననసీ మమ. 17-18

అనంతరము రాముఁడు తండ్రి పాదములను బట్టుకొని యిట్లు ప్రార్థించెను. నావియోగము వలనఁ గలిగిన దుఃఖము చేత నాతల్లి ప్రాణములు వీడకుండు విధముగ నెల్ల వేళలయందును నీవామెను రక్షించ వలయును సుమా!.

యవీయసీ మే జననీ దూషణీ యా న చ త్వయా;
కైకేయీం జననీం తాత! వనవాస గతే ర్మమ
న హేతు భూతాం జానీహి *పూర్వ కర్మైవ కారణమ్. 19½

---

*పూర్వకర్మైవ కారణ మితి.

వస్తుతస్తు విచారితే పూర్వ కర్మైవ కారణమితి ద్యోత్యతే. విష్ణోరేవ రామత్వే నాఽ వతీర్ణత్వాత్ శ్రీ రామ పూర్వజన్మ భూత విష్ణునా కృత మితర వంచనారూపం కర్మైవాస్మి న్జన్మని తదభిన్నేన రామేణానుభూయతే. విష్ణోః బృందాశాప భృగుశాపాదయః బహవస్సన్తి, సర్వేఽపి తే శాపా స్త్వస్మిన్ రామావతార ఏవ నివర్తనీయా భవన్తి.

బృందాశాపః

జాలంధరస్య జాయాయాః పాతివ్రత్య మహత్త్వతః
మృతిహీనో బలాఢ్యస్సన్ చిరం సర్వై స్సురై స్సహ
యుద్ధ్వా విజిత్య తాన్సర్వాన్ రుద్రేణ యుయుధే తతః
యుధ్యమాన స్తదా కామరూపి సాక్షా చ్ఛివాకృతిః
మహావృషభ మారూఢ స్త్రినేత్రశ్చ జటాధరః

బ్రహ్మాదిభి స్సురై ర్వాపి భోక్తవ్యం కర్మ హి ధ్రువమ్,
నా భుక్తం క్షీయతే కర్మ కల్పకోటి శతై రపి. 20½

బ్రహ్మాది దేవత లేనియు దమకర్మఫలము ననుభవింపకుండ దరింపనేరరు, ఎన్నికోట్ల కల్పముల కైనను దానాచరించిన కర్మ యనుభవింపక క్షీణింపదు.

గౌరీం మోహయితుం చాఽగాదంతర్ధానం గతాఽథ సా.
సోఽపి యుద్ధభువం భూయః ప్రాప్తవా న్సా భయాన్వితా,
విష్ణుం సస్మార మనసా స చాఽగత్యాహ పార్వతీమ్.
సర్వం విదిత మాసీ న్మే పంథా స్తేనైవ దర్శితః,
వయ మ ప్యన్వయాస్యామో నాన్యథా వధ్యతాం వ్రజేత్.
ఇత్యుక్త్వా తత్కళత్రం తు సంమోహయితు కాముకః,
పాతివ్రత్యస్య భంగాయ బృందాయా స్సోఽకరోన్మతిమ్.
అథ బృందారకా దేవీ స్వప్న మధ్యే దదర్శ హ,
భర్తారం మహిషారూఢం తైలాభ్యక్తం దిగంబరమ్.
విశ్రాన్త్యై వన మాయాతా సఖీ ద్వయ యుతా తు సా,
తత్ర విష్ణుః పురాగత్య తాపసం వేష మాశ్రితః.
స్వ ద్వారపాలా వసురౌ కృత్వాఽసంస్థాపయ ద్రహః,
రాక్షసౌ ద్వౌ తదా దృష్ట్వా భీతా సా తు పలాయితా.
తతస్తం తాపసం ప్రాహ మునే మాం రక్ష చాధునా,
హుంకారేణైవ తౌ ఘోరౌ స చకార పలాయితౌ.
ప్రణమ్య తాపసం పశ్చాత్ బృందా వచన మబ్రవీత్,
జలంధరో హి మే భర్తా రుద్రం యోద్ధుం గతః ప్రభో.
స తత్రాఽస్తే కథం యుద్ధే తన్మే కథయ సువ్రత,
ఇత్యుక్త స్తాపన స్తూర్ధ్వ మపశ్య న్మాయిక స్తదా.
తావ త్కపీ సమాయాతౌ ప్రణమ్య పురత స్స్థితౌ.
జాలంధర సమాచారం జ్ఞాత్వాఽఽగంతవ్య మిత్యథ.
మునినాఽఽజ్ఞాపితౌ ద్వౌ తు గతా ఏవ నభో ద్రుతమ్,
శిరః కబంధే హస్తే చ గృహీత్వా సముపస్థితౌ.
తాని దృష్ట్వా భయార్తా సా పపాత భువి మూర్ఛితా.

*మఱియు నా చిన్నతల్లియగు కైకేయిని నీ వెన్నఁడును దూషింపకుము సుమా! తండ్రీ! నావనవాస గమనమునకు నా పురాకృతకర్మయే కారణము గాని నా తల్లియగు కైక కారణ భూతురాలని తలపకుము.

కిం చోదీచిం తు దిక్సూచీ యథా సంసూచయే త్సదా,
తథా దైవం తు సర్వత్ర భద్రం సంసూచయే త్పితః. 21½

మునిః:-

తథాఽ పి త్వ త్కృపావిష్ట ఏనం సంజీవయామ్యహమ్.
ఇత్యుక్త్వా సించయ త్స్వీయ కమండలు జలేన తమ్,
స జీవిత స్తత్ర ముని రంతర్ధానం గతోఽభవత్,
రేమే తయా హరిస్త్వేవ జాలంధర సురూపధృత్,
బృందయా తద్వనే, పశ్చాత్ జ్ఞాత్వా శ్రీశం శశాప సా.
ధి క్త్వదీయం హరే! శీలం పర దారాభిమానినః,
యౌ త్వయా మాయయా ద్వార్థ్సౌ స్వకీయౌ దర్శితౌ మమ.
తావేవ రాక్షసౌ భూత్వా తవ భార్యాం హరిష్యతః,
త్వం చాఽపి భార్యా దుఃఖార్తో వనే కపి సహాయవాన్
భ్రమావనౌ త్వం శేషేణయ స్తే శిష్యత్వ మాగతః.,
ఇతి స్కాందోక్తా బృందా శాపకథా గ్రాహ్యా.

*నిజమాలోచింపఁగాఁ బూర్వకర్మయే రాముని వనవాసాదులకుఁ గారణమని తోఁచుచున్నది. విష్ణువే రాముఁడై భూమియందవతరించుటవలన శ్రీ రామునకు బూర్వజన్మయగు విష్ణు రూపముతోఁజేసిన యితరులను వంచించుట రూపమైన కర్మయే యీ జన్మయం దనుభూత మగుచున్నది.విష్ణువునకు బృందాశాపము,నారద శాపము, భృగు శాపము మొదలగు ననేక శాపములు గలవు. ఆశాపము లన్నియు నీ రామావతారమందే యనుభవింపవలసి యున్నవి.

విష్ణువునకు బృంద యిచ్చిన శాప మిట నుదాహరింపఁబడుచున్నది. పూర్వము జాలంధరుఁడను రాక్షసుఁడు తనభార్య పాతివ్రత్య మహిమచేతఁ జావులేని వాఁడై బలసంపదచే నెల్ల దేవతలను జయించి యనంతరము రుద్రునితోఁగూడ యుద్ధము చేయుచునే యా రాక్షసుఁడు యుద్ధమునుండి మరలి తన రాక్షస మాయచే శివుని రూపమును ధరించి వృషభవాహనారూఢుఁడై పార్వతిని మోహింపఁజేయుటకై కైలాసమున కఱిగెను. ఈతని మాయను గ్రహించి పార్వతియు నంతర్ధాన మయ్యెను. రాక్షసుఁడును

దిరిగి రుద్రునితో యుద్ధము చేయుటకై యుద్ధభూమి కరిగెను. జాలంధరుఁడు తనను మోసగింప వచ్చుటవలనఁ జాల వెఱగంది పార్వతి మనస్సునందు విష్ణువును స్మరించెను. అంతట విష్ణు వచ్చటకు వచ్చి పార్వతితో నిట్లు పలికెను. ఓ పార్వతీ! నీవు నన్నెందుకు స్మరించితివో నాకు తెలిసినది. ఆ రాక్షసుని విషయమంతయు నేనెఱుంగుదును. నిన్ను వంచించుట కాతఁడు రుద్ర రూపమును ధరించి వచ్చినాడు గాన నాతడు చూపించిన యా యుపాయము చేతనే అనఁగా మారువేషముతో నతని భార్యకుఁ బాతివ్రత్య భంగముఁజేసి యాతని మడియింప వలయును. కాకున్న నింకొకవిధముగ నీతఁడు వధ్యుఁడు గాఁడు. ఇట్లు పార్వతికి ధైర్యముఁ జెప్పి యాతని భార్యయగు బృందను మోహింపఁజేసి యామె పాతివ్రత్యమును భంగము చేయుటకు శ్రీహరి సంకల్పించుకొనెను.

అటుఁ బృందయుఁ దన భర్త నూనెపూయబడిన శరీరముతో దిగంబరుఁడై యొక దున్ననెక్కి దక్షిణాభిముఖుఁడై పోవుచున్నట్లు కలగని భయపడి వెంటనే మనశ్శాంతికై తనచెలికత్తెలతో నుద్యానవనమునకు వచ్చెను. అంతకుఁబూర్వమే విష్ణు వాయుద్యానవనమునకు వచ్చి తన ద్వార పాలకుల నిద్దరను రాక్షసులనుగాఁజేసి వారిని రహస్యముగా నొక్కచోట దాచి తానొక ముని రూపమును ధరించి యొకచోట దొంగ జపముఁ జేసికొనుచుండెను. విశ్రాంతికై యుద్యానవనమునకు వచ్చియున్న బృందను నా మాయికులగు రాక్షసులిద్దరును భయపెట్టిరి. వారిని జూచి యామె భయపడి పరుగెత్త సాగెను. ఇంతలో నామె కా కపటముని గన్పడఁగా నాతని యామె శరణుజొచ్చెను. ఆ ఋషియు నొక హుంకారముతోడ నా రాక్షసులను బారదోలెను. అప్పు డా బృంద యామునికి నమస్కరించి మహాత్మా! నా భర్తయగు జాలంధరుఁడు రుద్రునితోడ యుద్ధముచేయ నరిగినాడు. అతఁ డా యుద్ధమున నే స్థితియందుడునో యొకింత దివ్యదృష్టిచే వీక్షించి నాకుఁ జెప్పుఁడని వేడెను. పిమ్మట ఋషియు నేమియో యాలోచించుచున్న విధమున నాకసమువంకఁ జూచెను. ఆ క్షణముముననే యాతని మాయవలన, రెండు కోతులు వానియెదుట నమస్కరించి నిలిచెను. వాటి కామునియును జాలంధరుని సమాచారమును దెలిసికొని రండని యాజ్ఞాపించెను. ఆతని యాజ్ఞను శిరసావహించి యవి రెండు నాకసమున కేగినట్లే కనిపించి యొక శిరస్సును, ఒక మొండెమును, రెండు చేతులను దెచ్చి యా ముని యెదుటఁబెట్టెను. బృందయు వాటినిఁ జూచి యా శిరస్సు, మొండెము, చేతులును తన భర్తవే యగుటచే భయమంది భూమిపై మూర్ఛిల్లెను. అంతట మునియు నామె నూరడించి నీ యనుగ్రహమే

నాయందుండవలెఁగాని, నిమిష మాత్రములో నీతని బ్రతికింపఁగలను - అని తన కమండలములో నున్న జలము నాశిరస్సుపైఁ జల్లెను. ఇంతలో నా జలంధరుఁడు బ్రతికెను. మునియు మాయమయ్యెను. (అనఁగా గపట ముని రూపముతో నున్న విష్ణువే జాలంధరుఁ డయ్యెనని యెఱుంగ వలయును)

అంతట నా జాలంధర రూపుఁడగు విష్ణువు బృందతోఁగూడి యామె పాతివ్రత్యమునకు భంగముఁ గలిగించెను. బృందకుఁ బాతివ్రత్య భంగమయిన వెంటనే జాలంధరుఁడు యుద్ధములో రుద్రునిచేఁ జంపఁబడెను. బృందయుఁ దనతోఁగూడి భోగించిన యాతఁడు విష్ణువని తన పాతివ్రత్య మహిమవలనఁ దెలిసికొని కోపించి విష్ణువున కిట్లు శాపమిచ్చెను. ఓరీ! పరదారల నపహరించుఁజాతకీ! నీ శీల మెంత నీచమైనది. ఏ ద్వార పాలకుల సహాయమున నీవు నన్ను వంచించితివో, వా రే రాక్షసులై నీ భార్యను దొంగిలించుదురుగాక. పరభార్యయగు నన్ను వ్యథఁబెట్టితివి గాన నీవును భార్యా దుఃఖముచేత విలపింతువు గాక, మఱియుఁ గోతులిచ్చట నీకు సహాయములయ్యెను గాన నీ కా కోతులే సహాయములగుఁ గాక! ఆది శేషుని శిష్యునిఁగాఁ జేసికొని నన్ను వంచింతివి గాన, నాయాది శేషువే నీకు సహాయము కాఁగా భూలోకమునఁ జరింతువు గాక అని బృంద శాపమిడెను.

ఇది స్కాందమునఁ జెప్పిన బృందా శాపకథ.

అథ నారద శాపః

పర్వతో నారద శ్చేతి మహర్షి సముపాగతౌ,
అంబరీషస్య భవనం తత్కన్యాం చ దదర్శతుః.
అయాచేతాం మహారాజ మంబరీషం సుతాం తదా,
కథం ద్వాభ్యాం ప్రదాతవ్యా కన్యైకా సంస్థితా మమ.
యదాయం వరయే దేషా తస్మై దాస్యామ్యసంశయః,
విష్ణుం కామయతే చిత్తే మమ కన్యా సదాపునః.
ఇత్యుక్త్వా వేకశో గత్వా యయాచేతాం హరిం చ తౌ,
త్వ చ్ఛరీరాకృతిం దేహి కించి త్కాలం హరే! తు మే.
వాన రాస్యం మదన్యస్య స్వయంవర విధౌ విభో!,
ముఖం వానర రూపం చ కృతం తేన మహాత్మనా.
స్వయంవరే స్వయం ప్రాప్తః మనుజాకృతి రేవ చ,
మాలాం గృహీత్వా సదసి సాక్షా ద్విష్ణుం వృతా హ్యభూత్.
తత్ర గత్వాఽబ్రవీత్క్రుద్ధో నారదో విష్ణు మప్రియః,

ఛలయిత్వా తు మా మేతాం యథా త్వం హృతవానసి.
తథా తవా పి ఛలతః కాంతా మపి హరిష్యతి,
కో ఽపి దైత్యో న సందేహః పున శ్శృణు వదా మ్యహమ్.
యతో ముఖం వానరాభం కృతవా నసి మే విభో!
భవా నపి సఖా భూయాత్ వానరస్య కియద్దినమ్.
ఇతి నారద శాప స్సమాప్తః

నారద శాపము

పర్వతుఁడు నారదుఁడు అను నిర్వురు మహర్షు లొకప్పు డంబరీషుని గృహమున కరుదెంచి యాతని కూతురిని జూచి మోహించి నీ కూతురిని నాకిమ్ము "నాకిమ్ము" అని యారాజును యాచించిరి. అంబరీషుఁడును "నా కున్నది యొక్క కూతురు గదా? మీకిర్వురకును నేనిచ్చుట యెట్లు సంభవ మగును? కావున నామె యెవ్వని గోరునో వానికిచ్చి వివాహముఁ జేయుదును. అదియును గాక నాకూతురు విష్ణువును మనస్సునందు భర్తనుగాఁ గోరుచున్నది. అనఁగా విని వారిద్దరును వేర్వేరుగా రహస్యముగా విష్ణువు వద్దకేగి తమ సంగతిఁ జెప్పి "అంబరీషుని కూతురు స్వయంవర దినమున నాకు నీరూపు కలుగ వలయును "అనియు, "నా వైరి ముఖమునందు వానర రూపము కలుగ వలయును" అనియు వరముల వేడుకొనిరి. ఇద్దరును దనభక్తులేకాన నవ్విధముగనే వారిద్దరకును విష్ణువు వరంబు లొసంగెను. ఆ విష్ణుని వరమహిమచే నారద పర్వతు లిద్దరకును శరీరములయందు విష్ణురూపమును, ముఖముల యందు. కోతి రూపములు సంభవించెను. ఇంతలో నంబరీషుని కూఁతురు స్వయంవర మహోత్సవమునకు విష్ణువు మనుజాకృతితో నటకు వచ్చెను. ఆ కన్యయుఁ బుష్పమాలికం దెచ్చి యాస్వయంవర సభయందు మానవాకృతితో నున్న విష్ణుని మెడయందు వైచెను, అంతట నారదుడు విష్ణువు తనముఖమును వానరరూపమునుగాఁ జేసెనని తెలిసికొని తనను మోసగించి తాను గోరిన కన్యను విష్ణువు హరించినందులకు మిక్కిలి కోపించి యాతని నిట్లు శపించెను 'నీవు నన్ను మోసగించి యీ కన్యను హరించితివి గాన, ఇట్లే నీ భార్యను గూడ నొకానొక రాక్షసుఁడు హరించగలఁడు, మఱియు నా ముఖమునకు వానరాకృతిఁ గల్పించితివి గాన నీకుఁ గొన్ని దినములు వానరులే చెలి కాండ్రగుదురు గాక' (యని)

ఇది నారద శాపము.

తండ్రీ! దిక్కును సూచించుముల్లు (అనగా సూదంటు రాయి) ఎల్లప్పుడు నుత్తర దిక్కును సూచించునట్లు దైవము గూడ నెల్లచోటులను శుభమునే సూచించుచుండును.

మ మాటవ్యాం నివాసేన యో లాభ స్సముదేష్యతి,
తం హి కో వా విజనాతి పిత స్త్వం మా విచారయ. 22½

నా యరణ్యావాసమువలన నెట్టి లాభములు గల్గనున్నవియో యెవ్వరు చెప్పఁగలరు? కావున తండ్రీ! నీవు విచారింపకుము.

అథ భృగు శాపః

స్వ పుత్త్రే శుక్రే దేవ శిక్షార్థం రుద్రసమీపే తపస్యతి సతి దేవ పీడితా అసురా శ్శుక్ర మాతరం భృగుపత్నీం శరణ మగచ్ఛన్ సాచాఽసురరక్షార్థమింద్రం హంతు ముద్యుక్తా. తాం చేంద్ర ప్రార్థితో విష్ణురాసాద్య తస్యా శ్శిర శ్చిచ్ఛేద. తదా భృగురాగత్య యస్మాత్త్వం మమ భార్యా వియోగం కల్పితవానసి తస్మా త్త్వమపి భార్యయా సహ వియోగీ భవ త్వితి విష్ణుం శశాప. త చ్ఛాపో ఽప్యస్మి న్రామావతారే విష్ణ్వభిన్నేన రామేణ నివర్తనీయః ఇతి మత్స్య పురాణోక్తా కథాఽత్రాను సంధేయా. పూర్వోక్త శాపైః రాక్షస కర్తృక భార్యాపహరణ భార్యావియోగ కపిసఖ్యాదీనా మనుభవనీయత్వేన తత్పూర్వరంగ భూతం వనగమన మపి తద్వశ మేవ. అన్యథా గృహస్థాయా స్సీతాయాః రాక్షసాపహరణం తద్వియోగః కపిసఖ్యం చేత్యాదయః న సంభవేయురితి జ్ఞేయం.

భృగు శాపము :

పూర్వము దేవతలు రాక్షసులను జయించి సుఖించుచుండ రాక్షసు లోర్వలేక తమగురువగు శుక్రుని శరణుజొచ్చిరి. అప్పుడు శుక్రుఁడు రాక్షసులకు విజయముఁ గలుగఁజేయుటకై రుద్రుని గూర్చి తపస్సుచేయ నారంభించెను. ఇంతలో దేవతలు మఱల రాక్షసుల మీదకు దండెత్తి వచ్చిరి. అప్పుడు భీతులై రాక్షసులెల్ల శుక్రుని తల్లియగు భృగుపత్నిని శరణు జొచ్చిరి. ఆమెయు రాక్షసులను రక్షించుటకై యింద్రాది దేవతలను జంపుటకు యత్నించెను. అంతట దేవతలు విష్ణువును శరణువేడిరి. అప్పుడు విష్ణువు వచ్చి యాభృగు పత్ని శిరస్సును నరికెను. అనంతరము భృగు మహర్షి తన యాశ్రమమునకు వచ్చి విష్ణువు తన భార్యను జంపినట్లు తెలిసికొని యాతని నిట్లు శపించెను. 'నీవు నాకు భార్యా వియోగమును గల్పించితివి గాన నీవును భార్యతోడ వియోగమొందెదవు గాక' అని ఆ శాపముకూడ నీ రామావతారమందే యనుభవించవలసి యున్నది. ఈ కథ మత్స్య పురాణమునఁ జెప్పఁబడియున్నది.

ఇత్యేవం సాంత్వయిత్వా తం ప్రణమ్య పితరం తతః,
తదనుజ్ఞాం సమాసాద్య కౌసల్యాం చ ప్రణమ్య ॑: 23½

ఈ విధముగ రామచంద్రుఁడు దశరథు నోదార్చి యనంతరము వందన మాచరించి యాయన యనుజ్ఞను పొంది పిదపఁ గౌసల్యకుఁగూడ నమస్కరించెను.

క్రమా న్నృప స్త్రియ స్సర్వా స్సమాపృచ్ఛ్య చ రాఘవః,
సుమిత్రాం జననీం ప్రాహ ప్రాంజలిః పురతః స్థితః. 24½

మఱియు నా రాముఁడు తన సవతితల్లుల నెల్లరను. వనగమనమున కనుజ్ఞ వేడి మఱియు జననియగు సుమిత్ర కడకేగి యంజలి చేసి యామెతో నిట్లు పలికెను.

సుమిత్రే! జనని! త్వం తు సౌమిత్రిం ప్రతి మా శుచః,
పశ్యేయ మనుజం త్వేనం మమ ప్రాణసమం ధ్రువమ్. 25½

తల్లీ! సుమిత్రా!నీవు మాత్ర మెన్నడును లక్ష్మణుని విషయమై దుఃఖించకుము. ఈ తమ్ముని నాప్రాణసమునిగాఁ జూచుకొనియెదను సుమా! ఇది నిశ్చయము.

పై శాపముల వలన. సీతాహరణ. తద్వియోగ వానర సాహాయ్యాదులు జరుగ వలసి యున్నవి కాన దానికి వనవాసము పూర్వరంగ మని యెరుగనగును. వనవాసమే లేనిచో గృహమందున్న సీతను నపహరించుట. తద్వియోగము. వానర సహాయము మొదలగునవి సంభవింపవు గాన వనగమనము దానికి సంబంధించినదనే యెరుగఁదగు.

అత్రేదం రహస్యం

స్వ భక్త జన దత్త శాపానాం భగవతా ప్రతినివర్తయితుం శక్యత్వే ఽపి తచ్ఛాపానా మపి ధర్మ స్థాపనదుష్ట శిక్షణ శిష్ట రక్షణాదిరూప లోకానుగ్రహకారణ భూతత్వేన పర్యవసన్న త్వాత్. స్వ భక్త జనగౌరవ రక్షార్థం చ న ప్రతినివర్తన మితి జ్ఞేయం.

ఇచ్చట నొక రహస్యము కలదు.

తన యంతరంగ భక్తులు తనకిచ్చిన శాపములను తాను మళ్లించు కొనుటకు భగవంతుఁడు శక్తుఁడై యున్నను ఆ శాపములు గూడ ధర్మ స్థాపనము. దుష్ట శిక్షణము. శిష్ట రక్షణము. మొదలగు లోక రక్షణములకు ఁగారణములగుఁ గావునను మఱియు తనభక్తుల యందలి గౌరవమును రక్షించుటకు విష్ణువు తన శాపములను నివర్తించుకొనలేదు అని తెలియఁదగును.

కౌసల్యాం జననీ తేఽహ మర్పయామి చ సా యథా,
మద్వియోగజ దుఃఖేన న మ్రియేత తథా త్వవ. 26½

ఓ జననీ! నా తల్లియగుఁ గౌసల్యను నీ కర్పించుచున్నాను. కావున నామెను నావియోగ దుఃఖముచే నే యాపదను బొందకుండు విధముగఁ గాపాడుము.

పితరం జననీ మే త్వం యువాం సంరక్షతం సదా,
అప్రమత్తే మద్వియోగ జాత సంతాప కర్శితమ్. 27½

వేయిమాటలేల? నా వియోగ దుఃఖముచేఁ గృశించుచుండు నా తండ్రిని తల్లిని నీ వెల్లప్పుడును గాపాడ వలయును సుమా!

ఏవం బ్రువతి రామే తు లక్ష్మణోఽపి సమాగతః,
ప్రణమ్య జననీం గంతుం తదనుజ్ఞా మయాచత. 28½

రాముఁడిట్లు సుమిత్రతోఁ బలుకుచుండఁగా లక్ష్మణుఁడు గూడ నచటకు వచ్చి తల్లికి నమస్కరించి వనగమనమున కనుజ్ఞ నిమ్మని యామెను గోరెను.

ఇత్యుక్త్వా సా సుమిత్రాఽపి ప్రాహేదం వచనం సుతమ్. 29

అంతట సుమిత్రయుఁ దన పుత్రుఁడగు లక్ష్మణునితో నిట్లు పలికెను.

*సృష్ట స్త్వం వనవాసాయ స్వనురక్త స్సుహృజ్జనే,
రామే ప్రమాదం మా కార్షీః పుత్ర భ్రాతరి గచ్ఛతి. 30

---

* 'సృష్ట స్త్వ' మిత్యనేన రామ చరణాసక్తః ఖలు భవాన్ వక్తవ్యం కిం (వనవాసాయ) రామేణ సహ త్వయా వనం గమ్యతే చేన్మత్ర ఉత్పత్తి ప్రయోజనం లబ్ధం, తత్సహాయార్థం ఖలు మయా ఉత్పాదితః, యద్వా "సృష్ట" ఇత్యనేన, యథా కౌసల్యా లోక రక్షణార్థం పుత్రం ప్రాసూత. ఏవం మయా సుహృజ్జనే రామే స్వనురక్త స్త్వం వనవాసాయ సృష్టః వనే రామానువర్తనాయోత్పాదిత ఇత్యర్థః. 'భ్రాతరి గచ్ఛ తీత్యనేన' మనోహర వన సౌందర్యం దృష్ట్వా పారవశ్యేన రామే గచ్ఛతి సతీత్యర్థః వ్యజ్యతే.

ప్రమాదం మాకార్షీ రిత్యనేన తద్గమన విశేష ఏవ దృష్టిం దత్వా రక్ష్య వస్తు భ్రంశం మా కుర్వీత్యర్థః.

* 'నీవు వనవాసమునకు దేవునిచే సృజింపఁబడితివి' అనుటచే ఇంకను నేను జెప్పున దేమి? యనియు, రామునితో వనవాసమున కఱిగిన యెడల నేను నిన్ను గన్నందులకు ఫలము లభించుననియు లేక రాముని సహాయము కొరకే నేను నిన్ను గంటిననియు వ్యంగ్యము. లేక

పుత్రా! లక్ష్మణా! నీవు వనవాసమునకే, దైవముచేత సృజింపఁబడితివి. రాముని యందనురక్తుఁడవై యున్న నీకు వేఱుగ నేఁ జెప్పున దేమియున్నది. రాముఁడడవియందు సంచరించుచుండగ నజాగ్రత్తగ మాత్రము నీవుండకు సుమా!

వ్యసనీ వా సమృద్ధో వా గతి రేష తవానఘ,
ఏష లోక సతాం ధర్మో య జ్జ్యేష్ఠ వశగో భవేత్. 31

ఓ పుత్రా! రాజ్య భ్రష్టుఁడై యడవుల పాలైనను, సకల సంపదలచే దులదూగినను నెట్లయినను నీ కతఁడే గతి యగును. జ్యేష్ఠుని ననుసరించి వెళ్ళుట అనునది సజ్జనధర్మము గూడ నైయున్నది.

***రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్,**
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథా సుఖమ్. 32

*శ్రీరాముని దశరథునిగఁ దెలిసికొనుము. (జనకాత్మజను) సీతను నన్నుగాఁ దెలిసికొనుము, అడవి నయోధ్యనుగాఁ దెలిసికొనుము తండ్రీ! సుఖముగ నరణ్యమున కరుగుము.

నీవు వనవాసమునకై సృజింపఁబడితివి - అనుటచేఁ గౌసల్య లోకరక్షణమునకై రామునిఁ గనినట్లు నేనును రాముని యందనురాగము గల నిన్ను వనవాసమునకై కంటినని భావము. 'అన్నయగు రాముఁడు వెళ్ళుచుండఁగా ననుటచే' మనోహరములగు వనములను జూచి పరవశుఁడై సీతతోఁ గూడ నఱుగునపుడని భావము.
"ప్రమాదముగా నుండకు" మనుటచే నతని గమనవిశేషమునందే దృష్టినుంచి రక్షణవిషయములో నజాగ్రత్తగా నుండవద్దని భావము.

విశేషార్థం

*రామమితి, వ్యాఖ్యాం

అవతారికా :---వనవాసే పితృ మాతృ నగర స్మరణే మన శ్చాంచల్యం భవిష్య తీతి ధియా త్త్రైవ ప్రతినిధిం కల్పయతి.

*అవతారికా:- వనవాస కాలమునందు పితృమాతృస్మరణము కలిగిన, మనస్సునకుఁ జాంచల్యము సంభవించునని యెంచి యా చాంచల్యము కలుగ కుండునటుల వనమందు పితృమాతృ నగరములకు బదులు శ్రీ రాముని సీతను నడవికి క్రమముగ ప్రతినిధులనుగా సుమిత్ర కల్పించుకున్నది.

రామమితి:---రామం, దశరథం విద్ధి, పితర మవగచ్ఛే త్యర్థః. జనకాత్మజాం మాం విద్ధి మాతరం విద్ధీత్యర్థః అటవీ మయోధ్యాం విద్ధి త్వద్భోగ్య స్థానం విద్ధీత్యర్థః గచ్ఛ తాత యథా సుఖం, తదను వర్తన మేవ ఉచితం సుఖ మిత్యర్థః.

యద్వా రామం దశరథం విద్ధి దశ తీతి, దశః, పక్షీ--స గరుడః రథో యస్య తం విష్ణుం విద్ధీత్యర్థః, జనకాత్మజాం, మాం--లక్ష్మీం, విద్ధి. అటవీ --మయోధ్యాం వైకుంఠ నగరీం విద్ధి-- త ద్వాసస్థాన మితి భావః. యద్వా రామం దశరథంవిద్ధి-- ఉభయోః తారతమ్యం పశ్యే త్యర్థః, మాం జనకాత్మజాం చ విద్ధి-- గుణతః ఆలోచయ--మ దపేక్షయా సీతైవ తవ హిత పరేతి భావః. అయోధ్యా మటవీం చ విద్ధి--ఏత న్నగరాపేక్షయా వన మేవ తవ కైంకర్యైకాన్తస్థాన తయా ఉత్కృష్ట మిత్యర్థః. యద్వా దశరథం రామం ఉపరతం విద్ధి--మాం జనకస్య పితు రాత్మజాం విద్ధి--కైకేయీ వివాసిత తయా పితృగృహ వర్తినీం విద్ధీత్యర్థః -- అయోధ్యా మటవీం విద్ధి, నిర్జనేయం భవిష్యతీత్యర్థః.

(రామం దశరథం విద్ధి) సోపాధిక పితరి దశరథే అతి స్నేహం విహాయ నిరుపాధిక పితరి రామే ప్రీతిం కుర్విత్యర్థః, (మాం విద్ధి, జనకాత్మజాం) సోపాధిక మాతరం మాం విహాయ నిరుపాధిక మాతరి సీతాయాం భక్తిం కుర్వి త్యర్థః. (అయోధ్యా మటవీం విద్ధి) సోపాధికా మయోధ్యాం విహాయ రామనివాసత్వేన నిరుపాధిక ప్రాప్య దేశే వనే ప్రీతిం కుర్విత్యర్థ. అథవా రామం దశరథ సదృశ గుణం విద్ధి -- గుణై ర్దశరథోపమ ఇత్యుక్తేః, (మాం విద్ధి జనకాత్మ జాం) గుణవతీం సీతాం మా మివ సేవ్యాం విద్ధీత్యర్థః. రమణీయ వస్తు సంపన్నతయా అటవీ మయోధ్యావ ద్భోగ్యాం విద్ధి-యద్వా (రామం దశరథం విద్ధి) దశరథ మివ స్త్రీ పరవశం విద్ధి - తచ్చ మృగానుసారిత్వాదిషు వ్యజ్యతే, (మాం విద్ధి జనకాత్మజాం) అహం యథా రామ మనుగచ్ఛేతి వదామి ఏవ మేవ సా వదిష్యతి-తచ్చ తత్రైవ స్పష్టం, (అటవీ మవేధ్యాం విద్ధి). అటవీ మపి విహాయాఽన్యత్ర గచ్ఛేత్ సర్వత్ర సావధానో భవేతి తాత్పర్యం|| యద్వా, రామం దశరథ మివాతి శూరం విద్ధి దేవాసుర యుద్ధే దశరథస్య శౌర్యం ప్రసిద్ధం, అహం యథా భర్తృ విజయే అభినందామి జనకాత్మజా ప్యేవ మభినందిష్యతి, (అయోధ్యా మటవీం విద్ధి) వ్యాఘ్రావాసం గుల్మమివ అటవీ మయోధ్యాం విద్ధి యద్వా (రామం దశరథం విద్ధి), దశరథో రామవిశ్లేషం యథా

న సహతే తథా రామో యుష్మద్విశ్లేషం న సహతే, (మాం విద్ధి జనకాత్మజాం) అహం యథా భవ ద్విశ్లేషం న సహామి తథా సీతా చ భవ ద్విశ్లేషం న సహతే, (అయోధ్యా మటవీం విద్ధి) రామవిశ్లేషేణాఽయోధ్యా యథాఽపభ్రష్ట మనుష్యాచే త్యాద్యవస్థాం ప్రాప్తా, తథాఽటవ్యపి "అపి వృక్షాః పరిమ్లానా" ఇత్యాద్యవస్థాం ప్రాప్నోతి. యద్వా (రామం దశరథం విద్ధి.) దశరథో

యథా సమ్రాడ్బభూవ తథా రామోఽపి సమ్రాడ్భవిష్యతి. మాం విద్ధి జనకాత్మజాం. అహం యథా సమ్రాణ్మహిషీ తథా సీతాఽపి భవిష్యతి. (అయోధ్యా మటవీం విద్ధి) అటవీ అయోధ్యావ త్సమృద్ధ ఫలా భవిష్యతి.

యద్వా -- రామం పదాతి రివ మావమంస్థాః. దశరథం, పుష్ప కాది బహురథ సంచారిణం విద్ధి. దశరథాః యస్య దశసు దిశా స్వ ప్రతిహతో రథో యస్య ఇతి విగ్రహః. (మాం విద్ధి జనకాత్మజాం), దేవాసుర యుద్ధేషు దశరథేన సహ యథాఽహం సంచరామి తథా సీతా రామేణ సంచరిష్యతి. (అయోధ్యా మటవీం విద్ధి) ఇదానీ మటవ్యాం యథా నిత్య సంచారస్తథా అయోధ్యాయాం నిత్య సంచారో భవిష్యతి.

యద్వా దశరథం రామం (విద్ధి) రామే యథా పితృత్వ బుద్ధి పూర్తిః తథా దశరథేఽపి కురు. అహం తావ న్మహారాజే పితృత్వం నోపలక్షయే. "భ్రాతా భర్తా చ బంధు శ్చ పితా చ మమ రాఘవ" ఇత్యుక్త రీత్యా దశరథే అవజ్ఞా మకృత్వా రామస్య దశరథే పితృత్వ బుద్ధి పూర్తి మనుసృత్య త్వయాఽపి తాదృశ బుద్ధిః కార్యా. (మాం విద్ధి జనకాత్మజాం) దశరథ పాణి గ్రహణ కృత దోషం మనస్య కృత్వా. రామ సపత్ని మాతృత్వ ప్రయుక్త బహుమానం వాఽనుసృత్య మయి సీతాయా మివ మాతృత్వ పూర్తి బుద్ధిః కార్యా. (అయోధ్యా మటవీం విద్ధి) వనం నగర మేవాస్తు యేన గచ్ఛతి రాఘవ" ఇత్యుక్త రీత్యా అయోధ్యాయాఽవమతిర్న కార్యా రామపాదుకాసనాథత్వేనాఽ యోధ్యాప్యుద్దేశ్యతయానుసంధేయా.

యద్వా (రామం విద్ధి దశరథం విద్ధి) సావకాశ నిరవకాశ యోః కో వానువర్తనీయ ఇతి సమ్యఙ్నిశ్చి న్విత్యర్థః (మాం విద్ధి జనకాత్మజాం విద్ధి) దాసీ పరిజన సహిత తద్రహితయోః కావాఽనువర్తనీయేతివిచారయ. (అయోధ్యాం విద్ధి. అటవీం విద్ధి) దృష్ట ఫలాఽదృష్ట ఫలయోః బుద్ధిమతా కిం వా అపేక్షణీయం, ఏవం విధ బహుగుణ లాభాత్ తాత్కాలిక దుఃఖానుసంధానం న కర్తవ్య మిత్యాహ:---గచ్ఛేతి.

రామో యేన యేన పథా గచ్ఛతి తేన తేన పథా కామరూప్యనుసంచర న్నిత్యాద్యుక్తరీత్యా. పరమ పద ఇవైకత్ర స్థితిం మా కురు. రామ మనుసృత్యానుసృత్య కైంకర్యం కురు. తాత! భగవ త్కైంకర్యాన్వయ బహుమాన బుద్ధ్యా తాతే త్యుక్తిః తవ మాతాఽహం కైకేయీ వాఽపకీర్తిం యథా న గచ్ఛామి తథా మాం తారయ. యద్వా-సుఖం, అహం సర్వం కరిష్యామీత్యుక్తరీత్యా కైంకర్య - సుఖంకరలబ్ధం. యద్వా-రామస్య యథా సుఖం భవతి తథా. వక్ష్యతి భావజ్ఞేన. కృతజ్ఞేన. ధర్మజ్ఞేన చ లక్ష్మణేతి యద్వా. అయోధ్యాయాం యథా సుఖం తదా వనే చ కామయే. న త్వయా వినే త్యుక్త రామ సంశ్లేష సుఖం ఖలు త్వయాఽపేక్షితం. యథా సుఖం గచ్ఛేత్యస్య. ఇత్యు వాచేతి పూర్వేణ సంబంధః.

విశేషార్థము

రామం=రాముని, దశరథం=దశరథునిగా, విద్ధి=తెలిసికొనుము, అనఁగా రాముని తండ్రిఁగాఁ దలఁచుమని భావము. జనకాత్మజాం=సీతను, మాం=తల్లినగు నన్నుగా, విద్ధి=తెలిసికొనుము. అనగా జానకిని తల్లిఁగా దెలిసి కొనుమని యర్థము, అటవీం=అడవిని, అయోధ్యాం=అయోధ్యనుగా, విద్ధి=తెలిసికొనుము. అనఁగా నయోధ్యనువలె నడవినిగూడ భోగ్య స్థానముగఁ దెలిసికొనుమని యర్థము. తాత! =తండ్రీ!, యథాసుఖం=సుఖము కలుగు విధమున, గచ్ఛ=వెళ్ళుము, అనఁగా రాము ననుసరించుటే నీకును నుచితమైన సుఖమని భావము.

మఱియు, దశమనఁగాఁబక్షి, అది రథముగాఁ గలవాఁడు విష్ణువు కావున, దశరథుఁ డనఁగా విష్ణువని యర్థము తెలియునది. రామం =రాముని, దశరథం =విష్ణువునుగా, విద్ధి=తెలిసికొనుము అనియు నర్థము. మా =అనఁగా లక్ష్మి, కాన, జనకాత్మజాం=సీతను, మాం=లక్ష్మినిగా, విద్ధి=తెలిసికొనుము - అని యర్థము. అయోధ్యా యనఁగా వైకుంఠము, గాన నడవిని, అయోధ్యాం = అయోధ్యనుగా, విద్ధి = తెలిసికొనుము. అనఁగా రాముడు విష్ణువు గాన, విష్ణువెచ్చట నున్న నదియే వైకుంఠముగాన, రాముఁడు వనవాసియై యున్నప్పుడు వనమే వైకుంఠము (అయోధ్య) అని భావము.

మఱియు, రామం=రాముని, దశరథం=దశరథునిగా, విద్ధి= తెలిసికొనుము. అనఁగా, రామునకు దశరథునకు గల తారతమ్యము నెఱుంగుమని భావము. మాం= నన్నును, జనకాత్మజాం=జానకిని, విద్ధి=తెలిసికొనుము, అనగా గుణములను బట్టి మా యిద్దఱి తారతమ్యము నెఱుంగుమని భావము. నాకంటె సీతయే నీహితము నెక్కువగ గోరుచుండునని భావము. అయోధ్యాం=అయోధ్యానగరమును, అటవీం=అడవిని, విద్ధి=తెలిసికొనుము, అనగా నీ నగరముకంటె వనమే నీ కైంకర్యాదులకు నేకాంత స్థానము, కాన నదియే నీకు నుత్తమ మైనదని భావము.

మఱియు, దశరథం=దశరథుని, రామం=ఉపరతునిగా, (అనఁగా మృతి బొందువానినిగా) విద్ధి=తెలిసికొనుము - అని యర్థము. (మాం) నన్ను,(జనకాత్మజాం) జనక =నా తండ్రికి, ఆత్మజాం=కూతురునిగా, విద్ధి=తెలిసికొనుము, అనఁగా కైకేయిచేత వెడలఁగొట్టఁబడిన దానవై నాతండ్రి గృహమున కఱుగు దానినిగా నన్నెఱుంగమని భావము, అయోధ్యాం =అయోధ్యాపట్టణమును, అటవీం=అడవిని, విద్ధి=తెలిసికొనుము, అనఁగా నీ యయోధ్య నిర్జనమై పోవునని భావము.

మఱియు, (దశరథం) సోపాధికుడగు దశరథుని, (రామం) నిరుపాధికుఁడైన రామునిగా, (విద్ధి)తెలిసికొనుము, అనఁగా సోపాధికుడైన తండ్రియం దతిస్నేహమును మాని, నిరుపాధికుఁడైన

రాముని యందుఁ బ్రీతి నుంచుమని భావము. (మాం) సోపాధికురాలగునన్ను (జనకాత్మజాం) నిరుపాధికరాలైన సీతను భజింపుమని భావము. (అయోధ్యాం) అయోధ్యానగరమును. (అటవీం) అడవిని. (విద్ధి) తెలిసికొనుము.అనగా సోపాధికమగు నయోధ్యను వీడి నిరుపాధికమగు నడవిని ప్రీతిపాత్రమునుగా నెఱుంగుమని భావము.

మఱియు (రామం) రాముని. (దశరథం) దశరథునితో సమానునిగా. (విద్ధి) తెలిసికొనుము. అనఁగా "గుణములయందు రాముఁడు దశరథునితో సమానుఁడు"అను వాక్యమును బట్టి రాముని దశరథునితో సమాన గుణవంతుని గా నెఱుంగుము.(జనకాత్మజాం) జానకిని. (మాం) తల్లినగు నన్నుగా (విద్ధి) తెలిసికొనుము. అనఁగా గుణవంతురాలగు జానకిని నన్నువలెనే సేవింపుమని భావము. (అటవీం) అడవిని (అయోధ్యాం) అయోధ్యానగరము వంటిదానినిగా (విద్ధి) తెలిసికొనుము. అనగా రమణీయ వస్తుసంపన్నమగు నడవి నయోధ్యవలె భోగ్య ప్రదేశమునుగా నెఱుంగుమని భావము.

మఱియు. (రామం) రాముని (దశరథం)దశరథునివలె. (విద్ధి) తెలిసికొనుము అనఁగా దశరథుని వలె రాముని గూడ స్త్రీ పరవశునిఁగా నెఱుంగుమని భావము. ఈ విషయము మాయలేడి ననుసరించుట యందు స్పష్టము. (జనకాత్మజాం) జానకిని. (మాం) నావంటి దానినిగా. (విద్ధి) తెలిసికొనుము. అనఁగా నేనెట్లు రాము ననుసరింపు మని నీకు బోధించుచుంటినో యీ విధముగనే సీతయు మున్ముందు నీకు బోధింపఁగలదని భావము. వ్యంగ్యము. అదియు మాయలేడి సందర్భముననే (స్పష్ట మగునుఁ అటవీం) అడవిని (అయోధ్యాం) అయోధ్యా నగరమును. (విద్ధి) తెలిసికొనుము. అనఁగా నొక్కొక్కప్పు డడవి వదలి యితర స్థలములకుఁగూడ నరుగుదువని యర్థము. ఎల్లప్పుడును సావధానుఁడవై యుండుమని భావము.

మఱియు (రామం) రాముని (దశరథం) దశరథునిగా (అనఁగా దశరథుని వలె శూరాగ్రేసరునిగ) (విద్ధి) తెలిసికొనుము. దశరథుని శౌర్యము దేవాసుర యుద్ధమునందుఁ బ్రసిద్ధము (జనకాత్మజాం) సీతను(మాం) నన్నువలె (విద్ధి) తెలిసికొనుము. అనగా నేనెట్లు దశరథుని విజయమును గొనియాడు చుందునో యా విధముననే సీతయు రాముని విజయము నభినందింపఁగలదని భావము. (అయోధ్యాం) అయోధ్యను (అటవీం) అడవిని వలె భయంకర మృగవ్యాప్తమయిన దానినిగా (విద్ధి) తెలిసికొనుము. అనగా నయోధ్య యడవివలె మారునని భావము.

మఱియు. (రామం) రాముని (దశరథం) దశరథునిగ (విద్ధి) తెలిసికొనుము. అనఁగా దశరథుఁడు రాజైనట్లు రాముఁడును రాజు కాఁగలఁడని యర్థము. (జనకాత్మజాం) జానకిని (మాం) నన్నుగ (విద్ధి) తెలిసికొనుము. అనఁగా నేనెట్లు రాణినైతినో యట్లే సీతయు రాణి

కాఁగలదని యర్థము. (అటవీం) అడవిని (అయోధ్యాం) అయోధ్యనుగ (విద్ధి) తెలిసి కొనుము. అనఁగా నడవి యయోధ్య వలె సంపూర్ణ ఫలభరితము కాఁగలదని భావము.

మఱియు (రామం) రాముని, (దశరథం) దశరథుని, విద్ధి=తెలిసికొనుము. అనఁగా రాముని పాదచారినిగా నెంచకుము. దశయనఁగాఁబది (అనేకములని భావము) కాన, ననేక రథములు కలవానినిగా నెఱుంగుదుము. అనఁగాఁబుష్పకము మొదలగు ననేక రథములందు సంచరించు వానినిగా నెఱుంగుమని భావము. (జనకాత్మజాం) జానకిని(మాం) నన్నువలె (విద్ధి) తెలిసికొనుము. అనఁగా దేవాసుర యుద్ధమునందు నేను దశరథునితో సంచరించునట్లు, సీతయు రామునితో యుద్ధములందు సంచరించఁగలదని భావము (అయోధ్యాం) అయోధ్యను (అటవీం) అడవిని వలె (విద్ధి) తెలిసికొనుము. అనఁగా నడవి నీ కెట్లిప్పుడు నిత్య వాసము కాఁగలదో యట్లే యయోధ్యయు నిత్య నివాసము కాఁగలదని భావము.

మఱియు (దశరథం) దశరథుని, (రామం) రాముని వలె విద్ధి=తెలిసికొనుము. అనఁగా నీకు రాముని యందెట్టి గౌరవబుద్ధియో యట్టి బుద్ధిని దశరథుని యందుఁగూడనుంచుము. నాకు దశరథుఁడు తండ్రి కాఁడు. "ఆప్తుఁడును, తండ్రియును,బంధువుఁను, అన్నయును, గూడ నాకు రాఘవుఁడే"యని పల్కిన విధమున దశరథుని నవమానింపక రామునకు దశరథుని యందుఁగల పితృబుద్ధి ననుసరింపుము. (జనకాత్మజాం) జానకివలె(మాం) నన్ను, (విద్ధి) తెలిసికొనుము. అనఁగా దశరథుఁడు చేపట్టినాఁడన్న దోషము మన మందుంచక రామునకు సవతి తల్లిననియైన నాయందుఁగూడ సీతయందువలె మాతృబుద్ధి నుంచుమని భావము.

(అటవీం) అటవిని (అయోధ్యాం) అయోధ్యనుగా నెఱుంగుము. అనఁగా "రామా! నీ వరుగుటచే నడవియే యయోధ్యగా మారుఁగాక "అని చెప్పిన విధముగా నయోధ్య యందవమాన బుద్ధి నుంచకుము. రాముని పాదుక లిందుండును, గాన నయోధ్యయందును బహుమాన బుద్ధి నుంచుమని భావము.

మఱియు (రామం) రాముని (విద్ధి)తెలిసికొనుము. (దశరథం) దశరథుని(విద్ధి) తెలిసికొనుము. అనగా సావకాశ నిరవకాశములయం దేది బలీయమో దాని నాలోచించి నిశ్చయించుకొనుమని భావము. (మాం)నన్ను (విద్ధి) తెలిసికొనుము. (జనకాత్మజాం) జానకిని (విద్ధి) తెలిసికొనుము. అనగా దాసదాసీజనులతో నున్న నాకును, అయ్యది లేని సీతకును భేదమెఱింగి యనుసరింపఁదగిన మార్గము ననుసరింపుమని భావము. (అయోధ్యాం) అయోధ్యను (విద్ధి) తెలిసికొనుము. (అటవీం) అడవినివిద్ధి) తెలిసికొనుము. అనగా ఫలసహిత ప్రదేశమునకును, ఫలరహిత ప్రదేశమునకును గల తారతమ్య మెఱఁగి బుద్ధిమంతుఁడనుసరింపఁదగిన మార్గమును గుర్తింపుము.

ఇత్యుక్త్వా మూర్ధ్న్యుపాఘ్రాయ చాశీర్భి రభినంద్య తమ్,
రాఘవేణ వనం గంతు మభ్యనుజ్ఞాం చకార సా. 33

ఇట్లు సుమిత్ర లక్ష్మణునితోఁ బలికి శిరంబు మూర్కొని యాశీస్సుల నిడి రాముని వెంట వనమున కఱుగుటకు ననుజ్ఞ నొసంగెను.

ఇత్యార్షేశ్చర్యరామాయణే అయోధ్యాకాండే ప్రథమభాగే
ద్వాదశ స్సర్గ స్సమాప్తః
ఇట్లాశ్చర్య రామాయణమున అయోధ్యాకాండమున ప్రథమభాగమున
బండ్రెండవ సర్గ ముగిసెను.

ఇట్లనేక విధములగు లాభములు కలవు. గానఁదాత్కాలిక దుఃఖము నోర్చుకొని యుపేక్షించుట యుక్తము కాదు అను నభిప్రాయమును బురస్కరించుకొని చెప్పఁబడుచున్నది.

తాత=తండ్రీ! యథా=ఎట్లు, సుఖం=సుఖమో, అట్లు గచ్ఛ=వెళ్లుము. అనఁగా రాముని ననుసరించి యఱుగుమని భావము.

ఇచ్చట (తాత) తండ్రీ! యను సంబోధన భగవత్కైంకర్య బుద్ధికలవాఁడు గాన గౌరవ ప్రేమసూచకముగ లక్ష్మణున కుపయోగింపఁబడినది. అనఁగా నేనును గౌసల్యయు గైకేయి వలె నెట్లపకీర్తికి లోనుగామో యా విధి ననువర్తింపు మని యర్థము.

మఱియు, సుఖం =సుఖముగా అనఁగా, "నేను సర్వ విధములఁ గైంకర్యముఁ జేయఁగలను"అని చెప్పిన తీరునఁ గైంకర్య సుఖము లబ్ధమయ్యెను. మఱియు రామున కెట్లు సుఖము కలుగఁగలదో యట్లు భావజ్ఞుఁడును, కృతజ్ఞుడును, ధర్మజ్ఞుడు నగు లక్ష్మణుడని చెప్పబోవు విధమున లేక అయోధ్యయందెట్టి సుఖమో యట్లే వనమునందును సుఖము కలుగునట్లు కోరుచున్నానని భావము. కాన సుఖముగాఁ గైంకర్యము చేయుచుండుమని భావము. మఱియు రామునకెట్లు సుఖము గలుగునో యట్లుఱుగు మనియు భావము.

గద్య

ఇతి శ్రీరామచంద్ర చరణకమల సేవాతత్పరేణ, రామాయణ
కేసరీత్యాది బిరుదాంకితేన, విశ్వామిత్ర గోత్రోద్భవేన,
లక్కావఝ్ఝల వంశముక్తాఫలేన, సుబ్బమాంబాజానే
స్సుబ్రహ్మణ్య సిద్ధాంతిన స్తనూజేన, వేంకట కృష్ణ
శాస్త్రిణా విరచితే, ఆశ్చర్య రామాయణే,
అయోధ్యాకాండే పూర్వ భాగ స్సమాప్తః
శ్రీ భద్రాచల రామచంద్రార్పణ మస్తు.

గద్య

ఇది శ్రీ రామచంద్ర చరణకమల సేవాతత్పరుఁడును,
రామాయణ కేసరీత్యాది బిరుదాంకితుఁడును, విశ్వామిత్ర
గోత్రోద్భవుఁడును, లక్కా వఝ్ఝల వంశముక్తాఫలుఁడును,
సుబ్బమాంబా సుబ్రహ్మణ్య సిద్ధాంతుల తనూజుఁడును నగు
వేంకట కృష్ణశాస్త్రిచే రచింపఁబడిన
ఆశ్చర్య రామాయణమందయోధ్యా కాండమునఁ
బ్రథమ భాగము సమాప్తము.
ఇయ్యది శ్రీ భద్రాచల రామచంద్రార్పణ మగుఁగాక.

T.T.D. Religious Publications Series No. **677** Price : **Rs. 20/-**

శ్రీ లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రి (1887 - 1963)

"జయంతి తే సుకృతినో ...."

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన **శ్రీ లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రిగారు** ధన్యులు. వీరు చిన్నతనంలోనె పంచ కావ్యలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు. భారత దేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు. సంస్కృత భాషవ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు. 'రామాయణకేసరి', 'రామాయణతీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు. కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు.

రామాయణకథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే. శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము'గా పొందుపరిచారు. ధర్మసూక్ష్మాలను పాఠకులకు బోధించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండాలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణజిజ్ఞాసువులు కవులు, పండితులు, విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష.

Published by **Sri A.P.V.N. Sharma,** I A S , Executive Officer,
Tirumala Tirupati Devasthanams and
Printed at Vijayavani Printers, Chowdepalle - 517 257
on behalf of T.T. Devasthanams, Tirupati.